సాహితీ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 310, పేజీలు : 16 వెల : 8.00

కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం, ఆరుగురి మృతి 5లో

రెండేళ్లలో 5 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా భారత్




శనివారం రాయనపాడులో గ్రామీణ మహిళా సభ్యులకు సీడ్ క్యాపిటల్ మెగా నమూనా చెక్కును అందిస్తున్న నిర్మలా సీతారామన్

## కేంద్ర సంక్షేమ పథకాలకు ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లు

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

### వికసిత్ భారత్ సంకల్పయాత్రను ప్రారంభించిన కేంద్రమంత్రి

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ దూరదృష్టిలో అమలులోకి తెచ్చిన సంక్షేమ పథకాలకు ప్రజలే బ్రాండ్ అంబాసిడర్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేసారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యసాధనలో ప్రజలందరికి సంక్షేమ కార్యక్రమాలు అందే విధంగా చర్యలుండాలన్నారు. విజయవాడ గ్రామీణ మండల పరిధిలోని రాయన పాడులో జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో వికసిత్‌భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులతో కలిసి ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐఇసి) వాహనాన్ని పరిశీలించారు. ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జగన్ ఆరోగ్యయోజన, పోషణ్ అబి యాన్, ఉజ్వల 2.0. పిఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్‌గా అందించిన సందేశాన్ని ప్రజలు తిలకించారు. మేరీ కహనీ మేరీ జుబాని అనే వీడియో ప్రదర్శనలో పలువురు తమ అనుభవాలు తెలిపారు. అనంతరం సమాజానికి భిన్నమార్గాల్లో సేవలందించిన వారిని ఘనంగా సత్కరించారు.
ఎఎన్ఎం దుర్గాబాయి, ఆశా వర్కరు వీరాంజనేయమ్మ, శానిటేషన్ వర్కర్ పరమేశ్వరి, అంగన్వాడీ వర్కర్ హిమబిందు, సేంద్రియ వ్యవసాయంతో స్ఫూర్తిని అందిస్తున్న పువ్వాడ రమేష్, గ్రామవలంటీర్ స్వాతిశ్యామల, టీబీ రోగులకు పౌష్టికాహారం అందిస్తూ దాతృత్వం ≫2

# తడిసిన ధాన్యానికీ గిట్టుబాటు ధర



### ● ఆ దిశలో ఇప్పటికే చర్యలు ● మిగిలిన వ్యవసాయ ఉత్పత్తులనూ కొంటున్నాం ● మిర్చి, పత్తి, మొక్కజొన్న రైతులకు నష్టం రానివ్వం: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు 9.ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని సిఎం జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యపు ప్రతి గింజను ప్రభుత్వం గిట్టుబాటుధరతో కొనుగోలు చేస్తోందన్నారు. ఇప్పటికే ఆ దిశలో చర్యలు చేపట్టామన్నారు. దెబ్బతిన్న మిర్చి, పత్తి, మొక్క జొన్న రైతులకు అండగా ఉంటామన్నారు. ధాన్యంతో సహా పలు ప్రాంతాల్లో చేతికి వచ్చే స్థితిలో దెబ్బతిన్న వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, మంచి ధర కల్పన చర్యలు తీసుకుంటుందన్నారు. మొక్కజొన్న, పత్తి, ఉద్యాన పంట రైతులకు అండగా ఉంటామన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు గిటుబాటు ధర కల్పన తదితర అంశాలపై సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి(కోల్డుస్టోరేజీ) నిర్మిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.
రైతులు ఆర్థికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చుకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున్న వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు. రైతులకు ఉద్యాన పంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు, శీతల గిడ్డంగుల నిర్మాణంతో సహా వివిధ సంక్షేమ పథకాల అమలు, రైతు భరోసా కేంద్రాల. పనుల పురోగతిపై అధికారులను నుంచి అప్డేట్ సమాచారాన్ని సిఎం జగన్ ఎప్పటికప్పుడు తీసుకుంటున్నారు. రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన వివరాలను అనుసరించి ఆయా అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలు ఇస్తూ మనప్రభుత్వంఅంటే రైతు పక్షపాతి నమ్మకం రైతులో సడలనివ్వకూడదన్నారు. గ్రామాల్లో ఏది కావాలన్నా లంచంలేకుండా పనులు చేసుకోవచ్చునన్నారు మార్కెటింగ్ శాఖకు వ్యవసాయ ఉత్పత్తుల విక్రయంబాధ్యతలు కీలకంగా అప్పగించామన్నారు. రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు. దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు, అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సిఎం జగన్ సూచించారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్, మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు.
టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు. టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా, ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపికచేసి సాగు చేయాలన్నారు. పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని, మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నా ≫2

# తొమ్మిదేళ్లలో ప్రగతి ఘనం

### ప్రజలందరి లబ్ధికే ఈ యాత్ర: రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

### ప్రతి గ్రామంలో రహదారులు, కరెంటు, మరుగుదొడ్లు




శనివారం విశాఖ జోడిగుళ్లపాలెంలో వికసిత భారత్ సంకల్పయాత్ర రధాన్ని జెండాఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

**విశాఖపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** గత తొమ్మిదేళ్లలో భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ జోన్ -2 జోడిగుళ్లపాలెంలో ఏర్పాటు చేసిన వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఇప్పటివరకు ఎటువంటి లబ్ధిపొందని లబ్దిదార్లుకు ప్రభుత్వ పథకాల చేరడానికే వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. వికసిత భారత సంకల్పయాత్ర రధాన్ని ఇక్కడ నుంచి ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో రహదార్లు, మరుగుదొడ్లు, కరెంటు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు అనేక పథకాల ద్వారా గ్యాస్ సిలిండర్లు, టిటిడ్కో ఇళ్లు, ఉచిత ఆహార ధాన్యాలపంపిణీ, ఆయుష్మాన్ భారత్ ద్వారా అయిదు లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ ఇంకా అనేక పథకాలు ప్రజలకు చేరుతుందని లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎవరికీ లబ్ధిచేకూరలేదో అటువంటి వారిని గుర్తించి భారత్ సంకల్పయాత్ర ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు.
కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీకి అందరూ సహకరించడంతో రెండు వ్యాక్సిన్లు వేసుకొనేలా కేంద్రం చర్యలు చేపట్టిందన్నారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా నెలకు అయిదు కేజీల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదార్లుతో ముఖాముఖి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ≫2

## ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ వైద్యకళాశాలల్లో పలు పోస్టులను భర్తీకి నోటిఫికేషన్ జారీ అయింది. రాష్ట్ర వైద్యశాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన (డిఎంఇ) పరిధిలో ఉండే ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 144, విశాఖపట్టణంలో విమ్స్26 అసిస్టెంట్ ప్రొఫెసరు పోస్టుల భర్తీకి ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ ద్వారా శాశ్వత, కాంట్రాక్ట్ పద్ధతుల్లో పోస్టుల భర్తీ చేయనను న్నట్లు ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ తెలియజేసారు. బోధనాస్పత్రుల్లో వివిధ స్పెషాలిటీలలో ఖాళీగాఉన్న 114 పోస్టుల్ని శాశ్వత ప్రాతిపదికన (డైరెక్ట్/లేటరల్) భర్తీ చేస్తారు. ఈ పోస్టుల భర్తీకి ఈ నెల 18,2 తేదిల్లో విజయవాడలోని డిఎంఇ కార్యాలయాల్లో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తారు. విమ్స్‌లో 26 అసిస్టెంట్‌ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయడం కోసం ఈ నెల 15న విశాఖపట్టణంలోని విమ్స్‌లో వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ చేపట్టనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆయా తేదిల్లో నిర్ణీత ప్రదేశాలకు స్వయంగాహాజరుకావాల్సి ఉంటుంది.
అర్హత, ఇతర నియమ నిబంధనలతో ≫2

# కులగణన వాయిదా

### త్వరలో కొత్త తేదీల ప్రకటన: ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో కులగణన కార్యక్రమంలో మరోసారి వాయిదా పడింది. ఈ నెల తొమ్మిదివ తేది శనివారం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం గ్రామసచివాలయాల సిబ్బందిని, వాలంటీర్లును ప్రభుత్వం సన్నద్ధం చేసింది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సంబంధిత సమాచారాన్ని గ్రామ, వార్డు సచివాలయాలకు పంపించింది. రాష్ట్రంలో కులగణన చేయడం ద్వారా జనభారంగా ఆయా కులాలను గుర్తించి. తదనుగుణంగా ప్రయోజనం కల్పించాలని ప్రభుత్వం భావించింది. కేంద్ర ప్రభుత్వంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో జరుగుతున్న జాప్యం ద్వారా జనగణనను రాష్ట్ర ప్రభుత్వమే గ్రామసచివాలయాల పరిధిలోని వాలంటీర్లుతో నిర్వహించాలని నిర్ణయించింది.
ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో మిచౌంగ్ తుఫాను ప్రభావితంతో కురిసిన భారీ వర్షాల కారణంగా ఆ సహాయక పనుల్లో సచివాలయాల సిబ్బంది, గ్రామ/వార్డు వాలంటీర్లు నిమగ్నమయ్యారు. దాంతో ఈ రోజు నుంచి జరగాల్సిన కులగణన కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది. తిరిగి ఈ కార్యక్రమాన్ని ఎప్పటి నుంచి ప్రారంభిస్తారనే అంశాన్ని ప్రభుత్వం త్వరలో ప్రకటిస్తుందని అధికారుల వెల్లడించారు.

## అధైర్యం వద్దు.. అండగా ఉంటాం - చంద్రబాబు



**మార్టూరు, డిసెంబరు 9 ప్రభాతవార్త :** అధైర్యపడ వద్దు మీకు అండగా ఉంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. మిచౌంగ్ తుపాన్ కారణంగా 2వ రోజు శనివారం నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లాలో పర్యటించారు. పర్చూరు మండలంలోని చెరుకూరులో తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. చంద్రబాబు మాట్లాడుతూ ఈప్రభుత్వం రైతులను ఎప్పుడో గాలిలోకి వదిలేసింది. మరో మూడు నెలల్లో రైతులను ఆదుకుంటానని తెలిపారు. తుపాన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతే కనీసం వారిని అదుకుంటామని చెప్పిన పాపాన పోలేదని విమర్శించారు. జగన్ ప్యాలెస్ నుండి బయటకు రాకుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు. రైతులు సాగు చేసిన వరి, పత్తి, మిర్చి, శనగ, మొక్కజొన్న, పొగాకు తదితర పంటలకు తీవ్రనష్టం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు పొలాల్లో నీరు బయటకు పోయ్యే పరిస్థితి లేదని తెలిపారు. రైతుల నోటికాడకు వచ్చిన పంటలు మిచౌంగ్ తుపాన్ రూపంలో ≫2



శనివారం కాకినాడ జిల్లాలో మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో లోకేష్

## 3 నెలలు ఓపికపట్టండి

### మీ కష్టాలన్నీ తీరుస్తా..

### మత్స్యకారులను ఆదుకొంటా: లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలు మూడు నెలలు ఓపిక పట్టాలని అప్పుడు ప్రతీ ఒక్కరి సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని ప్రతీ ఒక్కరూ అధికార వైఎస్ఆర్ పార్టీని ఓటుతో పారద్రోలాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం శీలంవారి పాకలు జంక్షన్ నుండి 217వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించిన నారా లోకేష్ జిఎంఆర్ హాస్పిటల్ సమీపంలో క్యాంప్ సైట్ వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటలో హేచరీస్ రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో 500 రొయ్యల హేచరీలు ఉన్నాయని దేశానికి అవసరమైన రొయ్యల సీడ్‌లో 50శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నామని రూ.50వేల కోట్ల నికర విదేశీ మారక ఆదాయాన్ని కలిగిన రొయ్యల పరిశ్రమలో మేం భాగమై ఉన్నామని తెలిపారు.
నాణ్యమైన సముద్రపు నీరు, గాలి, భూగర్భ జలాలు అవసరమని రొయ్యల హేచరీల్లో ప్రత్యక్షంగా లక్షలాది మంది ఆక్వా రైతులు, వేలాది ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్నారని సెజ్ ప్రాంతంలో నిర్మించబోయే పరిశ్రమల నుండి హేచరీలను కాపాడాలని కోరారు. రొయ్యలపరిశ్రమను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. సీడ్, ఫీడ్, మందుల ధరలు, కరెంటు ఛార్జీలు పెంచి ఆక్వా రైతులను అప్పుల్లో ముంచుతున్నారని టిడిపి పాల ≫2

# తెలంగాణలో మహిళలకు బస్సులు ఫ్రీ

### పథకాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

### రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు




బస్సును జెండాఊపి ప్రారంభిస్తున్న మంత్రులు

**హైదరాబాద్, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం, తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. "సోనియా గాంధీ పుట్టిన డిసెంబర్9 పండగరోజు, తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారు, నాది తెలంగాణ అని చెప్పుకునే అవకాశన్ని సోనియా మనకు ఇచ్చారు. సోనియమ్మ ఇచ్చిన ఆరుగ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఆర్టీసి ఉచిత ప్రయాణ పథకం తెలంగాణ వ్యాప్తంగా నేటి మధ్యాహ్నం నుంచి అమలులోకి వచ్చింది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం పూర్తయ్యాక మహాలక్ష్మీ పథకంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ లోగో పోస్టర్ కూడా ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్, మంత్రులు కలిసి గురువారం శాసనసభ ఆవరణలో యువతులు, మహిళలకు ఉద్దేశించిన గ్యారెంటీ ఉచిత బస్సు ప్రయాణ పథకం "మహాలక్ష్మీ" "రాజీవ్ ఆరోగ్యశ్రీ" పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు మూడు బస్సులకు పచ్చజెండాను ఊపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఈ రోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన తెలిపారు. ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరిలలో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆయన వివరించారు.
తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారెంటీలను ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇవాళ ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేసే బాధ్యతను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ≫2

## పెళ్లి విందు వికటించి మహిళ మృతి 3లో



వికసిత భారత్ సంకల్పయాత్ర సందర్భంగా గ్రామీణ మహిళలతో మాట్లాడుతున్న నిర్మలా సీతారామన్

# బ్రాండ్ అంబాసిడర్లు

≫ చాటుకుంటున్న సురేష్‌ను నిర్మలా సీతారామన్ సత్కరించారు.వివిధ ఆర్థిక ప్రయోజన కార్యక్రమాల ద్వారా లబ్ధిపొందిన వారికి,గ్రామీణ మండల మహిళా సమైక్య సీడ్ క్యాపిటల్ మెగా నకలు చెక్కును అందించారు, ఈ కార్యక్రమానికి అనుసరణగా జరిగిన కార్యక్రమంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ వివక్షకు తావులేకుండా సబ్‌కాసాత్.సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశం తీర్చిదిద్దాలనే సంకల్పంతో గౌరవ ప్రధాన మంత్రి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.

ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా నవంబర్15 నుంచి వికసిత్ భారత్ సంకల్పయాత్ర జరుగు తుందన్నారు.ప్రతి పేదవానికి అభివృద్ధి సదుపాయాలను అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించ న్నారు. ఒక పథకానికి 100 మంది లబ్ధిదారు లుంటే 100 మందికి ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా మోడీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ,గ్రామానికి వెళుతోందన్నారు.

అర్హులైన ఎవ్వరైనా ఉంటే వారిని వెంటనే నమోదు చేయించుకొని, పథకం అందేలా చేస్తున్నట్లు వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గాల్లో మహిళలకు పెద్దపీటను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సిఎం జగన్ వేసారన్నారు.కీలకమైన హోంశాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి తనకు అప్పగించారన్నారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రలను ఎన్టీఆర్ జిల్లా రూరల్ రాయనపాడులో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్,జెడ్పీ చైర్మన్ వసంత కృష్ణ ప్రసాద్,మాజీ కేంద్రమంత్రి పురం దేశ్వరి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో ఆగని రైళ్లను పునరుద్ధరించాలి**

కొవ్వూరు రైల్వే స్టేషన్ కోవిడ్ సమ యంలోను, అనంతరం కాలం నుంచి ఆగని రైళ్లను పునరుద్ధరిం చాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌కు రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత విజ్ఞప్తి చేసారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో గతంలో తిరుపతి, బెంగళూరు, మద్రాస్, విశాఖ తదితర నగరాలకు వెళ్లే అన్ని కీలక ఎక్స్‌ప్రెస్‌లు ఆగేవన్నారు.కోవిడ్ సమయంలోను, ఆ తరువాత తొమ్మిది కీలక ఎక్స్‌ప్రెస్‌ల రాకపోకలు నిలిపివేసారన్నారు.దీని వలన ప్రయాణికులు రాజమండ్రి వెళ్లాల్సి వస్తుందన్నారు.రైల్వేశాఖా మంత్రి దృష్టికి వీటిని తీసుకుని వెళ్లి,ఈ రైళ్లను పునరుద్ధరింపచేయమని కోరారు.

# తడిసిన ధాన్యానికీ గిట్టుబాటు ధర

≫ యన్నారు..ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నా మన్నారు. అరటి, చీనీ,టమోటా,బత్తాయి,నిమ్మ ఇతర పంటల సోదరులు లాభాల్లో ఉండాల న్నారు. రైతు తన పంటను అమ్ముకునేలా మార్కె టింగ్‌శాఖ తోడ్పాటు అందించాలన్నారు.కనీస గిట్టుబాటు ధర రాని పక్షంలో ధర స్థిరీకరణ నిధితో ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రతి రైతు భరోసా కేంద్రం (ఆర్బికె) పరిధిలో గిడ్డంగులు, గ్రేడింగ్, సార్టింగ్ యంత్ర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు.తన వద్ద ఫలానా పంట ఉందని రైతులు రైతుభరోసా కేంద్రాలకు సమాచారం ఇస్తారన్నారు.ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరాలన్నారు.ఈ సమాచారం ఆధారంగానే రైతుల పంట కొనుగోలు జరిగే విధంగా చూడాలన్నారు.కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధరలకు అమ్ముకునే పరిస్థితులు ఉంటే ధరల స్థిరీకరణ నిధి ద్వారా ఆదుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. అంటే ఖరీఫ్ పంట చేతికి వచ్చేనా టికి ఈ మొత్తం ప్రక్రియను అమలులోకి తీసుకుని రావాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయదలిచిన గోదాములు తదితర అంశాలపై సిఎం జగన్‌కు అధికారులు పలు అంశాలకు సంబంధించి న సమాచారాన్ని అందించారు.గత సమావేశంల్లో సిఎం ఇచ్చిన ఆదేశాల ప్రకారం గోదాముల మ్యాపింగ్‌ను వివరించారు.దశలవారీగా కాకుండా ఒకే సారి గోదాముల నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ స్పష్టంచేసారు. రైతుల ఉత్పత్తులకు గిట్టు బాటు ధర కల్పించే ప్రక్రియలో వాటిని నిల్వచేయడం కోసం వివిధ ప్రతిపాదనలంలో శీతల గిడ్డంగి,శీతల గదుల ఉండాలన్న మన లక్ష్యం ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. గోదాములకు, శీతల గిడ్డంగులకు,శీతల గదుల నిర్మాణం,ఇతర సదుపాయాలకు మనం రూ.నాలుగువేల కోట్లు కేటాయిస్తున్నందున ఆ మేరకు వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేయాలన్నారు. చరిత్రలో ఒక విప్లవాత్మకమైనమార్పుకు ఇది నాంది రైతు భరోసా కేంద్రాలు అన్నారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఈక్రాపింగ్‌తో పాటు, మార్కెటింగ్, గిట్టుబాటు ధర చెల్లింపు, ధరలస్థిరీ కరణ నిధితో ప్రభుత్వమే వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళు వంటి సదుపాయాలు అందుబాటులోకి వస్తాయన్నారు. కీలకంగా రైతులకు ఈ కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరు వులు, ఆక్వాఫీడ్, పశువుల దాణా సరఫరా లభిస్తా యన్నారు. వాటి నాణ్యతకు ప్రభుత్వమే గ్యారం టీగా నిలిచే విధంగా ల్యాబ్‌లు, విత్తనకేంద్రాలు ఉంటాయన్నారు.

ఇక్కడ, పశుసంవర్ధక సేవలు లభిస్తాయన్నారు. మార్కెటింగ్ ఇంటలిజెన్స్‌ద్వారా ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు ధరవరలపై సమగ్ర సమాచారం లభిస్తుందన్నారు.రైతులకు సాగు,సస్యరక్షణ చర్యలతో పాటు,ఆధునిక వ్యవ సాయ విజ్ఞానానికి సంబంధించి ఇక్కడ శిక్షణ ఇస్తారన్నారు.ఇంటి గ్రేటెడ్ కాల్ సెంటరు నెంబరు 155251 ద్వారా రైతులకు సలహాలు,సూచనలు లభిస్తాయని తెలి పారు. రైతుల తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందిస్తేనాకే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్టు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విష యంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచా రాన్ని అందించాలన్నారు.వ్యాపారుల వివరాలు కూడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు.

# రాజధానిలో రైతులకు 15న ప్లాట్ల కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజధాని అమరావతి నిర్మాణానికి భూము లిచ్చిన రైతులో సమస్యాత్మక ప్లాట్లు పొందినవారికి సీఆర్డీఏ ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇచ్చేందుకు ఈ నెల 15 ఈ-లాటరీ విధానం అమలు చేస్తున్నట్లు అధి కారులు ప్రకటించారు.రాజధాని భూసమీకరణలో పొలాలిచ్చిన రైతుల్లో భూసమీకరణకు విముఖత చూపిన కొందరి భూముల్లో నివాస,వాణిజ్య ప్లాట్లు వచ్చాయి.తమకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించా లని రైతులు సీఆర్డీఏను కోరారు.ఇటువంటివి 2,243 ప్లాట్లు ఉన్నట్లు సీఆర్డీఏ గుర్తించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్లాట్లు కలిగిన ఉన్న 679మంది రైతులకు సీఆర్డీఏ రెండు విడతలుగా నోటీసులు పంపించి.రైతులు అంగీ కారంతెలిపితే భూసేకరణ భూముల్లోఉన్న ప్లాట్లను రద్దు చేసి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తామని వాటిలో పేర్కొంది.44మంది రైతులు మాత్రమే ప్రత్యామ్నాయ ప్లాట్లుకు అంగీకారం తెలిపారు. వారికి ఈ నెల15న విజయవాడలో ఈ- లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయిస్తారు.



వికసిత భారత్ కేలండర్, బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

# తొమ్మిదేళ్లలో ప్రగతి ఘనం

≫ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ విశాఖ అర్బన్ ప్రాంతంలో వికసిత భారత సంకల్పయాత్ర ప్రారంభించామన్నారు. 80 ప్రదేశాలను గుర్తించా మని, రోజుకు రెండు ప్రదేశాలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఆదేవిధంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు అర్హత ఉండి లబ్ధిపొందని లబ్ధిదార్లును ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఈ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్స్‌లో ఏతో వైజాగ్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణ, జన ఔషధ కేంద్రం, జనరిక్ మందులు, పీఎం స్వనిధి, పోషన్ అభియాన్, ఆయుష్మ్యాన్ భారత్, ఆధార్ కేంద్రం , సీఎంయు వై ఉజ్వల స్టాల్‌లను కేంద్ర మంత్రి సందర్శించారు.

2024 మసంవత్సరం వికసిత భారత్ కేలండర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బ్యాంకింగ్ రంగంలో అర్హుల అవార్డ్ గ్రహీత ఐయురామిరెడ్డిని సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను జిల్లా కలెక్టర్ మల్లికార్జున శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్, జిల్లా అధికార్లు, ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

≫ పూర్తి ఉద్యోగ ప్రకటనను సంబంధిత వెబ్‌సైట్ నెట్‌లో చూడాల్సి ఉంటుంది.తమ పరిధిలోని ఆస్పత్రుల్లో శాశ్వత, కాంట్రాక్టు విధానంలో స్పెష లిస్ట్ వైద్యుల నియామకానికి వాక్ ఇన్ రిక్రూట్ మెంట్‌తో పాటు గిరిజన ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ వైద్యుల ఖాళీలను బిడ్డింగ్ విధానంలో అధికవేత నంతో నియమించేందుకు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ అధికారులు తెలిపారు.ఖాళీల భర్తీకి ఈ నెల11వ తేది నుంచి తాడేపల్లి డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కార్యాలయంలో వాక్ ఇన్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తారు.

బిడ్డింగ్ విధానంలో నియామకానికి ఆసక్తి చూపే వైద్యులు నిర్ణీత తేదిల్లో వాకింగ్ రిక్రూట్‌మెంట్‌హా వేదిక వద్ద తమ కొటెషన్లు సీల్డ్ కవర్లో ఇవ్వాలని సూచించారు.

# తుఫాన్ బాధిత రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి అన్నారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన స్వామిని దర్శించిన అనంతరం ఆయనకు స్వామి వారి ఫోటో తీర్థ ప్రసాదాలు ఆశీస్సులు అందజేశారు. మిచౌంగ్ తుఫాను బాధిత రైతుల సమస్యలను సీఎస్ దృష్టికి చిర్ల జగ్గిరెడ్డి తీసుకు వెళ్ళడంతో స్పందించిన జవహర్ రెడ్డి మిచౌంగ్ తుఫాను కారణంగా భారీ వర్షాలకు నష్టపోయిన ఆత్రేయపురం మండలం లొల్ల, మెర్లపాలెం గ్రామాల్లో ఆయన రైతులను కలిసి, నష్టాల వివరాలు అడిగి తెల్సుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతుల సమస్యలను సిఎస్ దృష్టికి తెచ్చారు. పంట కాలువలను ఆధునికరించాల్సిందిగా అందరు రైతులకు నష్ట పరిహారం అందేవిధంగా చర్యలు చేపట్టాల్సిందిగా ఇన్యూరెన్స్ కారణంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందదిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు, పంటల నష్టాలు వివరాలు చేపట్టిన చర్యలు గురించి సీఎస్‌కు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బాధిత రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. తడిచి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు.

# మహిళలకు బస్సులు ఫ్రీ

≫ సోనియాగాంధీ చొరవతోనే 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందని ఆయన చరిత్రను గుర్తుచేశారు. తెలంగాణ తల్లి అంటే సోనియా రూపం కనిపిస్తుందని నాది తెలంగాణ అని సగర్వంగా చెప్పుకొనే అవకాశం ఆమెనే కల్పించారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఇక నుంచి ఐదు లక్షల రూపాయల నుంచి 10 లక్షల వరకు వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఫ్రీబస్ సర్వీసులో టికెట్టు కొని ప్రయాణించిన సిఎం**

ఆర్టీసి ఉచిత బస్సు ప్రయాణించిన అనంతరం అసెంబ్లీ నుంచి మంత్రులు, మహిళా నేతలు బస్సులో ట్యాంక్ బండ్ వరకు ప్రయాణించారు. మహిళల కోసం ప్రారంభించిన ఫ్రీ బస్సు సర్వీసులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరూపాయల టికెట్టు కొని ప్రయాణించారు. అసెంబ్లీ ఆవరణ నుంచి బయలుదేరిన బస్సు టాంక్‌బండ్ అంబెద్కర్ విగ్రహం వరకు ప్రయాణం చేశారు. అక్కడి నుంచి తిరిగి అసెంబ్లీకి వస్తూ సిఎం రేవంత్‌రెడ్డి 10 రూపాయల బస్ టికెట్ కొన్నారు.

**నిఖత్ జరీనాకు రూ.2కోట్ల చెక్ అందజేత**

తెలంగాణ నిజామాబాద్ బిడ్డ బాక్సింగ్‌లో వరల్డ్ చాంపియన్, కామన్‌వెల్త్ గోల్డ్ మెడలిస్ట్ నిఖత్ జరీనాకు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్లు చెక్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు సిఎస్ శాంతి కుమారి, ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

# 3 నెలలు ఓపికపట్టండి

≫ నలో ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిపామన్నారు. అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులు, హేచరీలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును రూ.1.50కు అందిసా_ మని మేం అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, హేచరీస్ దెబ్బతినకుండా అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హేచరీలు ఉన్న ప్రాంతంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని లోకేష్‌చ భరోసా ఇచ్చారు. శ్రీరాంపురం గ్రామస్థులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ కోసం మా గ్రామ రైతుల నుండి భూమిని సేకరించారు. సెజ్‌కు భూములిచ్చిన రైతుల్లో కొంతమందికి అన్యాయం జరిగిందని వైసిపీ అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి ఒక్క పక్కా ఇళ్లు కూడా రాలేదని భూమి తీసుకున్న రైతులకు జాబ్ కార్డులు ఇచ్చారు. కానీ నేటికీ ఈ జాబ్ కార్డులపై ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా వచ్చిన పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వలేదని సెజ్‌కు భూములిచ్చిన రైతుల పిల్లలకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగాలిచ్చి అన్యాయం చేస్తున్నారన్నారు. లోకేష్ స్పందిస్తూ రాష్ట్రాభివృద్ధికి ఉపకరించే ప్రధాన ప్రాజెక్టులకు భూములను త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని టిడిపి అధికారంలోకి వచ్చాక కాకినాడ సెజ్ ప్రాంతంలో పరిశ్రమలు రప్పించేందుకు చర్యలు తీసుకుంటామని జాబ్ కార్డులు పొందిన వారికి ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లులేని ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. పిఠాపురం నియోజకవర్గంలో పూర్తయిన యువగళం పాదయాత్ర తుని నియోజకవర్గంలోకి ప్రవేశించింది. లోకేష్‌కి ఘనస్వాగతం పలికిన తుని టిడిపి ఇంచార్జ్ యనమల దివ్య, టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో మెంబర్ యనమల రామకృష్ణుడు, టిడిపి నేతలు, కార్యకర్తలు, మధ్యాహ్నం జిఎంఆర్ హాస్పిటల్ సమీపంలో క్యాంప్ సైట్ వద్ద మత్స్యకారులతో ముఖాముఖి సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే సాయం జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇవ్వడం లేదని జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారులు వేటలో చనిపోతే సాయం కూడా ఇవ్వడం లేదని ఆవేదనతో తెలిపారు. ఫార్మా, కెమికల్ కంపెనీల వ్యర్థాలు సముద్రంలో కలవడం వలన మత్స్య సంపద తగ్గిపోతుందని టిడిపి హయాంలో బోట్లు, వలలు, జిపిఎస్ ఇతర సామాగ్రి సబ్సీడీలో అందించే వారన్నారు.

# అండగా ఉంటాం

≫ వచ్చి రైతులను నిలువునా ముచ్చిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు తిరిగి పంటలు సాగు చేసుకొనేందుకు వందశాతం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రజలు భారీగా తరలివచ్చారు. పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావు బాబుకు రైతుల తరపున సమగ్ర సమాచారం అందించారు.

## వారం - వర్జ్యం

తేది : 10-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
త్రయోదశి ఉ.6.54, స్వాతి ఉ.11.50,
వ.సా.5.31-7.09,
దు.సా.4.05-4.49
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఆత్మీయ వర్గానికి మీవంతు సహాయ సహకారాలను అందిస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**వృషభం :** బాకీలను కొంత వరకు తీరుస్తారు. కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచనలు సాగిస్తారు.

**మిథునం :** గృహ నిర్మాణ సంబంధమైన విషయాలు వేగం పుంజుకుంటాయి. వస్తు యోగం.

**కర్కాటకం :** వ్యక్తిగత పురోభివృద్ధిని సాధించడానికి ప్రాముఖ్యతనిస్తారు. హాస్య ప్రియత్వం కలిగి ఉంటారు.

**సింహం :** అనుకున్న చోట అనుకున్న విద్యను అభ్యసించడానికి అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మిత్ర బృందాలతో కలిసి వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. క్రీడల పట్ల ఆసక్తిని కలిగి ఉంటారు.

**తుల :** భాగస్వామ్య వ్యాపారస్తులకు ప్రతి కూలం. సంస్థాపరమైనటువంటి చర్చలను సాగిస్తారు. దైవదర్శనం.

**వృశ్చికం :** పలుకుబడిని ఉపయోగించి పనులను సానుకూల పరచుకోగలుగుతారు. ధనలాభం.

**ధనుస్సు :** సుదూరప్రాంత ప్రయాణాలలో సాంకేతిక లోపాలు చోటు చేసుకుంటాయి.

**మకరం :** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలకు ప్రాముఖ్యతనిస్తారు. రహస్య ఋణం చేస్తారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**మీనం :** ఇతరుల ప్రమేయం లేకుండానే ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:09/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 313408
2nd Prize Rs.7000/- 17681
3rd Prize Rs.3500/-
09821 16392 17930 27643 34153
63023 70350 72781 73695 83711
4th Prize Rs.200/-
0040 1443 2643 4975 6409 6781 7376
7628 8722 9452
5th Prize Rs.100/-
0893 2411 2442 2828 3429 4446 4460
5567 6368 9073
6th Prize Rs.50/-
0191 1693 3271 4771 6020 7670 9282
0254 1750 3349 4812 6073 7732 9403
0343 1822 3461 4887 6244 7901 9412
0465 2181 3598 4904 6364 7948 9419
0859 2186 3709 4937 6373 7954 9530
0886 2214 3714 4949 6385 8108 9542
0983 2246 3735 4950 6408 8302 9720
1139 2281 3753 4959 6492 8459 9824
1212 2578 3822 5110 6942 8547 9826
1252 2580 4032 5177 7058 8749 9993
1325 2757 4101 5311 7106 8809
1400 2806 4172 5665 7252 8831
1538 2880 4336 5684 7380 8891
1554 2925 4523 5703 7399 9077
1653 3227 4594 5980 7475 9214

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 999905
2nd Prize Rs.7000/- 60761
3rd Prize Rs.3500/-
28655 37402 63981 64339 64865
66609 72415 79906 81493 95432
4th Prize Rs.200/-
2086 2571 2746 3530 4231 7020 7631
8080 8152 9196
5th Prize Rs.100/-
1703 1854 1909 4222 4337 7391 8369
8794 9612 9636
6th Prize Rs.50/-
0037 1583 3466 5009 6533 8349 9204
0113 1625 3587 5174 6584 8355 9274
0215 1664 3609 5189 6716 8460 9338
0249 1897 3665 5200 6804 8465 9387
0403 2321 3669 5260 6962 8479 9508
0501 2331 3939 5287 7011 8490 9728
0748 2424 4005 5439 7121 8661 9741
0860 2486 4063 5621 7248 8698 9898
0870 2591 4154 5810 7259 8705 9932
0875 2648 4199 5898 7374 8736 9936
0877 2714 4347 5973 7498 8975
0985 2999 4753 5990 7754 9008
1020 3105 4820 6037 8176 9022
1235 3106 4835 6118 8247 9039
1280 3393 4959 6355 8272 9074

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:09/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 385829
2nd Prize Rs.7000/- 53491
3rd Prize Rs.3500/-
02556 05287 08847 42767 63836
65431 83143 91884 94095 95746
4th Prize Rs.200/-
2506 2918 3215 4270 4666 4954 6194
6835 7887 9736
5th Prize Rs.100/-
0019 1780 4382 4778 5105 5114 5556
7532 7920 9400
6th Prize Rs.50/-
0061 1299 2712 4400 5710 7226 8797
0165 1403 2878 4541 5748 7262 8833
0288 1656 2885 4702 5837 7359 8857
0314 1674 3013 4844 5926 7413 8915
0370 1796 3381 4854 5938 7662 9094
0381 1858 3822 4892 5940 7943 9218
0431 1872 3835 5091 6029 7980 9314
0479 2004 3926 5299 6065 8074 9660
0503 2132 3974 5333 6307 8236 9731
0663 2290 3977 5340 6441 8328 9775
0703 2428 3987 5450 6596 8410
0775 2533 4004 5488 6717 8494
0835 2592 4036 5563 6935 8530
0993 2653 4109 5574 7001 8575
1150 2665 4337 5608 7184 8710

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 229782
2nd Prize Rs.7000/- 83564
3rd Prize Rs.3500/-
15685 33379 37242 39379 42508
50895 55848 64304 80280 87755
4th Prize Rs.200/-
0624 2242 3558 3877 4860 5514 5963
7235 7717 8356
5th Prize Rs.100/-
0019 1299 4115 4651 4912 5504 7127
7429 8187 9654
6th Prize Rs.50/-
0034 1747 2654 4150 6043 7504 8899
0160 1842 2672 4270 6211 7514 8922
0164 1890 2851 4292 6241 7772 9133
0194 1900 3001 4313 6389 7813 9147
0596 2048 3035 4655 6506 7830 9167
0701 2262 3181 4716 6635 7851 9294
1060 2278 3184 4900 6830 8107 9649
1068 2306 3232 5104 6857 8177 9756
1260 2405 3398 5112 6859 8290 9898
1313 2420 3479 5326 6893 8448 9999
1470 2425 3595 5399 6957 8451
1525 2509 3660 5487 7187 8580
1541 2544 3904 5558 7398 8632
1618 2611 3981 5587 7403 8821
1671 2649 4072 5649 7485 8835

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 491219
2nd Prize Rs.7000/- 48064
3rd Prize Rs.3500/-
10119 23315 24009 47450 56449
72405 73921 76338 77723 78464
4th Prize Rs.200/-
0019 0815 2124 2439 3189 4896 5052
5286 6331 8142
5th Prize Rs.100/-
0241 1835 2899 3388 3565 3870 4643
5627 8339 8743
6th Prize Rs.50/-
0109 2241 3735 5197 6784 7742 8971
0286 2266 3773 5260 6807 7749 9008
0432 2390 3845 5300 6850 7814 9012
0617 2466 3896 5355 6851 7984 9185
0690 2513 3967 5485 6854 8103 9252
0695 2529 4210 5520 6892 8253 9370
0733 2796 4339 5562 7124 8368 9430
1061 3022 4343 5615 7206 8378 9755
1395 3040 4371 5695 7297 8476 9796
1545 3158 4605 6131 7468 8542 9903
1712 3171 4642 6207 7567 8554
1811 3234 4877 6255 7591 8577
1834 3338 4929 6323 7614 8611
1974 3457 5001 6525 7616 8791
2194 3660 5074 6606 7689 8917

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 795332
2nd Prize Rs.7000/- 19521
3rd Prize Rs.3500/-
05306 20243 20488 25718 32437
40536 47971 56575 67404 89921
4th Prize Rs.200/-
0005 0501 0698 1341 2403 5107 5205
5610 8863 9423
5th Prize Rs.100/-
0265 1093 1458 3715 4690 5366 6981
7462 8183 8273
6th Prize Rs.50/-
0013 1027 2221 3686 5330 6814 8056
0031 1079 2252 3713 5431 6831 8119
0068 1094 2397 3818 5471 7171 8520
0073 1143 2413 3824 5715 7323 8543
0149 1279 2511 3868 6079 7359 8548
0246 1586 2536 3995 6088 7461 8616
0253 1607 2726 4092 6121 7491 8739
0279 1710 2799 4420 6134 7521 8785
0411 1771 2861 4427 6380 7588 8809
0436 1846 2897 4437 6434 7644 9451
0686 1879 3105 4525 6599 7652
0702 1888 3136 4633 6608 7728
0761 1889 3255 4699 6662 7995
0922 2126 3394 4927 6669 8021
1007 2168 3576 5170 6802 8023

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:09/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 622747
2nd Prize Rs.7000/- 57073
3rd Prize Rs.3500/-
20152 31502 54965 62286 66782
73866 75357 85751 91342 93487
4th Prize Rs.200/-
1270 2707 3608 4133 4854 4981 5479
7025 8573 8758
5th Prize Rs.100/-
1942 3459 3549 4220 4259 5335 5730
8264 8718 9021
6th Prize Rs.50/-
0142 2216 3935 5580 6644 8208 8972
0512 2223 4074 5600 6653 8382 9036
0562 2355 4137 5650 6870 8429 9116
0670 2469 4490 5793 6895 8452 9261
1037 2972 4503 5839 6903 8456 9429
1473 2989 4575 5871 6914 8469 9536
1548 3080 4618 5928 6990 8541 9541
1668 3415 4628 5986 7003 8550 9718
1693 3477 4680 6098 7115 8552 9875
1738 3705 4683 6116 7332 8643 9938
1748 3740 4824 6173 7577 8652
1803 3807 4985 6191 7788 8764
1820 3828 5184 6255 7804 8886
1864 3881 5242 6373 7942 8927
2205 3887 5359 6378 8185 8939

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 173633
2nd Prize Rs.7000/- 72710
3rd Prize Rs.3500/-
10988 33151 34558 50159 51979
53452 58477 63283 67339 98356
4th Prize Rs.200/-
1406 1503 1924 2229 3491 3567 5423
6183 7662 8952
5th Prize Rs.100/-
0311 4519 4930 4937 5311 5486 5853
6414 7293 7944
6th Prize Rs.50/-
0044 0932 2599 3746 5401 7663 9199
0205 1026 2625 3902 5567 7890 9285
0244 1081 2808 4127 5668 7896 9419
0284 1380 2809 4175 5675 8073 9454
0351 1512 2828 4212 5685 8193 9475
0463 1653 2921 4232 5774 8352 9586
0565 1759 3035 4257 5807 8482 9770
0618 1798 3153 4289 5842 8569 9786
0627 1966 3263 4339 6210 8653 9821
0635 2027 3279 4352 6221 8722 9877
0676 2187 3350 4403 6462 8758
0682 2275 3423 4492 6496 8783
0718 2302 3424 4547 6641 9061
0807 2364 3465 4585 7186 9086
0905 2491 3503 4954 7507 9133

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:09/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 822546
2nd Prize Rs.7000/- 36921
3rd Prize Rs.3500/-
16102 19087 22348 30348 30624
34981 52820 74880 78151 89244
4th Prize Rs.200/-
0547 1289 3182 3353 4483 5399 5855
6092 6380 9523
5th Prize Rs.100/-
0369 1061 3106 4138 5554 6488 6782
7356 7497 7844
6th Prize Rs.50/-
0128 1237 3523 4413 7026 8003 8825
0163 1248 3740 4648 7056 8083 8846
0195 1447 3864 4773 7146 8102 8990
0207 1483 3898 4987 7169 8183 9030
0370 1530 3902 5375 7216 8262 9224
0462 1710 3904 5527 7258 8319 9412
0530 1767 3923 5663 7285 8321 9463
0588 1811 3935 5827 7349 8369 9607
0605 2005 3944 5830 7478 8554 9616
0627 2191 3972 5873 7586 8560 9728
0911 2284 4051 6170 7612 8759
1109 2445 4105 6311 7797 8779
1145 2686 4106 6568 7859 8795
1160 2819 4139 6627 7866 8808
1229 3354 4195 6717 7885 8814

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 943361
2nd Prize Rs.7000/- 56596
3rd Prize Rs.3500/-
21950 32682 41198 41505 45204
53142 59769 64406 76250 99577
4th Prize Rs.200/-
0875 1913 2087 3701 4968 5728 6262
6508 9386 9712
5th Prize Rs.100/-
0454 0983 1561 2582 2748 3516 3996
4557 5750 9068
6th Prize Rs.50/-
0165 1328 2835 5040 5766 7078 8481
0314 1451 3124 5052 5771 7106 8501
0413 1482 3159 5129 5869 7217 8611
0439 1707 3189 5147 5871 7360 8885
0516 1807 3230 5236 6066 7558 8949
0524 1808 3332 5244 6117 7669 9184
0526 1818 3439 5415 6273 7753 9355
0551 1879 3592 5445 6297 7776 9555
0636 2004 3613 5476 6545 7890 9905
0843 2031 3838 5519 6562 7994 9929
0862 2122 3881 5522 6590 7995
0981 2359 4633 5557 6654 8098
1027 2439 4730 5644 6691 8187
1181 2565 4894 5720 6910 8304
1247 2569 4961 5729 6917 8314

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 952466
2nd Prize Rs.7000/- 85150
3rd Prize Rs.3500/-
17767 28263 28723 39438 41118
52212 63363 74223 85669 96438
4th Prize Rs.200/-
0007 0443 1109 1227 3008 5155 8367
8845 8968 9277
5th Prize Rs.100/-
0499 0693 1143 1502 2151 2781 6358
6651 6866 7587
6th Prize Rs.50/-
0023 1905 2927 4751 6075 7743 8926
0169 2109 2964 4760 6280 7755 9429
0295 2239 3018 4764 6520 7839 9432
0566 2255 3226 4868 6677 7843 9447
0819 2340 3431 4896 6700 7847 9655
1074 2443 3551 5116 6760 8021 9680
1119 2496 3559 5119 6781 8035 9757
1322 2533 3881 5156 6798 8161 9793
1413 2577 3964 5306 7212 8173 9888
1724 2591 3996 5539 7253 8351 9989
1796 2600 3997 5634 7426 8424
1811 2609 4147 5643 7504 8450
1848 2903 4174 5731 7571 8552
1877 2914 4200 5850 7649 8573
1880 2923 4640 5974 7664 8782

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 816925
2nd Prize Rs.7000/- 62107
3rd Prize Rs.3500/-
16422 27632 38937 49330 51401
62594 73229 73813 84749 95715
4th Prize Rs.200/-
0636 1721 4738 5625 6022 6494 6589
7538 7858 8333
5th Prize Rs.100/-
0405 2004 2289 2363 4221 4532 5574
5896 7207 9412
6th Prize Rs.50/-
0146 1666 3679 5360 6991 8071 9270
0372 1690 3681 5412 7014 8391 9290
0538 1754 3936 5476 7120 8399 9414
0749 1840 4149 5514 7122 8414 9415
0778 2091 4214 5712 7124 8433 9620
0784 2233 4292 5746 7149 8530 9696
1006 2239 4527 5779 7218 8585 9828
1056 2395 4622 5780 7355 8595 9836
1059 2411 4743 5878 7480 8678 9930
1153 2457 4831 5944 7550 8759 9943
1259 2535 4871 5978 7711 8835
1386 2651 4909 6107 7792 8863
1583 2702 5227 6366 7844 9102
1643 2788 5236 6514 7970 9187
1647 3499 5272 6916 8017 9269

# అంతర్జాతీయ స్థాయిలో సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి

## రైల్వేమంత్రి అశ్వనివైష్ణవ్

### అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

**సింహాచలం డిసెంబర్ 12 ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీవరహాలక్ష్మీన్ర సింహాస్వామి వారి కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్‌ని పరిశీలించి అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సింహాచలం దేవాలయ సంప్రదాయం ప్రతిబించేలా నిర్మాణానికి రూపకల్పన చేస్తామని చెప్పారు. సింహాచలం దేవాలయ అభివృద్ధి ప్రసాద్ పథకం ద్వారా 54 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అంశాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. భారతీయ సంస్కృతి,సంప్రదాయాలకు పెద్ద పీట వేసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే కేదార్‌నాథ్, వారణాసి దేవాలయాలు అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి 60వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉత్సాహంగా ముందుకు వచ్చి స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. 106 కోట్ల రూపాయలు నిధులు విడుదలచేశామని చెప్పారు. తొలిసారి సింహాచలంసందర్శించానని స్వామివారి దర్శనం బాగా జరిగిందని అందరికి ధన్యవాదాలు చెప్పారు.



**సింహాద్రినాధుని దర్శించుకున్న ప్రముఖులు**

కేంద్రరైల్వేశాఖ మంత్రి అశ్వని వైష్ణవ్, ఎం.పి జివీల్ నరసింహారావు, భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, హైకోర్టు న్యాయమూర్తి బి.శ్యామ్ సుందర్, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ శనివారం స్వామివారిని దర్శించుకున్నారు.



గోల్డ్‌మెడల్స్ సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల ప్రతినిధులు

# 3 గోల్డ్ మెడల్స్ సాధించిన గుత్తి పిఆర్ఆర్ కాలేజ్ విద్యార్థి

**అనంతపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురంజిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల విద్యార్థి ఎస్కే యూనివర్సిటీ నిర్వహిస్తున్నటువంటి ఆటల పోటీలలో అనంతపురం ఎస్కేయూ గ్రౌండ్‌లో నిర్వహించిన అథ్లెటిక్ పోటీలలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థి జె.జయసాయి సుభాష్ రన్నింగ్‌లో 400 మీటర్స్‌లో ప్రథమస్థానం విజేతగా, 800 మీటర్లలో ప్రథమ స్థానం విజేతగా, అదే విధంగా త్రో డిస్క్‌లో ప్రథమ స్థానం ప్రతిభ కనబర్చడంతో మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల యాజమాన్యం డాక్టర్ పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి, సింధూర, క్యాంపస్ ఇన్‌చార్జ్ సంపత్‌రెడ్డి, ఎంఆర్ శ్రీకాంత్‌రెడ్డి, గోల్డ్ మెడల్ సాధించినటువంటి విద్యార్థికి అభినందనలు తెలపడం జరిగింది. అదే విధంగా క్రీడా రంగంలో విద్యార్థులను ఉన్నత భవిష్యత్తు కోసం తీర్చి దిద్దుతున్నటువంటి పిటి రవికుమార్‌ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఎంబిఏ కళాశాల ప్లేస్‌మెంట్ ప్రతినిధి బాబా ఫకృద్దీన్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న సిఎం

## ఎన్నికలు సమీపిస్తున్నా ఓటర్ల జాబితా ప్రక్షాళన కొలిక్కి రాకపోవటానికి కారణం వైఎస్సార్సీనే

### టిడిపి సీనియర్ నేత కిమిడి కళావెంకట్రావు ధ్వజం



**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత కలిగి ఓట్లను తొలగించేందుకు నియోజకవర్గాలవారీగా టార్గెట్‌లు పెట్టి మరీ తొలగించటం వైకాపా ప్రభుత్వం అప్రజాస్వామిక చర్యలకు నిదర్శనమని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వ యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి మరీ ఓట్లు తొలగింపుపై టార్గెట్లు విధించటం దుర్మార్గమన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతో తాడేపల్లి ప్యాలెస్‌లో నిద్రలేని రాత్రులు గడుపుతూ రాజ్యాంగ నిబంధలను తుంగలో తొక్కుతూ పెద్దఎత్తున ఓట్ల జాబితాలో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి నియోజకవర్గంలో టార్గెట్‌లు పెట్టి ప్రతిపక్షాల ఓట్లు తొలగించే కుట్రలకు ప్రభుత్వం తెరతీసిందన్నారు. మరోవైపు పోలింగ్ కేంద్రాల్లో ప్రతిపక్ష ఓటర్లను ఇష్టానుసారంగా మార్చేశారన్నారు. ఏ బూత్‌లో చూసినా బోగస్ ఓట్లే దర్శనమిస్తున్నాయని అన్నారు. ఒకే కుటుంబంలోని ఓట్లు వివిధ పోలింగ్‌కేంద్రాలకు మార్పు చేశారని, ఓటర్ల జాబితాలో పేర్లు తారుమారు చేశారన్నారు. ఫొటోలు ఒకేలా ఉన్నాయంటూ ఓటర్లకు నోటీసులు ఇచ్చి తొలగిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో ఇప్పటికీ 8.5 లక్షల అనర్హుల ఓట్లు ఉన్నాయన్నారు. నకిలీ ఓట్లు 4.30లక్షలు, మృతుల ఓట్లు 4.20 లక్షలు ఉన్నాయన్నారు. ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రక్షాళన చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు పెడుతున్నా, ఫలితం లేకపోవటానికి కారణం వైకాపా పార్టీనే కారణమన్నారు. ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు అయిన ఓటుహక్కును ప్రజలకు లేకుండాచేస్తున్న వైకాపా ప్రభుత్వ చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. ఎన్నికలకు మూడు నెలలు కూడా లేని సమయంలో కూడా గంపగుత్తగా ఫామ్7 లు నమోదు చేస్తున్నారని అన్నారు. ఇంత పెద్దఎత్తున ఒక రాజ్యాంగ సంస్థను తప్పుదోవ పట్టించటం గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. అధికార పార్టీ నాయకులు తెల్లకాగితంపై పేర్లు రాసేస్తే ఇఓఆర్‌లు, డిఇఓలు ఏవిధంగా ఓట్ల నమోదు చేస్తారు? అని ప్రశ్నించారు..జగన్‌రెడ్డి పులివెందుల లో ఒక్క రోజు నివాసం లేకపోయినా ఆయన ఓటుమాత్రం పులివెందులలోనే ఉండాలి, సామాన్యుల ఓట్లు మాత్రం తొలగించాలా? అని నిలదీశారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయటమే అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నతరుణంలో వైకాపానాయకులు అధికారులపై ఒత్తిడి చేసి ఓట్ల అక్రమాలకు పాల్పడటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎన్నికల అధికారులు అధికార పార్టీ ప్రలోభాలకు తలొగ్గకుండా చట్టబద్ధంగా వ్యవహరించాలని కళా వెంకట్రావు కోరారు.

## చేతగాని సిఎం రాష్ట్రానికి అవసరమా?: లోకేష్

**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** యువగళం పర్యటనలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శనివారం రాత్రి ఆసక్తికర పోస్ట్‌చేశారు. వివరాలిలా ఉన్నాయి .తుని నియోజకవర్గం పెరుమాళ్లపూరంలో జగన్ చుట్టారని పేర్కొన్నారు. 90శాతం ఫిష్‌ఆంధ్రా అవుట్‌లెట్లు ఫినిష్ అయ్యాయని,..అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామనిచెప్పి అయిదేళ్ల పుణ్యకాలమూ పూర్తయిందన్నారు. నమ్మకద్రోహం, అబద్ధాలు,




సర్కారు ఫిష్ ఆంధ్ర పేరుతో ఏర్పాటు చేసి చేపలదుకాణం ఎదురుగా ఉండి సెల్ఫీ దిగి పంపారు.. పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోలివ్వటం చేతకాని జగన్‌రెడ్డి,... మత్స్యకారుల పొట్టగొట్టే కార్యక్రమానికి శ్రీకారం వంచనకు ప్యాంటు షర్టు వేస్త జగన్ అంటూ పేర్కొన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని ఇటాంటి చేతగాని సిఎం రాష్ట్రానికి అవసరమా? 'వై ఎపి నీడ్స్ జగన్?!' అంటూ లోకేష్ పోస్ట్‌చేశారు.

# తిరుమల సమాచారం



## అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం

### తిరుమలలో బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్‌యాదవ్, ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుడు,బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ కుటుంబం శనివారం వేకువజామున తిరుమలకు విచ్చేశారు. స్వామివారి సుప్రభాతసేవలో సాంప్రదాయ దుస్తులు ధరించి, తలనీలాలు మొక్కులు తీర్చున్నారు. తిరుమల బాలాజీ మహిమాన్విత దేవుడని, ఆయన దర్శనంతో మనసు ఆనందంగా ఉందన్నారు. తెల్లవారుజామున స్వామివారి సుప్రభాతసేవ లో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలోవేదపండితులువేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వెంకన్న సేవలో విశ్వేశప్రసన్న తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం ఉడిపి ఫెజావర్ మఠంపీఠాధిపతి విశ్వేసప్రసన్న తీర్థస్వామిశిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజ స్తంభానికి మొక్కారు.

సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బిఆర్ఎస్ హయాంలో వేలకోట్ల అవినీతి


### తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం తాగు,సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో భారీగా వేలకోట్ల రూపాయలు అవినీతి చేసిందని, అందుకే రాష్ట్రప్రజలకు తాగు,సాగునీరు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆరోపించారు. భారీగా నిధులు ఖర్చుచేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం పనులు మాత్రం పూర్తిచేయలేకపోయిందన్నారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్రమంత్రులు కెటిఆర్, హారీశ్‌రావు నీటి ప్రాజెక్టుల్లో జరిగిన అవినీతి, అన్యాయానికి కారణమన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, మిషన్ భగీరథ పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు పక్కదారపట్టించి పనులు గాలికొదిలేశారని ఆరోపించారు. దీనివల్ల తెలంగాణలో రాష్ట్రప్రజలు నేటికీ నీటి ప్రాజెక్టులు నీటిని వినియోగించుకోలేకపోతున్నామని, ప్రజల నిధులు పక్కరాష్ట్రాలకు కెసిఆర్ తరలించారని అన్నారు. తెలంగాణారాష్ట్ర ప్రజలు అందుకే కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించి, పట్టం కట్టారన్నారు. తెలంగాణాలో ప్రజా పాలన సాగిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కలసి సమిష్టిగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మంచిపాలన అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. చాలా రోజుల తరువాత తిరుమలకు వచ్చానని, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వంఏర్పాటైనందున వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నానని వివేక్‌తెలిపారు.



తన సొంత నియోజకవర్గం ప్రజలకు మంచి పాలన అందిస్తానని, వారికి అందుబాటులో ఉంటానని అన్నారు. శనివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన వివేకానంద తెల్లవారుజామున స్వామివారి సుప్రభాతసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## జ్యుడీషియల్ ప్రివ్యూకు స్విమ్స్ఆస్పత్రి భవనాల పునరుద్ధరణ పనుల టెండర్



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతిలో నడుపబడుతున్న శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞానసంస్థ(స్విమ్స్) ఆస్పత్రి భవనాల పునరుద్దరణ పనులు చేపట్టేందుకు టెండరు డాక్యుమెంట్లను జ్యుడీషియల్ ప్రివ్యూకు సమర్పించారు. 197కోట్ల రూపాయలు అంచనాతో తిరుపతి స్విమ్స్ ఆస్పత్రి ఆధునీకరణ, అభివృద్ధిపనులు చేపట్టే ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటూ ఈనెల 18వతేదీ సాయంత్రం 5గంటలలోపు తెలియజేయాలని కోరారు. తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాల పరిసర ప్రాంతాల రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించడానికి స్విమ్స్ ఆస్పత్రి పునరుద్దరణ పనులు చేపట్టేందుకు గతనెలలో టిటిడి పాలకమండలి ఆమోదించిన విషయం విదితమే.

ఈ ప్రాజెక్టుపనులకు సంబంధించి ఏవైనా సలహాలు, అభ్యంతరాలు ఉంటే ఎపి జ్యుడీషియల్‌ప్రివ్యూఅట్‌దిరేట్‌ఆఫ్ జిమెయిల్. కామ్, సిఇటిటిడిటిపిటిఅట్‌దిరేట్‌ఆఫ్ జిమెయిల్. కామ్ మెయిల్‌ద్వారా తెలియజేయాలి. ఇతర వివరాలకు జ్యుడీషియల్‌ప్రివ్యూ. ఎపి. జిఓవి. ఇన్. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల. ఓఆర్ జి"వెబ్‌సైట్లు సంప్రదించాల్సి ఉంటుందని టిటిడి వెల్లడించింది.

# పెళ్లి విందు భోజనం వికటించి మహిళ మృతి

### ఇరవై మందికి అస్వస్థత, ఆరుగురి పరిస్థితి విషమం, నల్లబొడ్లూరు గ్రామ వివాహ విందులో ఘటన



తెప్పల జానకమ్మ(ఫైల్)



ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న బాధితులు

**మందస (శ్రీకాకుళం జిల్లా), డిసెంబర్ 9 ప్రభాతవార్త:** వివాహ విందు భోజనం వికటించి ఓ మహిళ మృతి చెందగా సుమారు ఇరవై మంది అస్వస్థతకు గురి కాగా, మరో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన శ్రీకాకుళం జిల్లా మందస మండలం బాహాడపల్లి పంచాయతీ పరిధిలో నల్లబొడ్లూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు, వైద్యులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మందస మండలం బాహాడపల్లి పంచాయతీ పరిధిలో నల్లబొడ్లూరు గ్రామంలో ఓ వివాహ వేడుక జరిగింది. మధ్యాహ్నం విందు భోజనాలు అనంతరం మిగిలిన ఆహార పదార్థాలు, చికెన్ మరియు వైట్ రైస్‌ను రాత్రి విందు భోజనాలకు ఉపయోగించారు. రాత్రి విందు భోజనంకు నల్లబొడ్లూరు, బేతాళపురం గ్రామస్తులు పలువురు వేడుకలకు హాజరయ్యారు. విందు భోజనం వికటించి సుమారు 20 మంది అస్వస్థతకు గర్వగా ఆరుగురి పరిస్థితి విషమంగా మారడంతో సిహెచ్‌సి హరిపురం, కాశీబుగ్గ సిహెచ్‌సిలో చేరి వైద్యం పొందుతున్నారు. వీరిలో మందస మండలం బేతాళపురం గ్రామానికి చెందిన తెప్పల జానకమ్మ (35) తీవ్ర అస్వస్థతకు గురై హరిపురం సిహెచ్‌సిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రకాష్‌వర్మ ప్రథమ చికిత్స అందించి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించాలని రిఫర్ చేశారు. మార్గ మధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందింది. మిగిలిన సుమారు 20 మందిలో ఆరుగురికి పరిస్థితి విషమంగా ఉంది. మిగతా వారందరూ కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. ఉత్సాహంగా జరుగుతున్నటువంటి వివాహ వేడుకలో ఈ విధంగా విషాదం చోటు చేసుకోవడంతో గ్రామస్తులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పెళ్లివిందు వికటించి విందుభోజనం చేసిన వారు అస్వస్థతకు గురికావడం, ఉద్దాన ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, ఎంపీపీ డాక్టర్ దానయ్యయాదవ్ బాధితులను ఓదార్చారు. వైద్య సేవలు సక్రమంగా అందే విధంగా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మందస ఎస్సై సిహెచ్ హరికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈ రాష్ట్రానికి పెద్దదిక్కు మీరే సర్...మీరే కావాలి

### చంద్రబాబుకు ఉద్వేగభరిత లేఖ రాసిన గ్రామీణ మహిళ

**అమరావతి, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులం బాగా నష్టపోయాం..చాలాఅలసిపోయాం..మీరే ఆదుకోవాలంటూ గ్రామీణ ప్రాంతానికి చెందిన మహిళ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు లేఖరాసింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో ఉన్న చంద్రబాబుకు పర్చూరుమండలం కొమ్మిరినేనివారిపాలెం గ్రామానికి చెం దిన మహిళ తన పేరు రాయటం ఇష్టంలేక పేరులేకుండా అందించింది. రాష్ట్రం బాగుండాలన్నా. మాబిడ్డల భవిష్యత్ బాగుండాలన్నా..మీరే కావాలంటూ మహిళ లేఖలో పేర్కొంది. చంద్రబాబుకులేఖ అందిస్తూ ఒకింత ఉద్వేగానికి లోనైంది. లేఖ సారాంశంఇలా ఉంది.దైవం మానుష రూపేణ అంటారు.. మీరే ఆ దేవుడి రూపాన వచ్చారు. ఏదో ఒకటి చేయండి. రైతులు చాలా అలసిపోయారు. ఈ రాష్ట్రం భవిష్యత్ బాగుండాలంటే మీరు గెలవాలి. మా పిల్లల భవిష్యతత్ బాగుండాలి అంటే మీరే గెలవాలి. ఈరాష్ట్రానికి పెద్దదిక్కు మీరే సర్.మీరే కావాలి. మీరు నిండు నూరేళ్లు పూర్తి ఆయుష్షతో వర్థిల్లాలి అంటూ మహిళ తన లేఖలో పేర్కొంది.

# దిట్టంతోనే వెంకన్న లడ్డూలు తయారీ

### నాణ్యతలో వైష్ణవబ్రాహ్మణుల నైపుణ్యం

**తిరుమల,డిసెంబరు9 ప్రభాతవార్త:** ఏడుకొండల వెంకటేశ్వరస్వామి పవిత్రత స్వామివారి లడ్డూ ప్రసాదాలను అంతేపవిత్రంగా భావించి పోటులో దిట్టంప్రకారమే తయారుచేస్తున్నామని ఆలయ పోటులో పనిచేస్తున్న వైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. తాము కొన్ని తరాలనుంచి పారంపర్యంగా స్వామివారి పోటులో లడ్డూల తయారీ జరుగుతోందన్నారు. లడ్డూ ప్రసాదం తయారీకి దిట్టంప్రకారమే నెయ్యి , శెనగపిండి, పంచదార, ఎండుద్రాక్ష,బాదం అన్ని ముడిసరుకులను వినియోగిస్తున్నామన్నారు. ఇటీవల కొద్దిరోజులుగా శ్రీవారి భక్తులు లడ్డూ ప్రసాదం నాణ్యత కొరవడిందని డయల్ యువర్ ఇవో కార్యక్రమానికి పిర్యాదు చేసిన విషయం విదితమే. దీనిపై టిటిడి పోటు కార్మికులతో కలిసి ఆలయ డిప్యూటీ ఇవో లోకనాథం, పోటు ఏఇవో శ్రీనివాసులతో కలిసి శనివారం సాయంత్రం లడ్డూనాణ్యతపై వైభవోత్సవ మండపంలో మీడియా ప్రతినిధులకు వివరించారు. తిరుమలకు శ్రీవేంకటేశ్వరస్వామి లక్షమంది భక్తులు వస్తుతన్నారని వీరికి అవసరమైన మేరకు రోజువారిగా ఆరులక్షల లడ్డూలు తయారుచేస్తున్నామన్నారు. లడ్డూల తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నామని వివరించారు. అధికారులుకూడా లడ్డూ నాణ్యతపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. పోటులో వైష్ణవ బ్రాహ్మణులు కొన్ని తరాలుగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ ప్రసాదం నాణ్యత తగ్గేప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు, తెలంగాణలో నూ ఆగమాగం చేసి అపార నష్టాలను కలుగ చేసింది. అకాల వర్షాలు అటు సామాన్య ప్రజలకు, ఇటు రైతులకు ఊహించని కష్టాలను తీసుకొచ్చింది. తుఫాను ప్రభావంకారణంగా తమి ళనాడు,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయమయ్యాయి.వర్షాలు ఆలస్యంగా రావడంతో ఈసారి ఖరీఫ్‌సీజన్ కూడా ఆల స్యంగానే మొదలైంది. దాంతో సరిగ్గా పంట చేతికి వచ్చేసమయానికి తుఫాను ముంచుకొ చ్చింది. పంట వర్షార్పణం కావడంతో రైతులు విషాదంలో మునిగిపోయారు. ఇక చెన్నైలోని లోతట్టుప్రాంతాలన్నీ పూర్తిగా జలమయమయ్యా యి. ఆయా రాష్ట్రాల్లోని ప్రధాన రహదారులన్నీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలు చోట్ల ఇళ్లలోకి వరద నీరుచేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెన్నై నగరంతో పాటు, పొరు గున ఉన్న కాంచీపురం, చెంగల్‌పట్టు, తిరువ ళ్లూరు సహా పలుజిల్లాల్లోనూ భారీవర్షం కురి సింది.తెలుగు రాష్ట్రాల్లో వివిధజిల్లాల్లో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని పండించిన పంట ఇంటికొచ్చే సమయానికి మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా ప్రస్తుతం మిచాంగ్ తుఫాను ప్రభావం అన్నదాతలపై తీవ్రంగా చూపిస్తోంది.వరిపంట రైతుల చేతికొచ్చే సమ యంకాగా, మరికొన్ని చోట్ల ఇప్పటికే వరికోతలు పూర్తిచేసి తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు, రహదారులు,ఖాళీస్థలాల్లో ఆరబోసుకున్నారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యాన్ని భద్రపరుచుకునే క్రమంలో టార్పాలిన్లు కప్పుకొని బోసిన ధాన్యాన్ని రక్షించుకునే ప్రయత్నం చేసి నప్పటికీ తుఫానుతీవ్రతవల్ల అవి నీటిపాల య్యాయి. కోసిన వరిచేలు పనల మీదఉండగా, మరికొన్ని చోట్లకోతకు సిద్ధంగా ఉన్న చేలు నేల వాలి నీటిపాలయ్యాయి. దీంతో ధాన్యం నాణ్యత దెబ్బతింటోంది.

# తుఫాను బీభత్సం..అపార నష్టం..

**సిహెచ్ వి వి రఘుబాబు**

తమిళనాడు, తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తం గా మిచాంగ్ తుఫాను బీభత్సం సృష్టించింది. ఈ సారి తుఫాను తీరందాటక ముందు, దాటిన తర్వాత అదే రీతిలో విరుచుకుపడింది. లక్షల ఎకరాల పంటలు నాశన మయ్యాయి. వేలకోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లింది. వందలాది గ్రామాలు జలమయం అయ్యాయి. వదుల సంఖ్య లో రోడ్లు తెగిపోయాయి. ప్రతీయేటా ప్రకృతి వైపరీత్యాలు, గోదావరి వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల్లో రైతులు తీవ్రంగా నష్టపోవడం పరిపాటిగా మారింది. దీనికి తోడు మరోపక్క వర్షాభావ పరిస్థితులు రైతులకు తీరని ఆర్థిక సమస్యలు కలుగచేస్తున్నాయి. వాస్తవానికి వానాకాలం సీజన్ (ఖరీఫ్) ప్రారంభంలో సరైన వర్షాలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడి పంటలను కాపాడుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా మెట్ట, ఏజెన్సీ ప్రాంతాల్లో కాల్వలు, చెరువులు, కుంటల పరిధిలో ఆయిల్ ఇంజిన్లు, ట్యాంకులు, పైపుల ద్వారా పొలాలకు నీరు పెట్టుకునేందుకు రైతులు అనేక వ్యయ ప్రయాసలకు గురయ్యారు. తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా నుండి శ్రీకాకుళం వరకూ దాదాపు అన్నిజిల్లాల్లో దీని ప్రభావం చూపించింది. నవంబరునెలాఖరుకే తిరుపతి, ఎస్పీఎస్సార్ నెల్లూరు జిల్లాల పరిధిలో వర్షాలు మొదలయ్యాయి. తిరుమలలోని డ్యాములన్నీ నిండిపోయా యి. నెల్లూరు జిల్లావ్యాప్తంగా రాకపోకలు స్తంభించిపోయా యి. రైలు, రోడ్డు మార్గాలకు ఆటంకం ఏర్పడింది. రేణిగుంట విమానాశ్రయంలో సర్వీసులన్నీ నిలిపివేశారు. దక్షిణ మధ్య రైల్వే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా వెళ్లే 142 రైళ్లను రద్దు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా తుపాను ఈదురు గాలులకు వేలాది చెట్లు నేలకొరిగాయి. వందల సంఖ్యలో విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. అనేక జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు బాధితులను రక్షించడంతో పాటు, రోడ్లకు అడ్డంగా పడిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాయి. భారీవర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లడంతో పలు చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. రాష్ట్రంలో 60 చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. 90 చోట్ల రోడ్లుపై నుండి వరదనీరు ప్రవహించడంతో రాళ్లు లేచి పోయాయి. మొత్తంగా 3వేల కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతి న్నట్లు ప్రాథమిక అంచనా. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క రైతాంగానికి 7,100 కోట్ల రూపాయల మేర పంటనష్టం వాటిల్లింది. ఈ సారి వరిసాగు చేసిన పంటలో కేవలం 20 శాతం మాత్రమే ఒడ్డుకు చేరింది. మిగిలిన 80శాతం దాదాపు తుపానుకు దెబ్బ తింది. వరి, పత్తి, పొగాకు, వేరుశెనగ తదితర పంటలకు



పూర్తిగా నష్టం వాటిల్లింది. ఖరీఫ్ పంట చేతికొచ్చే సమయంలో తుపాను కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. నవం బరు నెలాఖరుకే హెచ్చరికలు చేసినప్పటికీ కొన్నిచోట్ల ఆశించి నంత వేగంగా ధాన్యం సేకరణ ప్రక్రియ జరగలేదు. దీంతో రైతుల పంట తడిసిముద్దయింది. ఈదురు గాలుల కారణంగా చేలల్లో ఉన్న పంటలు నేలకొరిగి నీట మునిగింది. కోసిన పంట ధాన్యం రాశుల్లో ఉండగా, వర్షపు నీటికి తడిసిముద్ద యింది. బస్తాల్లో నిల్వ ఉంచిన ధాన్యం కూడా కొన్ని చోట్ల వరదల్లో చిక్కుకుంది. పొగాకు రైతులు తీవ్రంగా నష్టపోయా రు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో భారీ వర్షాలకు పొగాకు పంట దెబ్బతింది. విపత్తుల కు పొగాకు పంట దెబ్బతిన్నా బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలేవీ వీరికి అందడం లేదు. పొగాకు సాగు, కొనుగోలు, ఎగుమతు లన్నీ కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో జరుగుతున్నా రైతులకు సహాయం అందించడం లేదు. పొగాకును పంటల బీమాలో చేర్చకపోవడంతో ఈ పరిస్థితి ఎదురవుతోంది. మరోపక్క ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వరద సహాయక చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి పలు చర్యలు తీసుకున్నారు. ఇందు లో భాగంగా కడపలో నేలకూలిన చెట్లు తొలగిస్తూ మృత్యు వాత పడిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉండటంతో పాటు, 30 లక్షల రూపాయల సహాయాన్ని అందిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఇళ్లుకూలిన వారికి 10వేల రూపాయలు, వరదల్లో చిక్కుకున్న వారికి 2,500 రూపా యల చొప్పున తక్షణసహాయం అంది స్తున్నారు. పంట నష్ట అంచనాలు పూర్తిస్థాయిలో వచ్చిన తదుపరి రైతు లకు పరిహారాన్ని అందించాలని అధి కారులకు సీఎం జగన్ ఆదేశించారు. ఇక తుపాను ప్రభావంతో తెలంగాణ లో కురిసిన భారీ వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.10 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు నీటమునిగి అన్నదా తలకు అపార నష్టం వాటిల్లింది. పంట కోతల సమయంలో వర్షాల కారణంగా కష్టమంతా నేలపాలైంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 43 శాతం వరికోతలు పూర్తయ్యాయి. మిగిలిన 52శాతం ఈనెల రెండో వారంలోగా పూర్తి కావాల్సి ఉంది. ఈలోపే వర్షాలు కురవడంతో కోతలు నిలిచి పోయాయి. మిర్చికాయలు, పత్తి రాలిపోయాయి. మొక్కజొన్న చేలు నేలవాలాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అశ్వాపురం మండలం భీమవరంలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఇంకో జిల్లాలో ఇల్లు కూలి భార్యాభర్తలు ఇరువులు ప్రాణాలు కోల్పోయారు. పలు కుంటలు, చెరువులు, కాల్వ లకు గండ్లు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వర్షాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అతాలకు తలమైంది. ఈ జిల్లాలో దాదాపు 1.25 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లాలోని తల్లాడ, సత్తుపల్లి, నేలకండపల్లి, కూసుమంచి, వైరా, ఏన్కూరు, జూలూరుపాడు, పెను బల్లి, వెల్సూరు, దమ్మపేట్, అశ్వారావుపేట్, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగకూడెం, వైరా ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణలోని కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రధానంగా వరి, పత్తి, మిరప పంటలపై తుపాను ప్రభావం తీవ్రంగా కనపడుతుంది. ఇప్పటికే బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, అశ్వాపురం, మణు గూరు, పినపాక, దమ్మపేట్, అశ్వారావుపేట్ తదితర మండ లాల్లో కొన్ని చోట్ల కోతలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో కోసిన వరి పనలు వర్షానికి తడిసిపోవడం, మునిగిపోవడం వల్ల ధాన్యం రంగు మారుతోంది. ఇంకా కోయని పొలాల్లో గింజలు రాలిపోతున్నాయి. ఈదురు గాలుల ప్రాభావం వల్ల పైరు నేలవాలి వరద నీటిలో కొట్టుకుపోయాయి. వరంగల్ జిల్లాలోని 12 మండలాల్లో ములుగు జిల్లాలో నాలుగు, భూపాలపల్లి జిల్లాలో మూడు, నఆసిఫాబాద్ జిల్లాలో నాలుగు, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ఆరేసి మండలాల్లో వరి చేలు నేల వాలగా, పత్తి, మిర్చి, మొక్కజొన్న, కూరగా యల పంటలు దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాల్లో కోసి ఉన్న వరి పైరుతో పాటు, కల్లాల్లో ఉన్నధాన్యం తడిసిపోయింది. కొన్ని చోట్ల వరద నీటిలో ధాన్యం కొట్టుకుపోయిం ది. ప్రస్తుతం అధికారులు పంట నష్టాలను అంచనా వేసే పనిలో నిమగ్నమయ్యారు. ప్రాథామిక అంచనాల ప్రకారం ఖమ్మం జిల్లాలో 54వేల మంది రైతులకు చెందిన 95వేల ఎకరాల్లో పలు పంటలకు నష్టం వాటిల్లింది. ప్రధా నంగా 59,690 ఎకరాల్లో వరి, 17,257 ఎకరాల్లో పత్తి, 17,500 ఎకరాల్లో మిర్చి, 5,400 ఎకరాల్లో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. కొత్తగూడెం జిల్లాలో 7,560 మంది రైతులకు చెందిన 14,500 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఇందులో వరి 9,210 ఎకరాల్లో, మిర్చి 2,500 ఎకరాల్లో, వేరుశెనగ 1,700 ఎకరాల్లో, మొక్కజొన్న 1,200 ఎకరాలు, పత్తి 400 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో 24,800 ఎకరాల్లో, వరంగల్ జిల్లాలో 21,400 ఎకరాల్లో, హన్మకొండ జిల్లాలో 20 వేల ఎకరాల్లో, ములుగు జిల్లాలో 19,570 ఎకరాల్లో, భూపాలపల్లి జిల్లాలో 19,540 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో తుపాను కారణంగా నష్టపోయిన సామాన్య ప్రజానీకంతో పాటు, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. ●

---

మిజోరం

# ఈశాన్య ఉషస్సు!

**ఎ.వి.వి ప్రసాద్**

దేశ ప్రజలు అంతగా పట్టించుకోని ఒక చిన్న రాష్ట్రం మిజోరం. ఈశాన్య ప్రాంతంలో ఉన్న ఈరాష్ట్రం 'బరువు' కూడా చాలా తక్కువ. జనాభాఇంకా లక్షలలోనే. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓఅద్భుత ప్రయో గం చేసింది. అందుకే ఇప్పుడు అందరి దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తోం ది. దేశంలో కేరళ తర్వాత అత్యధిక అక్షరాస్యత (9శాతం) ఉన్నది కూడా ఈ రాష్ట్రంలోనే. అందుకే కాబోలు అంతచక్కని ప్రయో గం చేయగలిగిందని చెప్పాలి. మిజో తెగవారు అధి కంగా ఉండడంతో రాష్ట్రంపేరు కూడా దానికి తగినట్లే ఏర్పడింది. అయితే ఇక్కడి రాజకీయ పార్టీలు కూడా ఆ 'మిజో'పదాన్ని ఆధారం చేసుకునే ఏర్పడడం గమ నించవలసిన అంశం. తాజాగా జరిగిన ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీ అయిన 'జోరం పీపుల్స్ మూమెంట్' (జడ్‌పిఎం) సంచలన విజయం సాధించడంతో దేశ ప్రజలందరి దృష్టి ఒక్కసారిగా ఈ రాష్ట్రంపై పడింది. అధికార మిజోనేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్)ను ఢీకొన డమంటే సామాన్య విషయం కాదు. గతంలో పాతుకు పోయిన కాంగ్రెస్ ప్రభుత్వాలను పక్కకునెట్టి ఎంఎన ఎఫ్ అధికారంలోకి వస్తే, ఇప్పుడు దానిని పడగొట్టి జడ్‌పిఎం అధికారాన్ని కైవసం చేసుకొంది. మొత్తం 40సీట్లు ఉండగా, అధికార ఎంఎన్ఎఫ్‌కు 10 సీట్లు మాత్రమే వచ్చాయి. 27సీట్లతో జడ్‌పిఎం ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధినేత అయిన లాల్దుహోమా గత శుక్రవారం (8, డిసెంబర్) ముఖ్యమంత్రిగా ప్రయాణం చేయడంతో రాష్ట్రంలో కొత్త చరిత్రకు నాంది పలికినట్లయింది. ఈ ఎన్నికల్లో బిజెపికి రెండు, కాంగ్రెస్‌కు ఒక్క సీటు మాత్రమే రావ డంతో మిజోలు జాతీయపార్టీలను ఇక ఎంత మాత్రం పట్టించుకోరనే విషయం స్పష్టమవుతుంది. ఈ ఎన్ని కల్లో అధికారం ఎంఎన్ఎఫ్‌కు దారుణ పరాజయం ఎదురైంది. ఆపార్టీ అధినేత అయిన జోరాంతుంగకూడా ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో పోటీ చేసిన 11మంది మంత్రుల్లో ఏకంగా 9మంది పరాజయం పాలయ్యా రంటే ప్రభుత్వ వ్యతిరేక పవనాలు ఎంతగా వీచాయో తెలుస్తుంది. బిజెపి 23 సీట్లలో తమ అభ్యర్థులను బరిలోకి దింపగా కేవలం రెండు సీట్లలో మాత్రమే బొటాబొటి మెజారిటీతో విజయం సాధించగలిగింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్‌కు 26, జడ్‌పిఎంకు 8సీట్లు రాగా ఆ ఫలితాలు ఇప్పుడు తిరగబడ్డాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి ఒక్క స్థానంలో మాత్రం గెలుపొందగా, ఆ పార్టీలు ఈసారి గతంకంటె వెనుకబడ్డాయి. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీకి 1982లో సెక్యూరిటీగార్డుగా ఉన్నా లాల్దు హోమా ఆరేళ్ల క్రితం స్థాపించిన రాజకీయ పార్టీ ఈ ఎన్నికల్లో ఇంతటి ఘన విజయం సాధించడం వెనుక అనేక కారణాలు కనిపిస్తాయి. 1984లో కాంగ్రెస్‌పార్టీ నుంచి ఎం పిగాను, 2018లో ఎమ్మె ల్యేగాను గెలు పొందిన లాల్దుహోమా ఫిరాయిం పుల చట్టం కింద గతంలో అనర్హతవేటుకు కూడా గుర య్యారు. జోరం నేషనలిస్టుపార్టీనిస్థాపించిన ఆయన తర్వాత పలు ప్రాంతీయ పార్టీల కూటమిగా ఉన్న జడ్‌పిఎంలో చేర్చారు. దాని నుంచే ఇప్పుడు ఎన్నికై అగ్రాసనం అధిష్టించారు. నిజానికి జడ్‌పిఎం గతఎన్నిక ల్లోనే ఎంఎన్ఎఫ్ గట్టిపోటీ ఇచ్చినా, 8 సీట్లకంటె సాధించలేకపోయింది. అయితే ఈసారి మాత్రం గురి తప్పకుండా అధికారంలోకి రాగలిగింది. రాజధాని అయిజ్వాల్ ప్రాంతంలో 10 అసెంబ్లీ సీట్లు ఉండగా, అన్నిటిలోను జడ్‌పిఎం విజయం సాధించడం గమ నించవలసిన మరో అంశం. మిజోరం అంటే ఎంఎన్ ఎఫ్ అనే స్థాయికిఎదిగినా, ఆపార్టీ ఈసారి ఊహిం చని విధంగా దెబ్బతినడానికి మణిపూర్ విషయంలో వ్యవహరించిన విధానమే కారణమై ఉండొచ్చని భావి స్తున్నారు. బిజెపి నాయకత్వంలోని ఈశాన్య ప్రజా స్వామ్య కూటమి (ఎన్ఇడిఎ)లో ఎంఎన్ఎఫ్ భాగ స్వామిగా ఉంది. మణిపూర్ విషయంలో బిజెపివైఖరిని ప్రజలందరు వ్యతిరేకిస్తుండడం వల్లనే, ఆ కూటమిలో భాగస్వామిఅయిన ఎంఎన్ఎఫ్‌ను కూడా ప్రజలు వ్యతి రేకించి ఉంటారని విశ్లేషకులు భావిస్తున్నారు. పొరు గునఉన్న మణిపూర్‌లో కుకీలపై దాడులను అడ్డుకోవ డంలో బిజెపి విఫలమైందనే ఆరోపణలు ఉన్నాయి. బహుశాఅందుకే బిజెపికి గత ఎన్నికల కంటె మూడు సీట్లు తక్కువ వచ్చిఉంటాయి. ఎన్ఇడిఎలో ఎంఎన్ఎఫ్ భాగస్వామిగాఉన్నా, ఎన్నికల ప్రచారం కోసం ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడు జొరంతుంగ ఆయనకు దూరంగానే ఉన్నారు. ప్రధాని మోడీతో జొరంతుంగకు వ్యక్తిగత సంబంధాలు దెబ్బతినడం వల్లనే ఆయన అలా వ్యవహరించి ఉంటారని అంతా భావించారు. అవినీతి ఆరోపణలుకూడా జొరంతుంగపై అధికంగానే వచ్చాయి. బిజెపి, కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్‌లను అందుకే ప్రజలు తిరస్కరిస్తూ జడ్‌పిఎంను అందలం ఎక్కించా రు. ఇలారాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్ కాకుండా మరోపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడం కూడా ఇదే మొదటిసారి. గతంలో పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నా, ఈసారి మాత్రం ముఖ్యమంత్రి సీటు లక్ష్యంగా లాల్దుహోమా కృషి చేసినట్లుకనిపిస్తుంది. ఎగ్జిట్‌పోల్స్ లో ఎక్కువగా హంగ్ రావచ్చనే అభిప్రాయమే విని పించింది. ఢిల్లీ పెత్తనం లేకుండా, పూర్తి స్వతంత్ర ప్రతిపత్తితో పాలనసాగిస్తామనీ, ఎన్‌డిఏ, 'ఇండియా' కూటమిలో చేరబోమనీ స్పష్టంగా ప్రకటించిన లాల్దు హోమా అవినీతిరహిత పాలన అందిస్తామంటూ ఎన్ని కల ప్రచారంలో పేర్కొన్నారు. అక్షరాస్యతలోముందంజ వేసినా, పారిశ్రామికంగా వెనుకబడిన ఈ రాష్ట్రాన్ని ఆయన ఏవిధంగా ముందుకుతీసుకువెళ్తారో చూడాలి. భారీమెజారిటీతో అధికారంలోకి వచ్చారు గనుక, లాల్దు హోమా స్వతంత్రంగా వ్యవహరిస్తారనే భావించాలి. రైతులకు మద్దతుధర, యువతకు ఉపాధి నినాదాలతో ఆయన ఈ మెజారిటీని సాధించగలిగారు. దీనిని నిలబెట్టుకొనడానికి తీసుకొనే చర్యలపైనే జడ్‌పిఎం, మిజోరం భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. ●



లాల్దుహోమా

---

అజర్‌బైజాన్

# అధ్యక్షపదవిపైనే అలియేవ్ ఫోకస్!

**గన్ని మోహన్**

సరిహద్దు ఉద్రిక్తతలు, దురాక్రమణలు, హద్దుల పరిరక్షణకోసం పోట్లా టలు యుద్ధాలు కేవలం భారత్‌కే కాదు ఇతర ప్రపంచదేశాల్లోకూడా కొనసాగు తున్నాయి. భారత్‌పరంగా అటు చైనా, ఇటు పాకిస్థాన్‌లతో అప్రమత్తంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఇపుడు రెండు యూరేసియా దేశాల్లో కూడా ఈ సరిహద్దు యుద్ధం కొనసాగుతోంది. నాగార్నోకారబాక్ ప్రాంతం తమదంటే తమదంటూ రెండు దేశాలు పోట్లాడుకుంటున్నాయి. ఒకటి అర్మేనియా అయితే మరోటి అజర్‌బైజాన్. ఈ హద్దుల తగాదాలకు స్వస్తిపలకాలని శాంతిఒప్పం దానికి రెండు దేశాలు ముందుకురావడం ఎంతో సంతోషించదగిన అంశం. అయితే ఈ వేడిలోనే తన అధ్యక్ష పదవిని కాపాడు కునేందుకు అజర్‌బైజాన్ అధ్యక్షుడు ముందస్తు ఎన్నికలను ప్రకటించారు. దేశ అధ్యక్షుడు ఇల్‌హమ్ ఆలియేవ్ దేశ అధ్యక్ష ఎన్నికల ను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7వ తేదీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశ కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించారు. యూరోప్ దేశంగా ఉన్న రష్యా అధ్యక్షుడు ముచ్చటగా ఐదోసారి అధ్యక్ష పదవి కోసం వచ్చే మార్చి 17న అధ్యక్ష ఎన్నికలు నిర్వహించాలని ఆదేశిస్తే మరో యూరోప్ దేశం అయిన అజర్‌బైజాన్ మరింత ముందుగానే ఎన్నికలకు వస్తోంది. అధ్యక్ష కార్యాలయం వెబ్‌సైట్‌లో కూడా ఈ ఉత్తర్వులు ప్రచు రితం అయ్యాయి. అయితే ఎందుకు ముందస్తు ఓట్లకు పిలుపు ఇచ్చారన్నది మాత్రం క్లారిటీ లేదు. వాస్తవానికి 2025లో ఎన్నికలు జరగాల్సి ఉండగా ముందుగానే ఎన్నికలు నిర్వహించడం వల్ల తనకు ప్రయోజనాలు అధికం అని భావిస్తున్న ఆలియేవ్ శాంతి ఒప్పందం బాటలే తనకు మేలుచేస్తాయని భావిస్తున్నారు. నాగార్నోకారబాక్ ప్రాంతంలో కారబాక్ ప్రాంతాన్ని అజర్‌బైజాన్ పూర్తిగా అదుపులోకి తీసు కున్న తర్వాత తన పట్టు, పరపతి మరింత పెరిగిందని ఆలియేవ్ భావిస్తున్నారు. నవంబరులోనే ఆలియేవ్ ఖాన్‌కెండి ప్రాంతంలో జరిగిన మిలిటరీ పేరేడ్‌నుద్దేశించి కారబాక్‌ను స్వాధీనంచేసుకున్న అంశాన్ని ప్రస్తావించారు. అజర్‌బైజానీ ప్రజల సత్తా, స్వాతంత్ర్యస్ఫూర్తి ఏమిటన్నది తెలిసిందని ప్రకటిం చారు. వారసత్వానికి నాగార్నో కారబాక్‌గా పిలుచు కుంటున్న ఈప్రాంతం ఇపుడు ఖాన్‌ఖెండి రాజధానిగా కొనసాగుతోంది. అలాగే ఆర్మే నియన్లు ఈ ప్రాం తాన్ని స్టెపన్‌కెర్ట్ అని పిలుస్తారు. 1994లో ఆర్మేనియన్ల అధీనంలోకి వచ్చింది. అయితే అజర్ బైజాన్ మళ్లీ పోరాడి ఆరువారాల యుద్ధంతో 2020 లోనే ఈప్రాంతాన్ని మళ్లీ స్వాధీనంచేసుకుంది. ఈరెండుదేశాలమధ్య శాంతి నెలకొల్పేందుకు రష్యా ఒకదశలో దౌత్యం నెర పింది. రష్యా శాంతిపరిరక్షక దళాలు రంగంలోకి దిగి ఆర్మేనియాకువెళ్లే రోడ్డు మార్గాన్ని స్వేచ్ఛగా రాక పోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేయాలని భావిం చింది. అయితే అజర్ బైజాన్‌మాత్రం ఈ రోడ్డును స్తంభింపచేస్తోంది. దీనితో ఆర్మేనియన్ ప్రాంతానికి మందులు, ఆహారం సరఫరా లేక తీవ్ర కొరతలు ఎదుర్కొన్నాయి. సుమారుగా లక్షకుపైగా ఆర్మేనియన్లు ఈప్రాంతం నుంచి వీడి వెళ్లాల్సి వచ్చింది. ఈ ప్రాంతం ఏడాదిగా మారి తిరిగి అజర్‌బైజాన్ అదుపులోకి వచ్చింది. ఈ క్రమంలోనే అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఎన్నికలను ప్రకటించడం వెనుక ఎన్నికలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న లక్ష్యంతోనే అలా ప్రకటించినట్లు తెలుస్తోంది. కారబాక్‌ను స్వాధీనం చేసుకోవడం వల్ల అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఆలియేవ్‌కు విజయం సులువవుతుందని పరిశీలకుల అంచనా. ఆయనకు ప్రజల నుంచి మద్దతుకూడా పెరుగుతుందని అంచనాలు వేస్తు న్నారు. అయితే దేశంలోని విపక్షాలు మాత్రం ఈ ఎన్నికల్లో రిగ్గింగ్ భారీగా జరుగుతుందని ఆరోపిస్తున్నాయి. విపక్ష పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ అజర్ బైజాన్ నాయకుడు ఆరి కెరిమ్లి మాట్లాడుతూ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం వెనుక పదవీగండం భయాలవల్లనేనని పేర్కొన్నారు. రాజకీయంగా స్థిరత్వం ఉండకపోవచ్చన్న ఆందోళనతోనే ముందస్తు ఎన్నికలను ప్రకటించారని, ఎందుకోసం ప్రకటించారో కూడా స్పష్టం చేయలేని స్థితిలో ఆలియేవ్ కొట్టు మిట్టాడుతున్నారని ఎద్దేవా చేసారు. ప్రస్తుత అణచివేత వాతావరణంలో కూడా రాజకీయంగా ఓటమి భయాలు వెంటాడుతున్నాయని అదే ప్రభుత్వ పతనానికి పునాదులు అవుతాయని ఆయన ఘాటుగా విమర్శలు చేసారు. ఏదిఏలా ఉన్నా కారబాక్ ప్రాంతం, కాకసస్ ప్రాంతం మొత్తం తమ అదుపు లోకి తీసుకోవడం ద్వారా వచ్చిన విజయంతో తనకు పెరిగిన ప్రతిష్టను సొమ్ము చేసుకునేందుకే అజర్ బైజాన్ అధ్యక్షపదవికి ముందస్తు ఎన్నికలు ప్రకటిం చారన్నది నిర్వివాదాంశం. అందులోను ఆదేశ ఎన్ని కలపై రష్యా ప్రభావం ఉండకూడదన్న ప్రధాన లక్ష్యం కూడా ఒకటి ఉంది. దశాబ్దాల తరబడి నాగార్నో కారబాక్ ప్రాంతం కోసం ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు సరిహద్దు పోరాటాలు కొనసాగి స్తూనే ఉన్నాయి. ఏకకాలంలో సరిహద్దుపై దాడిచేసి కారబాక్ ప్రాంతాన్ని దక్కించుకున్నా అప్రమత్తం అయిన అజర్‌బైజాన్ మరోసారి దాడికి దిగి మొత్తం ప్రాంతం స్వాధీనంలోకి తెచ్చుకుంది. దీనితో అధ్యక్షుడు అలియేవ్ ప్రతిష్ట మరింతగా పెరిగింది. ఈక్రమంలోనే అలియేవ్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు ఇదే అదను అని భావించి ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. అంతేకాకుండా శాంతి ఒప్పందానికి చొరవచూపించడం, ఇరుదేశాలనుంచి యుద్ధఖైదీలను పరస్పరం బదలీచేసుకోవడం వంట పరిణామాలు తన ప్రతిష్టను పెంచుతాయనే ఆలియేవ్ భావన. ఏది ఏమైనా ఫిబ్రవరి మాసాంతానికి ఈ యూరేసియా దేశంలో అధ్యక్షుడు ఎవరవుతారన్నది ప్రజలే నిర్ణయిస్తారు. ●



ఇల్‌హమ్ ఆలియేవ్

---

# మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**ఎన్ సీతారామయ్య**

ప్రతి వ్యక్తికి జన్మతః కొన్ని హక్కులు సహజంగా ప్రాప్తిస్తాయి. వీటిని కాలరాసే హక్కు ఎవరికీ లేదు ప్రతి ఒక్కరికి రంగు, జాతి, కుల, మత, దేశ, ప్రాంత, భాష, లింగభేదం లేకుండా స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా, ఇతరులకు ఇబ్బంది లేకుండా జీవించే హక్కులు ఉన్నాయి. ఇవే మానవ హక్కులు ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించబడినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సం బంధించి అంతర్జాతీయ ఒడంబడికల అవగాహన పెంచడానికిప్రతి సంవత్సరం డిసెంబర్ 10న'అంతర్జాతీయ మానవ హక్కుల దినో త్సవం జరుపుకుంటున్నాం. 1948సంవత్సరంలో మానవ హక్కు ల సార్వత్రిక తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రోజుకు గుర్తుగా 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని అన్ని దేశాలను, సంస్థలను ఆహ్వానించి జనరల్ అసెంబ్లీ 423(ఐ) తీర్మానం అమోదించింది. అప్పటి నుండి అన్ని దేశాలు డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం పాటించ డం ఆనవాయితీగా మారింది. మానవ హక్కులు అనేవి మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సంబంధించినవి. మానవ హక్కులు అనేవి సార్వత్రిక, సమసమాజ శైలికి చెందినవి. అటువంటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ప్రభుత్వాల లో నిరంకుశ ధోరణులు ఉన్నప్పుడే ఈ ఉద్యమాలు ప్రారంభమ వుతాయి. మనదేశంలో మానవ హక్కుల పరిరక్షణచట్టం 1993 లో ఆమోదించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి ప్రధాని పి.వి. నరసింహారావు 1993అక్టోబర్ 12న మానవ హక్కుల కమిషనను ఏర్పాటు చేశారు. అసమానతలు తగ్గించి ప్రజలంతా సకల మానవ హక్కులతో సకలంగా సమానత్వంతో జీవించడమే మానవ హక్కుల దినోత్సవం. సాంఘిక సంస్కృతిక రాజకీయ హక్కులతోపాటు సురక్షితంగా ఆరోగ్యపరమైన వాతా వరణంలో జీవించడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఐరాస ప్రపంచ దేశాలకు సూచిస్తుంది. 2023 సంవత్సరం థీమ్ 'అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం' యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ ఆమోదం, ప్రకటనకు గుర్తుగా ఈ తేదీని ఎంచు కున్నారు. భారత రాజ్యాంగంలో రూపొందిన ప్రాథమిక హక్కులు కాపాడితే అదే నిజమైన మానవహక్కుల పరిరరక్షణ భావించ వచ్చు. యూనివర్సరల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అనేది ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుండి విభిన్న చట్టపరమైన, సాంస్కతిక నేపథ్యాలు కలిగిన ప్రతినిధులచే రూపొందించ బడమేకాకుండా మొట్టమొదటిసారిగాప్రాథమిక మానవ హక్కులను విశ్వవ్యాప్తంగా రక్షించబ డాలని నిర్ణయించింది. జనరల్ అసెంబ్లీ డిక్ల రేషన్ ఆమోదించినప్పుడు 48 దేశాలు అను కూలంగా, ఎనిమిది గైర్హాజరుతో ఇది అన్ని దేశాల ప్రపజలు సాధించడానికి వీలైన సాధా రణ ప్రమాణంగా ప్రకటించబడింది. రాజకీయ, పౌర, ఆర్థిక, సామాజిక, సాంస్కృతి హక్కుల విస్తృతశ్రేణితో కూడిన డిక్లరేషన్ డాక్యుమెంట్ కానప్పటికీ ఇది 60కంటే ఎక్కువ మానవ హక్కుల సాధనాలను ప్రేరేపించింది. ఈ మాన వ హక్కులు 30ఆర్టికల్స్‌గా పొందుపరచబడ్డా యి. ఆర్టికల్స్ 1-2గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, ప్రాథమిక భావనల హక్కుల గురించి, ఆర్టికల్స్ 6-11 మానవహక్కుల ప్రాథమిక చట్టబద్ధతను ఉల్లంఘించినప్పుడు వారి రక్షణ కోసం ఉదహరించబడిన నిర్దిష్ట పరిష్కారాల గురించి, ఆర్టికల్స్ 12-17 ప్రతిదేశం లోపల కదలిక, నివాస స్వేచ్ఛ, ఆస్తి హక్కు, జాతీయత హక్కుతో సహా సంఘంపట్ల వ్యక్తిహక్కుల గురించి, ఆర్టికల్స్ 18-21 రాజ్యాంగ పరమైన స్వేచ్ఛలు అని పిలువబడే ఆలోచనా స్వేచ్ఛ, అభిప్రాయ వ్యక్తీకరణ, మతం, వ్యక్తి శాంతియుత సహవాసం, సమాచారాన్ని స్వీకరించడం, అందించడం వంటితోపాటు ఆధ్యాత్మిక, ప్రజా రాజకీయ స్వేచ్ఛ, ఏదైనా మీడియా ద్వారా ఆలోచనలు పంచు కునే హక్కుల గురించి, ఆర్టికల్ 22-27 ఆరోగ్య సంరక్షణతో సహా వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను మంజూరు చేయడం గురించి తగినంత జీవన ప్రమాణాలకు విస్తారమైన హక్కును సమర్థిస్తుంది. మాతృత్వం లేదా బాల్యంలోవారికి ఇవ్వబడిన సంరక్షణగురించి, ఆర్టికల్స్ 28-30ఈ హక్కులను




**చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమా యకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుంది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్‌లు కానీ ప్రత్యేక కోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐక మత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు.**

వినియోగించుకునే సాధారణ మార్గాల గురించి నిర్దేశించడం జరి గింది. మానవహక్కులతో కూడిన ఆర్థిక వ్యవస్థ పేదరిక నిర్మూల నకు నిజమైన మార్గం. సమాజం అంటే వ్యక్తుల సమూహం. సమాజంలో ఉండే ప్రతిఒక్కరు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవిం చిన నాడే మానవ జీవితాలకు సార్థకత. స్వేచ్ఛ అనేది కేవలం వ్యక్తితమైనదే కాదు సంఘంతో ముడిపడి ఉన్నది కూడా. మన స్వేచ్ఛస్వాతంత్ర్యాలు ఇతరులకు ఇబ్బందిగా మారితే అలాంటి స్వేచ్ఛకు అర్థంలేదు. అలాంటి స్వేచ్ఛ సమాజానికి గొడ్డలిపెట్టు.

ప్రాచీనకాలం నుండి చాలా దేశాలు ఆయా దేశాలలోని కట్టుబాట్లు నియమ నిబంధనల వలన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు దూరం కావడం వలన బానిసత్వంలో నలిగిపోయారు. ఆయా దేశాల్లో కొనసాగిన అణచివేత నియంత్రత్వ భావాల వలన ప్రజలంతా బిక్కుబిక్కుమంటూ బ్రతికేవారు. యుద్ధాల వలన జాత్యాహంకార జాఢ్యాల వలన ఎన్నోదేశాలు అభివృద్ధికి నోచుకోకుండా అణగ దొక్కబడ్డాయి. కాలక్రమేణ ప్రపంచంలో మార్పులు సంభవించా యి. ఆయా దేశాల్లోని విద్యావంతమైన యువత ఆలోచన ధోరణి లో మార్పు వచ్చింది. మనిషి జీవితమంటే ఇతరుల చేతిలో కీలు బొమ్మగా మారడమేనా అనే మీమాంస బయలుదేరింది. స్వేచ్ఛ, స్వతంత్ర్య కోసం, హక్కులకోసం, అనేక ఉద్యమాలు జరిగాయి. వాటి ఫలితమే భారతదేశం లాంటి అనేకదేశాలుపరాయి దేశాల పీడన నుండి విముక్తి చెందాయి. ప్రతి దేశంలో తమ దేశంలోని ప్రజల మనో భీష్టాలకు సక్రమపాలనకు అనుగు ణంగా రాజ్యాంగ రూపంలోకొన్ని నియ మ నిబంధనలు ఏర్పాటుచేసుకున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో లాంటి భిన్న వైరుధ్యాలుగల దేశాలలో రాజ్యాంగం లోని నిబంధనలు అమలు చేయాలంటే చాలా కష్టతరమైనప్పటికీ మనదేశంలో మేధావుల వలన ప్రాచీనకాలం నుంచి వస్తున్న సంస్కారం, సహనం వంటి భావాల వల్ల రాజ్యాంగం చాలా వరకు సక్రమంగానే అమలు చేయబడుతున్నది. అయిన్నప్పటికీ మనదేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం సహజం. అయిన్న టికీ మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వ సిద్ధాంతం సక్రమంగానే అమలు చేయబడడం హర్షదాయకం. భూమిపై పుట్టిన ప్రతి మనిషికి స్వతంత్ర్యంగా జీవించేందుకు కొన్ని హక్కులుంటాయి. కాని అనేక సందర్భాల్లో ఆ హక్కులను ఎవరూ గౌరవించడం లేదు. సాటి మనిషిని మనిషిగా కూడా చూడడంలేదు. కొన్నిసంద ర్భాల్లో సమాజం కూడా ఈ హక్కులను హరించివేస్తోంది. పరువు హత్య, జాతివివక్ష హత్య, అత్యాచార ఘటనలు, ఇలా అనేకరకాల వార్తలు మనం అనునిత్యం వింటూనేఉన్నాం. కొంతమంది మను షుల్లో ఇంకా జాతి, భాష, కులమతాల జాఢ్యం వీడలేదు. వీటి కారణంగానే మానవ హక్కులు ఉద్భవించాయి. సమాజంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా, గౌరవంగా సకల హక్కులతో జీవించే పరిస్థితులు లేనప్పుడు అరాచక పరిస్థితులు తలెత్తుతున్నాయి. ప్రభుత్వాలు ప్రజలు కూడా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడకూడదంటే అందుకు తగిన పరిస్థితులు సమాజంలో నెలకొల్పాలి. ప్రతిఒక్కరు చట్టాలను గౌరవించాలి. చట్టాలను గౌరవించకపోతే సమాంతర ప్రభుత్వాలు రూపుదిద్దుకుంటాయి. ఇది చాలా ప్రమాదకరం చట్ట పరిధిలోనే రాజ్యాంగానికి లోబడి అన్ని సమస్యలు పరిష్కరించబ డాలి. న్యాయం కోసం సుదీర్ఘ నిరీక్షణ మంచికాదు. కాలయాపన వలన ప్రజల్లో నిరాశ నిస్పృహలు ఏర్పడి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడేఅవకాశం ఉంది. చట్టవిరుద్ధ చర్యల వలన భవిష్యత్తులో అమాయకులే ఎక్కువగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. మానవ హక్కులు హరించబడే ప్రమాదం ఉంది. అందువలన ప్రతీ సమస్యకు రాజ్యాంగ పరిధికి లోబడి ఆమోదయోగ్యమైన ముగింపు పలకాలి. తక్షణమే పరిష్కారం చట్టపరిధిలోనే జరగాలి. మానవ హక్కుల సందేశాలు, అనునయిన వాక్యాలు బాధిత హృదయాలకు స్వాంతన చేకూర్చలేవు. బాధితులకు సకాలంలో న్యాయం అందినప్పుడే చట్టాలపట్ల ప్రజలకు గౌరవం పెరుగుతుం ది. ప్రజలకు ఇబ్బందులు కల్గినప్పుడు మానవ హక్కుల కమిషన్ లు కానీ ప్రత్యేకకోర్టులు పరిష్కార మార్గాలను చూపుతున్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలి. దేశ ప్రజలంతా ఐక మత్యంతో ఉన్నప్పుడే ఎలాంటి విపరిణాలు చోటుచేసుకోవు. ●

10-12Pg5exHNWMJQE:Layout 1 1/1/02 5:52 AM Page 1





## కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

### ఆరుగురు మృతి!

### 10 మందికి తీవ్ర గాయాలు

**ముంబయి, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని పింప్రి చించ్వాడ్‌లో గల ఒక కొవ్వొత్తుల తయారీ కర్మాగారంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఆరుగురు మృతిచెందారు. 10 మంది గాయపడ్డారు. ఈ సమాచారాన్ని ఓ అధికారి మీడియాకు తెలియజేశారు. పింప్రి, చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేఖర్‌సింగ్ ఈ ఉదంతం గురించి మీడియాతో మాట్లాడుతూ తల్వాడేలో గల కొవ్వొత్తుల ఫ్యాక్టరీలో మంటలు సంభవించినట్లు అగ్నిమాపక శాఖకు సమాచారం అందింది. ఈ కర్మాగారంలో పుట్టినరోజు వేడుకల్లో ఉపయోగించే కొవ్వొత్తులను తయారు చేస్తుంటారని ఆయన తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివే శారని, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు. పింప్రి చించ్వాడ్ మున్సిపల్ కార్పొరేషన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెల్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ యూనిట్ యజమాని సంఘటన గురించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారని, ఆతర్వాత వారు సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపుచేసి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారన్నారు. ప్రమాదంలో ఆరు మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయని, వాటిని గుర్తించడం కష్టంగా మారిందన్నారు. ప్రమాదంలో మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయని ఆయన చెప్పారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించామన్నారు.

## పాక్ సరిహద్దుల్లో డ్రోన్ కూల్చివేత

**ఫిరోజ్‌పూర్ (పంజాబ్), డిసెంబరు 9:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా మబోక్‌గ్రామంలో పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను సరిహద్దుభనరదతా దళం కూల్చివేసింది. ఈ డ్రోన్ చైనాలో తయారయినట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. కూల్చివేసిన డ్రోన్‌తో చిన్న పార్శిళ్లు రవాణాచేయవచ్చని బిఎస్‌ఎఫ్ తెలిపింది. పక్కా నిఘావేగుల సమాచారంతో డ్రోన్‌కోసం తనిఖీ ప్రారంభించామని డ్రోన్‌ను గుర్తించిన వెంటనే కూల్చివేసామని అన్నారు. పంజాబ్‌కు డ్రగ్స్ సరఫరాచేసేందుకు డ్రోన్ల ద్వారా పాకిస్థాన్‌నుంచి ఇప్పటికే చాలా ప్రయత్నాలు జరిగాయని డ్రోన్‌ల ద్వారా డ్రగ్స్ స్మగ్లింగ్ అనేది పెద్ద సమస్యగా మారిందని బిఎస్‌ఎఫ్ అధికారులు చెపుతున్నారు. వారం రోజులక్రితమే పాకిస్థాన్‌కు చెందిన ఒకడ్రోన్‌ను బిఎస్‌ఎఫ్ పంజాబ్‌పోలీసులు సంయుక్త ఆపరేషన్‌లో కూల్చివేసారు.




## 44 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

### ఐసిస్ కుట్ర కేసులో 13 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఐసిస్ కుట్ర కేసుకు సంబంధించి మహారాష్ట్ర, కర్ణాటకలోని 44 ప్రాంతాల్లో ఏకకాలంలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) దాడులు ప్రారంభించింది. శనివారం తెల్లవారుజాము నుంచి నిర్వహిస్తోన్న ఈ దాడుల్లో 13 మంది నిందితులను అరెస్టు చేసింది. ఐసిస్ కుట్ర కేసులో భాగంగా మహారాష్ట్రలోని పుణె, థాణె, మీరా భయాందర్‌తోసహా పలు ప్రాంతాల్లో ఎన్ఐఎ ఈ సోదాలు చేపట్టింది. మరోవైపు కర్ణాటకలోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి. పుణెలో రెండు చోట్ల, థాణెలో 40చోట్ల, కర్ణాటకలో రెండు ప్రాంతాల్లో ఈ సోదాలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, పుణె ఐసిస్ మాడ్యుల్ కేసులో కీలక నిందితులైన షానవాజ్‌లను ఢిల్లీలో అరెస్టు చేసిన విషయం విదితమే. అతడి వద్ద నుంచి ఐఇడిలను తయారు చేసేందుకు ఉపయోగించే పలు రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఈ కేసుతో సంబంధమున్న వారందరినీ పట్టుకునేందుకు ఎన్ఐఎ అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. పుణె మాడ్యూల్ కేసుతో సంబంధమున్న మరో ఏడుగురిని ఎన్ఐఎ అరెస్టు చేసి గత నెలలో ఛార్జిషీట్ దాఖలు చేసింది. నిందితులు ఉగ్ర ముఠాలను ఏర్పాటు చేసి నిధులను సేకరిస్తున్నారని పేర్కొంది. వారినుంచి మారణాయుధాలు, ఐఇడి, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# రెండేళ్లలో 5లక్షల కోట్ల ఆర్థికవ్యవస్థ!

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత్ మరో రెండేళ్లలో ఐదు లక్షల కోట్ల డాలర్ల ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్నదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. ఉత్తరాఖండ్ గ్లోబల్‌ఇన్వెస్టర్స్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతివిభాగంలోను భారత్ గణనీయంగా అభివృద్ధిచెందిందని, గడచిన దశాబ్దకాలంతోపోలిస్తే తమ ప్రభుత్వ హయాంలో భారీ వృద్ధి నమోదుచేసిందని అన్నారు. మోడీ దూరదృష్టివల్లనే భారత్ అన్నిరంగాల్లోను అభివృద్ధి చెందుతున్నదన్నారు.

వాతావరణ మార్పులు రావాలని ప్రధానిమోడీ ఒక ఉద్యమంగా ప్రచారంచేస్తున్నారని, మేకిన్ ఇండియాతో పెట్టుబడులు భారీగావస్తున్నాయని, ఉత్తరాఖండ్‌లోకూడా అనేకఅవకాశాలున్నాయని అమిత్‌షా చెప్పారు. ప్రపంచ సగటుకు ధీటుగా భారత్ జిడిపి పెరిగిందన్నారు. ఉగ్రవాదరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు మోడీ నిరంతరం కృషిచేస్తున్నారన్నారు.



జి20 సదస్సుతో భారత్ దౌత్యనీతి ప్రపంచానికి తెలిసిందని, ఇదొక గొప్ప లక్ష్యసాధన అని ఆయన అన్నారు. దేశ తలసరి ఆదాయం గడచిన పదేళ్లలో రెట్టింపు అయిందని షా అన్నారు. ఇప్పటివరకూ దేశంలో 13.5 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందారని చెప్పారు.

ఐఎంఎఫ్, మోర్గాన్ స్టేన్లీ సంస్థలు కూడా భారీ వృద్ధి సాధించిన రేటింగ్స్ ఇచ్చాయన్నారు. జపాన్, జర్మనీలను దాటి భారత్ మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని చెప్పారు. ఉత్తరాఖండ్ ఇన్వెస్టర్ల సదస్సుద్వారా రెండు లక్షలకోట్ల పెట్టుబడులు లక్షనయంగాపెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి చెప్పారు. ఇప్పటివరకూ వచ్చిన ఒడంబడికలు మూడులక్షలకోట్లు దాటాయని రెండురోజుల సదస్సులో అనేక మంది ఇన్వెస్టర్లు పాల్గొన్నారన్నారు. పెట్టుడులకు ఉత్తరాఖండ్‌లో అపార అవకాశాలున్నాయని, ఇన్వెస్టర్లు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరాఖండ్ అత్యంత శాంతియుత రాష్ట్రమని అన్నారు.

# యుద్ధ విమానాలకు ఇకపై డిజిటల్ మ్యాపులు



## హెచ్‌ఎఎల్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఫైటర్ జెట్లను ఇప్పుడు ప్రధానంగా వేధిస్తున్న సమస్య రూట్ మ్యాప్. గతంలో కెప్టెన్ అభినందన్ వర్తమాన్ రూట్ మ్యాప్ సమస్య వచ్చి దాయాదుల చేతిలో చిక్కుకున్నారు. పైలట్లు కొండ ప్రాంతాల్లో వెళ్తున్నప్పుడు ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది.అయితే ఈ సమస్యకు చెక్ పెట్టనున్న హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ డికె.సునీల్ తెలిపారు.వీటికి పరిష్కారంగా డిజిటల్ మ్యాప్‌ను త్వరలో అన్ని యుద్ధ హెలికాప్టర్లలో అమర్చనున్నట్లు చెప్పారు. ఇవి కొండ ప్రాంతాల్లో నావిగేట్ చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. పైలట్లు ఎగురుతున్నప్పుడు వారి కాక్‌పిక్ డిస్‌ప్లేలో మ్యాప్‌ను చెక్ చేసుకోగలరని తెలిపారు. తద్వారా తాము ఉన్న ప్రాంతాన్ని, ఫైటర్ జెట్లు వెళ్తున్న దిశను ఈజీగా తెలుసుకోవచ్చన్నారు. 2019 బాలాకోట్ వైమానిక దాడుల సమయంలో శత్రుజెట్‌పై దాడి చేస్తున్న సమయంలో గ్రూప్ కెప్టెన్ అభినందన్ వర్ధమాన్‌కి చెందిన మిగ్ -21కుప్పకూలడంతో ఆయన పాకిస్తాన్ దళాలకు దొరికారు. మూడురోజుల తర్వాత పాక్ ఆయన్ని వదిలిపెట్టింది. ఇటువంటి పరిస్థితులలో డిజిటల్ మ్యాప్‌లు పైలట్ దిశను కోల్పోకుండా, సరిహద్దులో మరింత అప్రమత్తంగా ఉండేందుకు సహాయపడతాయని భావిస్తున్నారు.

భారత యుద్ధ విమానాల్లో డిజిటల్ మ్యాప్‌లను అమర్చే ప్రక్రియ కొనసాగుతోంది."మ్యాప్2డి, 3డి టెక్నాలజీలో అందుబాటులో ఉంటుంది. పైలట్లు కొండ ప్రాంతంలో ఉంటే ముందుగానే అప్రమత్తం చేస్తుంది. దీంతో ఎత్తైన కొండ ప్రాంతాల్లో సంభవించే ప్రమాదాలు తగ్గుతాయి. డిజిటల్ మ్యాప్ శత్రు సైనిక స్థావరాలు, వాయు రక్షణ వ్యవస్థల గురించి కూడా తెలియజేస్తాయి. వీటిని ప్రతి విమానంలో అమర్చుతాం. దాని హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ అన్నీ భారత్‌లోనే తయారు చేశార్లు అని సునీల్ తెలిపారు. డిజిటల్ మ్యాప్‌లు రక్షణ రంగంలో స్వయం ప్రతిపత్తిని పెంచడానికి భారత్‌లో రూపొందించి, ఉత్పత్తి చేస్తున్నారు. అన్ని యుద్ధ విమానాల్లో వీటిని అమర్చనున్నట్లు వెల్లడించారు.

# తుఫాన్ బాధితులకు రూ. 6వేలు సాయం



## పరిహారాలుకూడా పెంచిన తమిళ సిఎం స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 9:** మిచౌంగ్‌తో పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలకు తాత్కాలిక సాయం కింద తమిళనాడుముఖ్యమంత్రి ఒక్కొక్కకుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించారు. అన్ని తుపానుపీడిత ప్రాంతాల్లో చౌకధరల దుకాణాలద్వారా పంపిణీజరుగుతుందని ఆయన అన్నారు. శనివారం కేబినెట్‌తో నిర్వహించిన అత్యున్నతస్థాయి సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా తుపానుకారణంగా మరణించిన వారి కుటుంబాలకు ప్రస్తుతం ఉన్న నాలుగు లక్షల పరిహారాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా విడుదలచేసింది. దెబ్బతిన్న గుడిసెలు మరమ్మతులు చేయించుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికిఎనిమిది వేలరూపాయలు చొప్పున సాయం చేయాలని నిర్ణయించారు. ఈసాయం ఇప్పటివరకూ ఐదు వేల రూపాయలు మాత్రమేుంది. ఇందుకు సంబంధించి సమగ్ర మార్గదర్శకాలను విడుదలచేయడంజరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. ఆర్థికసాయం లబ్దిదారుల ఎంపిక జాబితాల రూపకల్పనతోపాటు మార్గదర్శకాలు విడుదలచేస్తామని ఆర్థికశాఖ కార్యదర్శి ఉదయచంద్రన్ వివరించారు. సమావేశంలో పంటనష్టపరిహారం ఇప్పటివరకూ ఉన్న 13,500 రూపాయలను 17 వేల రూపాయలకు పెంచారు. హెక్టారుకు ఈ మొత్తం అందుతుందని వివరించారు. 33శాతం పంటలు పూర్తిగా దెబ్బతిన్నయని పరిహారం ఇతర పంటలు, చెట్లు వంటి వాటికి హెక్టారుకు 22,500 చొప్పున అందచేయాలని నిర్ణయించారు. ఆరుతడిపంటలకు ఇపుడిసునతన్న 7410 రూపాయలను 8500కు పెంచారు. ఆవులు, గేదెలు 37,500కు పెంచారు. పశుసంపద నష్టపోతే వారికి ఈ నష్టం అందుతుందన్నారు. అలాగే పొట్టేళ్లు, మేకలు నష్టపోతే వారికి మూడు వేలవరకూ ఇచ్చే పరిహారం నాలుగువేలకు పెంచారు. ఇక మత్స్యకారులకు జరిగిననష్టానికి 50 వేల వంతున సాయం అందుతుంది. పాక్షికంగా నష్టపోయిన పడవలకు 15 వేల రూపాయలు ఇస్తారు. పూర్తిగా నష్టపోయిన వల్లమ్ టైప్ పడవలకు లక్షరూపాయలుగా పరిహారం చెల్లిస్తారు. అదేవిధంగా మెకనేజ్డ్ పడవలకు పూర్తిగా నష్టపోతే ఐదులక్షలపరిహారాన్ని 7.5 లక్షలకు పెంచారు. వలలు దెబ్బతింటే 15 వేల రూపాయలు చెల్లిస్తారని స్టాలిన్ సమావేశంలో వెల్లడించారు.

# ప్రతిష్ఠాపనకు అయోధ్య ముస్తాబు

## అందంగా చిత్రీకరిస్తున్న రామాయణ కాలంనాటి ఘట్టాలు!

**అయోధ్య, డిసెంబరు 9:** విగ్రహ ప్రతిష్ఠాపన వేడకలకు అయోధ్య రామయ్య ఆలయం ముస్తాబవుతున్నది. జనవరి 22న శ్రీరామ జన్మభూమి దేవాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్నారు.ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.యూపీ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నది. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని కలిపే ప్రధాన మార్గాలన్నింటిలో రామాయణ కాలంనాటి కీలకమైన ఘట్టాలను అందంగా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సిఎం యోగి ఆదేశాల మేరకు అయోధ్య డెవలప్‌మెంట్ ఆథారిటీ రామజన్మభూమి ఆలయానికి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల గోడలపై కళాఖండాలను అలంకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన చిత్రాలతో అయోధ్య నగరాన్ని సుందరీకరించనున్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు,20 అడుగుల వెడల్పుతో ఉండనున్నాయి. టెర్రకోట మ్యూరల్ ఇనిషియేటివ్ అయోధ్య డెవలప్‌మెంట్ హిస్టారిక్ సిటీ సర్క్యూట్స్, హెరిటేజ్ యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో 50కిపైగా కుడ్య శిల్పాలు, మ్యూరల్ పెయింటింగ్స్ ఉండనున్నాయి. వీటిని రామాయణ ఘట్టాల ఆధారంగా తీర్చిదిద్దనున్నారు. నదీ గర్భంలోనుంచి సేకరించిన నాణ్యమైన బంకమట్టిని మాత్రమే ఇందుకు వినియోగించనున్నారు. ఇదిలా ఉండగా.. జనవరి22 మధ్యాహ్నం 12.20 గంటలకు మృగశిర నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో అయోధ్య రామయ్య విగ్రహానికి ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. నాలుగు దశల్లో వేడుకలను నిర్వహించనున్నారు. తొలిదశలో కార్యాచరణ సిద్ధం చేస్తారు. రెండో దశలో 10 కోట్ల కుటుంబాలకు రామయ్య అక్షింతలు, రాంలాల చిత్రం కరపత్రం అందజేస్తారు. మూడో దశలో జనవరి 22న దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. నాల్గో దశలో జనవరి 26 నుంచి భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పించనున్నారు.

# గాజాపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం



**న్యూయార్క్, డిసెంబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య భీకరపోరు సాగుతోంది. ఈ దాడులతో గాజాలోని సామాన్య ప్రజల బతుకు ఛిద్రమవుతోంది. ఈ క్రమంలో గాజాలో తక్షణమే కాల్పులు విరమణ జరగాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి డిమాండ్‌ను అమెరికా వ్యతిరేకించింది. అందుకోసం తన వీటో పవర్‌ను ఉపయోగించింది. గాజాలో తక్షణమే కాల్పుల విరమణ కోసం భద్రతా మండలిలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతిపాదించిన ముసాయిదాకు 13 మంది అనుకూలంగా ఓటేశారు. బ్రిటన్ ఓటింగ్‌కు దూరం జరిగింది. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. యుఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99ను ప్రయోగించారు. ఈ ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో ఓటింగ్ జరిగింది. అయితే మండలిలో శాశ్వత సభ్యదేశమైన అమెరికా తన వీటో అధికారంతో తీర్మానాన్ని అడ్డుకుంది. మండలిలో మొత్తం 15 సభ్య దేశాలున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అయితే గాజాలో పౌరుల రక్షణ కోసం, బందీల విడుదల కోసం యుద్ధంలో స్వల్ప విరామాలకు మాత్రం అమెరికా అనుకూలంగా ఉంది. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మాట్లాడుతూ, 'ఈ తీర్మానం వాస్తవికతకు దూరంగా ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతిభద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే ఈ అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే, హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది.

శాంతిపై, రెండు దేశాల సిద్ధాంతంపై హమాస్‌కు విశ్వాసం లేదు' అని అన్నారు. ప్రస్తుత ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా సూచించింది. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఖండించాలని డిమాండ్‌చేసింది. ఆ నరమేధంలో 1200 మంది అసువులు బాసారు. 240 మంది బందీలుగా మారారని ఇజ్రాయెల్ వెల్లడించిన విషయం విదితమే. హమాస్ చర్యల పట్ల ఎలాంటి ఖండన లేకపోవడంతో ఓటింగ్‌కు దూరమయ్యామని బ్రిటన్ తెలిపింది.



# సూరత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీస్ కాంప్లెక్స్

## 17న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**సూరత్, డిసెంబరు 12:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆఫీసు కాంప్లెక్స్ గుజరాత్‌లోని సూరత్‌లో నిర్మించారు. సుమారు 3500 కోట్ల నిర్మాణ వ్యయంతో 67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ప్రధానిమోడీ ఈనెల 17వ తేదీ ఈ కాంప్లెక్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ కాంప్లెక్స్‌లోనే సుమారుగా 4500 వరకూ వజ్రాల ట్రేడింగ్ కార్యాలయాలు ఉంటాయి. గత ఏడాది ఆగస్టులో ఈ భవనం డ్రీమ్‌సిటీగా నిర్మాణం ప్రారంభించారు. డైమండ్ రీసెర్చి అండ్ మెర్కంటైల్ సిటీగా గిన్నిస్ బుక్‌ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. 35.54 ఎకరాల్లో ఈ మెగా కాంప్లెక్స్‌ను నిర్మించారు. తొమ్మిదిటవర్లు, 15 అంత స్తుల్లో ఉన్నాయి. 300 చదరపు అడుగులనుంచి లక్ష చదరపు అడుగులవరకూ ఆఫీస్‌స్పేస్ ఉంది. తొమ్మిది టవర్లు కూడా ప్రత్యేకతలు సంతరించుకున్నాయి. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్‌నుంచి ప్లాటినమ్ ర్యాంక్ కూడా సాధించింది. ప్రారంభోత్సవ వేడుకకకు సుమారు 70 వేలమందికి ఆహ్వానాలు పంపించారు. అనేక వజ్రాల వ్యాపార సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలుప్రారంభించాయి. మొత్తం 65వేలకుపైగా వజ్రాల నిపుణులకు ఈ కాంప్లెక్స్ కేంద్రంగా ఉంటోంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్స్, సమావేశపు హాళ్లు, మల్టీపర్పస్ హాల్స్, రెస్టారెంట్లు, బ్యాంకులు, కస్టమ్స్ క్లియరెన్స్ హౌస్, కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ సెంటర్లు, శిక్షణా కేంద్రాలు, వినోదకేంద్రాలు, క్లబ్ సెక్యూరిటీ విభాగాలు ఉన్నట్లు నిర్వాహకులు చెప్పారు.



# బిఎస్‌పి ఎంపి డ్యానిష్ ఆలీ సస్పెన్షన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** టిఎంసి ఎంపి మహువా మైత్రేయిపై లోక్‌సభ బహిష్కరణ వేటు వేయడంపై బిఎస్‌పి సభ్యుడు డ్యానిష్ ఆలీ తీవ్రంగా విమర్శించడంతో బిఎస్‌పి అధినేతి మాయావతి ఎంపిని పార్టీ నుంచి సస్పెండ్‌చేసారు. పార్టీవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని బిఎస్‌పి ఆయన్ను సస్పెండ్‌చేసింది. పార్టీ ఉత్తరప్రదేశ్ యూనిట్ ఇందుకు సంబంధించి ప్రకటన విడుదలచేస్తూ అమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందున సస్పెండ్‌చేసినట్లు వివరించింది. ఇతర విపక్ష సభ్యులతో కలిసి ఆలీ లోక్‌సభ సమావేశాలనుంచి వాకౌట్‌చేసారు. టిఎంసి సభ్యురాలు మహువా మోయిత్రా అనైతికంగా వ్యవహరించారని చెపుతూ సస్పెండ్‌చేయడంపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేసిన విపక్షాలతోకలిసి ఆలీ వాకౌట్‌చేసారు. బిజెపి వాటి విధానాలపై నిప్పులు చెరుగుతున్నారు. బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఆలీ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. 2018 వరకూ ఆలీ హెచ్‌డి దేవెగౌడ్ జెడిఎస్‌లో ఉన్నారని మిశ్రా గుర్తుచేసారు. దేవెగౌడ విజ్ఞప్తి మేరకే మీకు అమ్రోహా టికెట్ లభించిందని, పార్టీ సిద్ధాంతాలు పాటిస్తారని ఆనాడే దేవగౌడ స్పష్టంచేసారని, అందుకు విరుద్ధంగా వ్యవహరించారని అంటున్నారు.

# అసోం అప్పుడు మయన్మార్‌లో భాగమే

## కపిల్ సిబల్ వ్యాఖ్యలు, ఘాటుగా స్పందించిన హిమంత



**న్యూఢిల్లీ, డిసెంబర్ 9:** 'అసోం'పై సీనియర్ న్యాయవాది, ఎంపి కపిల్ సిబల్ చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెరలేపాయి. సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా 'అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగమే' అంటూ సిబల్ వ్యాఖ్యానించారు. దీంతో ఇది కాస్తా రాజకీయ దుమారం రేపింది. ఈ వ్యాఖ్యలపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్రంగా మండిపడ్డారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కపిల్ సిబల్ తన వాదనలు వినిపిస్తూ, 'వలసలపై ఎలాంటి రికార్డులు ఉండవు. ఒకవేళ మీరు అసోం చరిత్రను చూసినట్లయితే, ఎవరు ఎప్పుడు వచ్చారనేది గుర్తించడం అసాధ్యమని మనకు అర్థమవుతుంది. వాస్తవానికి అసోం ఒకప్పుడు మయన్మార్‌లో భాగం. 1824లో బ్రిటిష్ వారితో చేసుకున్న ఒప్పందంలో భాగంగా అసోంను మయన్మార్ వారికి అప్పగించింది' అని వ్యాఖ్యానించారు. కపిల్ వాదనలకు సంబంధించిన జాతీయ మీడియాల్లో కొన్ని కథనాలు రావడంతో ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈనేపథ్యంలోనే అసోం సిఎం హిమంత బిశ్వ శర్మ తాజాగా స్పందిస్తూ, సిబల్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. 'అసోం చరిత్ర గురించితెలియని వారు మా రాష్ట్రం గురించి మాట్లాడొద్దు. అసోం ఎప్పుడూ మయన్మార్‌లో భాగం కాదు. కొంతకాలం పాటు దీని గురించి గొడవలు జరిగాయి. అంతే తప్ప, అసోం మయన్మార్‌లో భాగమేనంటూ చెప్పే ఏ డేటాను ఇంత వరకూ నేను చూడలేదు' అంటూ సిఎం ఘాటుగా బదులిచ్చారు.

# జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌లో అంధకారం

## సామాన్ల చోరీ.. పడిపోయిన ప్రయాణికులు



**భోపాల్, డిసెంబరు 9:** అది మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ రైల్వేస్టేషన్.. తాము ఎక్కబోయే రైలు కోసం ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. ఇంతలో హఠాత్తుగా స్టేషన్‌లో కరెంటు పోయింది. ప్రయాణికులకు మొదట ఏమీ అర్థం కాలేదు. చాలాసేపు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్టేషన్‌లో గందరగోళం ఏర్పడింది. జబల్‌పూర్ ప్రధాన స్టేషన్‌లోని విద్యుత్ వ్యవస్థ మొత్తం కుప్పకూలడంతో ప్లాట్‌ఫాం నంబరు 1 నుంచి 6 వరకు స్టేషన్ ఆవరణ అంతా అంధకారమయం అయ్యింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో టికెట్ కౌంటర్ కూడా మూతపడింది. ఇది చూసిన ప్రయాణికులు నానా హంగామా చేశారు. ఈ ఘటన జరిగి రెండు రోజులైనా దీనికి బాధ్యులెవరనేది అధికారులు తేల్చలేదు. స్టేషన్ మొత్తంమీద గంటల తరబడి విద్యుత్ లేకపోవడంతో చాలామంది ప్రయాణికుల సామాను చోరీకి గురయ్యింది. చీకటిమాటున దొంగలు రెచ్చిపోయారు. చీకటిలో ఎదుట ఏమున్నదో తెలియ పలువురు ప్రయాణికులు నడిచేటప్పుడు పడిపోయారు. ఈ ఘటన తర్వాత సంబంధిత శాఖ ఇంజినీర్లు మరమ్మతు చేపట్టారు. గంట తర్వాత తిరిగి విద్యుత్ పునరుద్ధరణ జరిగింది. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెలలో లోపం కారణంగా, ప్లాట్‌ఫారంతో పాటు మొత్తం స్టేషన్ ప్రాంగణం, వివిధ రైల్వే విభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్‌ను ఉపయోగించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఎట్టకేలకు ప్యానెల్‌కు మరమ్మతులు చేసిన తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగింది.

10-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:01 AM Page 1





అంబాజీపేటలోని నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపి సుభాష్ చంద్రబోస్

## నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. అంబాజీపేట మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న నాఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని సుభాష్ చంద్రబోస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ కొబ్బరి రైతులకు ఇబ్బందులు లేకుండా కొబ్బరిని కొనుగోలు చేయాలన్నారు. నాఫెడ్ కొనుగోలు కేంద్రంలో కొబ్బరిని విక్రయించిన రైతులకు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో్ల జమచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర ్మన్ పికె రావు, ముక్కామల సొసైటీ అధ్యక్షుడు వాసంశెట్టి రాంబాబు, వైఎస్సా ర్‌సిపి మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, చప్పిడి శ్రీరామకృష్ణ, కృషివల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ డైరెక్టర్ ముత్యాల జమీల్ ఆయన వెంట ఉన్నారు.

# దళితులను నట్టేట ముంచిన వైఎస్సార్సీ ప్రభుత్వం

### దళిత రాజధాని చుట్టూ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలుండే అమరావతిని నాశనం చేసిన జగన్

### కోడి కత్తి డ్రామాలాడి దళితయువకుడైన శ్రీనివాస్‌ను ఐదేళ్లుగా జైల్లోనే మగ్గేలా చేశారు

### మీడియా సమావేశంలో మాజీ మంత్రి కెఎస్ జవహర్ ఆగ్రహం



**అమరావతి, డిసెంబర్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం పథకం ప్రకారమే దళితులపై దమనకాండ సాగిస్తోందని మాజీమంత్రి కెఎస్ జవహర్ విమర్శించారు.. నాలుగున్నరేళ్ల వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో దళితులపై 6వేలకు పైగా దాడులు జరిగితే, 28 మందిని హత్యచేశారని అన్నారు. ఆయన అధికారంలోకి రావటానికి పాటుపడిన దళితజాతి రుణాన్ని జగన్‌రెడ్డి ఈవిధంగా తీర్చుకుంటున్నారని దుయ్యబట్టారు. శనివారం ఆయన ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి నా ఎస్సీలు ,అన్న ప్రతిసారి నాకు కాస్త భయంగా అన్పిస్తోందన్నారు. ఆ మాట అంటూనే ఎన్ని దళిత కుటుంబాలను నాశం చేయబోతున్నారో ఎందరు దళితుల్ని బలితీసుకోబోతున్నారో? అనే భయం కలుగుతోందన్నారు. తాను క్రైస్తవుడినని నమ్మించటానికి తనతల్లికి బైబిల్‌ఇచ్చి దళితుల మధ్యకు పంపిన మోసకారి జగన్ అని అన్నారు. క్రైస్తవాన్ని తనస్వార్థానికి వాడుకుని పవిత్రమైన మతానికి జగన్‌రెడ్డి మాయని మచ్చ తీసుకొచ్చారని పేర్కొన్నారు. పొరుగువారిపై అబద్ధపు సాక్ష్యం చెప్పకూడదన్న నిబంధనకు విరుద్ధంగా చంద్రబాబుపై అబద్ధపు సాక్ష్యాలు చెప్పి జగన్‌రెడ్డి ఆయన్ని అన్యాయంగా 52 రోజులు జైల్లో ఉంచారన్నారు. ఇలాంటివన్నీ గమనిస్తే జగన్‌రెడ్డికి క్రైస్తవంపై నమ్మకంలేదని అన్పిస్తోందన్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే చంద్రబాబు దళితులకోసం తీసుకొచ్చిన పథకాలు మొత్తం రద్దు చేయటం మరో ఎత్తు అని వ్యాఖ్యానించారు.

**దళితయువత ఆశలను నిర్వీర్యం చేసిన సర్కారు:** చంద్రబాబు దళితుల్ని సమాజంలో అగ్రస్థానంలో నిలపటానికి ఆర్థికంగా,సామాజికంగా వారికి చేయూత అందిస్తూ తీసుకొచ్చిన పథకాలన్నింటినీ జగన్ అధికారంలోకి రాగానే రద్దుచేశారన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లను రద్దుచేశాన్నారు. వాటికి నిధులు కేటాయించకుండా దళితులు తమకాళ్లపై తాము నిలబడేలాఎలాంటి ఆర్థికసాయం చేయకుండా మొక్కుబడిగా దళిత సంక్షేమాన్ని అమలుచేస్తున్నారని ధ్వజమెత్తారు. లిడ్‌క్యాప్ విభాగాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను,విదేశీ విద్య వంటివాటిని రద్దుచేశారని జవహర్ గుర్తుచేశారు. దళిత ఆడబిడ్డలకు అందించాల్సిన పెళ్లికానుక లేకుండా చేశారన్నారు. క్రిస్మస్ కానుకను కూడ రద్దుచేశారని ధ్వజమెత్తారు. దళిత యువతను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించేందుకు చంద్రబాబు ఎస్సీ కార్పొరేషన్, లిడ్‌క్యాప్ ద్వారా రుణాలు అందిస్తే..జగన్‌రెడ్డి నాలుగేళ్లలో ఒక్క దళితుడికి ఒక్క రూపాయి రుణం ఇచ్చిందిలేదన్నారు. చంద్రబాబు దళిత యువతకు ఇన్నోవా కార్లు , జెసిబిలు ,ఇతర వాహనాలు,వివిధ యంత్ర పరికరాలు అందించి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తే .జగన్‌రెడ్డి అలాంటి పథకాలనుఅన్నింటినీ ఎత్తేసి దళిత యువతను ఎందరూ పనికిరాని వారిగా చేశారన్నారు. జగన్‌రెడ్డిని నమ్మి ఎంఎస్‌ఎంఇలు పెట్టుకుని రుణాల కోసం ఎదురుచూస్తున్న దళిత యువత ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. భూమి కొనుగోలు పథకం కింద చంద్రబాబు భూములుకొని దళితులకు పంచితే , జగన్ ఆ పథకాన్ని కూడ ఎత్తేశారన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా దళిత రాజధాని చుట్టూ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలుండే అమరావతిని నాశనం చేసి దళితుల్ని నట్టేట ముంచారన్నారు. కోడి కత్తి డ్రామాలాడి అమాయకుడైన దళిత యువకుడు శ్రీనివాస్‌ను 5ఏళ్లుగా జైల్లోనే మగ్గిపోయేలా చేశారన్నారు. తన ధన దాహంతో కల్తీమద్యం అమ్మిస్తూ దళితుల్నే అధికరంగా బలితీసుకుంటున్నారని అన్నారు. ఇసుక దోపిడీ చేస్తూ దళిత వర్గాలకు ఉపాధిలేకుండా చేసి,వారి పొట్టకొడుతూ తన ఖజానా నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మూత్రంపోయించటం,వేధింపులు,దాడులు, హత్యలు, అత్యాచారాలు, తప్పుడు కేసులు ఇవీ జగన్‌రెడ్డి దళితులకు ఇచ్చిన కానుకలు అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. దళితుల్ని వేధించే అధికారుల్ని పదోన్నతులతో ఈ ప్రభుత్వం సత్కరిస్తోందని అన్నారు. దళిత వ్యతిరేక విధానాలను మానుకుని ,ఇప్పటికైనా జగన్‌రెడ్డి దళితజాతికి న్యాయం చేయకుంటే. వచ్చే ఎన్నికల్లో ఆ దళితులే అయనకు ,వైకాపా ప్రభుత్వానికి ఘోరీ కడతారని జవహర్ హెచ్చరించారు.

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

### ఇంధనశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్తు వ్యవస్దను విజయవంతంగా పునరుద్దరించామని ఏపీ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదరి ్శ విజయానంద్ తెలిపారు.ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు(ఏపీఈపీడీసీఎల్.ఏపీసీపీడీసీఎల్0 పరిధిలో పునరుద్దరణ పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపారు.తీవ్రంగా ప్రభావితమైన దక్షిణ విద్యుత్తు పంపిణీ సంస్ద(ఏపీస్పీడీసీఎల్) పరిధిలో మరమ్మత్తు పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వివరించారు.దెబ్బతిన్న 17 విద్యుత్తు ఫీడర్లలో 14 ఫీడర్లను పునరుద్ధరించామని తెలిపారు.తమిళనాడులో విద్యుత్తు టవర్ కూలిపోవడంతో మూడు పీడర్ల పనులు ఇంకా కొనసాగుతున్నాయన్నారు.అయినప్పటికి విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసామన్నారు.జిల్లా కేంద్రాల నుంచి తుఫాను ప్రభావిత ప్రాంతాలకు అవసరమైన స్తంభాలు ,కండక్టర్లు,ట్రాన్స్ పార్మర్లు,ఇతర సామాగ్రతో పాటు ప్రత్యేక బృందాలు,ఇతర అన్ని రకాల సామాగ్రిని వేగంగా సమకూర్చుకుని పనులను ఆయా డిస్కంల పరిధిలో అధికారుల పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారన్నారు. వారందరికి ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. భారీ వర్షం కురుస్తున్నప్పటికి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే లక్ష్యంతో ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తులు, పడిపోయిన విద్యుత్తు స్తంభాలను తిరిగి ఏర్పాటు చేయడం, పాడైన ఇన్సులేటర్లు మార్పిడి, విరిగిన కండక్టరును సరి చేయడం వంటి పనులను శరవేగంగా పూర్తి చేయించారని తెలిపారు.

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు: భక్తుల రద్దీ

### వారాంతపు రద్దీ



విశేషాలంకరణలో శనీశ్వరస్వామి

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో భక్తుల రద్దీ పెరుగుతుంది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులు క్యూకట్టారు.ఉదయం నుంచి భక్తుల రద్దీతో పాటు రాహుకాల సమయంలో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు, వెండి ఉరువులు తయారు చేయించారు. శనివారం నాడు ఇక్కడ రాహుకాల సమయంలో అభిషేకాలు జరిపించుకోవటానికి హాజరౌతున్నారు.

# ఎన్‌టిఆర్ జిల్లాలో టిడిపి ఓట్ల తొలగింపునకు వైఎస్సార్సీ కుట్ర

### మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్





శనివారం మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన వారి ఓట్ల తొలగింపునకు వైఎస్ఆర్ కాంగ్రెస్ కుట్రచేస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆరోపించారు. వాలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపుకు అధికారపార్టీ వారు కుటిల యత్నాలు చేస్తున్నారని దీన్ని అడ్డుకునేందుకు అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని మాజీ ఎంఎల్‌ఏ, జగ్గ య్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటర్ల విషయంలో ఫామ్ 7 దరఖాస్తులను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు నియమనిబంధనలకు విరుద్ధంగా దాఖలు చేస్తు న్నారని జిల్లా కలెక్టర్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

**ఫారం 7 దరఖాస్తుల విషయంలో అక్రమాలను అడ్డుకోవాలి : ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్:** తెలుగుదేశం పార్టీ సానుభూతి పరుల ఓట్లను తొలగించాలని వైఎస్ఆర్‌సిపి వారు గంపగుత్తుగా ఫారం 7 దరఖాస్తులు ఇస్తున్నారని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి ఒక ఫారం మాత్రమే ఇచ్చేందుకు అర్హులని, అధికారపార్టీ వారు దుర్మార్గంగా అక్రమంగా వ్యవహరిస్తున్నారని మాజీమంత్రి నెట్టెం రఘురామ్ మండిపడ్డారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అధికారులు ఎలాంటి ఒత్తిళ్ళకు లొంగకుండా పక్షపాతం లేకుండా పనిచెయ్యాలన్నారు. బూత్‌లెవల్ అధికార్ల స్థాయిలో కాకుండా ప్రతినియోజకవర్గ ఇఆర్‌ఓ ధృవీకరించిన తర్వాతే ఓటు తొలగించాలని కోరుతూ వెంటనే బిఎల్‌ఓ, ఇఆర్‌ఓలకు తగుఆదేశాలు ఇవ్వాలని జిల్లా ఎలక్ట్రోల్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కు నివేదించినట్లు చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేసిని బిఎల్‌ఓ, ఉద్యోగల మీద వారిని ప్రోత్సహించిన వారి మీద రాష్ట్ర, జిల్లా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని అవసరమైతే న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో ఇన్‌ఛార్జీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, బిఎల్‌ఏలు, బూత్ ఇన్‌ఛార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**వలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపు : టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్:** ఓట్ల చేర్పులు, మార్పులకు తొలగింపులకు అధికారులు నిర్ణయించిన గడువు ముగిసిపోగా ఇప్పటి వరకు బిఎల్‌ఓలు కానీ అధికారులుకాని పూర్తిగా ఎక్కడా క్షేత్రస్థాయిలో విచారణ చేయలేదని, అధికారపార్టీ వారు వాలంటీర్ల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగింపునకు ప్రయత్నించారని శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. శనివారం తన నివాసంలో టిడిపి స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వలంటీర్లను వాడుకుంటూ టిడి పి సానుభూతి పరుల ఓట్లను తొలగించేందుకు ఫారం 7 దాఖలు చేస్తున్న దుశ్చర్యలను నియంత్రించాలన్నారు. ఎన్నికల్లో గెలిచే శక్తిలేక ఇలాంటి అనైతిక పనులకు పాల్పడుతున్నారని, ఎన్నికల సంఘం వారు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కాగా విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, కర్రి శేషగిరిరావు (చిన్నా), సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, మారేపల్లి శౌరి, కళ్యాణపు సూర్యప్రకాశరావు, ఏవిఆర్, పొట్టాబత్తిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కాగా 523 రోజులుగా కొనసాగుతున్న జగ్గ య్యపేట అన్న క్యాంటీన్ మహాయజ్ఞంలో రాజగోపాల్ వితరణతో శనివారం 1078 మంది భోజనం చేసి ఆకలి తీర్చుకున్నారు.

# కర్ణాటకలో దారుణం

### ఆంధ్ర అయ్యప్పభక్తులపై దూసుకెళ్లిన కారు

### ఒకరు దుర్మరణం - ఇద్దరికి తీవ్రగాయాలు

### రాయదుర్గం నుండి పాదయాత్ర

**హిందూపురం, డిసెంబర్ 9 ప్రభాతవార్త:** కాలినడకన శబరిమల పుణ్యక్షేత్రానికి వెళుతున్న రాయదుర్గం ప్రాంత అయ్యప్పస్వాములపై అతివేగంగా వచ్చిన కారు దూసుకుపోయిన దారుణ సంఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చిక్‌బళ్లాపూర్ జిల్లా గౌరిబిదనూరు ఎస్‌ఐ రమేష్, అయ్యప్పస్వాములు తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన దాదాపు 40 మంది అయ్యప్ప భక్తులు కొన్ని రోజుల క్రితం ఇరుముడి కట్టుకుని పాదయాత్రగా బయలుదేరారు. శనివారం మధ్యాహ్నం హిందూపురం మండలంలోని కిరికెర శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానంలో అన్నదానం స్వీకరించి తిరిగి బయలుదేరారు. హిందూపురం–బెంగళూరు ప్రధాన రహదారిలో కర్ణాటకలో గౌరిబిదనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కుదుములకుంట గ్రామం వద్ద రోడ్డు పక్కన వెళుతున్న స్వాములను ఒక్కసారిగా మారుతి 800 కారు ఢీ కొంది. ఆ వెంటనే ప్రమాదానికి కారణమైన వారు కారుతో సహా అక్కడి నుండి పరారయ్యారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు రోడ్డు పక్కన వెళుతున్నటికీ కారు డ్రైవర్ అతి వేగంగా నిర్లక్ష్యంగా నడిపి యాక్సిడెంట్ చేశాడని తెలిపారు.

కారు నెంబర్ కెఎ43ఎం6750. వెంటనే స్పందించిన స్థానికులు గౌరిబిదనూరుకు బాధితులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ దుర్ఘటనలో వెంకటేష్ (55) అక్కడికక్కడే మృతి చెందగా మణికంఠ, ప్రహ్లాదలు తీవ్రంగా గాయపడ్డారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కారు నెంబర్ ఆధారంగా ఆచూకి కనుగొంటామని వెల్లడించిన కర్ణాటక పోలీసులు.



కేకు కట్‌చేస్తున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

## త్యాగనిరతికి నిదర్శనం సోనియాగాంధీ

**విజయవాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధి నిస్వార్థ ప్రజాసేవకురాలని త్యాగనిరతికి మరోపేరని ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శనివారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో సోనియాగాంధి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నేతలతో కలిసి ఆయన కేకును కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి క్లిష్టసమయంలో పార్టీ పగ్గాలు చేపట్టిన సోనియాగాంధి పార్టీని విజయవంతంగా నడిపించిన నాయకురాలు అన్నారు. సోనియాగాంధి, మల్లిఖార్జున్ కార్గే, రాహుల్‌గాంది, ప్రియాంక గాంధీల నేతృత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడిపిస్తామని పునరుద్ఘాటించారు. ఏపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీరామమూర్తి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, పార్టీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పలు జిల్లాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పిసిసి అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజుకు సంవత్సరం పూర్తి:** ఏపి పిసిసి పగ్గాలు చేపట్టి సంవత్స ర కాలం పూర్తయింది. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ముందుకు తీసుకువెళ్ళడంలో తన దైన శైలిలో గిడుగు రుద్రరాజు విజయం సాధించారు అని శ్రీరామమూర్తి ప్రశంసించారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు చేరికలు జరిగాయి. వారికి గిడుగు రుద్రరాజు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

## 15న గళా పురస్కారాల ప్రదానం

**విజయవాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలుగు ప్రసారమాధ్యమాల్లో వ్యాఖ్యాతలుగా, ప్రయోక్తలు, న్యూస్‌రీడర్లుగా పనిచేస్తున్న ప్రతిభావంతులకు ఈనెల 15వతేదీ విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పురస్కారాలు అందించనున్నట్లు రాష్ట్రఅధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు తెలిపారు. రాష్ట్రఅధికారభాషాసంఘం, ఎన్‌టిఆర్‌జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈకార్యక్రమ వివరాలను శనివారం విజయవాడలోని జిల్లాకలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాకలెక్టర్ డిల్లీరావుతో కలిసి విజయబాబు మీడియాకు వెల్లడించారు. తెలుగుబాషకు సేవ చేస్తున్న వారిని ప్రభుత్వం గుర్తించి సత్కరిస్తున్నట్లు చెప్పారు. మన కోసం మన సంప్రదాయాలు పరిరక్షణ కోసం, మన పాలన కోసం తెలుగుభాష అని భావితరాల అవసరం కోసం ఇంగ్లీష్ అని ఆయన పేర్కొన్నారు. తెలుగుభాషా వికాసానికి కేవలం రచనలు ప్రాతిపదికనే కాకుండా మౌఖికభాషలోనూ ప్రతిభావంతులను సత్కరించేందుకు తెలుగు గళా పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆకాశవాణి, దూరదర్శన్, వివిధ ప్రయివేటు చానళ్ళలో పనిచేస్తున్న వారిని ఈపురస్కారాలకు ఎంపిక చేసినట్లు వివరించారు. ఈనెల 19న అనంతపురంలో విస్తృత స్థాయిలో అనంతభాషా వైభవ సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో పత్రికా రచయితలకు అవార్డులు అందిస్తామన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లా దుతూ ఈనెల 15వతేదీ సాయం త్రం 5గంటలకు అవార్డులు అందించనున్నట్లు చెప్పారు. తొలిగా 15మందిని ఈపురస్కారాలకు ఎంపిక చేసామన్నారు.



అవార్డుల వివరాలు వెల్లడిస్తున్న పి.విజయబాబు, కలెక్టర్ డిల్లీరావు

## జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రసవం

### ఆలస్యంగా వెలుగులోనికి, అధికారుల పర్యవేక్షణ లోపం

**విశాఖపట్నం, డిసెంబర్ 9,ప్రభాతవార్త:** స్థానిక మండలకేంద్రంలోని బాలికల వసతి గృహంలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చి హుకుంపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రసవించిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. ప్రసవించిన విద్యార్థినికి గురువారం ఉదయం కడుపునొప్పిరావడంతో ఆ విద్యార్థిని తను ప్రేమించిన ప్రేమికుడిని ఫోన్‌లో పిలిపించి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి వెళ్ళారు. పురిటినొప్పులు ఎక్కువగా రావడంతో విద్యార్థిని అక్కడ పాపను ప్రసవించింది. రక్తస్రావం ఎక్కువ కావడంతో ఆమెను పాడేరు జిల్లా హాస్పిటల్‌కు వైద్యా ధికారులు తరలించారు. ప్రస్తుతం తల్లి,బిడ్డ క్షేమంగానే ఉన్నారు. విద్యార్థిని ఓ బిడ్డను ప్రసవించడంతో ప్రస్తుతం ప్రేమించిన ఆ యువకుడు ఆమెను హాస్పిటల్‌లో వదిలేసి ముఖంచాటేసి వెళ్లిపోయినట్టుగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.గర్భం దాల్చి 9నెలలపాటు కళాశాలలో ఉంటున్న విషయాన్ని విద్యార్థిని బయటికి ఎవరికీ కూడా చెప్పలేదు.పురిటినొప్పులు రావడంతో ఈ విషయం బయటికి తెలిసిందని కళాశాల సిబ్బంది అంటున్నారు.ఈ సంఘటనపై అధికారులకు ఫిర్యాదచేస్తామని అమ్మాయి తల్లి తండ్రులు వంతల భీమన్న, కాంతమ్మలు హెచ్చరించారు. శనివారం వసతిగృహం వార్డెన్‌ను నిలదీసి ఇంత వ్యవహారాలు జరుగుతున్నా కనీసం మాకు ఎందుకు తెలపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజని వివరణ ఇస్తూ గిరిజన విద్యార్థి ప్రసవంపై వసతిగృహంలో విద్యార్థులతో శనివారం వివరాలు సేకరించామని ఆమె తెలిపారు.



# పలివెల ప్రధాన రహదారిపై రైతుల రాస్తారోకో

### ధాన్యం బస్తాల ట్రాక్టర్‌ను రోడ్డుకు అడ్డంగా నిలిపి నిరసన

### తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్

### రెండు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 9, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం పలివెల ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలంటూ కొత్తపేట మండలం పలివెల వద్ద ప్రధాన రహదారిపై శనివారం సాయంత్రం ధాన్యం బస్తాలతో రైతులు ధర్నాకు దిగారు. ధాన్యం బస్తాలు ఉన్న ట్రాక్టరును రోడ్డు కు అడ్డ ంగా నిలిపి రాస్తారోకో ప్రారంభించారు. దీంతో అటు అమలాపురం, ఇటు కొత్తపేట వైపు కిలోమీటర్ల దూరం ట్రాఫిక్ స్తంభించింది. వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు లేకుండా మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి చెప్పినా మిల్లర్లు తీసుకోవడం లేదని, వ్యాపారులు రూ.600 ధర ఇస్తాం అంటున్నారని రైతులు వాపోయారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం తడిచిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపిపి మార్గన గంగాధరరావు, తహసీల్దార్ జెడి కిషోర్ బాబు, ఎస్సై జ్వాలా సాగర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు అధికారులు రైతులతో చర్చలు ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, మండల రైతు సంఘం అధ్యక్షుడు చోడపనీడి భాస్కరరావు, వాడపాలెం సర్పంచ్ త్సామా బాబు, పలివెల టిడిపి నాయకులు సాధే శ్రీను, నల్ల వెంకటరమణ తదితరులు అక్కడికి చేరుకుని రైతులకు మద్దతు తెలిపారు. ఈ సమయంలో వైసిపి , టిడిపి నేతల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. రైతుల ఆందోళన నేపథ్యంలో పాఠశాలలు, కళాశాలల బస్సులు, ఆర్టీసీ బస్సులతో పాటు వివిధ వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకుని పోవడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం సుమారు 5 గంటల నుండి 7 గంటల వరకు రైతులు ఆందోళన కొనసాగించారు. తడిచిన ధాన్యానికి క్వింటాలుకు రూ.1530 మద్దతు ధర ఆదివారం నుంచి కొనుగోలు చేస్తామని తహసీల్దార్ కిషోర్‌బాబు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

ఆదివారం, 10 డిసెంబర్, 2023


## గ్రూప్ 1, 2 నోటిఫికేషన్ల పేరుతో మరో కొత్త మోసం

### -ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి గంటా



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

కొన్ని నెలల కిందట ప్రకటించిన గ్రూపు 1 నోటిపికేషన్‌ను నిన్న జారీచేశారు. మొన్నటికి మొన్న అదిగో డిఎస్సీ...ఇదిగో డిఎస్సి...అంటూ ఊధరకొట్టి నిరుద్యోగులలో ఆశలు రేకెత్తించి చివరికి ఆ ఊసే లేకుండా చేశారు. ఇదంతా ఎన్నికల జిమ్మిక్కు కాకా మరేమిటి జగన్మోహన్‌రెడ్డి....గ్రూప్ 2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న గ్రూపు 1 ప్రిలిమ్స్ మార్చి 17న ...అంటే ఈరెండింటికి మెయిన్స్ కొత్తగా ఏర్పడే ప్రభుత్వంలోనే జరుగుతాయి... అంటే ఫిబ్రవరి లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ప్రిలిమ్స్ పరీక్షలు కూడా ఇప్పుడు జరిగే అవకాశంలేదు. ఇదంతా మీకు ముందే తెలుసు...దీన్ని కూడా ఎన్నికల అస్త్రం గానే వాడుకుంటున్నారు. నిజంగా ఉద్యోగాలు భర్తీ చేయాలన్న చిత్తశుద్ధి ఉంటే ఒక ఆరు మిగతా 11లో

## క్రికెట్ పోటీలకు గ్రౌండ్లను పరిశీలించిన ఆడారి





11లో

## మార్గశిరమాసోత్సవాలకు ఏర్పాట్లు

### -ఈనెల 13 నుంచి జనవరి 11 వరకు -31న వేద సభ అర్చక సదస్సు-11న సహస్ర ఘటాభిషేకం, మహాన్నదానం



11లో

## తొమ్మిదేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి

### - ప్రజలకు లబ్ధి చేకూర్చేలా చేయడానికే వికసిత భారత్ సంకల్పయాత్ర - కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్



11లో



## భ్రమల్లో విహారిస్తున్న చంద్రబాబు అండ్ కంపెనీ

### - వైసిపి నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రభావంతో సొంత రాష్ట్రంలో అధికారం తమకు అందివస్తుందనే భ్రమల్లో చంద్రబాబు అండ్ కంపెనీ ఉందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదలచేశారు. రాష్ట్రంలో అయిదు సంవత్సరాలుగా అధికారం దూరంకావడంతో టీడీపీ అగ్రనేత చంద్రబాబుకి, ఆ పార్టీ నేతలకు మెదళ్లు పనిచేయడం పూర్తిగా మానివేసినట్లు కనిపిస్తున్నాయన్నారు. మొన్న తెలంగాణాలో జరిగిన ఎన్నికల్లో దాదాపు పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రాంతీయ పక్షం ఓడిపోతే దాని ప్రభావంతో ఏపీలో కూడా పాలకపార్టీ పరాజయం పాలవుతుందనే భ్రమల్లో తేలియాడుతున్నారని దుయ్యబట్టారు. ఆ మేరకు పక్క రాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల్లో రూలింగ్ పార్టీ ఓడిపోవాలని వేయి దేవుళ్లకు మొక్కుకున్నారని చెప్పారు. 40 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న బాబు పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో దశాబ్ద కాలంగా అధికారానికి దరమైన జాతీయపక్షం తెలంగాణ ఎన్నికల్లో గెలవడానికి తమ వంతు కృషి చేసినట్టు నటించిందన్నారు. రాజస్థాన్ మాదిరిగానే కర్ణాటకలో ప్రతి అయిదు సంవత్సరాలకూ పాలకపక్షాన్ని అధికారం నుంచి తొలగించే అనాయితీ కన్నడిగులకు ఉందని గుర్తు చేశారు. దక్షిణాదిలో , తూర్పు ప్రాంత సముద్ర తీర ప్రాంత రాష్ట్రాల రాజకీయ పరిస్థితులు ఒకదానితో ఒకటి మిగతా 11లో

## 89వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

### - పాల్గొని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో 89వ వార్డు చంద్రనగర్ 463 సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి నాలుగేళ్ళుగా కులము మతము ప్రాంతాలు పార్టీలు చూడకుండా సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించారన్నారు సచివాలయం పరిధిలో 17కోట్ల 15 లక్షల పైచిలుకు అభివృద్ధి పనులు చేశామన్నారు.మురళీకృష్ణ, క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుక గోపాలకృష్ణ, ఆళ్ల పైడిరాజు, నర్సింగరావు, పొలమార్శెట్టి విజయ కుమార్, షేక్ రహ్మాన్ అధికారులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలి



11లో

## వ్యవసాయ రంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

### -టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీభరత్ డిమాండ్ -ఎస్.కోట నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న పంటలు పరిశీలన



11లో



## రూ.20 కోట్లతో సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి

### - కేంద్ర రైల్వేమంత్రి అశ్వనీ వైష్ణవ్ - అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



11లో

## జూనియర్ కళాశాల విద్యార్థిని ప్రసవం

### - ఆలస్యంగా వెలుగులోనికి - అధికారుల పర్యవేక్షణ లోపం

విశాఖపట్నం, డిసెంబర్ 9,ప్రభాతవార్త

స్థానిక మండలకేంద్రంలోని బాలికల వసతి గృహంలోఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని గర్భం దాల్చి హుకుంపేట ప్రభుత్వ హాస్పిటల్‌లోప్రసవించిన సంఘటన వెలుగులోనికి వచ్చింది. ప్రసవించిన విద్యార్థినికి గురువారంఉదయం కడుపునొప్పిరావడంతో ఆ విద్యార్థిని తను రపేమించిన ప్రేమికుడిని ఫోన్‌లో పిలిపించి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంకు వెళ్ళారు. పరిటినొప్పులు ఎక్కువగా రావడంతో విద్యార్థిని అక్కడ పాపను ప్రసవించింది.రక్తస్రావం ఎక్కువ కావడంతో ఆమెను పాడేరు జల్లా హాస్పిటల్‌కు వైద్యాధికారులు తరలించారు.ప్రస్తుతం తల్లి,బిడ్డ క్షేమంగానే ఉన్నారు. విద్యార్థిని ఓ బిడ్డకుప్రసవించడంతో ప్రస్తుతం ప్రేమించిన ఆ యువకుడు ఆమెను హాస్పిటల్‌లో వదిలేసి ముఖంచాటేసి వెళ్లిపోయినట్టుగా విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.గర్భం దాల్చి 9 నెలలపాటు కళాశాలలోఉంటున్న విషయాన్ని విద్యార్థిని బయటికి ఎవరికీ కూడా చెప్పలేదు. పురిటినొప్పులు రావడంతో ఈ విషయం బయటికి తెలిసిందని కళాశాల సిబ్బంది అంటున్నారు.ఈ సంఘటనపై అధికారులకు ఫిర్యాదచేస్తామని అమ్మాయి తల్లితండ్రులు వంతల భీమన్న, కాంతమ్మలు హెచ్చరించారు. శనివారం వసతిగృహం వారెడన్‌ను నిలదీసి ఇంత వ్యవహారాలు జరుగుతున్నఆ కనీసం మాకు ఎందుకు తెలపలేదని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజని వివరణ ఇస్తు గిరిజన విద్యార్థి ప్రసవంపై వసతిగృహంలో విద్యార్థులతో శనివారం వివరాలు సేకరించామని అసిసె ంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రజని తెలిపారు.

## రోడ్డుకి అడ్డంగా పెట్టిన బారికేడ్లు తొలగించాలి

### - జనసేన నేత నాదెండ్ల మనోహార్ - పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన



11లో



## గంజాయి రవాణాపై ఉక్కుపాదం





11లో

## ఏఆర్ పోలీస్ సిబ్బందికి దర్బార్



11లో

## గ్రోత్ హాబ్ సెంటర్‌గా విశాఖపట్నం

### -ఎంపీ జీవిఎల్ నరసింహారావు



విశాఖసిటీ డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అభివృద్ధి చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని నీతిఅయోగ్ ఆధ్వర్యంలో ఒక స్టీరింగ్ కమిటీ వేసారని బీజేపీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమాచారం విడుదల చేసి అందులో వివరాలు వెల్లడించారు. భారతదేశంలో నాలుగు ప్రధాన నగరాలు నీతిఅయోగ్ ద్వారా అభివృద్ధి చేయ్యడానికి ఎంచుకొన్నారని అందులో విశాఖపట్నం కూడా ఉండటం ఎంతో శుభసూచకమని తెలిపారు. దీని ద్వారా 20 సంత్సరాలలో దేశం పూర్తిగా అభివృద్ధి చెందేదానికి ఎంతో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వీటిని గ్రోత్ హాబ్‌గా నామకరణం చేసి నీతిఅయోగ్ స్టీరింగ్ కమిటీకి అప్పగించారని దీని ద్వారా విశాఖపట్నంతో పాటు విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. దేశంలో నాలుగు నగరాలు ముంబైని ఆర్థికరాజధానిగా, సూరత్, విశాఖ, వారణాశి నగరాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే విశాఖపట్నం, శ్రీకాకుళం, పార్వతీపురం , తూర్పుగోదావరి, అనకాపల్లి కలెక్టర్‌లతో కూడా ఒక సమావేశం నిర్వహించారని ఆయన తెలిపారు.

## నూతన తరగతి భవనం మంజూరుకు కృషి

**- ఉప విద్యాశాఖాధికారి అప్పారావు**



**నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త:**

మండలంలోని పెదబోదుగల్లం హైస్కూలులో శిధిలావస్థకు చేరుకున్న తరగతి గదులను శనివారం యలమంచిలి ఉప విద్యాశాఖాధికారి పి.అప్పారావు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తరగతి గదుల శ్లాబులు పెచ్చులు ఊడటంతో స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ ఉన్నతాధికారుల దృష్టికి సమస్య తీవ్రతను తీసుకువెళ్ళారు. దీనిలో భాగంగా శనివారం డివైఈఓ పిఅప్పారావు హుటాహుటిన పాఠశాల తరగతిగదులను పరిశీలించారు.శిధిలమైన తరగతి గదులను ఉపయోగించరాదన్నారు. ఆతరగతి గదులను బ్లాక్‌చేసి పిల్లలను దరి చేరకుండా చూడాలన్నారు. ఇదిలా ఉండగా హెచ్ఎం సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ కేవలం 7తరగతి గదులు ఉండగా వాటిలో 5గతదులు శిధిలావస్థకు చేరుకున్నాయని కేవలం రెండు తరగతి గదులలో మాత్రమే తరగతులను నిర్వహించడానికి వీలుగా ఉందని ఆయన దృష్టికి తెలియచేసారు. పాఠశాల వసతి సమస్యను గుర్తించిన డివైఈవో అప్పారావు మాట్లాడుతూ వీలైనంత త్వరగా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను నివేదించి నూతన తరగతి గదుల మంజూరుకు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎక్కడైనా ఇటువంటి సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈయనతో ఎంఈవో కెనరేష్, డిఆర్‌వో దయానిది, పాఠశాల కమిటీచైర్మన్ మహబూబ్ నిషాతో పాటు హెచ్ఎం సిహెచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయుడు ఎన్‌వివిఎస్ ఆచార్యులు, తదితరులు ఉన్నారు.

## 'ఆడుదాం..ఆంధ్రా'పై అత్యవసర సమావేశం : ఎంపిడిఓ



**కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించదలిచిన ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమంపై జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు ఈనెల11సోమవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో అత్యవసరసమావేశం నిర్వహించనున్నట్టు కొయ్యూరు ఎంపిడిఓ లాలంసీతయ్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు. క్రీడలపోటీల నిర్వహణకు గాను స్పోర్ట్స్‌కిట్లు పంపిణీకి సంభందించి నిర్వహించనున్న ఈ అత్యవసర సమావేశానికి ఎటిడబ్ల్యుఓ, ఎంఇఓ, పిడిలు, పియిటిలు, మండలంలోని పంచాయితీ కార్యదర్శులు కార్యదర్శులు విధిగా పాల్గొనాలని ఆయన కోరారు.

## ఎవరో వస్తారని,ఏదో చేస్తారని ఎదురుచూడకుండా..



**కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త**

ప్రతిచిన్న పనికీ ఎవరో వస్తారని, ఏదోచేస్తారని ఎదురుచూడకుండా, మనపని మనం చేసుకు పోవడంలో తప్పులేదని ఆ గ్రామస్థులు చెప్పకనే చెప్పారు. మండలంలోని చిట్టింపాడు పంచాయితీ, గోపవరం గ్రామస్థులు శ్రమదానంలో రోడ్డుగుంతలు పూడ్చి మరికొందరికి ఆదర్శమయ్యారు. ఇటీవల మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గ్రామంలోని నిర్మాణంలో ఉన్న రోడ్డుపూర్తిగా కొట్టుకుపోయింది. దీనితో రాకపోకలకు వీలుకాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఈ రోడ్డులోని గోతులపూడ్చివేత కొరకు అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా ఫలితంలేకపోవడంతో ఎదురుచూసేకన్నా, చేసుకుపోవడమే నయమని భావించిన గ్రామస్థులు స్థానిక వైసిపినేత పెట్లగాంధీ నేతృత్వంలో శనివారం గ్రామస్థులు రోడ్డుగుంతలను పూడ్చివేసారు. అలాగే అర్థాంతరంగా నిలిచిపోయిన రోడ్డునిర్మాణాన్ని పూర్తిచేస్తే బాగుంటుందని గ్రామస్థులు కోరుతున్నారు.

## బాక్సైట్ తరలించడానికి 'జనసేన' ససేమిరా!

**- నాదెండ్ల మనోహార్ నేతృత్వంలో ఆసక్తికర చర్చ**



**కొయ్యూరు, డిసెంబర్9, ప్రభాతవార్త**

ఏజన్సీలో బాక్సైట్ తవ్వకాలకు జనసేన వ్యతిరేకమని, బాక్సైట్‌తవ్వకాలకు జనసేన ససేమిరా ఒప్పుకోబోదని జనసేన అగ్రనేత నాదెండ్లమనోహార్ మరోసారి స్పష్టంచేసినట్టు మండలజనసేన నేతలు సాగినబుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్ తదితరులు తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఉమ్మడివిశాఖజిల్లా జనసేన సమావేశంలో ఈమేరకు చర్చ వచ్చినట్టు మండల జనసైనికులు తెలిపారు. గతంలో స్పీకర్‌గా పనిచేసిన నాదెండ్లమనోహార్ ఏజన్సీలో పర్యటించి, గిరిజనుల జీవనస్థితిగతులను తెలుసుకున్నారని, బాక్సైట్ తవ్వకాలతో గిరిజనులు నష్టపోతారని గుర్తించినట్టు, ఈ నిమిత్తమే పార్టీ బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా ఉన్నట్టు తెలిపారు. జనసేన పాడేరునియోజకవర్గ ఇన్‌ఛార్జి వంపూరుగంగులయ్య నేతృత్వంలో మండలం నుండి హాజరైన పలువురు జనసైనికులు ఏజన్సీసమస్యలను పార్టీనేతల దృష్టికి చేరవేసినట్టు వివరించారు. కార్యక్రమంలో ఇంకా మండలానికి చెందిన పీటాసుధీర్, పొట్టికరాంప్రసాద్, జుర్రాసూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ఉన్న బారికేడ్లు తీసేయ్యాలి



**విశాఖసిటీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

సిరిపురంలో రోడ్డుకు అడ్డంగా పెట్టిన బారికార్డులు తక్షణమే తొలగించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసనలో పోలీసులు జనసైనికులను అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొంతమంది జనసేన పార్టీ నాయకులను ఉదయమే హౌస్ అరెస్టులు చేసారు. అందులో ఆ పార్టీ నాయకులు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తో పాటు మరి కొంత మందిని అరెస్టు చేశారు. అయినప్పటికీ కొంత మంది మహిళలు , నాయకులు సిరిపురం కూడలికి చేరుకొని నిరసనతు తెలిపారు. పోలీసులు వారికి అక్కడ అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కోనతాతారావు, ఉషాకిరణ్ మాట్లాడుతూ నిరసన తెలిపే అధికారం తమకు లేదా అని ప్రశ్నించారు. ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నా పోలీసులకు పట్టడంలేదని ఒక రియలెస్టేట్ సంస్థకు కొమ్ముకాస్తూ వారి వాస్తుకోసం అని ఇటువంటి చర్యలు చేపడతారా అని ప్రశ్నించారు. ఇప్పటికే తమ అధినేత పవన్‌కళ్యాణ్ కూడా వీటి పై మాట్లాడారని అన్నారు.

## గీతంలో జిఎస్‌ఇఎ అవార్డుల ప్రధానం



**విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

విద్యార్థులలో నూతన ఆవిష్కరణలను పారిశ్రామిక వేత్తలుగా మారాలనే ఆలోచనలను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ సంస్థ గ్లోబల్ ఎంటర్ ప్రెన్యూర్ ఆవార్డ్సు (జిఎస్‌ఇఎ) ఈ ఏడాది నిర్వహించిన పోటీలలో విజేతలకు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేసింది ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డిసిషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్ వియ్ ఫౌండర్ సర్కిల్ సహ వ్యవస్థాపకుడు సౌరభ్‌డియో ఎఫ్‌ట్రానిక్స్ ఉపాధ్యక్షుడు అన్వేష్ దాసరి వ్యవహరించారు. అంతరిక్షంలోకి వెళ్ళి తిరిగి భూభాగాన్ని చేరే ఉపగ్రహాలను మళ్ళీ మళ్లీ వ్యయం లేకుండా వాడుకునే పరిజ్ఞానాన్ని సూచించినందకు గాను తారామండల్ టెక్నాలజీ బృందం ప్రదమే బహుమతి అందుకుంది. రోయ్యల సాగులో సరికొత్త పర్యావరణహిత సాంకేతికతను రూపొందించినందుకు గాను ఇన్నొవేషన్స్ ద్వితీయ బహుమతిని విద్యార్థుల వద్ద నిరుపయోగంగా ఉండే సామాగ్రిని అవసరం ఉన్న వారికి ఆద్దెకు ఇచ్చే విధంగా రెంట్ యార్ యాప్ అభివృద్ధి చేసిన బృందానికి తృతీయ బహుమతిని అందజేశారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ ముఖ్య అతిధిగా హాజరై విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ఎంటర్ ప్రెన్యూర్స్ ఆర్గనైజేషన్ (ఇఓ) ఏపీ శాఖ అధ్యక్షుడు విధాస్ మిట్టల్ అశ్వని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యం

**-ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి- 64వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**గాజువాక డిసెంబర్ 9, ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శనివారం జీవీయంసీ 64వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు. ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ యారాడ గ్రామంలో సుమారు రూ. 38లక్షల 72వేలతో, గంగవరం గ్రామంలో సుమారు రూ. 53లక్షల 77వేలతో మొత్తం సుమారు కోటి రుపాయలతో పలు అభివృద్ధి పనుల నిర్మాణంనకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గాజువాక నియోజకవర్గంలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్మాణం చేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైకాపాను ఆదరించాలని, వైయస్‌జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. వార్డు వైకాపా నాయకులు నాగోతు మధు,సి.హెచ్. వెంకటప్పారావు, బాబి, వాసు, యారాడ గ్రామపెద్దలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 'అమరావతి వివాదాలు...వాస్తవాలు' పుస్తకావిష్కరణ



**గాజువాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

నియోజకవర్గం తెదేపా కార్యాలయంలో కందుల రమేష్ రచించిన అమారావతి... వివాదాలు... వాస్తవాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొని తన చేతులమీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అమరావతి వాస్తవ నిర్మాణాన్ని వైకాపా ప్రభుత్వం ఒక గ్రాఫిక్ గా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించిందని విమర్శించారు. అమరావతి నిర్మాణం నిజనిజాలు తెలుసుకునేందుకే ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని కోరారు. రానున్న ఎన్నికలలో తెదేపా-జనసేనపార్టీలకు మద్దతుగా నిలవాలని, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తెదేపా నాయకులు ప్రసాదుల శ్రీను, కోటేశ్వరరావు, గోమాడ వాసు, గుడివాడ, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా పైలాన్‌ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

అగనంపూడి ప్రధాన రహదారి వద్ద నున్న తెదేపా పైలాన్ సుందరీకరణ పనులను శనివారం మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తెదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సంధర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 400 రోజులు...4000 వేల కిలోమీటర్లు యువగళం పాదయాత్ర ఈ నెల 18వ తారీఖును విశాఖకు చేరుకోనున్న సందర్భంగా జరగనున్న యువగళం సభకు పైలాన్‌ను ముస్తాబు చేస్తున్నామని తెలిపారు. యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని, రానున్న ఎన్నికలలో తెదేపా..జనసేన పొత్తును ఆదరించి అఖండ విజయాన్ని చేకుర్చాలని కోరారు. కార్యక్రమంలో తెదేపా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో ఘనంగా అన్న సమారాధన



**గాజువాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

జీవీయంసీ 69వ వార్డు పరిధి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీకమాసం పూజలు సంధర్భంగా ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పోరేటర్ కాకి గోవిందరెడ్డి పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దైవచింతన కల్గి ఉండాలని ఆయన కోరారు. తద్వారా మనశ్శాంతితో పాటు, సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. అనంతరం ఆలయ విగ్రహ శిల్పి ఎర్ర రాముని శాలువాతో సత్కరించారు. ఆలయ నిర్వాహకులు సలాది అచ్చిబాబు, కోన అప్పారావు, కొట్యాడ ప్రమీల, కోన విజయ, సాలాపు రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు-వి.ఆర్.పురం మండలాల్లో పివో ఆకస్మిక పర్యటన





**చింతూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య శనివారం చింతూరు, వరరామచంద్రాపురం మండలాల్లో ఆకస్మికంగా పర్యటించారు.చింతూరు మండలంలోని నిమ్మలగూడెం, కల్లేరు,కుయుగూరు గ్రామాల్లో తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆయన వ్యవసాయాధికారుల చేత పంటనష్టాన్ని నమోదు చేయించి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రంగుమారిన ధాన్యాన్ని కూడా సేకరించటం జరుగుతుందని తెలిపారు.చింతూరు మండలంలోని గొందిగూడెం గ్రామములో ఉన్న ప్రాధమిక పాఠశాల శిధాలవస్ధకు చేరటంతో ఆ గ్రామములో సమరిటన్స్ ఫర్ నేషన్ అనే స్వచ్ఛంద సంస్ధ పాఠశాల కోసం తాత్కలిక షెడ్డును నిర్మించగా ఆ షెడ్డును గ్రామపెద్దల చేతుల మీదుగా ప్రారంభింపచేసినారు.చింతూరు గ్రామ సచివాలయం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అక్కడి నుండి నేరుగా వి.ఆర్.పురం చేరుకున్న పివో గోదావరినదిలో పాపికొండ బోటింగ్ పాయింట్‌ను సందర్శించి ,బోట్లల్లో పర్యటకులకు అందుతున్న సౌకర్యాలు, జాగ్రత్త చర్యలు,పరిమితికి మించి పర్యటకులను ఎక్కించవద్దని సూచించారు. పివో వెంట సమరిటన్ సంస్ద సిబ్బంది,ఎపివో,వి.ఆర్.పురం తాశీల్దార్ శ్రీధర్ ,జెఇ తరుణ్, తదితరులు ఉన్నారు.

## కాలుష్య నివారణకు పరిష్కారాలు పరిశోధించండి

**-అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యక్షుడు శ్రీభరత్**




**విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

పట్టణ ప్రాంతాలలో పెరుగుతున్న కాలుష్య సమస్యలను ముఖ్యంగా పట్టణ వ్యర్థాలు ప్లాస్టిక కాలుష్యం ఇంధన అవసరాలకు పరిశోధకులు పరిష్కార మార్గాలను అన్వేషించాలని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయినిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులగా జరుగుతున్న రసాయనిక శాస్త్ర వేత్తల అంతర్జాతీయ సదస్సు ముగింపు సభలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలంటే హరిత సాంకేతిక పరిజ్ఞానం అవసరమన్నారు. శిలాజ ఇంధన వనరులు అడుగంటుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ ఇంధన ఉత్పాదన శక్తి ఉత్పాదనను నిల్వ చేసుకునే బ్యాటరీల తయారీ పైన పరిశోధనలు జరగాలన్నారు. ముంబైలోని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ డీన్ సవితా లడగే మాట్లాడుతూ దేశంలో రసాయనశాస్త్ర విద్యకు విశేష కృషి జరుగుతుందని ముఖ్యంగా పండిట్ మదన్ మోహన్ మాలవ్యనేషనల్ మిషన్ ఆన్ టీచర్స్ అండ్ టీచింగ్ నూతన బోధనా విధానాలపై దృష్టి పెట్టిందన్నారు.కోవిడ్ సమయంలో రసాయన శాస్త్రంలో ఈకంటెంట్ ద్వారా థియెరీ ప్రాక్టకల్ శిక్షణకు అనువైన సిలబస్ రూపొదించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాబా అణుశక్తి పరిశోధనా కేంద్రం (బార్క్) మాలిక్యులర్ బయాలజీ విభాగం మాజీ అధిపతి ప్రొ.హరిశరణ్ మిశ్రా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె ఎస్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, రసాయనిక శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావు, ఫ్యాకల్టీ డవలప్ మెంట్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ మూర్తి సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎ. జనా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఓటరు జాబితా చేర్పుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



**మాకవరపాలెం, డిసెంబరు 9, ప్రభాతవార్త**

ఓటరు జాబితాలో పేర్లు నిబంధనలు అనుసరించి ఖచ్చితంగా ఉండేలా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవిపటన్‌శెట్టి ఆదేశించారు. ఈమేరకు శనివారం మాకవరపాలెం మండలంలోని తామం పోలింగ్ కేంద్రాన్ని అయన సందర్శించారు. ఓటరు నమోదులో సిబ్బంది పాటిస్తున్న నిబందలను అయన నేరుగా పరిశీలించి తగిన సూచనలు చేసారు. దిగువ స్థాయి అధికారులకు పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అక్కడే ఉన్న నర్సీపట్నం అర్‌డిఓ జయరామ్ తహాశీల్థార్ ప్రసాద్‌రావును అదేశించారు.అర్హులైన ప్రతీ ఒక్కరూ తప్పసరిగా ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ అదేశించారు. ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి, ఎంఈవో మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చూడాలి



**మాకవరపాలెం, డిసెంబరు 9, ప్రభాతవార్త**

అర్హులైన యువతీ, యువకుల పేర్లు తప్పనిసరిగా ఓటురు జాబితాలో చేర్పించే భాధ్యత సిబ్బంది తీసుకోవాలని నర్సీపట్నం అర్‌డిఓ జయరామ్ తెలిపారు. ఈమేరకు శనివారం మండలంలో పలు పోలింగ్ బూత్‌లను అయన పరిశీలించి సిబ్బంది సూచనలు ఇచ్చారు. దీనిలో భాగంగా లచ్చన్నపాలెం పోలింగ్ బూత్‌ను అర్‌డిఓ సందర్శించి సిబ్బందికి సూచనలు చేసారు. అక్కడే ఉన్న గ్రామస్తులతో అర్‌డిఓ మాట్లాడుతూ గ్రామంలో ప్రతీ ఒక్కరూ అందరూ ఓటరు జాబితాలో చేరేలా సహకరించాలన్నారు. అర్హులైన వారు వయస్సు నిర్ధారణ పత్రాలను సిబ్బందికి చూపించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లచ్చన్నపాలెం గ్రామాభివృద్ధి కమిటి చైర్మన్ పోతల రాంబాబు గ్రామపెద్దలు పోలింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కశింకోట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి




**కశింకోట ,డిసెంబరు 9, ప్రభాతవార్త**

ఈటీవల తుఫాను కారణంగా ధ్వంసమైన వరి పంటలకు నష్టపరిహారం అందించే విధంగా కశింకోటను కరువు మండలంగా ప్రకటించాలని మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీలు తీరా్మనం చేశారు.శనివారం మండల పరిషత్తు కార్యలమంలో సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు ముఖ్యలతిదిజగా పాల్గొని మండలంలో ఉన్న సమస్యలపై చర్చించారు.తాళ్లపాలెంలో సుమారు 400 పైపులైన్లు బిగించడం జరిగిందని పనులు కూడా పూర్తి చేసిన తాగునీరు మాత్రం ఏడాది నుంచి ప్రారంభమైన దాఖలాలు లేవని గ్రామీణ మంచినీటి విభాగం ఏ ఈ పావని కి వివరించారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని బదులిచ్చారు.అలాగే కశింకోట మండల కేంద్రంలో మురుగు నీటితో కూడిన తాగునీరు సరఫరా అవుతుంది అని ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం పట్ల ఎంపీటీలు ఎల్లపు నూక రత్నం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై క్షేత్రస్థాయిలో పరిష్కారం చూపకపోతే సహించేది లేదని తక్షణమే పైపులైన్ అన్నిటిని తనిఖీ చేసి ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందించాలని ఎంపీటీసి అల్లం శంకర్రావు మాట్లాడుతూ తాళ్ళపాలెం నుంచి నర్సీపట్నం వెళ్లే ప్రధాన రోడ్డు అధ్వాన్నంగా ఉందని ఈ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆర్ అండ్ బి అధికారులను ప్రశ్నించారు.అచ్చర్ల సర్పంచ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రుడ్డు నిర్మాణాలు జరిగాయని దానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరి చేయకపోవడం సరికాదన్నారు.మండలంలోని నాటు సారా విక్రయాలు చేదించి కేసులు నమోదు చేశామని ఎస్.ఈ.బి ఎస్సై శ్రావణి వెల్లడించారు.ఇప్పటివరకు మండలంలో 2,403 జగనన్న ప్రభుత్వ ఇల్లు నిర్మాణం చేపట్టామని వాటన్నిటిని ప్రజలకు అందించేందుకు పనులు జరుగుతున్నాయన్నారు.అనంతరం జడ్పిటీసి దంతులూరి శ్రీధర్ రాజు మాట్లాడుతూ మండలంలో సమస్యలన్ని సత్వరమే పరిష్కార దిశగా అధికారులంతా కృషి చేయాలని ఆదేశించారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావును,ఎంపీడీవో రవికుమార్‌ను,ఐసిడిఎస్ సిడిపిఓ ప్రభావతిను సన్మానించారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు పేంటకోట జ్యోతి,నమ్మి మీనా,ఎంఈఓ చిట్టిబాబు,ఇంచార్జ తహసిల్దార్ సురేష్ నాయుడు, పంచాయతీ రాజ్,డిఇ వేణుగోపాలరావు,ఇరిగేషన్ ఏఈ హనుమంతరావు,అధికారులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



**కశింకోట, డిసెంబరు 9, ప్రభాతవార్త**

గంజాయి కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్టు అనకాపల్లి రూరల్ సిఐ ఏ రవికుమార్ శనివారం తెలిపారు. ఈ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.కేరళ రాష్ట్రంలోని కాన్నూరు జిల్లాకు చెందిన ముగ్గురు నిందితులు మండలంలోని చింతలపాలెం జాతీయ రహదారి 16 వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతుండగా కశింకోట ఎస్సై జె.నాగేశ్వరావు తన సిబ్బందితో కలిపి వీరి యొక్క బ్యాగులను తనిఖీ చేయగా అందులో 12 కేజీలు గంజాయి, ఆయిల్ దోరికాయి.ఈ నిందితులపై కేరళలోని పలు పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు కూడా ఉన్నాయని తెలిపారు. కేరళలోని పలు పోలీస్ స్టేషన్లో గంజాయి కేసులు కూడా ఉన్నాయని చిన్నచిన్న ప్యాకెట్లుగా కట్టి అమ్మతుంటారని తెలిపారు.ఈ గంధై నిందితులను అనకాపల్లి డి.ఎస్.పి వి.సుబ్బరాజు పర్యవేక్షణలో అనకాపల్లి రూరల్ సీఐ రవికుమార్ విచారించి అరెస్టు చేసి 12వ అడిషనల్ మెట్రోపాలిటీ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా నిందితులను రిమాండ్కు పంపించారని సిఐ రవికుమార్ తెలిపారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీ నిలుపుదలపై హైకోర్టు స్టే

**నక్కపల్లి,డిసెంబర్9,ప్రభాతవార్త:**

అనకాపల్లి జిల్లా నర్సీపట్న డివిజన్ పరిధిలో పలుచోట్ల ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీ విషయమై సంబంధిత అదికారుల అలసత్వం కారణంగా నియామకాల విషయాన్ని ఏపీ హైకోర్టు తప్పుబట్టింది. ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్ల ప్రకారం పోస్టులు భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ ఆ రిజర్వేషన్‌లకు బదులు ఎప్పటినుంచో కొనసాగుతున్న రిజర్వేషన్లుపక్కన పెట్టి అధికారులు ఓసి వర్గానికి చెందిన వారికి కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నది తెలిసినదే. ఈ పోస్టులు వాస్తవానికి ఆ ప్రాంతం పూర్తిగా ఏజెన్సీతో పాటు ఎస్సీ,ఎస్టీలు ఉన్న ప్రాంతం కావడంతో వారికే ప్రాధాన్యత కల్పించాలి స ఉంది. కానీ ఆప్రాంతంలో వారు లేరని చెబుతూ, నిబందనలుపక్కన పెట్టి ఓసీలకు కేటాయిస్తూ, నోటిఫికేషన్ జారీచేయడం పై పెద్దఎత్తున చర్చనీయాంశం అయ్యింది. దీంతో ప్రధానంగా నక్కపల్లి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ పోస్టులు భర్తీపై నర్సీపట్నం ఆర్డీఓ ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ నోటిఫికేషన్ జారీచేసినప్రాంతాల్లో ఉన్న వారు తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతూ, రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఆశ్రయించిన నిరుద్యోగులు నియామకాలకు సంబంధించిన విషయంపై హైకోర్టులో విచారణ జరగ్గా, ప్రక్రియ నిలుపుదలచేస్తూ రాష్ట్ర హైకోర్టు మద్యంతరాలు ఉత్తర్వులు ఇచ్చింది. ఈవిషయాన్ని బాధితులు తరుపున హైకోర్టు లాయర్ వంకా నారాయణరావు, ప్రభుత్వం తరుపున ఏజీపీ తిరుపమాదేవి వాదనలు వినిపించారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు నియామక ప్రక్రియపై స్టే కొనసాగుతుందని బాధితులు స్థానిక విలేఖరులు తెలిపారు. నక్కపల్లి ప్రాజెక్టు పరిధిలో జరిగిన ఈ రిజర్వేషన్ల మార్పువిషయంపైన హైకోర్టు ఇచ్చిన స్టేవల్ల నర్సీపట్నం డివిజన్ పరిధిలో నియామకాలు నిలిచిపోయినట్లు తెలిసింది.

## ధార్మిక చింతనతోనే సమాజ శ్రేయస్సు సాధ్యం

### - తెలుగుదేశం పార్టీ యువనేత ఆడారి కిషోర్ కుమార్



విశాఖసిటీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఆధ్యాత్మిక చింతన, ధార్మిక కార్యాచరణతోనే సమాజ శ్రేయస్సు సాధ్యం పడుతుందని తెలుగుదేశం పార్టీ యువనేత ఆడారి కిషోర్‌కుమార్ తెలియజేసారు. శనివారం నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలోని ఎరుకమాంబ దేవాలయం వద్ద విరాట్‌హిందూ సంఘ్ నిర్వహించిన కార్తీక కోటిదీపోత్సవ శోభాయాత్ర ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పాశ్చాత్య పోకడలు పెచ్చుమీరి,యువత ప్రక్కదారి పడుతున్న ఘటనలు ఎన్నో చూస్తున్నామన్నారు. వారిని సన్మార్గంలో నడిపించేదుంకు ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. విరాట్ హిందూ సంఘ్ ఆధ్వర్యంలో జరుగుతున్నా కోటి దీపోత్సవ శోభాయాత్ర కాన్వెంట్ కూడలి నుంచి సింహాచలం పాతగోశాల వరకూ సాగుతుందన్నారు. సాయంత్రం గోశాల కూడలి నుంచి భారీ ఎత్తుగాను మహిళలు, చిన్నారులతో జలంతో నిండిన కళశాలను చేతబూని భారీ శోభాయాత్రగా సింహాచలం స్వామి పుష్కరిణి వరకూ సాగుతుందన్నారు. రాత్రి శివపార్వతులకు ఈ కళశాలతో అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈశోభాయాత్ర లో హిమాలయ యోగి ప్రభాకర్ జి.విరాట్ హిందూ సంఘ్ కార్యదర్శి మీసాల రవీంద్ర , విశ్వ హిందూ పరిషత్ ఏపీ రాష్ట్ర మఠ్ మందిర్ తోలి పూడి పెద్దశర్మ భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావిగా ఎదిగిన డాక్టర్ అంబేద్కర్



జగదాంబ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అంబేద్కర్ మారుమూల నిరుపేద కుటుంబంలో జన్మించి ప్రపంచస్థాయి మేధావిగా ఎదిగారని ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని దళిత నాయకురాలు ఈతలపాక సుజాత పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ 40 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు బొడ్డుకళ్యాణరావు, కార్యదర్శి జెవి ప్రభాకర్,దళిత నాయకులు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఐఎం.అహ్మద్, మాజీ కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున,కార్యవర్గ సభ్యుడు తాడి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘోషా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



జగదాంబ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ నగరంలో రెండోరోజు పర్యటనలో భాగంగా ఆంధ్రరాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, కమిషన్ సభ్యుడు గొండుసీతారాంలు వన్‌టౌన్‌లోని ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిని శనివారం ఆకసి ్మకంగా సందర్శించారు.హైరిస్క్ పిల్లల వార్డును, ఇతర వార్డులను ఆసుపత్రిలోని పలు వార్డులలో వైద్యులు అందిస్తున్న సేవలపై బాలింతలను అడిగి తెల్సు కున్నారు. వార్డుల్లోని సిసికెమెరాలను పరిశీలించారు. బరువుతక్కువతో పుట్టినపిల్లలపై ఎటువంటి వైద ్యప్రక్రియ చేపడుతున్నారో వైద్యులతో చర్చించారు.గరి ్భణీలకు నిర్వహించే స్కానింగ్ పరీక్షల్లో లింగనిర్ధారణ గోప్యత విషయంలో అమలుచేస్తున్న విధివిధానాలపై అక్కడి సిబ్బంది, వైద్యాధికారులతో చర్చించారు.పిల్లల వైద్యం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం వందలకోట్లు రూపాయలు బడ్జెట్‌కేటాయింపులు జరిపి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా సేవలందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ ఎంటీఎల్ రాధ, ఆసుపత్రి సిఆర్ఎంఒ డాక్టర్ రాధారాణి, డాక్టర్ మెహర్, డాక్టర్ గీతావందన, డాక్టర్ ఉప్పాడ జీవన్, సిడిపిఒ శ్రీలత డిసిపిఒ లక్ష్మి తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కొత్త రైల్వేలైను మంజూరుకు రైల్వేమంత్రికి వినతి



జగదాంబ, డిసెంబర్ 9,ప్రభాతవార్త

అనకాపల్లి నుండి కొత్తవలస వయా సబ్బవరం 50 కిలోమీటర్లు కొత్తరైల్వేలైను 15 సంవత్సరాల కిందట డిపిఆర్ తయారు అయ్యిందని రైల్వేబోర్డు వద్ద మంజూరుకోసం పెండింగ్లో ఉందని, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు మీడియా ప్యానలిస్టు ఈర్లె శ్రీరామమూర్తి వినతిపత్రంను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవికి అందచేసారు. ఈ విషయంపై సంబంధితఅధికారులకు సదరు ఫైలు పై తగిన చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపాల్సిందిగా మంత్రి మౌలిక ఆదేశాలు ఇచ్చారు. బిజెపి పక్షాన ఎరికి నృవాదాలు తెలియచేసారు. రాజ్యసభ సభ్యుడు జివిఎల్‌నరసింహారావు పూర్వపు ఎమ్మెల్సీ మాధవ్ , రాష్ట్రప్రధానకార్యదర్శి కాశిరాజు తదితరులు ఈ కార్యక్రమానికి సహకరించారు.

## విశాఖ జిల్లా జేసీసీ కోఆర్డినేటర్‌గా పూర్ణానంద శర్మ



అగనంపూడి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ జిల్లా జేసీసీ కోరినట్లుగా పూర్ణానంద శర్మను వైఎస్ఆర్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయం ప్రకటించింది ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్‌గా నియమించి పార్టీకి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజా నాయకుడు, ముఖ్యమంత్రికి అల్లూరి, అనకాపల్లి, విశాఖ జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త పెద్దలు వై వి సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి విశాఖజిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ రాష్ట్ర జేసిఎస్ కోఆర్డినేటర్ జోన్-1 హార్షవర్ధన్ రెడ్డి, గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేస్తూ ఈసందర్భంగా పూర్ణ మాట్లాడుతూ మరలా ఈ రాష్ట్రానికి జగనన్నే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలో కార్యక్రమం ప్రజలకు మరింత చేరువ అయ్యేలా స్థానిక శాసనసభ్యులు స్థానిక నియోజకవర్గం సమన్వయకర్తల సూచనలతో స్థానిక వార్డ కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జిలు జేసిఎస్ మండల క్లస్టర్ ఇంచార్జిలు మండలపార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు, స్థానిక పార్టీ నాయకులు, అందరి సహకారంతో చేసి మరలా 2024జగనన్నను ముఖ్యమంత్రి చేసుకువడంలో తనవంతు కృషి చేస్తానని పూర్ణ అన్నారు.

## ఎన్ఎస్ఈ జాబితాలోని కంపెనీలలో 5 శాతం మాత్రమే మహిళా సీఈఓలను కలిగి వుంది

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

నిధులను ఆందజేసే ప్రముఖ సంస ్థ ఎడెల్‌గివ్ ఫౌండేషన్ ఫైనాన్స్ ,ఎకనామిక్స్‌లో మహిళలకు నాయకత్వం వహించే మార్గాలపై ఒక అధ్యయనాన్ని విడుదల చేసింది. భారతదేశంలో మహిళా నాయకత్వ బాధ్యతలతో నెమ్మదిగా కలుగుతున్న పురుగతిని నివేదిక తెలియజేసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన కంపెనీలలో కేవలం వంద కంపెనీలు మాత్రమే మహిళా సీఈఓలను కలిగి ఉన్నాయి. కార్యక్రమంలో ప్రఖ్యాత జర్నలిస్టు ఫాయే డిసౌజా షమిక్ రవి, ప్రధానమంత్రికి ఆర్థిక సలమా మండలి, భారత ప్రభుత్వం మధ్య అనధికార సంభాషణ ఉంది విస్తృతమైన ద్వితీయ పరిశోధనతోపాటు ఈ సమగ్ర అధ్యయనం పరిశ్రమలలోని సీనియర్ ఫైనాన్స్ పాత్రలలో 55మంది మహిళా నిపుణులతో విస్తృతమైన ఇంటర్వ్యూలను చేర్చింది. తమ వృత్తిపరమైన వృద్ధిని పెంపొందించడానికి విస్తృత మద్దతు, వ్యవస్థల అవసరాన్ని ప్రతిబింబిస్తూ కార్యాలయంలోని సవాళ్లతో ప్రత్యేక అనుభవం అత్యంత విలువైన స్థాయిల అభిప్రాయాల సమాచారాన్ని ఈ అధ్యయనం అందిస్తుంది.

## సోనియాకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రసాద్‌నాయుడు



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

దేశానికి స్వతంత్రం తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత అధ్యక్షురాలు మార్గదర్శి అయినటువంటి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా జనపథ్ 10లో ఆమెకు ఏ సెక్యూరిటీ లేకుండానే వాళ్ళకి ఎంతో నమ్మకస్తులు జ్యోతిరావు పూలే ఆలిండియా ఓబీసీ అధ్యక్షులు ప్రసాద్‌నాయుడు సోనియా గాంధీకి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం తెలంగాణలో అధికారం వచ్చిన వెంటనే ప్రగతి భవనమునకు జ్యోతిరావు పూలే నామకరణం చేయడం బీసీలపై మీకు ఉన్న అభిమానాన్ని చాటుకోవడం ఇది నిదర్శనం భవిష్యత్తులో బీసీలకు 26కులాలను ఓసి నుంచి తిరిగి బీసీలుగా చేర్పించాలని తెలంగాణలో బీసీ కులగన్నచేపట్టాలని వినతి పత్రం ద్వారా సోనియా గాంధీని కోరారు. దీనిపై సోనియాగాంధీ సూనుకూలంగా స్పందించారు.

## ఓటర్ లిస్టులను సవరించకపోతే ఆందోళన : బుద్ధ



అగనంపూడి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ లిస్ ్టలో ఇంత గందరగోళ పరిస్థితి ఏనాడు చూడ లేదని అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో 79559 ఓట్లు తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఎన్నికల కమిషన్‌పై మండిపడ్డారు. శనివారం ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో జరి గిన సమావేశంలో మాట్లాడుతూ 2019ఎన్నికలకు ముందు వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి 5లోల దొంగ ఓట్లు తెలుగుదేశం పార్టీ హైదరాబాదులో ఒక సంస్థకు అప్పగించి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపణ చేసిన ఏ ఒక్క విషయాన్ని కూడా నిరూపించలేకపోయారని ఆ అబద్ధపు ప్రచారాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల ఓట్లను అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ ఓట్లను అన్ని నియోజకవర్గాల్లో వైసీపీ మంత్రులు చోట మోట నాయకులతో కలిపి సచివాలయాల సిబ్బందితో దొంగ ఓట్లు నమోదు కుట్ర పన్నారన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఐదువేల నుంచి 20వేలు వరకు జీరో డోర్ నెంబర్‌తో వందల సంఖ్యలో ప్రతి చోటా నమోద చేశారన్నారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింగరావు మాట్లాడుతూ ఓటర లిస్టులు గత నెల రోజుల నుంచి ఓటర్ వెరిఫికేషన్‌కు ఎన్నికల కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇస్తూ దొంగ ఓట్లను తొలగించాలని కోరామన్నారు. క్షేత్రస్థాయిలో తప్పులను సవరించకపోతే టీడీపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సక్రమమైన ఓటర్ లిస్టులో డిసెంబర్ 15వ తేదీ నాటికి అవకతవకలన్నీ గుర్తించి ఇచ్చిన ఫిర్యాదుల సరిచేసి నూతన ఓటర్ లిస్టులను ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఎన్నికల పర్యవేక్షకులు యువరాజ్ ఇటీవల రాజకీయ పార్టీలతో జరిగిన సమావేశంలో అనకాపల్లి పార్లమెంటులో 79559 ఓట్లు చనిపోయిన వారివి, వలసలు, డబులు ఎంట్రీలు ఉన్నాయని చెప్పిన ప్రకారం చేస్తారని సవరణ చేసి లిస్టు ఇస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో ధణాల విష్ణు చౌదరి కుప్పిలి జగన్మోహన్‌బోడి వెంకటరావు, కాయల ప్రసన్న మల్ల గణేష్ పొలిమేర నాయుడు, బుద్ధ భువనేశ్వరరావు, బుద్ధ మహాలక్ష్మీ నాయుడు, సాలాపు నాయుడు, దాడి వేణు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును తక్షణమే పునరుద్ధరించాలి : బీవీ రామ్



విశాఖసిటీ డిసెంబర్ 9, ప్రభాతవార్త

తన ఓటు హక్కును తక్షణమే పునరుద ్ధరించాలని, లేదంటే డెత్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున కార్యాలయంలో కే.మోహన్ కుమార్ జిల్లా రెవెన్యూ అధికారి ,అదనపు జిల్లా మెజిస్ట్రేట్‌కు శనివారం మధ్యాహ్నం విజ్ఞప్తి చేసినట్లు తెలుగుశక్తి అధ్యక్షుని బి.వి.రామ్ తెలిపారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రాథమిక హక్కులలో ఒకటైన ఓటు హక్కు కోసం న్యాయ పోరాటం చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. ఈ క్రమంలోనే తను జిల్లా ఎన్నికల అధికారి ,కేంద్ర ఎన్నికల అధికారి ,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జాతీయ మానవ హక్కుల కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేసామని తెలిపారు. జగన్ పైన పోటీచేస్తా... ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఓటమి భయం పట్టుకుందని ఆ భయంతోనే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఓట్లను తొలగిం చారని ఆరోపించారు. తాను ఎక్కడ ఎన్నికలలో పోటీ చేస్తానో అనే భయంతో తన తల్లిదండ్రులతో పాటు తన ఓటుని కూడా అక్రమంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. ఏది ఏమైనప్పటికీ తాను రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును తిరిగి సాధిస్తానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇక జగన్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తెల్సుకోవాలని విశాఖ నుంచి పోటీ చేసినా పులివెందుల నుంచి పోటీ చేసిన తాను జగన్ ను ఎన్నికలలో ఢీకొట్టేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

## కులమతాలకు అతీతంగా క్రైస్తవులకు మేలు చేస్తున్న సిఎం



జగదాంబ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎపి స్టేట క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్‌కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపుజాన్‌వెస్లీ హాజరయ్యారు. సభాధ్యక్షతవహించిన కెపిడబ్ల్యుఎ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలో కులాలకు అతీతంగా మతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా ప్రజలకు సేవచేస్తున్న విషయాన్ని అందరికి తెలియచేసారు. క్రైస్తవులకు చేస్తున్న మేళ ్లను మనందరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యేసుక్రీస్తు పుట్టుక ఈ ప్రపంచానికి ఒక సందేశాన్ని ఇచ్చిందన్నారు. యేసు జననం తర్వాత పుట్టిన వారందరికి క్రీస్తు శకంగా ప్రపంచ దేశాలు పరిగణిస్తున్నాయన్నారు.ఇతరులు చేసిన పాపాలను తనపై వేసుకుని పాపులకోసం ఆయన తన ప్రాణాన్ని ర్పించి మనందరికి ముక్తిని కల్గించడం జరిగిందన్నారు.సిఎం జగన్మోహనరెడ్డి 4 సంవత్సరాల్లో క్రైస్తవులకోసం 400 కోట్ల రూపాయలు ఈ ప్రభుత్వం ఖర్చుచేసిందన్నారు.

## ఆలోచనాత్మకం... నేనూ ఒక కథ

విశాఖసిటీ ,డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణం టర్నర్ సత్రంలో శనివారం సాయంత్రం నిర్వహించిన నేనూ ఒక కథా ఇష్టాగోష్టి ఆలోచనను రేకెత్తించింది. అరసం విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు మహిళా చేతన నాయకురాలు కత్తిపద్మ పర్యవేక్షించారు. రచయితలు కల్లూరి శ్యామల, కెఎన్ మల్లీశ్వరి, అయ్యగరి సీతారత్నం , గూడూరు సీతామహాలక్ష్మి, మహిళ సంఘాల నేతలు లక్ష్మి.లలితా,అన్నపూర్ణ, సాయిపద్మ, మాలిని స్పందిస్తూ జీవిత వాస్తవంలో నుంచి ఉద్భవించిన కథలు చరిత్రలో నిలిచిపోతయాని అన్నారు. కార్యక్రమంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, మధుసూదన్, సత్యనారాయరణ, రాజు. శ్యాంసుందర్, మేడా మస్తాన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిలేని పాలన జగనన్న అందిస్తున్నారు

### -'జగనన్నే ఎందుకు కావాలంటే 'లో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



ఆరిలోవ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అవినీతి లేనిపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నారని, కుల, మత, ప్రాంతాలకు అతీతంగా పాలన అందిస్తున్నందుకు మళ్లీ సీఎంగా జగన్ కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుం టున్నారని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక 12వ వార్డు పరిధిలోగల సుందరయ్యనగర్‌లో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ హాజరయ్యారు. అనంతరం ఆయన జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఎంత మేలు చేశాయో వివరించారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. 13వ వార్డు ఇంచార్జు కెల్ల సత్యనారాయణ. విశాఖ జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, సుజాత, రత్నం, సత్యనారాయణ, ఈగల బుజ్జి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం

### -ఎంపి ఎంవివి సత్యనారాయణ



జగదాంబ. డిసెంబర్ 9,ప్రభాతవార్త

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు మార్గదర్శకం అని ఎంపి ఎంవివి సత్యనారాయణ అన్నారు. శనివారం అంబేద్కర్ భవన్ 40 వసంతాల (రూబీ జూబ్లీ) వేడుకల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ డా.అంబేద్కర్ మారుమూల గ్రామంలోజన్మించి ప్రపంచస్థాయి మేధావిగా ఎదిగారని కొనియాడారు. సిఎం జగన్ దళిత పక్షపాతి అని, స్సీఎస్టీల పట్ల ఎంతో ఆదరణ చూపిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.అంబేద్కర్ భవనం అభివృద్ధికి నిధులు కేటాయిచానని, ఒకా అవసరమైన మేరకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఎంఎంసి ప్రధానకార్యదర్శి జెవి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబురావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు గడుస్తున్నా దళితుల సి ్థతిగతుల్లో మార్పు రాలేదన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున,కెజిహెచ్ సూపరింటెండెంట్ అశోక్‌కుమార్, కార్పొరేటర్‌లు రెయ్యివెంకటరమణ, ఎజెస్టాలిన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, ఐఎం అహ్మద్, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, ఆర్టీఐ రాష్ట్రకార్యదర్శి ఇంటి గురుమూర్తి, అంబేద్కర్ భవన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాడి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### -ఏడు అసెంబ్లీ ఇంచార్జీలకు దిశానిర్దేశం చేసిన కిడారి



విశాఖసిటీ డిసెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని ఏడు అసెంబ్లీ ఇంచార్జులకు అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారికిషోర్ దిశానిర్దేశం చేసారు. శనివారం ఎన్‌టీఆర్ కార్యాలంలో శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ పరిధిలో గల ఏడు నియోజకవర్గల ఇంచార్జులకు సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జోన్ 1 కో ఆర్డినేటర్ దామచర్ల సత్య ఎమ్మెల్సీ చిరంజీవి సాలూరు ఇంచార్జీ గుమ్మడి సంధ్యారాణి ,కురుపాం ఇంచార్జీ తోయిక జగదీశ్వరి పాడేరు ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి పార్వతీపురం ఇంచార్జీ బోనెల విజయచంద్ర పాలకొండ ఇంచార్జీ నిమ్మక జయక్రిష్ణ స్టేట్ సెక్రటరీలు బర్రా నాగరాజు ఎంవివి ప్రసాద్ పాల్గొన్నారు.

## సౌత్‌కోస్టల్ రైల్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### - ఎపి చాంబర్ ఆఫ్ కామర్స్ రైల్వే మంత్రికి వినతి



జగదాంబ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఎపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ శనివారం రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌జీకి వినతిపత్రం ఇచ్చారు. రైల్వేమంత్రి భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వేల అభివృద్ధికి సూచనలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైలు నెట్‌వర్క్ అభివృద్ధికి , రైలు కనెక్టివిటిని మెరుగుపరచడానికి ఈ కొత్తజోన్ కీలకమైనందువల్ల విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంతో సౌత్ కోస్టల్ రైల్వే (ఎస్‌సిఒఆర్) ప్రక్రియను వేగవంతంచేయాలని ప్రాతినిధ్యంలో ఎపి చాంబర్స్ కోరారు. మొత్తం ఎపి రాష్ట్రాన్ని కవర్ చేసే ఎస్‌సిఒఆర్, దాదాపు రూ13000 కోట్లు వార్షిక ఆదాయాన్ని అంచనా వేసి, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ మరియు కృష్ణపట్నం ప్రధాన ఓడరేవులకు సేవలందించే అవకాశంఉన్న భారతదేశపు అంత్యంత ఆభదాయకమైన జోన్‌గా అవతరించే అవకాశం ఉంది. ఎన్నో ఏళ్ళక్రితం మంజూరైన మండల అభివృద్ధి ఇంతవరకు సాకారం కాలేదు. రోడ్డుపై భారాన్ని తగ్గించడానికి రైలు ద్వారాతక్కువ దూరం కార్గోతరలింపును ప్రోత్సహించడం,విశాఖపట్నం పోర్ట్ అథరిటీ (విపిఎ) వద్దరేకుల నిరంతర లభ్యత , కార్యాచరణ సౌలభ్యం ఆధారంగా కాకుండా చిన్న మార్గం ఆధారంగా సరుకును వసూలు చేయడం కోసం ఎపి చాంబర్స్ 50 శాతం కార్గో సబ్సిడీని అభ్యర్థించింది. జి సాంబశివరావు, ఉపాధ్యక్షుడు కెవిఎస్ వర్మ, జోనల్ వైస్‌చైర్మన్ పి.శోభన్‌ప్రకాష్, ఇసిసభ్యుడు కెఆర్‌బి ప్రకాష్, సభ్యుడు ఎం.సుదర్శన్‌స్వామి, డా.పిపిలాల్‌కృష్ణ, కాశీ విశ్వనాధరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## పిడతమామిడిలో 'వై నీడ్స్ ఎపి జగన్'



కొయ్యూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని మర్రివాడ పంచాయితీ, పిడతమామిడి గ్రామంలో 'వై నీడ్స్ ఎపి జగన్' కార్యక్రమాన్ని శనివారం గ్రామ వైసిపినేతలు, గృహసారధులు, కన్వీనర్లు, వాలంటీర్ అట్టహాసంగా నిర్వహించారు. గ్రామానికిచెందిన వైసిపి నేతలు సుర్లగణపతి, సుర్లసిం హాచలం, వార్డుమెంబర్ సుర్లశాంతి, వాలంటీర్ సుర్లసత్యవతి, గ్రామ స్థులు చిన్ని,మల్లేసు తదితరులు వైసిపిజెండాలతో ఇంటింటికీవెళ్లి వైసిపిప్రభుత్వం అమలుచేసిన సంక్షేమపథకాలను ప్రజలకు వివరిం చారు. రాష్ట్రంలో మరలా సంక్షేమపథకాలు అమలుకావాలంటే సిఎంగా జగన్‌ను గెలిపించుకోవాలని సూచించారు. ఈ సంధర్భంగా సిఎంజగన్‌కు అనుకూలంగా పెద్దఎత్తున నినాదాలు చేసారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**అనకాపల్లి స్టాఫ్ రిపోర్టర్, గాజువాక రూరల్ రిపోర్టర్**

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 12-12-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెం. 98483 06312, 90521 42215, 85002 97996


## ఫార్మర్ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్‌తో శ్రీప్రకాష్ విద్యార్థులు



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

నేషనల్ క్రికెట్ టీమ్ ఫార్మర్ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కె ప్రసాద్ శ్రీప్రకాష్ విద్యా నికేతన్ సంస్థలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి వ్యక్తికి చాలా ఆలోచనలు ఉంటాయని వాటిని ఇతరులతో పంచుకుంటే వారు మరొకరితో పంచుకుంటారని అలా ప్రతీ ఒక్కరు ఆలోచనలో పడి దేశాభివృద్ధికి తోడ్పడతారని అన్నారు. మన లక్ష్యం బలంగా ఉండాలని ఆ లక్ష్యం కోసం ఒకేసారి కాకుండా ఒక్కొక్క మెట్లు ఎక్కుతూ ప్రయత్నించాలన్నారు. ప్రతీవ్యక్తికి లక్ష్యం ప్రణాళిక నమ్మకం ఉంటేనే విజయం సాధించగలమన్నారు. ఒత్తిడి అనేది ఒక్క ఆటలోనే కాదు జీవితములో ప్రతీ విషయములో ఒత్తిడి ఉంటుంది. దానిని అధిగమించాలంటే తొందర పనికిరాదని ఒక్కొక్కటిగా ప్రణాళికతో చేసుకుంటూ పోతే తప్పక విజయం సాధిస్తామన్నారు. లక్ష్యం కోరకు స్మార్ట్ వర్క్ చేయాలన్నారు. స్మార్ట్ అనే పధాన్ని ఇలా విపులంగా వివరించారు. ఎస్ ఫర్ స్పెసిఫిక్, ఎం మిజరబుల్, ఏ ఏచీవబుల్, ఆర్ రియాలిస్టిక్ , టి టైమ్ బోండ్, విరాట్ కోహ్లీ జీవితమును గురించి అతను ఇండియా క్రికెట్ టీమ్‌లో తనకుంటూ ఒక స్థానాన్ని ఎలా ఏర్పరుచుకున్నారని విద్యార్థులకు వివరించారు. ఎప్పుడూ ఇతరులతో పోల్చుకోవద్దన్నారు. ఎవరేమన్నా మన లక్ష్యం పైనే మన దృష్టి , కృషి ఉండాలన్నారు. రోజులో 10నిమిషాలైన మీ కోసం మీరు అలోచించండి అన్నారు. నిత్యం వ్యాయామం చేయాలన్నారు. ఏదో ఒక ఆటను ఆడాలన్నారు. ప్రసాద్ ఆయనచిన్ననాటి అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెరక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ ఎం ఎస్ కె ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## పిజీడిఎం 34, 35వ బ్యాచ్‌ల కాన్వకేషన్

### -ఐఐఏఎం పిజీడీఎం బిజినెస్ స్కూల్



విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పిజీడిఎం 34 అండ్ 35బ్యాచ్‌లకు సంబందించిన కాన్వకేషన్ ఐఎల్ఏఎం ఆడిటోరియంలో విద్య , పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు సమక్షంలో జరిగింది. వ్యక్తలు ప్రొఫెసర్ ఎం ఆర్ రావు డా. ఎస్ వి హెచ్ రాజేంద్ర, డా ఎస్ పి రవీంద్ర, ప్రొఫెసర్ సతీస్, సి బలవాడి కె వి రావు, లాస్ డా. ఎస్ విజయరవీంద్ర డా.అమర్‌లాల్ కల్రో డా విజయానంద్, క్రిష్ ధనం, డా. కె ఆర్ ఎస్ మూర్తి , ప్రొఫెసర్ వీరేంద్ర శుక్లా దేబాశిష్ దాస్ డాక్టర్ అశిష్ భట్టాచార్య, డాక్టర్ నరేంద్ర జాదవ్ సూర్యతేజ ముత్యం దీపికాదాస్, డాక్టర్ కె వి రమణ సిఎ సునీల్ కర్వే ముఖ్య అతిదిగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డివిఎన్ఎస్ సోమయాజులు హాజరయ్యారు. ఈసందర ్భంగా సోమయాజులు మాట్లాడుతూ గత 4 దశాబ్దాల నుంచి భారతదేశం ఎలా రూపాంతరం చెందిందో తెలిపారు. భారతదేశం సాంకేతికత పారిశ్రామిక వృద్ధి మొదలైన అనేక అంశాలలో ముందుంది ఉపగ్రహ ప్రయోగంలో విజయవంతమైన ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాము అన్నారు. జీవితంలో కొత్త శిఖరాలను చేరుకోవడానికి యువత తమ లక్ష్యాలు కెరీర్‌లపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. 34, 35బ్యాచ్ విద్యార్ధులకు పిజిడిఎం డిగ్రీలను ప్రధానం చేశారు.అనంతరం కానొ ్వకేషన్ ప్రొఫెసర్ డా కె ఎస్ ఆర్ మూర్తిని విద్యా రంగంలో సాధించిన విజయాలకు గౌరవ బిరుదుతో సత్కరించింది.

## తుపాన్‌లో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది : పిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

మిచౌంగ్ తుపాను వల్ల నష్ట పోయిన రైతుల వివరాలను ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మిచౌంగి తుఫాన్‌లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు.19 గ్రామ పంచాయతీల్లో సర్పంచులు ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు సందర్శించడం జరిగిందని వర్షాలు తగ్గి ఆరుదల ఇచ్చినందున వ్యవసాయ శాఖ ద్వారా పంట నష్టాన్ని రెవెన్యూ శాఖ ద్వారా ఇల్లు, ఆస్తి నష్టాలను అంచనా వేయమని రెండు శాఖల అధికారులు సూచించడం అయిందని అన్నారు. ఇప్పటికే మన మండలంలో తుఫాను వల్ల పడిపోయిన పొలాలు 210 హెక్టార్లు పనలు మీద, 60 హెక్టార్లు తడిసిన కుప్పలు, 08 హెక్టార్లులో నష్టం వాటిల్లినట్లు మరియు జడ్డంగిలో 02 ఇల్లు, ముంజవరపాడులో 01 ఇల్లు, దెబ్బ తిన్నట్లు ప్రాథమిక అంచనాలు వచ్చినట్లు తెలిసింది. కావున రైతులు ఈ క్రాస్ బుకింగ్ చేసుకున్నా రైతులు మీ సచివాలయంలో వ్యవసాయ సహాయకులుకు వివరములు తెలియజేసి ఇన్ పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, పొందేలా సహకరించగలరని అన్నారు. మీరు పండించిన ధాన్యాన్ని రాజవొమ్మంగి జడ్డంగి, దూసరపాము, శరభవరం, లబ్బర్తి, వాతంగి రైతు భరోసా కేంద్రాలు వద్ద ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని గిట్టుబాటు ధరను పొందాలని ఎంపీపీ కోరుచున్నారు.

## దూసరపాములో అన్నదాన కార్యక్రమం



రాజవొమ్మంగి, డిసెంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం దూసర పాము గ్రామ దుర్గాదేవి ఆలయం వద్ద సర్పంచ్ చీడి శివ దంపతులు అద్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. భారీ ఎత్తున ప్రజలు అన్నదానం పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు, కలవలపల్లి రాంబాబు, ప్రజలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

### నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు



యలమంచిలి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఈనెల 13న ఎలమంచిలి నియోజకవర్గంలోకి అడు గుపెడుతున్న నారా లోకేష్ యువగలం పాదయాత్రను విజయవంతం చేయాలని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు పిలుపునిచ్చారు. పట్టణంలో తెలు గుదేశం కార్యాలయంలో యలమంచిలి మండలం పట్టణానికి చెందిన తెలుగుదేశం ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగలం పాదయాత్ర ఈనెల 13న యలమంచిలి నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న సందర్భంగా భారీ స్థాయిలో స్వాగతం పలుకుతూ పాదయాత్ర విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. కొలకలూరు విజయబాబు కాంట్రకోట చిరంజీవి ధూళి రంగనాయకులు రాజాని నారాయణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి: బీజేపీ నాయకురాలు కురుసా పార్వతమ్మ



పాడేరు,డిసెంబర్9,ప్రభాతవార్త

ఇటీవల పాడేరు ప్రభుత్వ తల్లి పిల్లల ఆసుపత్రి లో వైద్యుల నిర్లక్ష్యం తో మృతి చెందిన దూరు చిన్నారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకురాలు కురుసా పార్వతమ్మ డిమాండ్ చేశారు, శనివారం డి.గొందురు గ్రామం లోని మృతురాలి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. నిండు గర్బిణీ బిడ్డతో పాటు మరణించడం చాల బాధాకర సంఘటన అని ఆమె అన్నారు. సమయానికి గర్భిణీ స్త్రీకి మెరుగైన వైద్యం అంది ఉంటే గనక తల్లి బిడ్డా మృతి చెంది ఉండేవారు కాదని ఆమె అభిప్రాయ పడ్డారు,గర్భిణీ మృతికి గల కారణాలపై విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. లేదంటే సంబంధిత ఉన్నతాదికారులను, ఎస్టీ కమిషన్, జిల్లా కలెక్టర్ కి త్వరలో బాధిత కుటుంబికులతో కలిసి పిర్యాదు చేస్తామని పార్వతమ్మ అన్నారు, మృతి చెందిన గర్భిణీ స్త్రీ ఇన్సూరెన్స్ నగదును బాధిత కుటుంబానికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలనీ అన్నారు, పాడేరు ఆసుపత్రిలో అన్నీ సదుపాయాలు, పూర్తి స్థాయిలో వైద్యులను నియమించి ఇలాంటి ఘటనలు జరగ కుండా చర్యలు తీసుకోవలనీ ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకర చిన్నయ్య, మండల నాయకులు నందోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణకు రెండు రోజులు గడువు పొడిగింపు

పాడేరు డిసెంబర్ 9,ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాల భర్తీకి మరో రెండు రోజులు గడువు పొడిగించామని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. హేమలతా దేవి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేయాలని సూచించారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో ...

## వేలాది మందితో భారీ అన్నసమారాధన



పాడేరు, డిసెంబర్9, ప్రభాతవార్త

పాడేరు జూనియర్ కాలేజ్ సమీపంలో ఏర్పాటు చేసిన గౌరీ పరమేశ్వరుల మండపం వద్ద గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా వేలాదిమంది భక్తులతో భారీ అన్న సమారాధన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ అన్నసమారాధనకు పాడేరు మేజర్ పంచాయితీ సూపర్ సర్పంచ్ కొట్టగుల్లి సుబ్బారావు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, పాడేరు పట్టణంలో ఉన్న వేలాది మంది మహిళలు, ప్రజలు హాజరై శ్రీ గౌరీ పరమేశ్వరుల అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ భారీ అన్న సమారాధన శ్రీ గౌరీ సేవా సంఘం ప్రెసిడెంట్ మల్ల పరమేశ్వరరావు, కొణతాల సతీష్, కొణతాల ప్రశాంత్, ఎల్లపు మోహన్, కొండబాబు, పీలా రామకృష్ణ, పీలా రమేష్ గౌరీ సేవా సంఘం మహిళలు పాల్గొన్నారు.


## తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### ఏడు అసెంబ్లీ ఇంచార్జులకు దిశా నిర్దేశం చేసిన అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, డిసెంబర్9, ప్రభాతవార్త

విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 నియోజక వర్గ ఇంచార్జీలు ముందుగా సాలువ కప్పి సన్మానించారు. పార్లమెంట్ అధ్యక్షుడు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో అరకు పార్లమెంట్ పరిధిలో గల ఏడు నియోజకవర్గల ఇంచార్జులకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడానికి నియోజకవర్గంలో నియోజకవర్గం ఇంచార్జులు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు ప్రజా వ్యతిరేక విధానాలను నియోజకవర్గ స్థాయిలో ప్రచారం చేయాలన్నారు. నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలను సమన్వయం చేస్తూ రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోన్ 1 కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ చిరంజీవి, సాలూరు ఇంచార్జీ గుమ్మడి సంధ్యారాణి, కురుపాం ఇంచార్జీ తోయిక జగదీశ్వరి పాడేరు ఇంచార్జీ గిడ్డి ఈశ్వరి, పార్వతిపురం ఇంచార్జీ బోనెల విజయచంద్ర,పాలకొండ ఇంచార్జీ నిమ్మక జయ క్రిష్ణ, రాష్ట్ర సెక్రటరీలు బొర్రా నాగరాజు, ఎంవివి ప్రసాద్ అరకు మండల అధ్యక్షుడు బాబురావు, అనంతగిరి మండల అధ్యక్షుడు బుజ్జిబాబు, డుంబ్రిగూడ మండల అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి ఆనందరావు ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే సోమ సతీమణి ఇచ్చావతి, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వెంకట్ నాయుడు యూనిట్ ఇంచార్జీలు సుందరరావు కళావతి నూకరత్నం దేవిడ్ ద్రౌపతి సమర్ది దోన్ను బిడ్డ లక్ష్మణ్ అప్పలరాజు శెట్టి రాజు క్లస్టర్ ఇంచార్జీ రమేష్ బూత్ ఇంచార్జీ రాధిక కామేష్ రంభమని ఐటీడీపి పార్లమెంట్ ప్రెసిడెంట్ నారాయణ ఐటిడిపి కో ఆర్డినేటర్ గోపాల్, పాడేరు పరిశీలకుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



లోకేష్ యువ గళం పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ గ్రామ గ్రామాన ప్రజలను కార్యకర్తలను ఆహ్వానిస్తున్న దృశ్యం.. (నక్కపల్లి: ప్రభాత వార్త)

## వాల్తేరు డివిజన్ యధాతథంగా కొనసాగించాలి

### రైల్వే మంత్రిని కోరిన శివ శంకర్ -సమగ్ర నివేదిక సమర్పించిన ఉత్తరాంధ్ర రక్షణ వేదిక



పీఎం పాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేయనున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వాల్తేరు డివిజన్‌ను యధాతథంగా కొనసాగించాలని ఉత్తరాంధ్ర రక్షణ వేదిక అధ్యక్షుడు ఎస్ఎస్ శివశంకర్ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. సింహాచలం రైల్వే స్టేషన్ కు శనివారం విశాఖ వచ్చిన రైల్వే శాఖ మంత్రిని శివ శంకర్ బృందం కలిసి ఈ అంశంపై సమగ్ర నివేదిక అందజేసింది. భారతీయ రైల్వే చరిత్రలోనే ఇప్పటివరకు ఎప్పుడూ ఎక్కడా డివిజన్ రద్దు జరగలేదని, వాల్తేరు డివిజన్ రద్దు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. వాల్తేరు డివిజన్ రద్దు చేయడం అంటే ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనని అన్నారు. విశాఖలో రైల్వేశాఖకు కావాల్సిన మౌలికసదుపాయాలు అన్నీ ఉన్నాయని, ఇప్పటికే పూర్తిస్థాయిలో డివిజన్ పనిచేస్తుందని తెలిపారు. లోకో షెడ్, కోచింగ్ కాంప్లెక్స్, 2300స్టాఫ్ క్వార్టర్స్, వాగన్ అండ్ ఎస్‌టి వర్కుషాప్, డివిజనల్ ట్రైనింగ్ సెంటర్తో పాటు మొత్తం సదుపాయాలు ఇక్కడే ఉన్నాయాన్నారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్ డివిజన్లు మూడు కలిపినా ఆదాయంలో వాల్తేరు డివిజన్ అత్యధికమని, డివిజన్ కొనసాగించడం వల్ల రైల్వేశాఖ కు లాభమే కానీ నష్టం ఉండదని స్పష్టం చేశారు. డివిజన్ కొనసాగించడం వలన రైల్వే కు అదనంగా ఎలాంటి ఖర్చు ఉండదన్నారు. వాల్తేరు డివిజన్ కొనసాగించడంపై సమగ్రమైన నివేదికను మంత్రికి అందజేశారు. ఈ విషయమై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. వాల్తేరు డివిజన్ కొనసాగింపు అంశం తమకు పెద్ద సవాలుగా మారిందని, దీనిపై త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఢిల్లీలో ఈ అంశంపై మరోసారి చర్చిద్దామని అక్కడే ఉన్న రాజ్యసభ సభ్యులు జీవీల్ నరాసింహారావుకు సూచించారు. ఉత్తరాంధ్ర రక్షణ వేదిక కార్యదర్శి కె ఎల్ వి సురేష్ బెనర్జీ పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పీఎం పాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా జోడిగుళ్ళుపాలెంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి వైష్ణవి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరును ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ వారు వైద్య శిబిరాన్ని పెట్టడం జరిగింది. అక్కడకు సుమారుగా 8 వందలమంది పైగా రక్త పరీక్షలు, బీపీ చెకప్‌లతోపాటు క్షయ స్క్రీనింగ్ చేయడం జరిగింది. అందులో 18 మందిని క్షయ (కఫం పరీక్ష నిమిత్తం) పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర రావు అలాగే సాగర్ నగర్ వైద్య అధికారి డాక్టర్ భరత్ మధురవాడ టిబి యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ వి వీరబ్రహ్మం, వైద్య శిబిరానికి హాజరయ్యి అలాగే క్షయరోగులకు పౌష్టికాహార ప్యాకెట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వర్ రావు చేతుల మీదుగా వారికి అందించడం జరిగింది.

## హర హర మహాదేవ శంభో శంకర

### శివ నామస్మరణతో మార్మోగిన శ్రీసాయిలింగేశ్వర స్వామి శివాలయం..

### కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం



పీఎం పాలెం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జీవీఎంసీ 7వ వార్డు పరిధి స్వతంత్రనగర్ లో కొలువై ఉన్న శ్రీ సాయి లింగేశ్వరస్వామి శివాలయంలో ఆపరమ శివునికి ప్రీతిపాత్రమైన కార్తీకమాస పూజలు ఆలయకమిటీ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాస ద్వాదశి పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి 108 కేజీలతో ప్రత్యేకంగా తయారు చేయించిన అన్నంతో అన్నాభిషేకం, అనంతరం సుమారు 3000మంది భక్తులకు భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. పరదేశమ్మ కోలాటం గ్రూప్ వారిచే కోలాటం ఆకట్టుకుంది. తిరిగి సాయంత్రం 5గంటల ఆకాశదీపారాధన తదనంతరం రుద్రాభిషేకం, రుద్రాహోమం ఆలయ పురోహితులు అధికార్ల కాళిదాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉగ్గిన నాగరాజు,పోలిమాటి సునీల్ కుమార్,కరకాని ఈశ్వరరావు,చిన్న,శివ, దత్తిహరి,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



నర్సీపట్నం డిసెంబర్ 9, ప్రభాతవార్త

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ సోనియాగాంధీ ఈ దేశానికి రెండు దఫాలు ప్రధానిగా అవకాశం వచ్చినా త్యాగం చేసారన్నారు. పదవులకంటే ఈ దేశ సమక్షేమమే ముఖ్యంగా భావించే కుటుంబం అని కొనియాడారు. మతతత్వం, ఉ గ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదులు మీద పోరాటం చేసే కుటుంబమన్నారు. వీరి నాయకత్వంలోనే ఈ దేశానికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన రమణ, అద్దూరి రామారావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 14న జరిగే గ్రామీణ కష్టజీవుల ధర్నాను జయప్రదం చేయాలి



నర్సీపట్నం డిసెంబర్ 9, ప్రభాతవార్త

వలసలు, కరువు నివారణకు ఉపాధి హామీ పనులు ప్రతి గ్రామంలో ప్రారంభించి, కష్ట జీవులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెలుగుల అర్జునరావు, మాకిరెడ్డి రామానాయుడు డిమాండ్ చేశారు. ఈ నెల 14న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే గ్రామీణ కష్టజీవుల ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 41 ప్రకారం పౌరులకు పనిచేసే హక్కుకు అనుగుణంగా పని కల్పనను చట్టబద్ధం చేస్తూ 2005లో కమ్యూనిస్టుల మద్దతుతో ఏర్పాటైన ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించిందన్నారు. దీని ప్రకారం వలసలు కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణం ప్రతి గ్రామంలో ప్రారంభించాలని, ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 240000 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలన్నారు. అలాగే పని ప్రదేశంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల రూపాయలు ఎక్స్రేషియా చెల్లించాలని, ఉపాధి హామీ పనులు సక్రమంగా జరగాలంటే మేటీల వ్యవస్థను కొనసాగించాలని, వారికి పని భారం కాకుండా ఇచ్చే కమిషన్ పెంచాలని, ఉపాధి హామీ పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగ భద్రత కల్పించి వారిపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, రాష్ట్ర సమితి సభ్యురాలు చింతలపూడి విజయలక్ష్మి, చోడే శ్రీనివాస్ చౌదరి, రైతుసంఘం నాయకులు గొల్లు గురుబాబు, రాజారామ్ మోహన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నర్సీపట్నం డిసెంబర్ 9,ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం నాతవరం మండలానికి చెందిన పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. మండలానికి చెందిన మాసారపు పార్వతికి రూ.16వేలు, జక్కంశెట్టి వారికి రూ.18వేలు, చేవెల లోవరాజుకి రూ.90వేలు, రుత్తల అపర్ణకి రూ.3.30లక్షలు, ఇనపసప్పల గురువులమ్మకి రూ.28వేలు చొప్పున మొత్తం రూ.4.82 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయా బాధిత కుటుంబాలు సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం డిసెంబర్ 9, ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై మంత్రి అమర్నాధ్ దిగజారుడు వ్యాఖ్యలు మానుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర హితవు పలికారు. శనివారం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను దూషించడమే అమర్నాధ్‌కు మంత్రి పదవి ఇచ్చినట్లు ఉందన్నారు. అమర్నాధ్ మంత్రి పదవి చేపట్టాక విశాఖ నుంచి 42 పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. విస్తన్నపేటలో కొండలు, గుట్టలు ఆక్రమించడం, లోకాయుక్త కేసు ఉండటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పుట్టిన పవన్ కళ్యాణ్ కు రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేసే అర్హత ఉందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి ప్రభుత్వం వస్తుందనే భయంతో ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ముందు నీవు ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా లిపవన్ కళ్యాణ్ పై అవాకులు, చవాకులు మాట్లాడటం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య, టౌన్ నాయకులు మారిశెట్టి రాజా, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## అరుకు ఎంపీ సీమంతం వేడుకలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఆదివాసి గిరిజన ముద్దుబిడ్డ పాడేరు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు గొడ్డేటి దేముడు కుమార్తె తండ్రికి తగ్గ తనయురాలు అరకు పార్లమెంట్ సభ్యురాలు భారత కాఫీ బోర్డు మెంబర్ గొట్టేటి మాధవి కుటుంబ సభ్యుల మధ్య అంగరంగ వైభవంగా జరుపుకున్న సీమంతం కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రత్యేకంగా పాల్గొని ఆశీర్వదించి, క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకొని వైద్యుల సూచనల మేరకు వైద్య పరీక్షలు చేయించుకుంటూ, నెలలు నిండే వరకు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పరిపూర్ణమైన పండంటి బిడ్డని జన్మనివ్వాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో అరకు ఎమ్మెల్యే పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, అల్లూరి జిల్లా గ్రీవెన్స్ సెల్ విభాగం అధ్యక్షుడు గొడ్డేటి మహేష్ వున్నారు.

## ఘనంగా వైఎస్ భారతి పుట్టినరోజు వేడుకలు



గాజువాక, డిసెంబర్ 9,ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు అశోక్ నగర్‌లో శనివారం నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అధిక సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని కేకులు కట్ చేసి భారతమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరగడం పత్ని రావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు మరింత చేరువవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సంక్షేమ పథంలో నడిపిస్తున్నారని మరలా కాబోయే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. టీ కామాక్షి కనకమాలక్ష్మి సుబ్బలక్ష్మి చిన్నతల్లి రాజేశ్వరి కనక జయమ్మతోపాటు మహిళలు పాల్గొన్నారు.

## దురాచారాల నిర్మూలనకు మానవ హక్కులు అవసరం



గాజువాక డిసెంబర్ 9,ప్రభాతవార్త

సమాజంలో దురాచారాలైన వరకట్నం, బాల కార్మిక వ్యవస్థ, మానవ అక్రమ రవాణా తదితర సమస్యల పరిష్కారానికి మానవ హక్కులు ఎంతో అవసరం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం రాజనీతి శాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ- వ్యక్తిత్వ వికాసానికి, సమాజ ప్రగతికి, ప్రజాస్వామ్యం విజయవంతం అవ్వడానికి, మూఢ నమ్మకాల నిర్మూలనకు మానవహక్కులు ఎంతో అవసరం అని అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మాటా ్లడుతూ 1948లో ఐక్యరాజ్యసమితి చేసిన మానవ హక్కుల అంతర్జాతీయ ప్రకటన ప్రపంచ రూపు రేఖలను మార్చిందని, ఇందులోని 30 ఆర్టికల్స్ రకరకాల హక్కులను గురించి తెలియజేస్తున్నాయని, భారత దేశంలోని ప్రాథమిక హక్కులకు అవే మూలాధారమని అన్నారు. అనంతరం వివిధ రకాల హక్కులపై, వాటికి భంగం కలిగిస్తున్న అంశాలపై మరియు ఆ హక్కుల సాధనకు తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిగింది. సమావేశంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాడుగుల సిహెచ్‌సినీ ఆకస్మిక తనిఖీ చేసిన డిసిహెచ్‌సి



మాడుగుల డిసెంబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరిండెంట్, డిసిహెచ్‌సి ఎస్ శ్రీనివాసరావు కమ్యూనిటీ సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విధి నిర్వహణలో మధ్యాహ్నం సమయంలో ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ఆకస్మికంగా రావడం జరిగిందని ఆయన చెప్పారు. సందర్భంగా డ్యూటీలో ఉన్న డాక్టర్ సంతోష్ డాక్టర్ నరేష్‌తో అయన ఆసుపత్రిలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆసుపత్రిలో గల వివిధ రూములను, ఓపి వివరాలను పరిశీలించారు. అలాగే వార్డులు పరిశీలించి రోగులతో ముచ్చటించి అందుతున్న వైద్య సేవలు గురించి, పలహారం, భోజన సౌకర్యాల అందుతున్న తీరు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన సమాధానంతో అయన సంతృప్తి చెందారు. అలాగే ఆసుపత్రిలో ఈ ప్రాంత రోగుల సౌకర్యార్థం ఒక గైనకాలజిస్ట్ దంత వైద్యులు అవసరం ఎంతైనా ఉందని డిసిహెచ్‌ఎస్ కు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన ఆయన తాత్కాల్కంగా డిప్యూటేషన్‌పై పంపించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు సిబ్బందికి ఆయన సూచించారు. ముఖ్యంగా సమయ నియమాలు పాటిస్తూ రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారికి ధైర్యం చెప్పాలని, రోగులు పట్ల అసహనం చిరాకు ప్రదర్శించవద్దని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి నుంచి కావాల్సిన రిపోర్టులు ఎప్పటికప్పుడు తమకు సకాలంలో పంపించాలని సూచించారు. ఆసుపత్రి పనితీరు వైద్యుల పనితీరు సంతృప్తికరంగా ఉండడంతో ఆయన వారిని అభినందించారు. ఈ సందర్భంగా డిసిహెచ్‌ఎస్‌కు వైద్యాధికారులు డాక్టర్ సంతోష్, డాక్టర్ నరేష్ పొలం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

## కొత్త రైల్వే లైన్ పై మంత్రికి వినతి



చోడవరం డిసెంబర్ 9, ప్రభాతవార్త

కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవిని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మీడియా ప్యానలిస్టు ఈర్లే శ్రీరామమూర్తి శనివారం విశాఖలో మర్యాదపూర్వక కలిసి వినత పత్రం అందజేశారు. అనకాపల్లి నుండి కొత్తవలస వయా సబ్బవరం 50 కిలోమీటర్లు కొత్త రైల్వే లైను 15 సంవత్సరాల క్రిందట డిపిఆర్ తయారు అయినదని రైల్వే బోర్డు వద్ద మంజూరు కొరకు పెండింగ్లో ఉన్నది విశాఖపట్నం జివిఎంసి విస్తరించి ఉన్నందున సదరు లైన మంజూరు చేయాలని విన్నవించారు. ఇందువలన రాకపోకలకు ప్రజలకు ఎంతో ఉపయోగపడును అని మంత్రికి వివరించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు సదరు ఫైలుపై తగుచర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిందిగా మంత్రి మౌలిక ఆదేశాలు ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ పక్షాన మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పూర్వపు ఎమ్మెల్సీ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం



మాడుగుల,డిసెంబర్9, ప్రభాతవార్త

వేపాడ మండలంలోని వీలుపర్తిలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్‌లను సందర్శించారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యూఢిల్లీ నుంచి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు ఇచ్చిన సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయగా కేంద్ర మంత్రితో కలసి వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, విశాఖ రైల్వే డి.ఆర్.ఎం.రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంగయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మిజోరం గవర్నర్ హరిబాబు



మాడుగుల డిసెంబరు 9, ప్రభాతవార్త

బిజెపి సీనియర్ నాయకుడు ప్రస్తుత విశాఖ జిల్లా పార్టీ ఇంచార్జ్ పుట్ట గంగయ్యకు, మిజోరాం గవర్నర్ కే హరిబాబు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు శనివారం 70వ జన్మదిన వేడుకలు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. క్రమశిక్షణ గల నాయకునిగా విద్యార్థి దశ నుంచి కూడా పార్టీలో చురుకైన కార్యకర్తగా నాయకునిగా పనిచేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మీకు శుభాకాంక్షలు అంటూ ఫోన్ ద్వారా తెలియజేశారని గంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## సచివాలయాలకు ఆడుదాం

### ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి ముత్యాలనాయుడు



మాడుగుల,డిసెంబర్9, ప్రభాతవార్త

దేవరపల్లి మండలంలోని 20 సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు శనివారం దేవరాపల్లి సచివాలయం 1 వద్ద పంపిణీ చేశారు. డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న అడుగుదాం ఆంధ్ర క్రీడా సంగ్రామానికి సంబంధించిన కిట్లు మండలానికి చేరుకోగా వాటిని మండల పరిధిలోని సచివాలయాలకు అందజేశారు. మండల కేంద్రానికి మూడు, ప్రతి సచివాలయానికి ఒక్కొక్క కిట్లు అందించారు. ఒక క్రికెట్ కిట్టు షటిల్ బ్యాట్మెంటన్ టెన్నికాయిట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రిసత్యం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.20 కోట్లతో సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి

గోపాలపట్నం, డిసెంబరు 9, ప్రభాతవార్తః

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సింహాచలం రైల్వే స్టేషన్‌ను 19.80 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్టు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం ఆయన సంబంధిత పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరించే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను రైల్వే పరంగా పూర్తిగా విస్మరించాయన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వేల అభివృద్ధికి 8406 కోట్ల రూపాయలు ఖర్చు చేసామన్నారు. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం చేపడుతున్నామని, దేశ నలుమూలలా వందే భారత్ రైళ్ళు పరుగులు పెట్టించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రైల్వే శాఖను రాజకీయాలతో ముడిపెట్టడం తగదని, ఇది ప్రజాసేవలకు కేటాయించబడిన ప్రత్యేక శాఖగా అభివర్ణించారు.

**కంటకాపల్లి ప్రమాదం మానవ తప్పిదమేః**

విజయనగరం జిల్లా కంటకాపల్లి వద్ద ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. దీనిపై లోతుగా దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

**పనులు ఇవేః**

12 మీటర్ల వెడల్పున రైల్వే స్టేషన్‌లోని ఫైఓవర్ బ్రిడ్జి ఆధునీకరణ, విశ్రాంత భవనం మరింత విస్తీర్ణం. ఎక్సిక్యూటివ్ లాంజ్, యాత్రికులకు ప్రత్యేకంగా క్లాక్ రూం, సెక్యూరిటీ వ్యవస్థ మెరుగు, నూతన బుకింగ్ కార్యాలయం, పార్కింగ్ ప్రాంత విస్తీర్ణం పెంపు, రిఫ్రెష్మెంట్ రూం, ల్యాండ్‌స్కేప్ అభివృద్ధి, ప్లాట్‌ఫారంలపై అదనపు షెల్టర్లు, రిటైరింగ్ రూంలు, మోడ్రన్ టాయిలెట్లు, స్టేషన్ ముఖద్వారం ఆధునీకరణ, భవిష్యత్ వాణిజ్య అభివృద్ధి జోన్ తదితర పనులను 19.8 కోట్ల రూపాయలతో చేపట్టనున్నట్టు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు, పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు, ఈస్ట్‌కోస్ట్ రైల్వేమేనేజర్ మనోజ్ శర్మ, డీఆర్ఎంసౌరభ్‌ప్రసాద్, మాధవ్, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# గ్రూప్ 1, 2 నోటిఫికేషన్ల పేరుతో మరో కొత్త మోసం

7వ పేజీ తరువాయి..

నెలల ముందే నోటిఫికేషన్ ఇచ్చేవారు ఒక ప్రణాళిక లేకుండా నోటిఫికేషన్ ఇచ్చి, ఎన్నికల ముందు పరీక్షలు నిర్వహిస్తామనడం నిరుద్యోగుల్ని మోసం చేయడమే...అని నిరుద్యోగులు గ్రూపు 1 గ్రూపు 2 ఈ రెండింటికి దరఖాస్తు చేసుకుంటారు. గ్రూపు 2 లో కన్న...గ్రూపు 1 లో అదనపు సబ్జెక్టులు అడి మ్నిస్ట్రేటివ్ సైకాలజీ, కరెంట్ ఎఫైర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీలు ఉంటాయి. గ్రూపు 2 ప్రిలిమ్స్ జరిగిన 20రోజుల్లోనే గ్రూపు 1 అదనపు సబ్జెక్టులకు అభ్యర్థులు సిద్ధం కావడం చాలా కష్టమని నిరుద్యోగులు వాపోతున్నారు. ఇలాంటి చిన్న చిన్న లాజిక్ లు మరిచిపయా ఎన్నికలలో మీ మోసపూరిత మ్యానిఫెస్టో మాదిరిగా ఎన్నికల ముందు హడావిడిగా నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులలో గందరగోళం సృష్టిస్తున్నారు. ఈ పరీక్షలకు నిరుద్యోగులు సిద్ధం కావటానికి కనీసం 4నెలలు పడుతుంది తగిన సమయం ఇవ్వకుండా డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహిస్తే నిరుద్యోగులు ఈసమయ ఒత్తిడిని ఎలా తట్టుకుంటారు. చివరికి ఏదోలా కష్టపడి పరీక్షలకు సిద్ధమైన తరుణంలో ఫిబ్రవరి లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే వారి పడిన కష్టం బూడిదలో పోసిన పన్నీరేనా? రాష్ట్రంలో నిరుద్యోగుల అధైర్య పడాల్సిన అవసరం లేదు..భవిష్యత్తు మనదే రేపు అధికారంలోకి రాబోతుంది చంద్రన్న ప్రభుత్వమే... 2014-2019మధ్య ఎంతో మందికి ఉద్యోగాలు కల్పించి భవిష్యత్తును చూపిన దార్శనికుడు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అని 2024లో మీ పోస్టులను భర్తీ చేసి మీ ఉద్యోగాలను మీకు ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత వ్వమే తీసుకుంటుందని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు.

# తొమ్మిదేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి





ఆరిలోవ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

గత తొమ్మిదేళ్లలో భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించిందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ జోన్ -2 జోడుగుళ్లపాలెంలో ఏర్పాటు చేసిన వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఇప్పటివరకు ఎటువంటి లబ్ధిపొందని లబ్ధిదారుల్లకు ప్రభుత్వ పథకాలు చేరడానికే వికసిత భారత్ సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. వికసిత భారత సంకల్పయాత్ర రధాన్ని జెక్ల్ జెడ్ నుంచి ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ప్రతీ గ్రామంలో రహదార్లు, మరుగుదొడ్లు, కరెంటు ఏర్పాటు చేశామన్నారు. మహిళలకు అనేక పథకాల ద్వారా గ్యాస్ సిలిండర్లు, టిడ్కో ఇళ్లు, ఉచిత ఆహార ధాన్యాలపంపిణీ , ఆయుష్మాన్ భారత్ ద్వారా అయిదు లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ ఇంకా అనేక పథకాలు ప్రజలకు చేరుతుందని లేనిది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎవరికీ లబ్ధిచేకూరలేదో ఆటువంటి వారిని గుర్తించి భారత్ సంకల్పయాత్ర ద్వారా అది చేకూర్చడం జరుగుతుందన్నారు. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీకి అందరూ సహకరించడంతో రెండు వ్యాక్సిన్లు వేసుకోనేలా కేంద్రం చర్యలు చేపట్టిందన్నారు.దేశంలో 80 కోట్ల మందికి ఉచితంగా నెలకు అయిదు కేజీల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ప్రభుత్వ పథకాలను పొందిన లబ్ధిదారులతో ముఖాముఖీ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ విశాఖ అర్బన్ ప్రాంతంలో వికసిత భారత సంకల్పయాత్ర ప్రారంభించామన్నారు. 80 ప్రదేశాలను గుర్తించామని, రోజుకు రెండు ప్రదేశాలలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రజల నుంచి ప్రభుత్వ పథకాలపై ప్రజాభిప్రాయసేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు అర్హత ఉండి లబ్ధిపొందని లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ముందుగా ఈ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్లలో ఏకో వైజాగ్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణ, జన ఔషధ కేంద్రం, జనరిక్ మందులు, పీఎం స్వనిధి, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్, ఆధార్ కేంద్రం , సీఎంయ వై ఉజ్వల స్టాల్‌ను కేంద్ర మంత్రి సందర్శించారు. 2024 మన సంకల్పం వికసిత భారత్ కేలండర్ను , బ్రోచరును ఆవిష్కరించారు. అనంతరం బాక్సింగ్ రంగంలో అర్జున అవార్డు గ్రహీత జయరామిరెడ్డిని సత్కరించారు. అనంతరం కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ ను జిల్లా కలెక్టర్ మల్లికార్జున శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, రైల్వే డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్, జిల్లా అధికార్లు , ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భ్రమల్లో విహరిస్తున్న చంద్రబాబు అండ్ కంపెనీ

7వ పేజీ తరువాయి..

పొంతన ఉండదని అన్నారు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తనకంటూ ప్రత్యేకత సంతరించుకున్న పరిస్థితి ఉంటున్నారు. మరి ఈ నేపథ్యంలో కర్ణాటక ఎన్నికల ఫలితం తెలంగాణాపై పడిందని , తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రభావం తోటి తెలుగు రాష్ట్రంలో అయిదు నెలలు జరిగే శాసన సభ ఎన్నికలపై పడుతుందనే అసంబద్ధమైన, భ్రమాజనిత ఆశలతో కూడిన లోకంలో చంద్రబాబు, ఆయన పుత్రరత్నం సహ ఆ పార్టీ నేతలందరూ విహరిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారు. ప్రజల్లో అసంతృప్తికి, ప్రభుత్వంలో అవినీతికి తావులేని ఏపీలో పాలకపక్షానికి సహకరించాల్సిందిపోయి టీడీపీ ,నిరంతరం విషప్రచారం కొనసాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. వందలది కోట్ల అవినీతి కేసులో మాజీ సీఎం చంద్రబాబు ను సీఐడీ అరెస్టు చేసి రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉంచినపుడు ఆంధ్రా జనం విషయం అర్థం చేసుకున్నారని చెప్పారు. పార్టీ సీనియర్ నేతలు పక్కనపెట్టి అగ్రనేత కుటుంబసభ్యుల నాయకత్వాన టీడీపీ పోటామోటా నాయకులు, కార్యకర్తలు, కుల పెద్దలు ఎంత మొత్తుకున్నా ప్రజలు వారికి సంఘీభావం ప్రకటించలేదని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీ మూడో ఎన్నికల్లో తమ అభ్యర్థిని నిలపాలన్నప్పుడు హైదరాబాద్‌లో టీడీపీ బ్యానర్లు దుర్భర స్థాయిలో తెరిచివేశారు. స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ అవినీతి కుంభకోణంలో విషయాలతో సంబంధం లేకుండా చంద్రబాబు అరెస్టుకు పక్క తెలుగు రాష్ట్రం ప్రాంతీయ పక్షం అగ్రనేత ఒత్తిడి , ప్రోత్సాహంతోనే కుట్ర జరిగిందనే ప్రచారంతో తెలంగాణలో టీడీపీ శ్రేణులు పోలింగ్ తేదీ వరకు చేస్తూనే ఉన్నాయన్నారు. కేవలం పాలకపక్షంపై తెలంగాణ ప్రజల్లో మార్పు వస్తే చాలు తమకు ఏపీలో అధికారం 2024 ఎన్నికల్లో సునాయాసంగా దక్కుతుందని దారితప్పిన ఆలోచనతో చంద్రబాబు అండ్ కంపెనీ బతుకుతోందన్నారు. పొరుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నుంచి తమకు సానుకూలాంశమైన భాష్యాలు చెప్పుకునే ధోరణి నుంచి చంద్రబాబు పార్టీ ఎంత తొందరగా బయటపడితే ఆయనకూ, ఆపార్టీకి అంత మంచిదని ఆయన సలహా ఇచ్చారు.

# మార్గశిరమాసోత్సవాలకు ఏర్పాట్లు

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

బురుజుపేటల వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిర మాసోత్స వాలు ఈనెల 13నుంచి వచ్చేనెల జనవరి 2024 11వరకు వైభవంగా కార్యనిర్వహణాధికారి కె శిరీష తెలిపారు. దేవస్ధానం ప్రాంణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఉత్స వాలను 13వ తేదీ ఉదయం 8గంటలకు స్ధానిక శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రారంభిస్తారని తెలిపారు. నెలరోజులపాటు జరిగే ఉత్స వాలకు దాదాపు 5లక్షల మంది బక్తులు హాజరవుతారని అంచనా వేసినట్లు వివరించారు. ముఖ్యంగా డిసెంబర్ 14, 21, 28 తేదీలతో పాటు వచ్చే ఏడాది జనవరి 4, 11 తేదీల్లో ఐదు గురువారాలు మహిళా భక్తులపెద్ద సంఖ్యలో హాజరుకున్నా నేపధ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేక దర్శనానికి ఒక్కరికి రూ. 100, అతి శ్రీఘ్ర దర్శనానికి 200, మార్గశిర మాసం దూర్శనానికి ఒక్కరికి రూ. 500. వీఐపీ దర్శనానికి ఒక్కరికి రూ. 100నిర్ణయంచినట్లు తెలిపారు. విఐపీ దర్శనాలు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు మాత్రమే ఉంటాయన్నారు. మార్గశిరమాసో ఐదు గురువారాల్లో పంచామృతాభిషేకాలు జరుగుతాయన్నారు. ప్రతీ గురువారం మధ్యాహ్నం జరుగు పంచామృతాభిషేకాలు భక్తుల రద్దీ దృష్ట్యా నిలుపుదల చేసినట్లు వివరించారు. దూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల కసం సిహాచలం గాజువాక, మధురవాడ ప్రాంతం నుంచి ఉచిత బస్సు ను నడుపుతున్నట్లు తెలిపారు. ఈనెల 31నసాయంత్రం 6.30గంటలకు వేద సభ జరుగుతుందన్నారు. అలాగే జనవరి 2న సాయంత్రం 4గంటలకు నాదస్వర కచేరి ఉంటుందన్నారు. జనవరి 6 సాయంత్రం 4 గంటలకు అంబికాబాగ రామాలయం నుంచి అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా అమ్మవారి రధయాత్ర జరుగుతుందన్నారు. ఈ యాత్రలో అమ్మవారి మాలధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. వచ్చే నెల 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి శ్రీ జగన్నాధ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఆటో ఏర్పాటు చేసి ప్రత్యేక క్యూలైన్ల ద్వారా అమ్మవారి దర్శనం కల్పించనున్నట్లు దేవాలయ ఈవో కె శిరీష తెలిపారు. దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లి సింహాచలం మాట్లాడుతూ విశాఖ వాసులే కాకుండా ఉత్తరాంధ్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరాలు, ఆలయ ప్రాంగణంమంతా ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణ, ఏఈఓ తిరుమలేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు ధర్మకర్తలు, వంకాయల మారుతీప్రసాద్, సత్యవరపు సతీష్, మళ్ల ధనలత, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణకు గ్రౌండ్లను పరిశీలించిన ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గం పరిధి లో క్రీడా కారుల నైపుణ్యాన్ని పెంపొందించే దిశగా వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పశ్చిమ నియోజకవర్గం లో త్వరలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని పశ్చిమ క్రికెట్ లీగ్ మ్యాచ్ లను నిర్వహించనున్నారు. ఈనేపధ్యంలో శనివారం ఉదయం నియోజకవర్గం పరిధిలోని మ్యాచ్‌లు నిర్వహించదలిచిన జింక్ గ్రౌండ్ కోరమండల్ గ్రౌండ్ షిప్ యార్డ్ గ్రౌండు , షిప్ యార్డ్ గ్రౌండ్, గోపాలపట్నం గ్రౌండ్‌లను ఏపీ ప్రభుత్వం సలహాదారు (స్కిల్ డెవలప్మెంట్ జాబ్స్ ఫేర్స్) మిలీనియం శ్రీధర్‌రెడ్డి క్రికెట్ క్రీడా నిపుణులు కోచ్ లుతో కలిసి పరిశీలించారు మైదానంలో పిచ్‌లు పరిస్థితి ఏ విధమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి అన్నదానిపై సమీక్షించారు. క్రీడాకారులతోపాటు మ్యాచ్‌లను వీక్షించేందుకు వచ్చే క్రీడాకారులతోపాటు మ్యాచ్ లను వీక్షించేందుకు వచ్చే క్రీడాభిమానులు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ 62వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జి అంగ రాంప్రసాద్ జెసిఎస్ కన్వీనర్ పిల్ల కన్నబాబు, 63వ వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, 61వ వార్డు అధ్యక్షులు వాసు, ఇన్చార్జి దాడి సత్యనారాయణ, 59వ వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ, 91వ వార్డు అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి, నాయుడు 89వ వార్డు అధ్యక్షులు గోపి , 90వ వార్డు అధ్యక్షులు నమ్మిశ్రీను, నియోజకవర్గం యూత్ లీడర్ అనుదీప్ , 60వ వార్డు నాయకులు నరేష్ హరీష్ సంతోష్ వివిధ వార్డుల ముఖ్య నాయకులు యువత క్రీడాకారులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో ఏపీకి జగనే ఎందుకు కావాలి

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖ తూర్పునియోజకవర్గం లో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి ...ఈకార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ అన్నారు స్ధానిక జీవీఎంసీ 19వ వార్డు పెదజాలరిపేట 153వ సచివాలయం పరిధిలో నిర్వహించిన వై నీడ్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తొలుతుగా పార్టీ పతాకావిష్కరణ అనంతరం వివిధ పథకాలతో కూడిన డిజిటల్ బోర్డు ఆవిష్కరణ చేపట్టారు. ఈసందర్భంగా సచివాలయ పరిధిలో నిర్వహించిన సభలో ఆయన స్థానిక ప్రజలనున ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి దిశగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలన ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా గడచిన 41/2 ఏళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. కుల మత విచక్షణ తరాతమ్యం లేకుండా అర్హులైనా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేవలం ఏపీ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. రానున్న కాలంలో మరల ఏపీ ముఖ్యమంత్రి గా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకాల పాటను వతృత్య రూపముగా ప్రదర్శించి అందరిని ఆలోచింప చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్‌పేర్ల విజయ్ చంద్ర తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, 9వ వార్డు వైసీపీ ఇన్చార్జి ఉమ్మడి దాస్, 10వ వార్డు వైసీపీ ఇన్చిర్జి జగ్గుపల్ల అప్పలరావు. వార్డు ఇనా చ్ర్జి సూరాడ వెంకటలక్ష్మిదాస్, వార్డు అధ్యక్షుడు వాడమోదుల గణేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు బెహరా వసంత, గ్రామ పెద్దలు, కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# రోడ్డుకి అడ్డంగా పెట్టిన బారికేడ్లు తొలగించాలి

విశాఖసిటీ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

భూములు, కొండలను దోచుకోవడంతో పాటు రోడ్లులను కూడా వదలటంలేదని సిరిపురంలో గల ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా బారికార్డులు పెట్టి వారికి కావలసిన విధంగా మలుచుకున్నారని దీని వలన నగర ప్రజలు ఎంతో భాదపడుతున్నారని జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. మూడువ పట్టణ పోలీసుస్టేషన్‌లో జనసేన నాయకులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముందుగా ఆయన పోలీసులను ఎందుకు ఇంత దారుణంగా ప్రవర్తించవలసి వచ్చిందని ప్రశ్నించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో తమ అధినేత పవన్‌కళ్యాణ్ కూడా ఈ రోడ్డు కోసం ప్రశ్నించారని తెలిపారు. తమ పార్టీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు ఎందుకు అదుపులోకి తీసుకున్నారని , జనసేన నాయకులకు , వీర మహిళలను కూడా దేశ ద్రోహులను నిలువరించినట్లు గాయపరచి మరీ పెద్ద వేన్‌లు ఎక్కించి మరీ పోలీసు స్టేషన్‌కు తీసుకొని వచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. వీటి తమ పార్టీ గట్టినిర్ణయం తీసుకొని సిరిపురంలో కూడలిలో అడ్డుగా నిర్మించినవి తీసేవరకు పోరాడుతామని చెప్పారు. అక్కడ అడ్డును తొలగించాలని విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ కూడా లేఖ ఇచ్చినట్లు నటించారని వాటిపై ఎంత వరకూ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ప్రజలు ఎంత ఇబ్బందులు పడినా ఫరవాలేదు గాని వారికి మాత్రం వాస్తుదోషాలు లేకుండా ఉండాలని అనుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు. ఈ కార్య క్రమంలో గాజువాక జనసేన నాయకులు కోన తాతారావు, వీర మహిళలు ఉషాకిరణ్ , సుందరపు సతీష్‌కుమార్, సుందరపు విజయ్‌కుమార్‌తో పాటు తదితర నేతలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని తక్షణమే ఆదుకోవాలి

విశాఖపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉంటే వెంటనే ఆదుకోవాల్సి న ప్రభుత్వం..మీన మేషాలు లెక్కించడం సరికాదని తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి ఎం. శ్రీభరత్ ఆక్షేపించారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు ధరను ఇప్పటికైనా ప్రకటించాలని టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీభరత్ డిమాండ్ చేశారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధి ఎల్.కోట మండలం రేగ పంచాయిలో తుఫాను ధాటికి దెబ్బతిన్న పంట పొలాలను టీడీపీ నియోజకవర్గం ఇన్చార్జి కోళ్ల లలితకుమారితో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను గడిచి 5రోజుల కావస్తున్నా పంట నష్టాలను అంచనా వేయలేదని తెలిపారు ఒకవైపు దెబ్బతిన్న పంటలో కనీసం తిండి గింజలైనా దక్కించుకోవాలని రైతులు ఆశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల ప్రకటన రాలేదన్నారు. తడిచిన దెబ్బతిన్న పంట కొనుగోలు ధర రైతు ల బాధలు వర్ణనాతీతమని వాపోయారు.

**రైతు పక్షపాతి అంటే టీడీపీ....**

టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హుదూద్ తిత్లీ, తుఫాన్లు రాష్ట్రంలో తీవ్ర ప్రభావం చూపాయని శ్రీ భరత్ గుర్తు చేశారు. అయితే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ముందు చూపుతో రైతులు అధికారులను అప్రమత్త చేశారని గుర్తు చేశారు ఎకరాకు రూ. 20వేల చొప్పున నష్టపోయిన రైతులకు అందించారన్నారు. అలాగే రబీ సాగుకు అనుకూలంగా సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేశారని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు సైతం గణనీయమైన చర్యలు తీసికున్నారని ప్రజలు ఇప్పటికి గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. రైతు పక్షపాతి ఇప్పటికైనా పెద్ద మనసుతో స్పందించ్చి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నష్టపోయిన పంటను మద్దతు ధరకే కొనుగోలు చేయడంతో పాటు రబీ సాగుకు ప్రత్యేక విధానం అవలంభించాలని డిమాండ్ చేశారు.

# క్రైస్తవ ఐక్యవేదిక క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అరకులోయ సిబిఎం చర్చి గ్రౌండ్లో జరిగిన అరకులోయ క్రైస్తవ ఐక్యవేదిక క్రిస్మస్ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అరకులోయ క్రైస్తవ ఐక్యవేదిక వేడుకల్లో అందరితో కలిసి ఆరాధనలో ఏకీభవించి, అరుకులోయ క్రైస్తవ ఐక్యవేదిక కుటుంబ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ వేడుకలలో స్థానిక అరుకువేలి మండల ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, మండల జిసిఎస్ కన్వీనర్ పట్టాసి సంపత్ కుమార్, అరకులోయ క్రైస్తవ ఐక్యవేదిక కుటుంబ సభ్యులు, ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు, దైవజనులు, బిషప్‌లు క్రైస్తవ డైరెక్టర్లు, మిషనరీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప అంబలం పూజ



గాజువాక డిసెంబర్ 9,ప్రభాతవార్త

జీవీఎంసీ 62 వార్డులో శ్రీ శివ సాయి జ్ఞాన మందిరం, దుర్గా నగర్ ఏరియా వద్ద అయ్యప్ప స్వామి అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. 62వ వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత రామ్మోహన్ నాయుడు, నీలాపు జోగి, డొప్ప సన్యాసిరావు, కోరుబల్లి రాము, చంద్రశేఖర్, స్థానిక ప్రజలు, అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం

## -విశాఖ ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద తనిఖీలు -వేర్వేరు కేసుల్లో ఆరుగురు అరెస్ట్

## 21 కేజీల గంజాయి స్వాదీనం

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గంజాయి నియంత్రణఓని సారించిన పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. గంజాయి రవాణా జరుపుతున్న నిందితులపై ఉక్కుపాదం మోపుతున్నారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు వరుసగా దాడులు నిర్వహించి గంజాయి రవాణాదారులను అరెస్ట్ చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథ్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ప్రదేశంలో రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నారు. వారి నుండి 18 కేజీల గంజాయి, 4 సెల్ ఫోన్స్ స్వాధీనపరచుకున్నారు. అలాగే అదే ప్రాంతంలో మరో ఇద్దరు గంజాయి రవాణా దారులను పట్టుకొని వారి నుండి 3 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకొన్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

# ఏఆర్ పోలీసు సిబ్బందికి దర్బార్ నిర్వహించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బందికి దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.నగర ఆర్మడ్ రిజర్వ్ ఆవరణలో గల పోలీసు కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 15 మంది ఆర్మడ్ రిజర్వు సిబ్బంది శాఖాపరంగా తమ వినతులను,సమస్యలను నేరుగా సి.పి రవిశంకర్‌కి అధికారుల సమక్షంలో తెలియజేశారు. ఆర్మడ్ రిజర్వ్ ఆవరణలో పార్కింగ్ షెడ్ కోసం, క్యాంటీన్ ఏర్పాటుకు, ఆఫ్‌ల కోసం, పాచిపేట గార్డ్ విధులు బదలాయించాలని, పరేడ్ కోసం, రిమాండ్ ఖైదీలను వీడియో ద్వారా విచారించాలని, ఔట్ ప్రిజనర్ ఎస్కార్ట్స్‌లో ఉన్న సమస్యలను, నూతన హ్యాండ్ కఫ్స్ కోసం, గార్డు విధులలో గల వినతులను,డి.జి.పి వెల్ఫేర్ లోన్, డ్రైవర్ల వినతులు, రేంజ్ నందు సీనియారిటీ లిస్ట్ కోసం, టి.ఏ భత్యం పెంచాలని, పాత ఉమెన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న గోడను తొలగించాలని తెలిపారు.వ్యక్తిగత వినతులుగా తాను తీసుకున్న వాలంటీర్ ఉద్యోగ విరమణ సవరణ కోసం, ఉమన్ హెచ్.సి ఉమన్ ఏ.ఆర్.ఎస్.ఐగా ప్రమోషన్ నిమిత్తం, తిరుపతి పిటిసి నందు వేసిన శిక్షణా కార్యక్రమం నుండి వయసు రీత్యా మినహాయింపు ఇవ్వమని, జి.టి సిండ్రోమ్‌తో బాధ పడుతున్న వ్యక్తి తనకు కఠినమైన విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని,2007 బ్యాచ్ హెచ్.సి ప్రమోషన్ నిమిత్తం,కుటుంబం హైదరాబాద్‌లో ఉన్న కారణముగా విజయవాడ నందు ఉద్యోగం వేయాలని, అనారోగ్య కారణాల వలన కఠినమైన విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని, సి.పి.ఎస్ మిస్సింగ్ కోసం, పి.పి.ఐ మోడిఫికేషన్ కోసం, సిటీ సెక్యూరిటీ వింగ్ నందు విధులు నిర్వహించేందుకు ఆసక్తిగా ఉందని తెలిపారు.సిపి రవిశంకర్ వినతులను పరిశీలించి అవసరమైన వాటికి తక్షణమే పరిష్కరించవలసినదిగా సంబంధిత సిబ్బందిని అదేశించారు.

# టిడిపి, జనసేన పార్టీలకు గట్టి షాక్

## డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు సమక్షంలో టిడిపి, జనసేన పార్టీల నుండి వైసీపీలో చేరిన 70 కుటుంబాలు



మాడుగుల, డిసెంబర్ 9, ప్రభాతవార్త

టిడిపి, జనసేన పార్టీలకు కె.కోటపాడు మండలంలో గట్టి షాక్ తగిలింది. చౌడువాడ పంచాయతీ చౌడువాడ మల్లంపాలెం గ్రామాలకు చెందిన 70 కుటుంబాలు టిడిపి తమ్ముళ్లు పలువురు జనసేన సైనికులు రాష్ట్ర ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు సమక్షంలో శనివారం వారంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు సారథ్యంలో సంక్షేమ, అభివృద్ధి, అరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాత సిఎం జగన్ నాయకత్వంలో చౌడువాడ పంచాయతీని సమిష్టిగా అభివృధి చేసుకుంటామని మంచి నాయకత్వం వైపు అడుగులు వేస్తున్నామని నూతనంగా చేరిన వారంతా అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిస్వార్థమైన రాజకీయ సేవ చేయాలని, నిత్యం ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ప్రజలు అవసరాలు తెలుసుకుని సమగ్ర అభివృద్ధి ఏ విధంగా చేస్తూన్నానో అదే బాటలో నూతనంగా చేరిన వారు కొనసాగాలని పిలుపునిచ్చారు. సీఎం జగన్ సారథ్యంలో వైసీపీ పార్టీ ద్వారా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించడానికి ఏకతాటి పైకి రావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సందరపు గంగాధర్ ఆధ్వర్యంలో 70 కుటుంబాలకు చెందిన 90 మంది కార్యకర్తలకు తారువలోని క్యాంప్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుమార సోమునాయుడు, కుమార వెంకటరమణ, మోదునాయుడు కనకారావు, ఎర్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి ముత్యాలనాయుడు

మాడుగుల,డిసెంబర్9, ప్రభాతవార్త

దేవరపల్లి మండలంలోని 20 సచివాలయాలకు ఆడుదాం ఆంధ్ర స్పోర్ట్స్ కిట్లను డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు శనివారం దేవరాపల్లి సచివాలయం 1 వద్ద పంపిణీ చేశారు. డిసెంబర్ 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న అడుగుదాం ఆంధ్ర క్రీడా సంగ్రామానికి సంబంధించిన కిట్లు మండలానికి చేరుకోగా వాటిని మండల పరిధిలోని సచివాలయాలకు అందజేశారు. మండల కేంద్రానికి మూడు, ప్రతి సచివాలయానికి ఒక్కొక్క కిట్లు అందించారు. ఒక క్రికెట్ కిట్టు షటిల్ బ్యాట్మెంటన్ టెన్నికాయిట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రిసత్యం వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన వాహనం



చోడవరం డిసెంబర్ 9, ప్రభాతవార్త

చోడవరం చిన్న బజారు వీధిలో శనివారం మధ్యాహ్నం బొలెరో వాహనం అదుపుతప్పి కరెంటు స్తంభానికి గుద్దడంతో మూడు స్తంభాలు విరిగి పోయాయి. దీంతో ఆ మార్గంలో ప్రయాణం చేస్తున్న వాహనదారుడు బలోరా వాహనం పై వైర్లు పడడంతో చిన్న గాయాలతో ఈ ప్రమాదం నుండి తప్పించుకున్నారు.అక్కడున్న ప్రజలు భారీ పెను ప్రమాదం తప్పిందని,మెయిన్ రోడ్డు పై వైర్లు పడడం వల్ల భయమాందోళనకు గురి చెందారు. వెంటనే విద్యుత్ అధికారులు కరెంటు ఆఫ్ చేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానిక అన్నారు. పాతబడ్డ కరెంటు స్తంభాలు ఉండడం,చిన్నపాటి వాహనం డీ కొనడంతో విరిగిపోయాయనీ పలువురు విమర్శిస్తున్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



మాడుగుల డిసెంబర్ 9, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాను వలన పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం, రైతు సంఘం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షురాలు కె భవాని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేసారు శనివారం మాడుగుల మండలంలోని 29 పంచాయతీలు తుపాను వలన నష్ట పోయిన పంట పొలాలను పరిశీలన సందర్భంగా వారు మట్లాడారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా గతమూడు రోజులు కురిసిన వర్షాలు వలన రైతులకు కౌలు రైతులకు,తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు, రైతులు పండించిన పంటలు చేతుకి వచ్చే సమయంలో తుపాను వలన వచ్చిన ఆకాల వర్షాలు వలన అన్యాయం జరిగిందని అన్నారు. మాడుగుల మండలంలోని అత్యదిక మంది వరి చెరుకు కాయగూరలు రైతులు ఉన్నారని వీరికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. యుద్ధ ప్రతిపదికన అంచనా కట్టి నష్టపరిహారం ఇవ్వాలి, అదికారులు గ్రామాల్లో పర్యాటించి రైతాంగాన్ని ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.

## మన్యం కవి నూనె రమేష్‌కు ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు ఆహ్వానం

వి.ఆర్.పురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త



ఈ నెల 16,17 తేదీలలో పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, బుద్ధాల కన్వెన్షన్ హాలులో 30గంటల పాటు జరుగనున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు శ్రీశ్రీ కళావేదిక జిల్లా శాఖ అధ్యక్షులు, వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి గ్రామానికి చెందిన నూనె రమేష్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు శనివారం కవి నూనె రమేష్ తనకు అందిన అరుదైన ఆహ్వానం విషయాన్ని పత్రికలకు వెల్లడించారు. 16,17 తేదీల్లో రెండు రోజులపాటు జరిగే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో పాల్గొని, మరొక్క సారి మన్యానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొని వస్తానని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించేందుకు కృషి చేసిన, శ్రీశ్రీ కళావేధిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు చిట్టె లలితలకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆశీస్సులు, దేవుడి దీవెనలు ఉన్నంతవరకు జగనన్నకు తిరిగులేదు

### యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు

మునగపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త



ప్రజల ఆశీస్సులు దేవుని దీవెనలు ఉన్నంతవరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి తిరుగు లేదని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు అన్నారు.మండలంలో గంటవానిపాలెం సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు యు.వి.రమణ మూర్తిరాజు యువ నేత సుకుమార్ వర్మ పాల్గొని సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఆయనకే దక్కిందని ఆయన అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రం చేయని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. రాజన్న రాజ్యం మళ్ళీ కావాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మళ్ల జయలక్ష్మి,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,జడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ,మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు,మాజీ సర్పంచ్ అరిగా శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సేనాపతి వెంకయ్య నాయుడు,మెలుపాక సర్పంచ్ అయినంపూడి విజయభాస్కర రాజు,చూచుకొండ ఎంపిటిసి కాండ్రేగుల కిరణ్, గంటవానిపాలెం సచివాలయ కన్వీనర్లు అప్పికొండ రమణ, సత్యవతమ్మ,పార్టీ నాయకులు కన్నబాబు,ఈవోఆర్డి వెంకట లక్ష్మి, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులు,గృహ సారదులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## 104 వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రామ ఉప సర్పంచ్ దేవి చంద్ర

మునగపాక, డిసెంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో 104 వాహనాలు ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ దేవి చంద్ర కోరారు. మండలంలో మూలాపేట గ్రామ శివారు గంగాదేవి పేట గ్రామంలో 104 వాహనం ద్వారా వైద్య సేవలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో అవసరమైన వారందరికీ షుగరు, బీపీ,ఇతర వ్యాధులకు సంబంధించిన మందులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ యామిని, ఏఎన్ఎం రమణి, మెడికల్ సిబ్బంది ఆశ వర్కర్, అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర పేటలో దద్దరిల్లాలి...

### రహదారులన్నీ పసుపు మయం కావాలి .. పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన అనిత, ఇంచార్జ్ రామకృష్ణారెడ్డి..

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గానికి చేరుకునేసరికి అశేష ప్రజా బలంతో పాయకరావుపేట నియోజకవర్గం దద్దరిల్లాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత, మాజీ ఎమ్మెల్యే పార్టీ రాష్ట్ర నాయకులు ఏ.రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని సారిపల్లివానిపాలెం వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే అనిత ఇంటి ప్రాంగణంలో శనివారం జరిగిన పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు సమావేశంలో పాదయాత్ర విజయవంతం పై మండలాల వారీగా రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన మండలాల బాధ్యులతో చర్చించారు. అనంతరం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చారిత్రాత్మకమైన పాదయాత్రని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంతవరకు ఏ పాదయాత్ర పాయకరావుపేట నియోజకవర్గం మీదుగా వెళ్లలేదని అది ఒక్క నారా లోకేష్ పాదయాత్ర మాత్రమే వెళుతుందని దాని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు మహిళలు పెద్ద ఎత్తున వేలాదిగా తరలి 11వ తేదీ న పాయకరావుపేటకు చేరుకునేటప్పుడు ఘన స్వాగతం పలకాలని కోరారు. తుఫాన్ కారణంగా గ్రామీణ రహదారులు సక్రమంగా లేకపోవడం వలన 20న పాదయాత్ర ముగింపు ఉండడం వలన జాతీయ రహదారి మీదుగానే పాదయాత్ర కొనసాగుతుందని చెప్పారు. పాయకరావుపేట మొదలుకొని విశాఖపట్నం వరకు జాతీయ రహదారి మీదుగానే పాదయాత్ర కొనసాగుతుందని 12వ తేదీ ఉదయం పాయకరావుపేట వైభవ్ లే-అవుట్ దగ్గరనుంచి బయలుదేరే పాదయాత్ర దేవవరం జంక్షన్ వద్ద వేలాదిగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోటవురట్ల పాయకరావుపేట నుంచి కార్యకర్తలు ప్రజలు చేరుకొని ఘన స్వాగతం పలకాలని కోరారు. గో దీవర్ల వద్దకు వచ్చేసరికి ప్రత్యేకమైన రీతిలో 10,000 మంది మహిళలతో నారా లోకేష్కు స్వాగతం పలికేటట్లు ఏర్పాటు చేస్తున్నామని అందుకు పార్టీ కార్యకర్తలు సహకరించాలని కోరారు. అక్కడి నుంచి నేరుగా చిన్న దొడ్డి గన్నెల వద్ద చేరుకొని విశ్రాంతి తీసుకున్న అనంతరం రాత్రికి క్రిష్ లేఅవుట్ చేరుకుంటారని అని చెప్పారు. 12, 13 తేదీల్లో మన ప్రాంతంలోనే పాదయాత్ర కొనసాగుతుంది కనుక ఎక్కడ ఏ ఒక్కరు తగ్గకుండా పాయకరావుపేట నియోజకవర్గం రహదారులతో సహా పసుపుమయం కావాలని అందుకు ఎప్పటి నుంచో స్థానిక పార్టీ బాధ్యులు మండల ఇన్చార్జీలతో సమన్వయం చేస్తూ ముందుకు నడవాలని కోరారు. 13వ తేదీ ఉదయం క్రిష్ లే-అవుట్ వద్ద మొదలై పులపర్తి వరకు మన పాదయాత్ర ఉపొందిన విధంగా కార్యకర్తలు నడుపు జరగాలని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గానికి ఈ పాదయాత్రకు చరిత్ర కావాలని ప్రతి గడప కదలి రావాలని అందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాదయాత్ర నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ముఖద్వారం పాయకరావుపేట నియోజకవర్గ అక్కడికి ఉత్తరాంధ్ర నాయకులతో చేరుకుంటారని పేటలో లోకేష్ పలికే స్వాగతం ఉత్తరాంధ్రలోనే చరిత్ర కావాలని ఆకాంక్షించారు, అవినీతి మద్య జరిగే ఈ పాదయాత్ర పాదయాత్ర చరిత్రనే మార్చాలని, అది లోకేష్ తోనే సాధ్యమవుతుందని ఎక్కడ చూసినా బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. అటు చంద్రబాబును ఇటు లోకేష్ను మరో పక్క పవన్ కళ్యాణ్ ను చూసి తాడేపల్లిలో ఆందోళన మొదలైందని అన్నారు. ఫిబ్రవరి మార్చిలో ఎన్నికలు రానున్నాయని, ఈ యువ గళం పాదయాత్ర ఎంతో ఉపయోగం కావాలని కోరారు. ఏ నోరుతో అయితే అవహేళన చేశారో ఆ నోట్తో నుంచి మాట రాకుండా తాడేపల్లి తగలబడి పోయే విధంగా లోకేష్ పాదయాత్ర కనిపిస్తుందని రెడ్డి అన్నారు. కడపలోనే లోకేష్ పాదయాత్రకు ఘన స్వాగతం లభించింది మిగతా చోట్ల ఏ విధంగా వైకాపా నాయకుల అర్థం అవుతుందని అన్నారు. చంద్రబాబును టచ్ చేసి టీడీపీకి జగన్ మేలే చేశారని అందు కృతజ్ఞతలు చెప్పాలని అన్నారు. 12, 13 తేదీల్లో ఒక్కొక్క కార్యకర్త ఒక్కొక్క సైనికుడై ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల స్థాయిలో పాదయాత్ర స్థాయి పరిశీలకులుగా వచ్చిన మాజీ ఎమ్మెల్సీ ఎ.జగదీష్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి చింతల రామకృష్ణ, కొకినాడ రామారావు, మాజీ ఎమ్మెల్సీ బుబారావు మాస్టర్, ప్రభాకర్లు కలిసి పాదయాత్ర విజయవంతం పై మాట్లాడిన అనంతరం గ్రామాల వారీగా చర్చించారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రాజు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ జిల్లా నాయకులు జన్నాల, గింజాల లక్ష్మణరావు, కురందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, నల్లల వెంకటరావు, కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీనివాస్, గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ, పెద్దిరెడ్డి శ్రీనివాసరావు, కోన అప్పలరాజు, నాగరాజు, వెదుళ్ళ పాపారావు, సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ గ్రామ స్థాయి నాయకులు, మహిళా అధ్యక్షులు రమా కుమారి, ఆకేటి శాంతి,మెరుగు నాగేశ్వరరావు, గొంగల రామకృష్ణ, అల్లాడ తాతారావు, కొండ్రకాసులు, గింజల శ్రీను, పిక్కి గంగరాజు తదితరులు ఉన్నారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి..

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



ఒక భూమి విషయంలో తీసుకున్న అడ్వాన్స్ ఆ భూమి వివాదం ఉండని తెలుసుకున్న తర్వాత అడ్వాన్స్ ఇచ్చిన వ్యక్తి ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని ఒత్తిడి తీసుకురావడంతో మనస్తాపానికి గురైన ఆ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన..! మండలంలోని గునుపూడి ప్రాంతానికి చెందిన వానపల్లి నాగేశ్వరరావు(66) తనకున్న భూమి అర ఎకరా అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి అగ్రిమెంట్ చేయించుకున్నాడు. అగ్రిమెంట్ చేసిన సమయంలో ఆయన వద్ద నుంచి అడ్వాన్స్ రూపంలో ఐదు లక్షల రూపాయలు తీసుకున్నాడు. భూమి అగ్రిమెంట్ చేసుకునే వ్యక్తి సంబంధిత వివాదంలో ఉందని తెలియడంతో తను ఇచ్చిన డబ్బులు ఇవ్వమని అడిగాడు ఈ విషయం మన స్థాపన గురైన నాగేశ్వరరావు పురుగుల మందు తాగి శుక్రవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు..! గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే చిక్కి పొందు శనివారం ఉదయం మృతి చెందాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఏ. విభూషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోగులకు పళ్ళు రొట్లు పంపిణీ...

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ పుట్టినరోజు కార్యక్రమాన్ని శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం గోడిచర్ల ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణీ స్త్రీలకు పాలు పళ్ళు రొట్లు పంపిణీ చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ బి యేసయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల అధ్యక్షుడు ప్రసాదుల సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు ఎన్ఎస్‌వి. సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం.అప్పలకొండ పాల్గొన్నారు. జై కాంగ్రెస్ జై సోనియమ్మ అంటూ నినాదాలు చేశారు.

## జంగిల్ క్లియరెన్స్ చేపట్టిన మెరుగు..

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని పెద్ద తీనార్ల గ్రామ పరిధిలో ఉన్న గ్రామ దేవత గుడికెళ్లే రహదారి తుప్పలతో ఉండటం వల్ల స్పందించిన ఆ గ్రామ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు శనివారం ఆ తుప్పలు తొలగించి శ్రమదానం నిర్వహించారు. ఈ తొలగింపు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణతో పాటు సిబ్బంది, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు పశువుల కాపరి మృతి..

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు వర్షానికి తడిచిన గోడ పక్కన వెళుతున్న పశువులు కాపరి పై పడడంతో ఆ పశువులు కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని చందనాడ శివారు నల్లబట్టి పాలెం వద్ద శనివారం చోటుచేసుకుంది! నల్లమట్టిపాలెం గ్రామానికి చెందిన మాస సింహాచలం (63)పశువులు కాపరి యధావిధిగా పశువుల మేపేందుకు వెళ్లగా ఆ దగ్గర్లో ఉన్న పాడుబడిన భవనం వద్ద నిలుచున్న సమయంలో గోడ ఒకసారి కూలిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు గాయపడిన సింహాచలంలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై ఏ. విభూషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓటు నమోదు పై డిఆర్ఓ దయానిధి సమీక్ష

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త



కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మంగా తీసుకున్న 18 సం.లు నిండిన వారికి సంపూర్ణ ఓటు నమోదు సక్రంగా జరిగిందా లేదా అనేది డిఆర్ఓ దయానిధి శనివారం సమీక్ష నిర్వహించారు. నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆయన ఓటు నమోదుకు సంబంధించి చివరి రోజు కావడంతో జనవరి 1 2024 నాటికి 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు నమోదుకు అవకాశం కల్పించాలని అది ఎక్కడ కూడా నిర్లక్ష్యం కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని కల్పించినట్లయితే వేగవంతంగా అప్లోడ్ చేయాలని సూచించారు. ఓటురు జాబితాలు పరిశీలించిన రాజకీయ పార్టీలు ఎటువంటి ఫిర్యాదులు చేసిన ఆ ఫిర్యాదులు స్వీకరించి ఆ లిస్టు ప్రకారం పరిశీలించాలని వేగవంతంగా పూర్తి చేయాలని ఓటురు మరణిస్తే పంచనామా గాని మరణ ధృవపత్రం తీసుకొని జాబితా నుంచి ఆ పేర్లు తొలగించాలని ఆ విషయం పూర్తిస్థాయిలో చూసుకోవాలని అన్నారు. జూనియర్ కళాశాల హైస్కూల్‌కు సంబంధించి విద్యార్థులు డేటా సేకరించాలని వారి వివరాలు ఆన్లైన్ ద్వారా నమోదయ్యేటట్లు చూసుకోవాలని కోరారు. చేర్పులు మార్పులు తొలగింపులు సంబంధించి వచ్చిన ధృవ పత్రాలను పరిశీలించాలని అప్లోడ్ చేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని బాధ్యతగా తీసుకొని రెవెన్యూ పంచాయతీ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ పూర్తి చేసుకోవాలని సూచించారు. తహాశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ వీరేశ్వరపు శ్రీనివాసరావు, డిటి నీరజ ఎన్నికల డ్యూటీ తాతాచార్యులు ఈవోపీఆర్డి సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాపతోపాటు పలువురు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## సనాతనధర్మంపై పాదయాత్ర చేస్తున్న ఆస్ట్రేలియా వనిత

నక్కపల్లి, డిశంబరు 9, ప్రభాతవార్త

పూరీ నుండి ఛార్ ధామ్‌కు పాదయాత్ర చేస్తున్న ఆస్ట్రేలియా వనిత జార్జిమోర్ శనివారం స్థానిక నేషనల్ హైవే మీదుగా పాదయాత్ర చేసింది. దేశ సంస్కృతి, సంప్రదాయాలమీద ఆసక్తితో జగద్గురువు ఆదిశంకరాచార్యులు వారి అద్వైత సిద్ధాంతం, లక్ష్యాలను ఆమె ప్రచారం చేస్తున్నానని ఆమె మార్గమద్యంలో తెలిపారు.

## అర్హత గల ప్రతి ఓటరు నమోదు కావాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి డిసెంబర్ 9, ప్రభాతవార్త



అర్హత గల ప్రతి ఒక్క ఓటరు తప్పనిసరిగా నమోదయ్యేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. ఓటర్ల నమోదు చివరి రోజు అయిన శనివారం ఆయన జిల్లాలోని చోడవరం నియోజకవర్గంలోని బుచ్చయ్యపేట మండలం నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం పాయకరావుపేట నియోజకవర్గ కోటవురట్ల మండలాల్లో ఓటర్ల నమోదు కేంద్రాలను తనిఖీ చేశారు. జనాభా ఓటర్లు, స్త్రీ పురుష నిష్పత్తి, 18 -19 సం.ల సమతుల్యతను పరిశీలించారు. ప్రకారం ఓటర్ల సంఖ్య గణాంకాలకు దగ్గరగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఆర్డీవోలు చిన్నికృష్ణ, జయరాం, ఈఆర్వోలు ప్రమీలా గాంధీ, రామలక్ష్మి, మండలాల తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## జేసిఎస్ జిల్లా కో-ఆర్డినేటర్‌గా సూరకాసుల

నక్కపల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి జెసిఎస్ కమిటీలో నక్కపల్లికి చోటు దక్కింది. మండలంలోని అమలాపురంకు చెందిన జిల్లా వైఎస్ఆర్సిపి యూత్ నాయకులు సూరకాసుల గోవిందును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామకపు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మమైన జెసిఎస్ కో-ఆర్డినేటర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నానని అన్నారు. ఏ నమ్మకంతో అయితే నియమించారో ఆ నమ్మకం ప్రకారం పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని స్థానిక విలేకరులకు తెలిపారు. తనకు పదవి రావడం పట్ల ఉత్తరాంధ్ర వైఎస్ఆర్సిపి రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు, శాసనసభ్యులు గొల్ల బాబురావు, రాష్ట్ర జెసిఎస్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ చిక్కాల రామారావు, నక్కపల్లి వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు శీరం నరసింహ మూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ వైసీపీ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుంది

గాజువాక డిసెంబర్ 9, ప్రభాతవార్త



పెదగంట్యాడ బాలచెరువు కళింగవైశ్య కళ్యాణమండపంలో శనివారం 76వ వార్డు బీజేపి కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. వార్డు నూతన అధ్యక్షులుగా జిలకర్ర రమణ నియమితులైన సందర్బంగ సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిలకర్ర రమణ అధ్యక్షతన వార్డు కమిటీ సమావేశం జరిగింది. నరసింగరావు మాట్లాడుతూ కేంద్ర పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ వైసీపీ ప్రభుత్వం పబ్బంగడుపుతున్నారని అన్నారు. రమణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన పదవి మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. పార్టీ బలోపేతానికి తను సాయిశక్తులా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర మహిళామోర్చా నాయకురాలు జిలకర్ర భువనేశ్వరి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.



## కేంద్ర రైల్వే మంత్రికి ఘన స్వాగతం

గాజువాక డిసెంబర్ 9,ప్రభాతవార్త

కేంద్ర రైల్వే ఐటి శాఖ మంత్రి అశ్వని వైష్ణవ్‌కి విశాఖ విమానాశ్రయంలో ఎంపి జీవీఎల్ నరసింహారావు బీజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీరాజు, సూర్యనారాయణరాజు, మాజీ ఎంఎల్.ఎ, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణుకుమార్ రాజు,జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, మాజీ ఎంఎల్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, దాడి రమేష్, మంజుల, జిసి.నాయుడు, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు తదితరులు శనివారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సింహాచలం రైల్వే స్టేషన్‌కి రోడ్డు మార్గాన వెళ్లారు. విజయనగరం విశాఖ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొని సాయంత్రం విమానంలో ఢిల్లీకి తిరిగి వెళ్లారని బీజేపీ నేతలు తెలిపారు.

## విశాఖ ఉక్కు కర్మాగారంకి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎంపి జీవీఎల్

గాజువాక, డిసెంబర్ 9,ప్రభాతవార్త



విశాఖ ఉక్కుకర్మాగారాన్ని సెయిల్‌లో విలీనం చేయడం కోసం ఇటీవలె డిల్లీలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలసిన బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావుకి గాజువాక నియోజవర్గం బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో విశాఖ విమానాశ్రయంలో శనివారం ఎంపి జీవీఎల్‌ని కలసి సాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ గతంలో బీజేపి మాజీ ప్రధాని వాజపాయ్ ప్రభుత్వం రూ.1333 కోట్లు ఇచ్చి ఉక్కు కర్మాగారాన్ని ఆదుకుందని, అదే విదంగా తన చొరవతో ప్రస్తుత ప్రధాని మోదీ కూడ తప్పకుండా ఆదుకుంటారని బరోస ఇచ్చారు. గత వారంలో డిల్లీలో కేంద్ర ప్రభుత్వ అధికారులను కలసి సెయిల్‌లో విలీనం చేయమని వినతిపత్రం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. ఉక్కు కర్మాగారాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కెఎన్ఆర్ వెంట బీజేపీ నేతలు గుటూరు శంకరరావు తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీ శ్రీదానప్పతల్లి అమ్మవారి మూర్రట పండుగ మహోత్సవం

గాజువాక డిసెంబర్ 9,ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ పరిధిలో గల వడ్లపూడి ఆర్చ్ కాలనీ దుగ్గపువాని పాలెం గ్రామంలో వెలిసి ఉన్న దానప్పతల్లి అమ్మవారికి సారి, ముర్రాట కార్యక్రమం శనివారం ఉదయం నుంచి వడ్లపూడి ఆర్చ్ కాలనీ దుగ్గపువానిపాలెం కాశీపాలెం, కణితి కాలనీలలో ఉన్న వివిధ గ్రామాలు భక్తులు 108 కలశలు,508 వందల రకాల స్వీట్స్‌తో ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని ఊరేగింపుగా అమ్మవారి గుడికి చేరుకొని పూజా కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన ప్రారంభించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సరళన కొండలరావు, డివి అప్పారావు, బి.అప్పల సత్యం, ప్రగడ వేణుబాబు, ప్రగడ శ్రీనివాస్, పూడి ఆనంద్, పిన్నింటి సంతోష్, ముద్దపు దామోదర్, ప్రగడ శంకర్రావు, బొడ్డ సన్యాసిరావు, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, కె.వి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వీజేఎఫ్‌ఇసి మెంబర్‌గా కృష్ణశ్రీ నామినేషన్

గాజువాక డిసెంబర్ 9,ప్రభాతవార్త



వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం (వీజేఎఫ్)కి జరగబోయే ఎన్నికల్లో కార్యనిర్వాహక సభ్యునిగా గాజువాకకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ప్రస్తుత ప్రజాజ్యోతి పత్రికకు ఉత్తరాంధ్ర జిల్లాల కో-ఆర్డినేటర్, బ్యూరో కేపి వీ కృష్ణశ్రీరావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. తత్సందిత పత్రాలను ఎన్నికల అధికారి బి.ప్రభాకర్ శర్మ కు కృష్ణశ్రీ అందజేశారు. జర్నలిస్ట్‌ల సమస్యలను పరిష్కరించి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని, అందుకు అవకాశం కల్పించాలని అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని విజేఎఫ్ సభ్యులను కోరారు. ఆయనకు మద్దతుగా సీనియర్ జర్నలిస్ట్‌లు రాము, కిల్లి ప్రకాష్, శ్రీను తదితరు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

### సోనియా గాంధీకి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పిసిసి అధ్యక్షుడు వంతల సుబ్బారావు

చింతపల్లి /గూడెంకొత్తవీధి డిసెంబర్ 9, ప్రభాతవార్త



మండలంలో చింతపల్లి కాంగ్రెస్ కార్యాలయం వేదికగా ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ వంతల గోపీనాథ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రత్యేక జన్మదిన వేడుకలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి అధ్యక్షులు, అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంతల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలకు పార్టీ శ్రేణులంతా తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీని బలోపేతం చేసే దిశగా తెలంగాణలో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేసినట్టుగా రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్ర రాష్ట్రంలో విజయకేతనం ఎగరవేసేందుకు పార్టీ శ్రేణుల సమన్వయంతో గొప్ప విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లకే వెంకటరమణ,జిల్లా జనరల్ సెక్రటరీ కంకిపాటి వీరన్నపడల్, యూవజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర సూరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగిన కృష్ణ పడాల్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ మొట్టడం బాలరాజు, గెమ్మెల్లి బొజ్జన్న, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు రీమల రాజేష్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర మోహన్ రావు,పినిమీల కాంతమ్మ సర్పంచ్, వంతల సత్యనారాయణ సర్పంచ్,వంతల గోవర్ధన్, గెమ్మెల్లి సింహాచలం,రాంచందర్, సింహాద్రి,రామకృష్ణ,అప్పారావు,అగ్గిరాముడు, చిన్నారావు,చిన్నారావు, శ్రీను,వెంకట్,పాల్సు,లింగరావు,సూర్య నారాయణ,రాజు, ఆనంద్ పాల్, రమేష్, చంటి, మోజెస్ భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తుఫానులో సైతం వెలుగునందించిన విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు భేష్

### చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందిని అభినందించిన మండల వాసులు

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మిచౌంగ్ తుఫాను ప్రభావంలోను విద్యుత్ శాఖ సిబ్బంది తమ పనితనాన్ని నిరూపించుకున్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి బీభత్సమైన గాలులకు సైతం లెక్కచేయకుండా ఎక్కడికక్కడ చెట్లు కొమ్మలు, స్తంభాలు నేలకొరిగి నప్పటికీ చాకచక్యంగా వ్యవహరించి విద్యుత్ సదుపాయానికి అంతరాయం లేకుండా పునరుద్ధరించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలకు అంతరాయం ఏర్పడకుండా చురుగ్గా వ్యవహరించిన తమ పనితనాన్ని మెచ్చుకొని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు, సిబ్బందికి మండల వాసులు అభినందనలు తెలిపారు.

## జీకేవీధిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం

### మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంట నష్టాలపై సమీక్షించిన వ్యవసాయ శాఖ

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో స్థానిక రైతు భరోసా కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మత్స్యరాజు, ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంట నష్టాలపై సమీక్షించారు. మండలంలో గ్రామాలను సందర్శించి పంట నష్ట వివరాలను సేకరించాలని రైతులకు తగు జాగ్రత్తలు వరికుప్పలపై పిచికరి విధానాలను తెలియజేయాలని రైతు భరోసా కేంద్ర ఇన్చార్జిలకు సూచించారు. రబీ సీజన్లో రాజ్మా పంటలకు ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని రాజ్మా రాగి సామ వంటి పంటలు నష్టపోతే సంబంధిత ఆర్బికే ఇన్చార్జీలు పంట నష్ట వివరాలను నమోదు చేస్తారని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ సలహా మండలి పద్మ, బాలయ్య రైతు భరోసా కేంద్ర ఇన్చార్జీ పరమేష్, వెటర్నరీ అసిస్టెంట్ జోష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి సభ్యుల డుమ్మా

### కోరం లేక వాయిదా వేసిన అధికారులు :ఎంపిపి తీరుపై అసంతృప్తే కారణమా..?

గూడెంకొత్తవీధి, డిసెంబర్ 9 ప్రభాతవార్త



మండల సర్వసభ్య సమావేశానికి ఎంపిటిసి సభ్యులు డుమ్మా కొట్టారు. కోరం లేక సమావేశాన్ని అధికారులు వాయిదా వేశారు. గ్రామాల్లో ప్రగతి, చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతీ మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారు. మూడు నెలల తరువాత శనివారం జికేవీధీ మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలో 18 మంది సభ్యుల్లో కనీసం ఎంపిపి, ఉప ఎంపిపిలు సహా 7గురు హాజరైతే సమావేశం జరిగేది. అయితే కనీసం అయిదుగురు సభ్యులు హాజరుకాలేదు. మధ్యాహ్నం 2గంటల వరకు చూసి తప్పని పరిస్తితుల్లో వాయిదా వెయ్యాలని ఎంపీపీ కుమారి ఎంపీడీఓ ఉమామహేశ్వరరావుకు ఆదేశించారు. దీంతో ఆయన కోరం లేక సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఈ ఎంపిటిసిల డుమ్మా వెనుక వైకాపా ఎంపీపీ ఒంటెద్దు పోకడ కారణంగా తెలుస్తోంది. ఆమె ఏకపక్షంగా సభ్యులకు తెలియకుండా కాంట్రాక్టు పనులు ఇస్తోందని ఇప్పటికే వైకాపాకు చెందిన కొందరు ఎంపిటిసిలు కినుక వహించిన సంగతి తెలిసిందే. ఆమెకు వ్యతిరేకంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ వ్యతిరేకత ను చాటుకున్నారు. ఈ వివాదం ఇంకా సద్దుమనగలేదు. సర్వసభ్య సమావేశానికి డుమ్మా కొట్టి తమ వ్యతిరేకత ను మరోసారి చాటుకున్నారు. తేదీ ఖరారు చేసి మరో మారు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

# పదవి పెళ్లానిది... పెత్తనం మొగుడిది....!

## బొంకుల దిబ్బ - బాతాఖానీ...



విజయనగరం డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

ఎమ్పీటీసీ అయినా, ఎంపీపీ అయినా, జెడీప్టీసీ అయినా, జెడ్పీ ఛైర్మన్ అయినా,స్పీకర్ అయినా, మేకర్ అయినా, మంత్రయినా, ఆఖరికి ముఖ్యమంత్రయినా ఎవరి పని వాళ్ళు చెయ్యాలి...అంతే గానీ ఛత్రపతి సినిమాలో ప్రభాస్ డైలాగ్ లాగా నేవాడు పోతే వీడు-వీడు పోతే వాడు " అనే టైపులో "వాడి పని వీడు-వీడి పని వాడు" చెయ్యకూడదు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రిజర్వేషన్లు కల్పించడంలో ఉన్న అర్థానికీ, పరమార్థానికీ ఇది విరుద్ధం కూడా...పార్టీ పదవులతో పాటు చట్ట సభల్లో మహిళలకు ఇన్ని అవకాశాలిచ్చాం..అన్ని పదవులిచ్చామంటూ బడా నేతలు ఊదరగొట్టేస్తుంటారు... వినడానికి, చెప్పుకోవడానికి ఇది బాగానే ఉన్నా...క్షేత్ర స్థాయిలో మాత్రం ఇందుకు పూర్తి భిన్నంగా జరుగుతోంది. టోటల్ రివర్స్ గేర్‌లో రోత పుట్టించే భాగోతం నిరాటంకంగా, నిర్భీతిగా, నిస్సిగ్గుగా జరిగిపోతోంది... నిజానికి, రిజర్వేషన్ ప్రకారం అవకాశం వచ్చి ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన మహిళ పదవి కూడా దక్కించుకుంటోంది.కానీ ఆ తర్వాత నుంచే తేడా కొడుతోంది..పాత్రధారి ఆమే అయినా సూత్రధారి మాత్రం మారిపోతున్నారు..అంటే... పదవి పెళ్ళానికి దక్కినా..పెత్తనం మాత్రం మొగుడు చెలాయిస్తున్నాడు...అసలు కంటే కొసరెక్కువనే చందంగా మరింత రెచ్చిపోతూ ఎబ్బెట్టుగా వ్యవహరిస్తున్నాడు...ఇలా చెయ్యకూడదని గానీ చూసిన వాళ్ళు ఏదైనా అనుకుంటారనే ఆలోచన గానీ అస్సలుండదు..పైగా.. సాక్షాత్తూ శాసనసభలకు సభాపతులైన వాళ్ళు రాజకీయ సమావేశాలకు అధిపతులుగా వ్యవహరిస్తున్న సందర్భాలు, సన్నివేశాల నుంచి స్ఫూర్తి పొందుతూ "నవ్వి పోదురు గాక.. నాకేంటి" అనుకుంటూ మరింత నిర్లజ్జగా, ఎవడైతే నాకేంటి అనే ధోరణిలో నిర్భీతిగా ప్రవర్తిస్తున్నాడు...ఒకరు కాదు..ఇద్దరు కాదు..జిల్లాలో చాలా మంది ఇదే లైన్‌లో వెళుతున్నారు..నిజానికి, ఈ జాడ్యం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు.. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కూడా ఇదే తంతు కొనసాగింది. కాకపోతే అప్పట్లో వాళ్ళు కాస్తో కూస్తో బెరుగ్గా వ్యవహరించే వాళ్ళు.. ఇప్పుడు వైసీపీ హయాంలో మాత్రం ఆ యా నాయకులు, వారి సతీమణులు తగ్గేదేలా అంటున్నారు.. అంతే తేడా...గతంలో ప్రసాదుల కనక మహాలక్ష్మి విజయనగరం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు ఆమె భర్త ప్రసాదుల రామకృష్ణ నిత్యం మున్సిపల్ కార్యాలయంలోని కనక మహాలక్ష్మి ఛాంబర్‌లోనే తిష్ట వేసేవారు. కానీ ఆయనెప్పుడు నేరుగా ఆమె చైర్‌లో కూర్చోలేదు. అలాగే, బొత్స ఝాన్సీలక్ష్మి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు అప్పటి ఎంపీ, ఇప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ కూడా జెడ్పీకి వచ్చేవారు..ఆమె ఛాంబర్‌లోనే కూర్చునే వారు. అయితే, ఆయనెప్పుడూ చైర్‌పర్సన్ సీట్లో కూర్చోలేదు...కాస్త దూరంగా మరో చైర్‌లో కూరుచ్చుకుని పిచ్చాపాటీ వ్యవహారం నెరపేవారు..ఆ తర్వాత చిన్న శ్రీను కూడా ఇదే రిపీట్ చేశారు. కానీ ఈ ఇద్దరి రాజకీయాలకు కేంద్ర బిందువుగా ఉన్న చీపురుపల్లి నియోజకవర్గంలో మాత్రం క్వైట్ ఆపోజిట్‌గా జరుగుతోంది...ఎంపీపీగా ఎంపికైన ఒకామె భర్త ఏకంగా మండల పరిషత్ ఆఫీస్‌లోనే ఎంపీపీ చైర్‌లోనే కూర్చుని అధికారులతో రివ్యూలు కూడా నిర్వహించేస్తున్నాడు...ఇలా చెయ్యండి..అలా చెయ్యండి అంటూ హుకుం జారీ చేస్తున్నాడు...జెడ్పీటీసీగా ఎంపికైన మరొకామె భర్త కూడా సేమ్ సీన్ రిపీట్ చేస్తున్నాడు...చూసే వాడూ లేడు..అడిగే వాడూ లేడు..చూసి అడిగినా పట్టించుకునే వాడు అస్సలు లేడు..దీంతో బరితెగింపు మరింత ఎక్కువైంది..."మహారాజా అంటే మరో రెండు తన్నమన్నాడనే " చందంగా ఎంపీపీ ప్రతినిధి అంటూ ఒకరు, జెడ్పీటీసీ ప్రతినిధి అంటూ మరొకరు ఏకంగా ప్రెస్‌నోట్లు కూడా జారీ చేస్తున్నారు..అక్కడితో ఆగారా అంటే అదీ లేదు..ఏకంగా వాటిని గ్రూపుల్లో కూడా జొప్పిస్తున్నారు...బరితెగింపు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి అనేది, ఎన్నికైన ఆమే ఒక ప్రతినిధి అయితే మళ్ళీ ఆమెకి ప్రతినిధి ఏమిటనేది, ఇలాంటి వెకిలి చేష్టలతో భవిష్యత్ తరాలకి రాజకీయంగా ఎలాంటి మెసేజ్ ఇస్తున్నారనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...!.

# ఇప్పటికైనా కొనుగోలు ధరప్రకటించాలి

## టీడీపీ విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీభరత్ డిమాండ్ - ఎస్.కోట నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న పంటల పరిశీలన



విజయనగరం , డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గంలో మిచౌంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రాష్ట్రంలో వ్యవసాయరంగం సంక్షోభంలో ఉంటే వెంటనే ఆదుకోవాల్సిన ప్రభుత్వం మీన మేషాలు లెక్కించడం సరికాదని టీడీపీ పార్టీ విశాఖ పార్లమెంటు ఇన్‌చార్జి ఎం.భరత్ ఆక్షేపించారు. మిచాంగ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ధంనను ఇప్పటికైనా ప్రకటించాలన్నారు. ఎస్.కోట నియోజకవర్గ పరిధి ఎల్.కోట మండలం రేగ పంచాయతీలో తుఫాన్ ధాటికి దెబ్బతిన్న పంట పొలాలను ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారిని కలిసి ఆయన శనివారం పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ గడిచి ఐదు రోజులు కావస్తున్నా పంట నష్టాలను అంచనా వేయలేదని తెలిపారు. ఒకవైపు దెబ్బతిన్న పంటలో కనీసం తిండిగింజలైన దక్కించుకోవాలని రైతులు ఆశ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాని ప్రభుత్వం నుంచి ఎటువంటి సానుకూల ప్రకటన రాలేదన్నారు. తడిసిన, దెబ్బతిన్న పంట కొనుగోలు ధర సైతం ప్రకటించకపోవడంతో రైతులు వర్ణనాతీతమన్నారు.

**రైతుపక్షపాతి అంటే టీడీపీ .....**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో హుదూద్, తిత్లీ, తుఫాన్లు రాష్ట్రంలో తీవ్ర ప్రభావం చూపాయని భరత్ గుర్తు చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ముందుచూపుతో రైతులు, అధికారులను అప్రమత్తం చేశారని గుర్తు చేశారు. ఎకరాకు 20 వేల రూపాయలు చొప్పున నష్ట పోయిన రైతులకు అందించామన్నారు. అలాగే రబీ సాగుకు అనుకూలంగా సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారన్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు సైతం గణనీయమైన చర్యలు తీసుకున్నారని ప్రజలు ఇప్పటికే గుర్తు చేసుకుంటున్నారన్నారు. రైతుపక్షపాతి, ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి ఇదే ప్రదాన తేడా అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన పంటను మద్దతు ధరకే కొనుగోలు చేయడంతో పాటు రబీ సాగుకు ప్రత్యేక విధానం అవలంబించాలని డిమాండ్ చేశారు.

# సాలూరు టీడీపీ టిక్కెట్ సంధ్యారాణికే..!

విజయనగరం, డిసెంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి



ఎట్టకేలకు గుమ్మిడి సంధ్యారాణికి పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి విముక్తి లభించింది. అరకు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షురాలిగా ఉన్న ఆమె స్థానంలో కిదారి శ్రావణ్‌ను పార్టీ నియమించింది. ఈమేరకు పార్టీ అధికారికంగా ప్రకటన కూడా విడుదల చేసింది. నిజానికి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా తనను పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించాలని ఆమె పార్టీ హై కమాండ్‌ను గత కొద్ది కాలం నుంచి కోరుతున్నారు. చూద్దాం, చేద్దామంటూ ఇప్పటి వరకూ కాలక్షేపం చేసిన పార్టీ అధిష్ఠానం ఎట్టకేలకు ఆమె రిక్వెస్ట్‌ను కన్సిడర్ చేసి అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా కిదారి శ్రావణ్‌ను నియమించింది. ఈ నేపథ్యంలో గుమ్మిడి సంధ్యారాణితో పాటు పార్వతీపురం, పాలకొండ, కురుపాం నియోజకవర్గాలకు చెందిన నాయకులు విశాఖలోని టీడీపీ కార్యాలయంలో శ్రావణ్‌ను కలిసి అభినందనలు తెలియచేసి సత్కరించారు.

# ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్నారని అందుకు తార్కాణం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడమేనని మాజీ ఎం.పి బొత్స ఝాన్సీలక్ష్మి అన్నారు. శనివారం రాజీవ్ స్టేడియంలో క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కిట్లను ఆమె సంబంధిత క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడలను ప్రోత్సహించి వారు క్రీడల్లో మరింతగా రాణించేలా తీర్చిదిద్దాలని ప్రాధికార సంస్థ సిబ్బందికి సూచించారు. సీఎం మంచి నిర్ణయంతో ఆడుదాం ఆంధ్రా పోటీలను సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఏర్పాటు చేయడం సామాన్య మైన విషయం కాదన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా దీవెనలను అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడా సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలు



శృంగవరపుకోట, డిసెంబర్ 9, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలు ఎస్.కోటలో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు గడి బంగారునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు బంగారు నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండి విజయం సాధించిందని రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నీల, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ కన్వీనర్ చీమల అచ్చిబాబు, జామి, కొత్తవలస, లక్కవరపు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోని అప్పారావు, కె.సన్యాసి పాత్రుడు, జి.మోహనరావు, నాయకులు మణిబాబు, అప్పారావు, గోపి వాసుదేవ, రవి పాల్గొన్నారు.

# రైతులు బాధల్లో ఉంటే ఆడుదాం రా... అంటారా

## టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి



పాచిపెంట, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని పణుకులసలో మిచౌంగ్ తుఫాన్ వల్ల, నీట మునిగిన పంట పొలాలను శనివారం తెలుగుదేశం పార్టీ సాలూరు నియోజకవర్గ బ్యూరో ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్ తమ కార్యకర్తలతో రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు బాధల్లో ఉంటే ఆడుదాంరా అంటారా అని విమర్శించారు. రైతులు బాధలను పట్టించుకోకుండా సీఎం జగన్మోహన్‌రెడ్డి మంత్రులు ఆటలాడుకుంటున్నారు. కేంద్రం మూడు వారాలుగా హెచ్చరిస్తున్నా జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే రైతులు తీవ్రంగా నష్ట పోయారని ముందు రోజు వరకు పట్టించుకోకుండా తుఫాన్ రోజు మాత్రమే అధికారులు ఆదేశించడం రైతులకు జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయిందని వారన్నారు. జగన్ ప్రభుత్వానికి కనీస బాద్యత లేకపోవడం రైతులను అప్రమత్తం చేయలేదని, తడిసిన ధాన్యాం కొనుగోలు చేయాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ఎలా కొంటారని ప్రశ్నించారు. తుఫాన్ ప్రభావంతో వందల ఏకరాల్లో పంట నేలకొరిగిందని, మిగిలిన పంట నీటిలో ఉండి తెగుళ్లు సోకి కుల్లిపోయే ప్రమాదం ఉందని, చేలల్లో మూడు నుంచి నాలుగు అడుగుల మేర నీరు నిలిచిపోవడంతో పంట కుల్లి పోయే ప్రమాదం ఉందని రైతులు తెలిపారు. ఈ సంవత్సరం సాగునీరందక చాలా మంది రైతులు పంటలు వేయలేదు. నాట్లు వేసినప్పటికీ ప్రకృతి వైపరీత్యంతో వేసిన కొన్కిన పంటలు పాడైపోయాయి. కొంతమంది వ్యయ ప్రయాసలు పడి మోటార్ల సాయంతో సాగునీరు పొలాలకు అందించి పంటను పండించుకున్నారు. చేతికందిన పంటను ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా పంటను కొనడటం ప్రారంభించకపోవడం, ఈలోగా తుఫాన్ ప్రభావంతో రైతులు కళ్ళాల్లోనే దాన్యాన్ని భద్రపరుచుకుని చాలా ఇబ్బంది పడుతన్నారు. ఇప్పటి వరకు చాలా ఏకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. మరి కొత వరి కోయాల్సి ఉంది. అయితే చాలావరకు నూర్పుళ్ళు జరగలేదు. తుఫాన్ కారణంగా రైతులు పంటను పొలాల్లోనే కుప్పలుగా వేస్తున్నారు. మూడు రోజులుగా వర్షం కురుస్తుండటంతో తేమ పెరిగి నాణ్యత దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్లలో పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించడంలో విఫలమైంది. చాలా మంది రైతు కుటుంబాలు వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని అప్పులు చేసి మరి వ్యవసాయం చేస్తున్నారని, ఈ ప్రభుత్వం రైతులను ఆదుకోకపోవడంతో చాలా మంది రైతు కుటుంబాలు ఆత్మహత్యలకు చేసుకుంటున్నారని వారు వాపోయారు. ఈమె వెంట మండల అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్‌బాబు, సర్పంచ్‌లు గూడెపు యుగందర్, పోలినాయుడు, రౌతు తిరుపతి, గొర్లె సత్యం, పిఎసిఎస్, మాజీ అధ్యక్షుడు దండి మోహన్, కొట్యాడ సత్యానారాయణ, దత్తి పైడినాయుడు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# జగన్ పరిపాలన అధికారంలోకి వస్తే మరిన్ని పథకాలు



మెంటాడ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని కుంటినవలస గ్రామంలో మండల ప్రాదేశిక సభ్యుడు రావాడ ఈశ్వరరావు అధ్యక్షతన జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి ఎందుకు రావాలి కారన్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రాయిపిల్లి రామారావు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పరిపాలన జగన్మోహన్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అర్హత ప్రామాణికంగా అందించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇంటింటి ప్రచారం మొదలు ఎపెట్టారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటినుంచి బడుగు బలహీన వర్గాలు దళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందించారని పథకాలు లబ్దిదారులకు సక్రమంగా అందుతున్న విషయం తెలుసుకోవడం లాగే జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలని ఇంటింటి ప్రచారాలు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాయపల్లి రామారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుంటినవలస గ్రామానికి ఐదు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసుకోగలిగామని ఎంపిటిసి రావాడ సూర్యారావు అన్నారు. అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి ఏదో ఒక విధంగా ప్రత్యక్షంగా పరోక్షంగా పథకాలు జగన్మోహన్‌రెడ్డి అందజేశారని వైస్ ఎంపిపి సారికి ఈశ్వరరావు సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన ఒక్కరూ ఓట్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో త్రివిక్రమరావు, సర్పంచ్ సత్యనారాయణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ, యాంద్రపు సింహచలం, వై. సత్యనారాయణ, బాయ్ అప్పారావు, పొడిపిరెడ్డి అరుణ, కార్యదర్శి రాంబాబు, గ్రామ వాలంటీర్లు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రికి స్వాగతం పలికిన జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎన్ఇఆర్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

విజయనగరం జిల్లా వేపాడ మండలం వీలుపర్తి గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర రైల్వేశాఖమాత్యులు శ్రీ అశ్విని వైష్ణవ్‌కి విజయనగరం జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎన్ఇఆర్ దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో బిజెపిని పటిష్ట పరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. బిజెపి పార్టీ గతం కంటే జిల్లాలో పుంజుకుందని ఆయనకు తెలియజేశారు. ముందుగా ఎం.పి జి.వి.ఎల్.ఎన్ నర్సింహతో పాటు నదుకుదిటి ఈశ్వరరావు రాజకీయాల కోసం మాట్లాడి గతంకంటే బిజెపి పార్టీ దినదినాభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యకను చేస్తూ కేంద్ర మంత్రితో పాటు ఎం.పిని కూడా పరిచయం చేసుకున్నారు. తమవంతు సహాయసహకారాలు అందజేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు భవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, అల్లూరి రామకృష్ణరాజు, బొబ్బిలి శ్రీను, మన్నెపు సురేష్‌కుమార్, మజ్జి రమేష్, టొంపల అప్పలరాజు, సరిది దుర్గాప్రసాద్, మన్నెపు శ్రీను, పాల్గొన్నారు.

# మానవహక్కుల దినోత్సవం



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక సెయింట్‌ఆన్స్ పాఠశాలలో అంతర్జాతీయ ప్రపంచ మానవహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ మానవహక్కుల పాలక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండ్రంకి సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మానవహక్కుల కోసం అవగాహన కల్పించారు. పిల్లలకి హక్కులపై తెలియజేశారు. అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం కోసం అనేక విషయాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు, డ్యాన్స్, హ్యూమన్ రైట్స్ కోసం మాట్లాడారు. కార్యక్రమం అనంతరం ప్రజలకు సేవ చేస్తున్న వక్తలకు సత్కరించారు. ఈ సందర్భంగా సంతోష్‌కమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎవరి హక్కులకు భంగం కలగకుండా తమ సంస్థ ఎల్లవేళలా పని చేస్తుందని ప్రజాహక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. జిల్లాలో పెద్దఎత్తున మానవహక్కు పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇవో వాసుదేవరావు, స్కూల్ ప్రిన్సిపాల్ కవిత, మాతృభూమి సేవా సంఘం గోపి, ఎన్.వి.ఎన్ బ్లడ్‌బ్యాంకు నాగేశ్వరావు, స్పందన దివ్యాంగ సేవా సంఘం అధ్యక్షుడు కందివలస సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కర్రోతు నర్సింగరావు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ కష్టపడి పని చేసిన వారికి ఎల్లవేళలా అండగా ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు అన్నారు. శనివారం విజయనగరం తెలుగుదేశంపార్టీ నాయకుడు కర్రోతు నర్సింగరావు శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి తనను మాడుగుల నియోజకవర్గం పరిశీలకునిగా నియమించిన సందర్భంగా పుష్పగుచ్ఛాన్నిన్న అందజేశారు. ఈ సందర్భంగా వారివురు విజయనగరం జిల్లా రాజకీయాల కోసం కాసేపు ముచ్చటించారు. ఎట్టి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. అందుకోసం నాయకుల నుంచి కార్యకర్తల వరకు కష్టించి పనిచేయాలని అచ్చెంనాయుడు ఆయకు స్పష్టం చేశారు.

# ఘనంగా తెదేపా కార్యాలయం ఏర్పాటు వేడుకలు



తెలుగుదేశంపార్టీ కార్యాలయం ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు మాజీ ఎమ్మెల్యే మీసాల గీత మిఠాయిలు పంచిపెట్టారు. భవిష్యత్‌లో పార్టీ బలోపేతానికి గల అంశాలపై పార్టీ కార్యకర్తలతో చర్చించారు. ప్రతీ ఒక్కరూ కూడా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు ఎస్.ఎన్.ఎం.రాజు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సైలాడ త్రినాధరావు, మాజీ జడ్పీటీసీ తుంపల్లి రమణ, దాట్ల రవిరాజ్, మాజీ కౌన్సిలర్ రొంగలిరామారావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కాంగ్రెస్‌ను దేశం నుంచి తరిమివేయాలి : జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎన్ఇఆర్



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఆదాయం పన్ను దాడుల్లో కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు వీర సాహు ఇంటి ప్రాంగణంలో 200 కోట్ల రూపాయలు లభించడంతో అవినీతి కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా జిల్లా బిజెపి ఆధ్వర్యంలో శనివారం విజయనగరం జిల్లా కేంద్రం బాలాజీ జంక్షన్‌లో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన నడుకుదిటి ఈశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రగతి పథంలో దూసుకుపోతుంటే స్వాతంత్ర్య భారతదేశాన్ని తన పాలనలో కాంగ్రెస్ అవినీతి, కుంభకోణాలతో దేశాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. నేటికీ కూడా అవినీతి నాయకులు పంచి పోషిస్తున్న పార్టీ కాంగ్రెస్ దనన్నారు. భారత మాతాకి జై నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అదికార ప్రతినిధి భవిరెడ్డి శివప్రసాద్, జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ ఇమంది సుదీర్, కుసుమంచి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను ఆకర్షించేలా ఆలయ నిర్మాణాలు



గరుగుబిల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

భక్తులను ఆకర్షినంచేలా తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా వైఎస్సాఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు పరిక్షత్‌రాజు అన్నారు. మండలంలో తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రయాకార మండపం నిర్మాణం అర్చకుల వసతి గృహాల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ దర్మకర్తల మండలి, దేవస్థాన ట్రస్టు ఫస్ట్ ఆద్వర్యంలో దాతల సహకారంతో ఆలయంలో పలు నిర్మాణాలు చేపట్టడం ఎంతో ఆనందించదగ్గ విషయమన్నారు. తోటపల్లి ఆలయ అభివృద్ధికి దేవాదాయశాఖ తరపున నిధులు మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అలాగే ఆలయ నిర్మాణానికి పూర్వ వైభవం వచ్చేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తొలుత ఆలయ సిబ్బంది ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పరీక్షత్ రాజు దంపతులకు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికారు అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ మరిచర్ల బాపూజీ నాయుడు, ఆలయ దర్మకర్తల మండల చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దర్మకర్తల మండల సభ్యుడు, ట్రస్టు బోర్డు సభ్యుడు ద్వారా ప్రతి ధనుంజయరావు, డి.పారినాయుడు పాల్గొన్నారు.

# పంచాయితీలలో అభివృద్ధికి ప్రణాళికలు ..



గరుగుబిల్లి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

అన్ని పంచాయతీల్లో సాధారణ పరిపాలన సౌలభ్యం కోసం వచ్చిన అన్ని నిధులు బట్టి అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలని డిఎల్పీఓ ఎం.నాగభూషణరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ క్యాదర్శులు సచివాలయ డిజిటల అసిస్టెంట్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తాగునీరు పారిశుద్ధ్య నిర్వహణ వీధి దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్లోరినేషన్ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో జి.పైడితల్లి, ఇవోపిఆర్‌డి ఎల్.గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# వేపాడ మండలం వీలుపర్తి గ్రామంలో కేంద్ర మంత్రి పర్యటన



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శనివారం ఎస్.కోట నియోజకవర్గం వేపాడ మండలం వీలుపర్తి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు జిల్లా యంత్రాంగంతో పాటు విజయనగరం జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్థానిక మండలం ప్రజాపరిషత్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించిన తరువాత వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా కలెక్టర్. ఎస్.నాగలక్ష్మి, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్ నర్సింహరావు, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కంభాల జోగులు, స్థానిప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లో 179 కేసులు పరిష్కారం...



కురుపాం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

జాతీయ లోక్‌అదాలత్‌లో ఎస్‌టిసి కేసులు 157, 336 ఐపిసి కేసులు 20 లేబర్ కేసులు రెండు మొత్తం 179 కేసులు పరిష్కరించామని జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ ఎం.రోహిణిరావు తెలిపారు. ఈ కేసులలో జరిమానా మొత్తం 46,600 ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు బి.చంద్రమౌళీశ్వరరావు, న్యాయవాదులు వాసుదేవరావు, కక్షిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు హయాంలోనే అభివృద్ధి : జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు హయాంలోనే అభివృద్ధి జరిగిందని వైకాపా పాలనలో ఒక్క శాతం కూడా అభివ/ద్ధి జరగలేదని జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. శుక్రవారం గరివిడి మండల కేంద్రం కొండపాలెం పంచాయతీ బద్రి ప్రసాద్ కాలనీలో జరిగిన బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న కిమిడి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు అవసరమన్నారు. చంద్రబాబు అనుభవజ్ఞులు, పవన్ కల్యాణ్ నిబద్దత కలిగిన వ్యక్త ఇద్దరు కలయికతో రానున్న రోజుల్లో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇంటింటికి వెళ్ళి మేనిఫేస్టో ప్రతులను ఆయన అందించారు. టీడీపీకి అండగా ఉండాలని ప్రజలకు కోరారు. ప్రజలు నాగార్జునకు హారతులు ఇచ్చి నుదుట కుంకుమ దిద్ది స్వాగతించారు దేశం నాయకులు పైల బలరాం, సారిపాక సురేష్, తూట శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు, కలిశెట్టి సూరపప్పుడు, శీరపు శ్రీనులు పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్
పెందుర్తి శాఖ
పెందుర్తి - 530051
ఫోన్: 0891-2549504
సవరణ
తేది. 09-12-2023న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటనలో (ఋణగ్రహీత: అరిపాక నాగ సత్య జగన్మోహన్‌రావు మరియు శ్రీమతి ఎ.వరలక్ష్మి గార్లకు సంబంధించిన ప్రకటన) ఈ-వేలం తేది మరియు సమయం 10-01-2024కు బదులు 10-01-2023 అని మరియు ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేదీ మరియు సమయం: దీ.09.01.2024కి బదులు తేదీ.09.01.2023 అని తప్పుగా ప్రచురించడమైనదని గమనించగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు.
సం/- అధీకృత అధికారి

emtpy file:Layout 1 1/1/02 5:57 AM Page 1








ప్రముఖ ఓటిటి మాధ్యమాల్లో ఒకటైన నెట్‌ఫ్లిక్స్ సంస్థ అధినేత టెడ్ సారండోస్ ప్రస్తుతం హైదరాబాద్‌లో తన బృందంతో కలిసి పలువురు సినీ ప్రముఖులను కలుస్తున్నారు. ఇప్పటికే సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మెగాస్టార్‌చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, నాగచైతన్య ,రాజమౌళి వంటి ప్రముఖులను కలిశారు. అనంతరం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌లను కూడ ప్రత్యేకంగా కలిశారు. ప్రభాస్‌తో కల్కి 2898 ఏడీ కూడా ఉండగా, అల్లు అర్జున్‌తో పుష్ప2 టీం ఉంది.. వీరందరినీ ఈ టీం కలిసిన ఫొటోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతునాయి.

# సెకండ్ సింగిల్ రిలీజ్ డేట్

విక్టరీ వెంకటేష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం సైంధవ్..ఈచిత్రంలో శ్రద్ధశ్రీనాథ్ హీరోయిన్‌గా నటిస్తోంది ..యువదర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందుతోంది.. యాక్షన్, థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రంలో బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిఖీ విలన్‌గా నటిస్తున్నారు. కీలకపాత్రల్లో ఆర్య, రుహాని శర్మ, ఆండ్రియా, జయప్రకాష్ నటిస్తున్నారు. ఇప్పటికే




ఈమూవీనుంచి విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్‌కు , ఫస్ట్‌సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ మూవీనుంచి సరదా సరదాగా అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్‌ను డిసెంబర్ 11న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం రాత్రి తెలిపారు. ఈమేరకు ఒక పోస్టర్‌ను కూడ విడుదల చేశారు. వెంకటేష్ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్న ఈమూవీని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయినపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# సందీప్ కిషన్ మళ్లీ ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి..

హీరో సందీప్ కిషన్ , క్రియేటివ్ డైరెక్టర్ విఐ ఆనంద్‌దర్శకత్వంలో ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో చేస్తున్న చిత్రం 'ఊరు పేరు బైరవకోన'తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం 26 కోసం మళ్లీ జతకట్టారు. సందీప్ కిషన్‌తో సివి కుమార్ ఈప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తునాననరు. ప్రాజెక్ట్ జెడ్, మాయవన్ వరల్డ్‌లో సెట్‌చేయబడిన ఈ సైన్స్ యాక్షన్ థ్రిల్లర్ ..దీనికి సీక్వెల్ ఈచిత్రానికి మాయావన్‌అని టైటిల్ పెట్టారు. అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి సమర్పణలో రాంబ్రహ్మం సుంకర ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని



నిర్మిస్తున్నారు. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్ మొదటి ఓటిటి చిత్రం గిల్టీతో తన నటనను ప్రారంభించి , ఆ తర్వాత విమర్శకుల ప్రశంసలు పొందిన అంథాలజీ సిరీస్ రే. స్ట్రీమింగ్‌సిరీస్ మోనికా ఓ మై డార్లింగ్‌లో నటించి గుర్తింపు తెచ్చుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ . ఈచిత్రంలో సందీప్‌కిషన్‌కు జోడీగా నటిస్తున్నారు. ఫైన పేర్కొన్న ఓటిటి కంటెంట్‌తో ఇప్పటికే తన నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్న ఆకాంక్ష రంజన్ కపూర్ మాయావన్‌తో వెండితెర ఎంట్రీ ఇస్తున్నారు. టాప్‌క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్‌నడ్స్‌తో హైబడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. సూపర్‌విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండ బోతోంది. సంతోష్ నారయణన్ సంగీతం అందిస్తున్నారు. మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.




# నాగచైతన్య 'తండేల్' మూవీ ప్రారంభం

యువసామ్రాట్ నాగచైతన్య అక్కినేని, దర్శకుడు చందూ మొండేటి గీతాఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసునిర్మించనున్న క్రేజీ ప్రాజెక్టు 'తండేల్' .. కోసం ముచ్చట గా మూడోసారి చేతులు కలిపారు. నాగచైతన్యకు హయ్యస్ట్ బడ్జెట్ చిత్రమిది. తండేల్ శనివారం గ్రాండ్ ముహూర్తం వేడుకను జరుపుకుంది. కింగ్ నాగార్జున , విక్టరీ వెంకటేష్ , పలువురు సినీ ప్రముఖులు ఈ పూజాకార్యక్రమానికి హాజరయ్యారు. తొలి సన్నివేశానికి నాగార్జున కెమెరా స్విచ్చాన్ చేయగా, వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్టును దర్శకుడికి అందజేశారు. మూవీ గ్రాండ్ లాంచింగ్ ఈవెంట్‌లో నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడారు. ఈచిత్రం ఇవాళ ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. మా హీరో దర్శకుడు ఎపుడు షూటింగ్ అనే కంగారు లేకుండా ఈకథని మనం అనుకున్న స్థాయిలో అద్భుతంగా చూపించాలనే దానిపై దృష్టిపెట్టారన్నారు. ఈ కథని ఒక వరల్డ్ లోకి తీసుకెళ్లి చూపించాలన్నారు. ఆవరల్డ్ క్రియేట్ చేయటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఒక సినిమాహిట్ అయితే దర్శకుడికి చాలా అవకాశాలు వస్తాయని, కానీ ఎన్ని ఆఫర్లు వచ్చినా ఇచ్చిన కమిట్‌మెంట్ కోసం గీతాఆర్ట్స్ లోనే సినిమా చేయాలని నిర్ణయించుకుని , ఈకథకు నాగచైతన్య సరిపోతారని ఆయన్ని దగ్గరకి తీసుకెళ్లినపుడు ఆయన ఎక్స్ యిట్ అయ్యారన్నారు. హీరో నాగచైత న్య మాట్లాడుతూ, ఏడాదిన్నరగా ఈ కథతో ట్రావెల్ అవుతూవస్తున్నామన్నారు. ప్రీప్రొడక్షన్‌లో ప్రతి అడుగుని చాలా ఎంజాయ్ చేశానని అన్నారు. చాలా కొలబరేటివ్‌గా పనులు జరిగాయన్నారు. శ్రీకాకుళం వెళ్లి మత్స్యకార కుటుంబాలని కలవటం ,చందూ,నేను కథపై చర్చించటం ,శ్రీకాకుళం యాసపై వర్క్ అవుట్‌చేయటం చాలా విషయాలపై ప్రత్యేక దృష్టితో పనిచేశా మన్నారు. ఏసినిమాకు



ఇంత ప్లానింగ్‌తో ముందుకు వెళ్లలేదన్నారు. ఈ ప్రాసెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తూవచ్చానన్నారు. ఇది ప్రతిసినిమాలా కాదని, చాలా ప్రత్యేకమైందన్నారు. బలమైన కథ, కావాల్సిన సమయం తీసుకుని పక్కాగా ప్లాన్ చేసుకునివెళ్దామని అరవింద్‌గారు ముందు నుంచి మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. కథకు కావాల్సిన బడ్జెట్ సపోర్ట్ ఇస్తున్న అరవింద్‌గారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో నిర్మాత బన్నీవాసు, సాయిపల్లవి, దర్శకుడు చందూ మొండేటి తదితరులు మాట్లాడారు.

# 'గుంటూరు కారం' రెండో పాట విశేషాలు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం..ఈచిత్రంలో రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జయరాం, జగపతి బాబు ,రఘుబాబు ,సునీల్, బ్రహ్మనందం వంటివారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హారిక, హాసిని క్రియేషన్స్ సంస్థ ఈమూవీని గ్రాండ్‌గా నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షిచౌదరి హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల విడుదలైన తొలిసాంగ్ ధమ్ మసాలా అందరినీ ఎంతో ఆకట్టుకుంది .ఓ మై బేబీ..అనే పల్లవితో సాగే సెకండ్ సాంగ్ ప్రోమోను డిసెంబర్ 11న సాయంత్రం 4.04 గంటలకు అలాగే, ఫుల్ లిరికల్ వీడియోను డిసెంబర్ 13న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శనివారం సాయంత్రం ఒక పోస్టర్ ద్వారా అనౌన్స్‌చేశారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు బుగ్గపై శ్రీలీల ముద్దుపెడుతున్న ఈ సెకండ్ సాంగ్ రొమాంటిక్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది .ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 12న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'పిండం' మూవీ మరో ఎత్తు:

ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవిజంటగా నటించిన చిత్రం పిండం... ఈసినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈచిత్రాన్ని నిర్మించారు. ఈసినిమా డిసెంబర్ 15న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.ఈనేపథ్యంలో దర్శకుడు సాయికిరణ్ దైదా మీడియాతో మాట్లాడారు.

**అసలు ఈసినిమా కథ ఎలా ఉండబోతుంది?**

నల్గొండజిల్లాలో ఒక ఘటన జరిగింది.. అది మా నాయనమ్మ చెప్పటంవల్ల నాకు గుర్తిండిపోయింది.దానిచుట్టూ కథ అల్లుకుని ,ఎలాంటి సినిమా తీస్తే బాగుంటుందని అన్పించింది. దీనికిహారర్ జానర్‌లో తోడైతే బాగుంటుందనే ఆలోచనతో పిండం సినిమా స్టార్ట్‌చేశాను. యదార్థ సంఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకోవటం జరిగింది. ప్రేక్షకులు హారర్ జానర్ చిత్రాలు చూడటానికి వచ్చేది భయపడటం కోసమే.. ఆ హారర్ అనుభూతిని కల్గించి, భయం ఇవ్వాలి.. ఇది నా మొదటి సినిమాకాబట్టి భారీ తారాగణం ఉండదు. కథ బలంగా ఉండాలి. దాన్ని దృష్టిలోపెట్టుకుని స్క్రిప్టును ఎంతో శ్రద్ధగా



రాసుకోవటం జరిగింది. హారర్ సినిమా కాబట్టి ప్రేక్షకులను భయపెట్టే సన్నివేశాల మీద ప్రత్యేక దృష్టిపెట్టాను. సినిమా మొత్తం పూర్తయ్యాక సినిమా చూసుకుని విజయం పట్ల మరింత నమ్మకం కలిగింది. అప్పుడే ప్రచార క్యాక్రమాలను స్టార్ట్‌చేశాం.

**'పిండం' అనే టైటిల్ పెట్టటానికి కారణం?**

పిండం అంటే రెండు అర్థాలు ఉన్నాయి. కడుపులో బిడ్డ పెరుగుతున్నపుడు పిండాకారం అంటారు. అలాగే ఒక మనిషి చనిపోయాక పెట్టేది పిండం అనే అంటాం.. అసలు అది ఏంటి అనేది సినిమా చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే కథలో కోర్‌పాయింట్ అదే . నేను కథ రాసుకున్నపుడే పిండం టైటిల్ అనుకున్నాం. ఇలాంటి నెగటివ్ టైటిల్ ఎందుకు ,అసలే ఇండస్ట్రీలో సెంటిమెంట్స్ ఎక్కువ అని నా టీం కూడ టైటిల్ మార్చమంది. అయితే ఒక మూఢ నమ్మకాన్ని పట్టుకుని, కథకిసరిగ్గా సరిపోయే టైటిల్‌ను కాదని వేరే టైటిల్‌పెట్టటం నాకు కరెక్టు కాదని అన్పించింది. సినిమా చూశాక అందరూ అంటారు. ఇదే ఈ సినిమాకు కరెక్ట్‌టైటల్‌అని .. భవిష్యత్‌లో కూడ నేను ఏ సినిమా చేసినా కథకు సరిపోయే టైటిల్ పెడతాను.

**మొదటి సినిమా కోన వెంకట్‌తో చేయాల్సి ఉంది కదా?**

కోన వెంకట్‌గారు నాకు యుఎస్‌లో పరిచయం .ఒకసారి ఆయనకు నేను రాసుకున్న క్రైమ్‌కామెడీ కథ చెప్పాను. ఆ కథ కోనగారికి నచ్చింది. అన్నీ ఆయనే దగ్గరుండి చూసుకున్నారు. దానికి సిద్దు జొన్నలగడ్డ హీరో .డల్లాస్‌లోనే షూటింగ్ జరగాల్సి ఉంది. కానీ అపుడు కోవిడ్‌కారణంగా కుదరలేదు. ఆతర్వాత డీజే టిల్లు సినిమా వచ్చి సిద్దు ఇమేజ్ మారిపోయింది.

**శ్రీరామ్‌ను తీసుకోవాలనే ఆలోచన ఎవరిది?**

నాకు మూడు నాలుగు కాస్టింగ్ ఆప్షన్లు ఇచ్చారు. అందులో శ్రీరామ్ పేరు చూడగానే ఎగ్జయిట్‌అయ్యాను. ఆయన నటించిన సినిమాలు చూసి ఉన్నాను. ఆయన ఎలా నటిస్తారో తెలుసు. ఈ పాత్రకిశ్రీరామ్‌గారు నూటికి నూరుశాతం సరిపోతారు. ఆయనలో ఒక వింటేజ్ లుక్ ఉంటుంది. 1990ల కథకి ఆయన బాగా సెట్ అవుతారు.

# 'డంకీ' కోసం యుఎఇలో స్పెషల్ సాంగ్

కింగ్‌ఖాన్ షారూక్, దర్శకుడు రాజ్‌కుమార్ హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ.. ప్రపంచవ్యాప్తంగా ఈసినిమా డిసెంబర్ 21నవిడుదలకానుంది.. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి అంచనాలను పెంచుతున్న ఈమూవీ నుంచి డంకీ డ్రాప్ 4 అంటూ ట్రైలర్‌ను విడుదలచేశారు. దీంతో అంచనాలు నెక్స్ట్ రేంజ్‌కు చేరుకున్నాయి.. డైరెక్టర్‌రాజ్ కుమార్ హిరాని అందరి హృదయాలను ఆకట్టుకునేలా ఈచిత్రాన్ని తెరకెక్కించిన తీరుని అందరూ ప్రశంసిస్తున్నారు. ఈ అంచనాలను మరింత పెంచేలా డంకీ సినిమా కోసం స్పెషల్‌సాంగ్‌ను యుఎఇలో చితీకరించినట్టు మేకర్స్ తెలిపారు. మూవీ ప్రమోషన్స్ కోసం ఈ డాన్స్ నెంబర్‌ను మేకర్స్ చిత్రీకరించారని సమాచారం. షారూక్ హిరాని కలిసి ఈ స్పెషల్‌సాంగ్ ప్లాన్ చేశారు. దీనికోసం వారు మూడు




రోజులపాటు విలువైన సమయాన్నికేటాయించారు. సుహానా సినిమా ప్రీమియర్ కోసం పాట చిత్రీకరణను పూర్తిచేసుకుని మంగళవారం రాత్రి తిరిగి ఇండియా వచ్చేశారు. పరిమితమైన క్రూ సాయంతో అబుదాబి సరిహద్దు ప్రాంతాల్లో పాటను చిత్రీకరించారు. యుఎఇలో షారూక్‌కి మంచి ఫ్యాన్‌ఫాలోయింగ్ ఉండటంతో భారీ సంఖ్యలో అభిమానులు అక్కడకు చేరుకున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. డంకీ చిత్రంలో టాలెంటెడ్‌ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్ ,అనీల్ గ్రోవర్‌సహా బాలీవుడ్‌బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్, రెడ్ చిల్లీస్‌ఎంటర్‌టైన్‌మెంట్, రాజ్‌కుమార్‌హిరాణి ఫిల్మ్స్ బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరి ఖాన్ నిర్మిస్తున్నారు. అభిజీత్‌జోషి, రాజ్‌కుమార్ హిరాణి, కణిక థిల్లాన్ ఈచిత్రానికి రచయితలు. ఈచిత్రం క్రిస్మస్‌కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీఎత్తున డిసెంబర్ 21న రిలీజ్‌కానుంది.

# 'నమో' పెద్ద విజయం సాధించాలి: భీమనేని

వినోదాత్మక చిత్రాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. చిన్నసినిమానా? పెద్ద సినిమానా? అన్న తేడా చూడకుండా. నవ్వులు పంచే సినిమాఅయితే చాలుహిట్‌చేస్తామని ప్రేక్షకులు పలుమార్లు నిరూపించారు. సర్వైవల్ కామెడీ జానర్‌లో పూర్తివినోదాత్మక చిత్రంగా నమో..ను తెరకెక్కిస్తున్నారు. విశ్వంత్ దుద్దంపూడి అనురూప్ కటారి హీరోలుగా ,విస్మయ హీరోయిన్‌గా శ్రీ నేత్ర క్రియేషన్స్ ఆర్ట్స్ ఫిల్మ్‌ఫ్యాక్టరీ బ్యానర్లపై ఏ.ప్రశాంత్ ఈమూవీని నిర్మిస్తున్నారు. ఈచిత్రంతో ఆదిత్య రెడ్డి కుందూరు దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. శనివారం మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లాంచ్‌ను నిర్వహించారు.




ప్రముఖ దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఆదిత్య తన వద్ద అసిస్టెంట్‌గా పనిచేశారని, ఎంతో సిన్సియర్‌గా పనిచేస్తాడని అన్నారు. రెండు మూడేళ్లు తనవద్ద ఎంతో అకింతభావంతో పనిచేశాడని అనాననరు. ఏదో చేయాలని, ఏదో నేర్చుకోవాలన్న తపన ఉంటే అవకాశాలు వస్తాయన్నారు. నమో అనే పేరు వినగానే, నరేంద్రమోడీగారి మీద కథ అనుకున్నానని, కానీ నగేష్ ,మోహన్ హీరోల పాత్రలపేర్ల మీద టైటిల్ పెట్టారని తెలిసిందన్నారు. ఈమూవీ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి కందూరు మాట్లాడుతూ, నా కథను ఒప్పుకున్న మా హీరో విశ్వంత్, హీరోయిన్ విస్మయకు థాంక్స్ అన్నారు.సినిమా బాగావచ్చిందన్నారు. కార్యక్రమంలో హీరో విశ్వంత్ దుద్దంపూడి ,అనుదీప్ కటారి, హీరోయిన్ విస్మయ తదితరులు మాట్లాడారు.

## ప్రకృతి వ్యవసాయ రైతు పొలంలో పంటకోత ప్రయోగం



కొత్తూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులో ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ సిబ్బంది మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో కొత్తూరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు కె.ఫల్గుణరావు వరి పంట పొలంలో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ పంట ప్రయోగం చేసినట్లు స్థానిక విలేకర్లకు తెలిపారు. పంటకోత ప్రయోగంలో ఒక ఎకరానికి 29 బస్తాలు దిగుబడి వచ్చినట్లు అంచనా వేయడం జరిగిందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో నవధాన్యాల సాగు విధానాలతో పాటు పూర్తిగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ద్వారా సేద్యం చేస్తున్నట్లు రైతు కె.ఫల్గుణరావు తన అనుభవాలు పంచడం విశేషం. సేంద్రీయ వ్యవసాయ దిగుబడి ద్వారా మా పక్క పొలం రైతులు కూడా ఈ నవధాన్యాల సాగు విధానాలు చెప్పి పూర్తిగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది టీం అంతా ముక్తకంఠంతో వివరించారు. ప్రాజెక్టు సిబ్బంది ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, రవి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, శ్రీలత, భూదేవిలతో సహా పలువురు ప్రకతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

## సమగ్ర భూ సర్వేతో రైతులకు మేలు చేయండి



బూర్జ, డిసెంబర్ 9, ప్రభాతవార్త

సమగ్ర భూసర్వేతో అన్ని వర్గాల రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా మేలు చేసే విధంగా అధికారులు సర్వేలు నిర్వహించాలని ఏపీ పేట సర్పంచ్ కొరికాన వెంకటశివసాయి సీతారామరాజు అన్నారు. వనివారం మండలంలోని ఏపీపేట పంచాయతీ పరిధిలో ఉన్న కేకే రాజపురం, ఏపీపేట, గోపిదేవిపేట అనంతగిరిపేట గ్రామాల్లో డ్రోన్ ఎగరవేసి సమగ్ర భూసర్వేను సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమనగ్ర భూసర్వే రాజకీయాలకు అతీతంగా, రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహించి ప్రజా మన్ననలు పొందాలన్నారు. ఎవరి ఒత్తిడిలకు తలొగ్గకుండా నిస్వార్ధంగా సర్వేలు చేసి రైతులకు శాశ్వత హక్కులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పేట విఆర్వో అచ్యుతరావు, సర్వేయర్ సంతోష్, నాయకులు దేవాడ శ్రీనివాసరావు, గిరాడ కేశవ, శంభాన అసిరినాయుడు, రెమ్యో సిబ్బంది ఉన్నారు.

## మంత్రి అప్పలరాజును నిలదీసిన మూలపేట పోర్టు నిర్వాసితులు

### పిడిఎఫ్‌లు పడలేదని, ఉపాధి లేదని మంత్రిని ప్రశ్నించిన నిర్వాసితులు



సంతబొమ్మాళి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు పనులు పరిశీలించేందుకు శనివారం వచ్చిన మంత్రి అప్పలరాజుని మూలపేట నిర్వాసితులు నిలదీశారు. మంత్రి వస్తున్న విషయం తెలుసుకున్న నిర్వాసితులు పోర్టు గేట్ వద్ద మంత్రి కాన్వాయ్‌ని అడ్డుకోవడంతో మంత్రి అప్పలరాజు వాహనం దిగి సర్దిచెప్పి అందరూ పోర్టు లోపలికి రావాలంటూ నిర్వాసితులను విడిచిపెట్టాలంటూ పోలీసులను ఆదేశించారు. దీంతో లోపలికి వెళ్లిన నిర్వాసితులు సముద్రంలోకి పోర్టు నిర్మాణ పనులు చూసేందుకు వెళ్తున్న మంత్రి అప్పలరాజు అధికార పార్టీకి చెందిన జీరు రాంబాబు, శివదొర, దారపు అప్పలస్వామి, అప్పలరెడ్డి ఆధ్వర్యంలో నిర్వాసితులు అడ్డుకున్నారు. పోర్టుకు భూములు ఇచ్చే ముందు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని నిలదీశారు. చాలా మందికి ఇంత వరకు పిడిఎఫ్‌లు పడలేదని, జీడిమొక్కలకు పరిహారం ఇవ్వలేదని ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవడం లేదన్నారు. స్థానికులకు ఉపాధి కల్పించడం లేదని, ఇతరులకు నెలకు 18వేల జీతం ఇస్తున్నారని, అదే పని చేస్తునన్న స్థానికులకు మాత్రం కేవలం 9వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని నిలదీశారు. పోర్టు పరిశీలనకు వెళ్లి వచ్చి మాట్లాడుకుందామని మంత్రి అప్పలరాజు అగా మూలపేటలో ప్రజల సమక్షంలో సమావేశం పెట్టాలని మంత్రి అప్పలరాజుకు నిర్వాసితులు పట్టుబట్టారు. సమస్యలు పరిష్కరించడానికే తాను వచ్చానని జిల్లా కలెక్టర్ వచ్చారని మంత్రి సర్ది చెప్పగా ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకు వెళ్లినా పరిష్కరించలేదన్నారు. ఇంత వరకు సహనం వహించామని ఇంకా సమస్యలు పరిష్కారం చేయకుంటే తిరుగుబాటు తప్పదని నిర్వాసితులు హెచ్చరించారు. సమస్యలు చర్చించుకునే పద్ధతి ఇది కాదని బహిరంగంగా మాట్లాడితే ఈ విషయాన్ని పత్రికలు రాద్దాంతం చేస్తాయని మంత్రి నిర్వాసితులకు హితబోధ చేశారు. అనంతరం సముద్రంలోకి వెళ్లి పోర్టు పనులు పరిశీలనకు వెళ్లారు. ఇంతలోనే స్థానిక అధికార పార్టీ సర్పంచ్, మండల పార్టీ వైసీపీ అధ్యక్షుడు జీరు బాబూరావును నిర్వాసితులు నిలదీశారు. నిర్వాసితులకు న్యాయం జరగకపోయినా ప్రశ్నించకుండా అధికార పార్టీకి, పోర్టుకు కొమ్ము కాస్తున్నావంటూ నిలదీశారు. పరిశీలనకు వెళ్లి మంత్రి చాలా సమయం వరకు బయటకు రాకపోవడంతో నిర్వాసితులు అక్కడ నుంచి వెళ్లిపోయారు. నిర్వాసితులు వెళ్లిపోయారని సమాచారం తెలిసిన తర్వాత సముద్రంలోకి పోర్టు పరిశీలనకు వెళ్లిన మంత్రి తిరిగి వచ్చారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్, టెక్కలి సబ్‌కలెక్టర్ నూరజ్ కమర్, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల్లో జెండర్ అవగాహన ర్యాలీలు : ఏపిఎం పైడి కూర్మారావు



ఆమదాలవలస, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండల పరిధిలో గల అన్ని గ్రామాల్లో సమతుల్య సమాజమే లక్ష్యంగా స్త్రీ పురుష వివక్షకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు వివరించారు. ప్రభుత్వం పిలుపు మేరకు మహిళా సంఘాలతో సమాజంలో గల చాలా కుటుంబాలలో జరుగుతున్న జెండర్ ఆధారిత నేరాలు, హింసను తగ్గించే ఉద్దేశంతో సమావేశాలు ఏర్పాటు చేయించి అవగాహన కల్పిస్తున్నారు. మరుగుదొడ్ల వినియోగం, ఆరోగ్యం, పోషణ, పారిశుద్ధ్యంతో పాటు ముఖ్యంగా అమ్మాయిలలో బాల్య వివాహాలు, బాలికల విద్య, బాగా చదువుకున్న అమ్మాయిలకు ప్రస్తుత సమాజంలో ఉన్న ప్రాధాన్యతను గురించి గ్రామాల్లో విస్తృతంగా ర్యాలీ నినాదాలు చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, మహిళా సంఘాలతో పాటు గ్రామాల్లో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...



పాతపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పాతపట్నం మండలంలోని పాతపట్నం సచివాలయం 3 పరిధిలో శనివారం రైతు భరోసా కేంద్రం నందు నియోజకవర్గ శాసనసభ్యులు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

## హరేరామ కళ్యాణ మండపం నిర్మాణం కోసం రూ.50వేలు విరాళం



పాతపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పాతపట్నం మండలం రొంపివలస గ్రామంలో నూతనంగా నిర్మాణం తలపెట్టిన మల్లిఖార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ హరేరామ కళ్యాణ మండపానికి గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు హాజరైన పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు, మల్లిఖార్జునస్వామి వారిని దర్శించుకుని శ్రీ హరేరామ కళ్యాణ మండపాన్ని పరిశీలించి రూ.50వేలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఎన్.పేట మాజీ మండల ప్రధాన కార్యదర్శి కొవిలాపు కృష్ణమూర్తి, తామర మాజీ సర్పంచ్ సింహాచలం బాబూరావు, వడాల రామారావు, దారపు కృష్ణారావు, దారపు గోవిందరావు, కోరాడ రాము, ధర్మారావు, గణపతి, రామకృష్ణుడు, తులగాపు విశ్వనాధం, అల్లాణ మురళీ, వడాల లోకాండం, వడాల తిరుపతిరావు, మరియాబెల్లి అనిరుద్దుడు, వడాల కృష్ణారావు, దారపు శ్రీరాములు, వడాల హరికృష్ణుడు, వడాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లోతుగెడ్డ దృష్టికి వంశధార నిర్వాసిత పెండింగ్ బిల్లుల సమస్య



పాతపట్నం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

వంశధార నిర్వాసిత నాయకులు శనివారం వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు స్వగృహంలో ఆయన్ని కలిసి వంశధార నిర్వాసితుల పెండింగ్ బిల్లులు సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లవల్సిందిగా తులసివరప్రసాదరావును కోరారు. వంశధార నిర్వాసిత సమస్యను పట్టించుకునే నాథుడే కరువయ్యారని తులసి వరప్రసాదరావు వాపోయారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వద్దకు తీసుకెళ్లే వారు లేక జగనన్నకు తెలియక నిర్వాసితులకు ఇంకా న్యాయం జరగలేదు కానీ సిఎం దృష్టికి తీసుకెళ్లగలిగితే ఖచ్చితంగా వంశధార నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని మాకు జగన్మోహన్‌రెడ్డి మీద నమ్మకం ఉందని, అలాగే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగలిగే చిత్తశుద్ధి కలిగిన మీరు మాత్రమే కనిపిస్తున్నారని వంశధార నిర్వాసిత నాయకులు ఆయనతో అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి బెహరా వీర వెంకట సత్యనారాయణ, బూరెల్లి రమణ, బెహరా శ్రీనివాసరావు, బెహరా నాగేశ్వరరావు, కోయిలాపు సంజీవరావు, ఇప్పె ప్రశాంతకుమార్ ఉన్నారు.

## షిరిడీ నృత్య ప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ప్రసిద్ధ బాబా పుణ్యక్షేత్రం షిరిడీలో నృత్యప్రదర్శనకు ఇచ్ఛాపురం కళాకారులు ఎంపికయ్యారు. దశాబ్ది వేడుక వద్ద కూచిపూడి బృందానికి వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కళాకారులు ఎంపికయ్యారు. డాన్స్‌మాస్టర్ ఏతేశ్వరరావు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ పర్యవేక్షణలో వీరంతా నృత్య ప్రదర్శన చేశారు. కృతిపట్నాయక్, దీప్తి కావ్య, పిల్లా పూజ, చాట్ల విజయలక్ష్మి, జోగి అంకిత, కొవిది లక్ష్మి, నీలాపు ప్రీతి, బల్లెడ దీక్షిత, మధు, ప్రవంతి ఎంపికయ్యారు. బల్లెడ కృష్ణారావు, బెందాళం మోతీలాల్ సహకారమందించారు.

## పోలపోలమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి కృషి....

### నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఆముదాలవలస పరిసర ప్రాంతాల ఇలవేల్పు దైవంగా కొలిచే పాలపోలమ్మ అమ్మవారి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి దేవాలయ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి అన్ని దిశలో భక్తుల రాకపోకలు సాగేలా చూడాలని కోరారు. ఇందుకు ప్రధాన రహదారి నుంచి దేవాలయం వరకు రోడ్డు కనెక్టివిటీ పెంచేలా మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది చర్యలు చేపట్టాలని కోరారు. దేవాలయం వద్దకు చేరుకున్న సభాపతికి ఆలయ కమిటీ సభ్యులు సాదరస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనకమిటీ ఏర్పడిన నాటి నుంచి దేవాలయం అభివృద్ధి చెందిన విధానాన్ని వివరించిన సభాపతి, అమ్మవారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన విధి విధానాలపై పలు సూచనలు చేశారు. నియోజకవర్గంలో పలు మండలాలల్లో ఉండే గ్రామాల్లో దేవాలయాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన పలు దేవాలయాలు గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో వాటి ప్రాశస్థి క్రమంగా తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో వాటి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అమ్మవారి సింహద్వారం దేవతామూర్తుల విగ్రహాలను జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిసుధాకర్, ఈ సుగుణాకర్, ఏఈ అప్పలనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసును విద్యాశాఖాధికారులకు అందజేసిన సిబ్బంది



కొత్తూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

గత మూడు నెలలు పైగా జీతాలు లేని కారణంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఎస్ఎస్ఎ ఎంప్లాయిస్ జెఎసి పిలుపు మేరకు డిసెంబర్ 11న విజయవాడలో జరుగు ఛలో విజయవాడ కార్యక్రమం, అలాగే డిసెంబర్ 20 నుంచి జరుగు నిరవధిక సామూహిక సమ్మెలో పాల్గొనున్న సందర్భంగా ముందస్తుగా స్థానిక మండల విద్యాశాఖాధికారులు (1, 2)కు సమ్మె నోటీసును అందించినట్లు సిబ్బంది స్థానిక విలేకర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఎ డిటి ఈఓ, సిఆర్ఎంటిలు, ఎంఐఎస్ సిఓ, అకౌంటెంట్, ఓఎస్, పిటిఐలు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది రిఫ్రెషర్ శిక్షణలో పాల్గొన్న జెడ్పీ సీఈఓ



కొత్తూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులో మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సచివాలయ సిబ్బంది రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరామన్ పాల్గొని అధ్యక్షత వహించారు. ఈ మేరకు ఆయన శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, అలాగే వారికి ఆ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, మండల పరిషత్ సూపరింటెండెంట్ బసవ రాంబాబు, ఈఓపిఆర్‌డి కొరికాన కృష్ణారావు, కొత్తూరు మండల సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి పరిశ్రమపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం



శ్రీకాకుళం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

కుమ్మరి పరిశ్రమపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం 30 సెప్టెంబర్ 2023 ప్రారంభించబడి 9 డిసెంబర్ 2023న ముగియడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెం నందు గల ఖాది మరియు గ్రామీణ పరిశ్రమల శిక్షణ మరియు అభివృద్ధి కేంద్రంలో నిర్వహించబడింది. దీని ముఖ్య ఉద్దేశ్యం కుమ్మరి కార్మికులకు నూతన ఎలక్ట్రికల్‌తో పని చేయు విధానాన్ని నేర్పిస్తూ అదే పరిష్కారమని శిక్షణ అనంతరం ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కార్యాలయం నుంచి మోడల్ ఆఫీసర్ డి.సుబ్రహ్మణ్యం, ఖాధీ సంస్థ ప్రతినిధి యు.వి.రమణమూర్తి, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల స్పెషల్ ఎంప్లాయిమెంట్ డైరెక్టర్ జివిఎస్ ప్రసాద్, నీళ్ల ఆర్గానిక్స్ పిఎంజిపి యూనిట్ యజమాని బండారు సింహాద్రి, అప్పారావు, యువ పారిశ్రామికవేత్త గురు జగపతిబాబు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్, కేశుపురం ఎంపీటీసీ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ అలీంఖాన్, ఇరోతు యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఇబ్బందులు పట్టవా?

### రెండేళ్లుగా సభకు రాని అధికారులపై చర్యలేవి? -మండల సమావేశంలో నిలదీసిన సభ్యులు



ఆముదాలవలస, డిసెంబర్ 9, ప్రభాతవార్త

పాఠశాలలకు నాడు నేడు ద్వారా పనులు చేపట్టినప్పటికి కనీస మౌలిక వసతులైన తాగునీరు, టాయ్‌లెట్లు ఏర్పాట్లులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సభ్యులు నిలదీశారు. శనివారం ఎంపీపీ తమ్మినేని శారదమ్మ అధ్యక్షతన మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిలదీశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అవసరమైన వాటిని ఏర్పాటు చేసిన పనులు పూర్తి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని సభ్యులు ధ్వజమెత్తారు. కొన్ని చోట్ల టాయ్‌లెట్లు పూర్తయ్యాయని వాటి తలుపులు తయారు చేయడంలో ఆలస్యం జరుగుతుందని ఎంఈఓ రాజేంద్రప్రసాద్ సమాధానం ఇచ్చారు. రెండేళ్లుగా ఏ ఒక్క సమావేశానికి కొంత మంది అధికారులు రావడం లేదని వారిపై ఏ చర్యలు తీసుకున్నారని వివరించాలని కొర్లకోట ఎంపీటీసీ భాస్కరరావు నిలదీశారు. ఇరిగేషన్ అధికారులు ఆర్అండ్‌బి అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంతో సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని సభ్యులు అడిగారు. అలాగే గ్రామస్థాయిలో ఐసిడిఎస్, తాగునీటి సరఫరా కమిటీలు వేస్తున్నారని కనీసం సర్పంచ్‌లను గౌరవించడం లేదని సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బొడ్డేపల్లి గౌరీపతిరావు, నూకరాజులు ఆవేదన చెందారు. సర్పంచ్‌లకు కనీస గౌరవం ఈ ప్రభుత్వంలో లభించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణపై వ్యవసాయ అధికారులు ఇచ్చిన సూచనలు రైతులకు అందుబాటులో లేవని ఎంపీటీసీలు ప్రశ్నించారు. అన్ని నాణ్యత ప్రమాణాలతో ధాన్యం సేకరించేటప్పుడు మిల్లర్లు ఎందుకు అడ్డు పెడుతున్నారని ప్రశ్నించారు. స్థానికంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆ ప్రాంతంలోని మిల్లర్లకే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు గోవిందరావు తెలిపారు. దన్నానపేటలో తాగునీటి ఇబ్బందులకు ఎందుకు పరిష్కరించడం లేదని ఎంపీటీసీ సూర్యం నిలదీశారు. జిల్లా పరిషత్ ప్రత్యేక నిధులతో తాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఎంపీపీ, జెడ్పీటీసీలు వివరించారు. వ్యవసాయ పరికరాలు అందించడంలో ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో వ్యవహరిస్తుందని సభ్యులు అడుగ్గా ప్రభుత్వ నిబంధనలు మేరకు ఒక్కో సచివాలయానికి 25 లక్షలు విలువ చేసే పరికరాలు ఉన్నాయని అవసరమైన రైతులు వాటిని వినియోగించుకోవచ్చని జెడ్పీటీసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కొన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి ..




కోటబొమ్మాళి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నాయని కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన అన్నారు. అలాగే బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా టీడీపీ మేనిఫెస్టోలోని పథకాలుగురించి వివరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, టెక్కలి, నందిగాం మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, జీరు భీమారావు, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్‌లతోపాటు మామిడి రాము, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, గుండ లక్ష్మణరావు, పల్లి రాంబాబు, పట్ట సింహాచలం, కోరాడ పెద్దగోవింద, చిన్న గోవింద, రాంకుమార్, సకలాభక్తుల వైకుంఠరావు, తంగుడు సునీల్, బోయిన ద్వారకా, పురుషోత్తం, లొట్టి రాహుల్‌తో పాటు మహిళా నాయకులు వెలమల విజయలక్ష్మి, బాడాన రమణమ్మ, దేవాది సింహాద్రి, నాలుగు మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు ఆయనను కలుసుకున్న వారిలో ఉన్నారు.

### వైసీపీ వీడి టీడీపీలోకి..

సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామానికి చెందిన యువకులు పలువురు వైసీపీని వీడి ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ మేరకు బోకర రమేష్, వాడాన శ్రీకాంత్, చితిరికి దుర్గాప్రసాద్, నక్క శివాజీ, బోకర ప్రసాద్, నక్క మనోజ్, బాబూరావులకు అచ్చెన్నాయుడు టీడీపీ కండువాలు వేసి వారందరికీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మీరంతా పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని కోరారు.

# శ్రీకాకుళం వార్త



## లోక్ అదాలత్ ద్వారా 551 కేసులు పరిష్కారం



కోటబొమ్మాళి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 551 కేసులు పరిష్కరించబడ్డాయని కోర్టు వర్గాలు వెల్లడించాయి. కార్యక్రమం ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి మరియు అధ్యక్షులు మండల న్యాయసేవా సంఘం కోటబొమ్మాళి సి.హరిప్రియ ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో ప్రిలిటిగేషన్ కేసు, బ్యాంకు 1, ఒక సివిల్ దావా, 21 క్రిమినల్ కేసులు రాజీమార్గం ద్వారా 100 క్రిమినల్ కేసులు, అపరాధ రుసుం ద్వారా 428 పెట్టీ కేసులు పరిష్కరించారు. ఈ అదాలత్‌లో రాజీ పడిన నగదు సుమారు 2లక్షల 60వేలు అపరాధ రుసుం 2 లక్షలు విధించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బెంచి మెంబర్లుగా సీనియర్ న్యాయవాదులు వై.వెంకటరావు, పి.సత్యన్నారాయణ వ్యవహరించారు. న్యాయవాదులు డి.నర్సింహమూర్తి, బి.అప్పలనాయుడు, ఎజిపి ఎస్.తిరుపతి, ఎపిపిడి హరిప్రియ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఆనందరావు మాతృమూర్తి మృతి



కోటబొమ్మాళి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని శ్రీజగన్నాథపురం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు సాసుమంతు ఆనందరావు మాతృమూర్తి శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, చీపుర్లపాడు, వాండ్రాడ మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, పైల తవిటయ్య, చౌడాం ఎంపీటీసీ ప్రతినిధి పట్ట సింహాచలంలు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జూనియర్ సివిల్ జడ్జిగా ప్రసన్నలత



కోటబొమ్మాళి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా బిఎంఆర్ ప్రసన్నలత శనివారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని కోర్టు వర్గాలు తెలిపాయి.

## రాష్ట్రంలో యుటిఎఫ్ సభ్యత్వంలో శ్రీకాకుళం జిల్లా ఫస్ట్



జలుమూరు/శ్రీకాకుళం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

ఏలూరులో జరిగిన రాష్ట్ర యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశంలో శ్రీకాకుళం యుటిఎఫ్ సభ్యత్వం (6516 మంది ఉపాధ్యాయులు) ప్రథమస్థానంలో నిలిచిన శ్రీకాకుళం జిల్లాకు ప్రథమ బహుమతి లభించింది. ఈ ప్రథమ బహుమతిని ఎంఎల్‌సి లక్ష్మణరావు, మాజీ ఎంఎల్‌సి బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వరరావు, కెఎస్ఎస్ ప్రసాదరావు అందజేశారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో అత్యధిక సభ్యత్వం చేసిన జిల్లాగా శ్రీకాకుళం. ఈ కార్యక్రమంలో చౌదరి రవీంద్ర కిషోర్, అప్పారావు, శ్రీరామమూర్తి, బాబూరావు, వైకుంఠరావు, ధనలక్ష్మి, వాగ్దేవి, రాజాపు దమయంతి, తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన సహస్ర దీపోత్సవం



రేగిడి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీకాకుళం పట్టణంలో గల విశాఖ ఏ కాలనీలో వేంచేసిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు మావుడూరు బాల మురళిశర్మ, అలాగే సహాయకులు ప్రసాద్‌శర్మల ఆధ్వర్యంలో సహస్ర దీపోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు బాల మురళిశర్మ, ప్రసాద్‌శర్మలు మాట్లాడుతూ కార్తీకమాస పర్వదినం సందర్భంగా ద్వాదశి రోజు 108 మంది మహిళలు దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్తీకమాసం ప్రారంభం నుంచి పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా సహస్ర దీపోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు మాట్లాడుతూ కార్తీకమాసం పర్వదినాల్లో పలు రకాల కార్యక్రమాల్లో భాగంగా శనివారం నిర్వహించిన సహస్ర దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆ×ందదాయకంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో పట్టు సాధిస్తేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు :ఎంఈఓ

హిరమండలం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

గణితం పట్ల ప్రతి విద్యార్థి విధిగా పట్టు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని హిరమండలం మండల రెండవ విద్యాశాఖాధికారి తూలుగు షణ్ముఖరావు అన్నారు. శనివారం హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించిన మండల స్థాయి గణిత క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులకు గణితం ముఖద్వారం లాంటిదని ఆయన పేర్కొన్నారు. సైన్స్ తెలుగు, సోషల్ మరియు ఇతర శాస్త్రాల్లోను గణితంతో కూడిన అంశాలు విధిగా ఉంటాయని ఆయన అన్నారు. గణితంపై పట్టు ఉంటే మనిషి నిజ జీవితంలో కూడా ఒక పద్ధతి ప్రకారం జీవించాలంటే లెక్కలు అనుసరించక తప్పదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్ టి.కేశవరావు మరియు గణిత ఉపాధ్యాయులు జి.ప్రసాదరావు, బొడ్డేపల్లి చక్రపాణి ఎం.వేనమ్మ, కె.రాజారావు, డైట్ ఉపాధ్యాయులు జి.వి.రమణ, బి.జగన్నాధరావు, ఎన్.మురళీధర్, సిహెచ్.రమణ, గణిత ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు టి.ధనుంజయరావు, బి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాట పట్టిన సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు

హిరమండలం, డిసెంబర్ 9, ప్రభాతవార్త


గత మూడు నెలలకు పైగా జీతాలు లేని కారణంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర జిల్లా సంఘాలు పిలుపు మేరకు ఈ నెల 11వ తేదీ నుంచి సామూహిక సమ్మెలో పాల్గొనేందుకు సమ్మె నోటీసును హిరమండలం మండల విద్యాశాఖాధికారి తూలుగు షణ్ముఖరావుకి శనివారం ఉదయం సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ ఉద్యోగులు మాట్లాడుతూ ప్రతి నెల జీతాలు అందకపోతే జీవనం ఎలా సాగించగలమని ఇంటి అద్దె, విద్యుత్ బిల్లు, ఫోన్ బిల్లు, నిత్యావసర సరుకులు మిగతా ఖర్చులు ఎలా రోజులు గడుస్తాయి సమ్మె వలన ప్రభుత్వం కళ్లు తెరిచి మా ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని మాకు అందాల్సిన జీతభత్యాలు అందజేస్తారని కోరుకుంటున్నారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిఆర్ఎంటి టి.ధనుంజయరావు, భగీరథపురం సిఆర్ఎంటి బి.గోవిందరావు, ఎంఆర్‌సి ఎం.ఐ.ఎస్ కోఆర్డినేటర్ జి.పద్మ, అకౌంటెంట్ ఎల్.బాబూరావు, అటెండర్ జి.భాస్కర్, ఐఈఆర్‌పి సాదు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

సంతకవిటి, డిసెంబర్ 9, ప్రభాతవార్త

మండలం చిత్తారిపురం పంచాయతీ గుజ్జన్నపేట గ్రామంలో గురుగుబెల్లి ధర్మారావు సోదరుడు గురుగుబిల్లి హరి గత మంగళవారం హఠాన్మరణం చెందారు. శనివారం రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ తూర్పుకాపు కార్పోరేషన్ చైర్మన్ కోళ్ల అప్పలనాయుడు, సంతకవిటి మండల టీడీపీ అధ్యక్షులు గట్టి భాను, పార్టీ నాయకులు గురుగుబెల్లి ధర్మారావుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జీఎంఆర్ ఐటిని సందర్శించిన టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్



రాజాం, డిసెంబర్ 9, ప్రభాతవార్త

టాటా సన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ చంద్రశేఖర్ శనివారం రాజాంలో గ్రంధి మల్లికార్జునరావు స్థాపించిన జిఎంఆర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజ్‌ను అలాగే జిఎంఆర్ నేరేడును డిఎవి పబ్లిక్ స్కూల్, మిగతా సంస్థలను సందర్శించారు. ముందుగా జిఎంఆర్ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్ వందన సమర్పణ చేశారు. నటరాజన్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, వివిధ సమాజ, సంక్షేమ రంగాల్లో జిఎంఆర్ చేపట్టిన ఆదర్శప్రాయమైన సామాజిక కార్యక్రమాలను ప్రశంసిస్తూ, రాజాం చట్టుప్రక్కల గణనీయమైన ప్రభావాన్ని చూపినందుకు జిఎంఆర్ సంస్థలపై హర్షం వ్యక్తం చేశారు. రానున్న సాంకేతిక యుగంలో అభిమానులను అనేక రంగాల్లో ప్రతిభ కనబర్చుకోవాలని ఈ సందర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జిఎంఆర్ సంస్థకు చెందిన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమతుల్యంగా సమాధానం చెబుతూ విద్యార్థులను మెప్పించారు. జిబిఎస్ రాజు, ఎయిర్‌పోర్ట్ బిజినెస్ చైర్మన్ బివిఎన్‌రావు, రవాణా మరియు ఇన్ఫర్మేషన్ బిజినెస్ చైర్మన్ గ్రంధి నీలాచలం, గ్రంధి చిన్న వెంకటేశ్వర్లు, సీఈఓ అశ్విని లోహిని, జిఎంఆర్ వి.ఎఫ్ డాక్టర్ జై.గిరీష్, జిఎంఆర్ ఐటి ఎడ్యుకేషన్ డైరెక్టర్, జిసిఆర్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది, జిఎంఆర్ డిఎవి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్, అసోసియేటెడ్ డీన్‌లు వివిధ విభాగాదిపతులు, సిబ్బంది, విద్యార్థులు, జిఎంఆర్ కేర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Boyina Gopalakrishna Murty, S/o Boyina Ramana Murty, R/o D.No. 7-76, Main Road, Kotabommali Village & Mandal, Srikakulam-532195, Andhra Pradesh State. I have changed my name from BOYINA GOPALAKRISHNA MURTHY (old name) to BOYINA GOPALAKRISHNA MURTY (New name) Shall hence forth be known as BOYINA GOPALAKRISHNA MURTY for all practical purpose.

10-12Pg10exHMNWJQEBORKG:Layout 1 1/1/02 5:44 AM Page 1





# దక్షిణాఫ్రికాతో తొలి టి20కి
# టీమిండియా రెడీ
## నేడు సౌతాఫ్రికాలో తొలిమ్యాచ్

**డర్బన్:** దక్షిణాఫ్రికా పర్యటనకువెళ్లి టీమిండియా తొలిపోరుకు సిద్ధం అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా ఆదివారం జరిగే తొలిమ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణానరఫికాతో అమీతుమీ తేల్చుకోనుంది. సొంతగడ్డపై ఆసీస్‌తో జరిగిన ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో గెలిచిన టీమిండియా సఫారీ గడనడపై అదేజోరును కొనసాగించాలను కుంటోంది. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమిండియా సఫారీ గడ్డపై అడుగుపెట్టిప్రాక్టీస్ ప్రారంభించింది. పరిమిత ఓవర్ల సిరీస్‌లకు సీనియర్ ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, మహ్మద్‌షమీ, జస్‌ప్రీత్‌బుమ్రా, హార్థిక్ పాండ్యాలు దూరంగా ఉన్నారు. వన్డేప్రపంచకప్ అనంతరం రెస్ట్ తీసుకున్న శుభ్‌మన్‌గిల్,రవీంద్ర జడేజా, మహ నమద్‌సిరాజ్, కుల్దీప్‌యాదవ్‌లు రీఎంట్రీ ఇచ్చారు. టీమిండియా తుదిజట్టు ఎంపిక హెడ్‌కోచ్ రాహు ల్ ద్రావిడ్‌కు తొలనొప్పిగా మారింది. శ్రేయస్ అయ్యర్ జట్టులోకి రావడంతో తిలక్‌వర్మను బెంచ్‌కే పరిమితం చేయాల్సి ఉంటుంది. ఓపెనింగ్ స్లాట్‌తోపాటు మిడిలార్డర్‌లో చోటులేక ఇషాన్‌కిషన్‌ను కూడా ఆడించలేని పరిస్థితి ఉంది. వికెట్‌కీపర్‌గా తొలిప్రాధాన్యత ఇస్తేనే ఇషాన్‌కిషన్ తుదిజట్టులో ఉంటాడు. లేదంటే జితేశ్‌శర్మ జట్టులోకి వస్తాడు. ఓపెనర్‌గా ఆడాలనుకున్నా ఇషాన్‌కిషన్‌కు ప్లేస్ ఉంటుంది. ఆసీస్‌తో జరిగిన చివరి రెండు టి20ల్లో జితేశ్‌శర్మ సత్తా చూపించాడు. జట్టులోకి రీ ఎంట్రీ ఇస్తున్న శుభ్‌మన్‌గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. ఆతనికి తోడుగా యశస్విజైస్వాల్ ఆడతాడు. దాంతో రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. నాలుగుస్థానాల్లో శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్ ఆడ తారు. ఐదోస్థానంలో జితేశ్‌శర్మ రావచ్చు. వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కే ప్రాధాన్యత ఇస్తే జితేశ్ బెంచ్‌కేపరిమితం. అప్పుడు ఇషాన్ మూడోస్థానంలో బానయటింగ్‌కువస్తాడు. ఆరోస్థానంలో రింకూసింగ్ బ్యాటింగ్‌చేస్తుంటే ఏడోస్థానంలో రవీంద్రజడేజా బమరిలోకి వస్తాడు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్, రవిబిష్ణోయ్‌లమధ్య పోటీ ఉంటంది.

ఈ ఇద్దరిలో ఒకరికే ఛాన్స్. బ్యాటింగ్ సతానత ఉన్న రవిబిష్ణోయ్‌కే ఛాన్స్ ఎక్కువ. పేస్‌విభాగం మహ్మద్ సిరాజ్ లీడ్‌చేస్తాడు. అర్షదీప్‌సింగ్, ముకేష్‌కుమార్‌లతో సిరాజ్ పేస్‌బాధ్యతలు తీసుకుంటాడు. తుదిజట్టుపరంగా శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, ఇషాన్‌కిషన్/జితేష్‌శర్మ, శ్రేయస్ అయనయర్, సూర్యకుమార్‌యాదవ్, రింకూసింగ్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్/కుల్దీప్‌యాదవ్, అర్షదీప్ సింగ్, ముఖేష్‌కుమార్, మహ్మద్ సిరాజ్‌లు ఉంటారని అంచనా.



# మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ నిర్వహణకు రంగం సిద్ధం

**ముంబయి:** మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌నిర్వహణకు రంగం సిద్ధం అవుతోంది. శనివారం మినీ వేలం కూడా జరిగింది. మొత్తం 165మంది అమ్మాయిలు, 104 మంది భారత క్రికెటర్లు 61 మంది విదేశీయులు వేలంలో నిలిచారు. గుజరాత్ జెయింట్స్ పదిమంది, ఆర్సీబీ ఏడుగురు, యుపి వారియర్స్ ఐదుగురు, ముంబయి ఇండియన్స్ ఐదుగురు ఢిల్లీకేపిటల్స్ ముగ్గురు ఆటగాళ్లను వేలంలో కొనుగోలుచేసాయి. ఆసీస్ ఆల్‌రౌండర్ అనాబెల్ సదర్‌ల్యాండ్‌కనీసధర రూ.30 లక్షలధరలో ఉన్న ఆమెను ఢిల్లీకేపిటల్స్ రెండుకోట్లకు కొనుగోలుచేసింది. ప్రొటీస్ పేసర్ షబ్నిమ్ కనీస ధర 40 లక్షలను ముంబయి ఇండియన్స్ 1.2 కోట్లకు కొనుగోలుచేసింది. బేస్‌ధర 30 లక్షలు ఉన్న ఆసీస్ బానయటర్ లీచ్‌ఫీల్డ్‌ను దక్కించుకోడంకోసం గుజరాత్‌జెయింట్స్ యూపి వారియర్స్ పోటీపడానడయి. చివరకు ఒక కోటికి ఆమెను గుజరాత్ కొనుగోలుచేసింది. ఆసీస్ ఆల్‌రౌండర్ జార్జియా వేర్‌హామ్‌ను కనీసధర రూ.30 లక్షలకు ఆర్సీబీ సొంతంచేసుకుంది. ఇంగ్లండ్ బ్యాటర్ డానీ వాట్‌ను 30 లక్షలకు వారియర్స్‌కొనుగోలుచేసింది. భారత స్పిన్నర్ ఏక్తాబిష్త్‌ను 60 లక్షలకు ఇంగ్లండ్ పేసర్ కేట్‌క్రాస్‌ను బేస్‌ధర 30 లక్షలకు బెంగళూరు సొంతంచేసుకుంది. ఆసీస్ ఫాస్ట్ బైలర్ లారెన్ చీటిల్‌ను 30 లక్షలు, సౌనకట్లాండ్ ఆల్‌రౌండర్ కాథరిన్‌బ్రెస్‌ను పదిలక్షలకు భారత ఆల్‌రౌండర్ మన్నత్‌కశ్యప్‌ను పదిలక్షలకు గుజరాత్ జట్టు దక్కించుకుంది. ఆల్‌రౌండర్ అశ్వినికుమారిని పదిలక్షలకు ఢిల్లీకేపిటల్స్, భారత ప్లేయర్లు ఫతిమా జాఫర్, కీర్తన బాలకృష్ణలను బేస్‌ధర పదిలక్షలకు ముంబయి ఇండియన్స్, సుభా సతీష్‌ను కనీసధర పదిలక్షలకు ఆర్సీబీ కొనుగోలుచేసాయి. భారత బ్యాటర్ వేద కృష్ణమూర్తినిబేస్‌ధర 30 లక్షలకు గుజరాత్ జెయింట్స్ దక్కించుకుంది. ఎస్ మేఘన సిమ్రాన్ బహదూర్, ఆసీస్ ఆల్‌రౌండర్ సోఫీ మోలినెక్స్‌లను ఆర్సీబీ 30 లక్షలచొప్పున కొనుగోలుచేసింది. గౌహెర్ సుల్తానాను యూపి వారియర్స్ 30 లక్షలు, తరన్నుమ్ పఠాన్‌ను పదిలక్షలకు గుజరాత్‌కొనుగోలుచేసింది. ఇక అన్‌క్యాప్డ్ ప్లేయర్లలో కాష్వీగౌతమ్ రికార్డుధర పలికింది. ఈ ఆల్‌రౌండర్‌ను రెండుకోట్లకు గుజరాత్ సాధించింది. మరొక అన్‌క్యాప్డ్ బ్యాటర్ వ్రిద్రా దినేశ్‌కు భారీ ధర పలికింది. యూపి వారియర్స్ 1.3 కోట్లకు సొంతంచేసుకుంది. భారత ఆల్‌రౌండర్లు అమన్‌దీప్‌కౌర్ సైమా ఠాకూర్‌లు కనీసధరలకే వెళ్లారు. మరో ఆల్‌రౌండర్ సంజనను 15 లక్షలకు ముంబయి తీసుకుంది. ఆన్‌క్యాప్డ్ భారత స్పిన్నర్‌ప్రియా మిశ్రా గుజరాత్‌జెయింట్స్ 20 లక్షలకు సాధించింది.



# ద్రావిడ్ సార్‌నే ఫాలో అవుతా!
## మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్

**న్యూఢిల్లీ:** భారత్ దక్షిణాఫ్రికా జట్లమధ్య ఆదివారంనుంచి సిరీస్‌ప్రారంభం అవుతోంది. ఇపుడు అందరి దృష్టి మిడిలార్డర్ బ్యాటర్ రింకూసింగ్‌పైనే ఉంది. నయా ఫినిషర్‌గా గుర్తింపు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్న ఆతడు ఆసీస్‌తో పొట్టిసిరీస్‌లో అదరగొట్టాడు. దక్షిణాఫ్రికా పరనయటనలోనూ కీలకపాత్ర పోషించాలనిచూస్తున్నాడు. టీమిండియా ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ తనతో సంభాషించినట్లురింకూసింగ్ తెలిపాడు. ఐదు లేదా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ సిరీస్‌కోసం ఆసక్తిగా ఉన్నానని, మా తొలిప్రాక్టీస్ సెషన్ అద్భుతంగా సాగిందని, వాతావరణంకూడా బాగుందని, రాహుల్‌ద్రవిడ్‌తోపనిచేసే ఛాన్స్ రావడం నా అదృష్టం అన్నాడు. సహజంగా నువ్వు ఎలా ఆడతావో ఆలాగే షాట్లు కొట్టేయ్ అనిసందేశం ఇచ్చారని ఐదు లేదా ఆరోప్లేస్‌లో ఆడాల్సి ఉంటుందని కూడా చెప్పారన్నాడు. అయితే ఆత్మవిశ్వాసంతో ఉండాలని ద్రవిడ్ హితబోధ చేసాడు. యుపి తరపున ఇదేస్థానంలో చాన్నాళ్లు ఆడా. నాకెంతో కలిసొచ్చిన స్థానం. నాలుగైదు వికెట్లు పడిన తర్వాత ఆడటమంటే ఎలాంటి బ్యాటర్‌కైనా కష్టమే. కానీ దూకుడుగా ఆడటం ఇంకనఆ కష్టమని దక్షిణాఫ్రికా సిరీస్‌లో కూడా ద్రవిడ్‌సార్‌నే ఫాలో అవుతానని రింకూసింగ్ చెప్పాడు.

# బిసిసిఐ సంపద రూ.18,700 కోట్లు!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన క్రికెట్‌బోర్డు. ఒంటిచేత్తో ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌సైతం భారతక్రికెట్ బోర్డు కనుసన్నల్లోనే పనిచేస్తోంది. అందుకే ఏ క్రికెట్ బోర్డు కూడా బిసిసిఐతో కయ్యాన్ని కోరుకోదు. తమ రాబడి రెట్టింపుచేసుకునేందుకు భారత్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడేందుకు ఆసక్తిచూపిస్తాయి. భారత్‌లో క్రికెట్‌ను ఒకమతంలా భావించడం బిసిసిఐకి కలిసి వచ్చింది. అభిమానుల పిచ్చి బోర్డుకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఐపిఎల్‌తో బిసిసిఐ ఆదాయం పదిరెట్లుపెరిగింది. బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్ ద్వారానే బిసిసిఐకి 70శాతం ఆదాయం వస్తోంది. ప్రస్తుతం బిసిసిఐ నికర సంపద 18,700 కోట్లు. బిసిసిఐ దగ్గరా మరే క్రికెట్‌బోరక్డు లేకపోవడం గమనార్హం. బిసిసిఐ తర్వాత క్రికెట్ ఆస్ట్రేలియా 658 కోట్లతో రెండోస్థానంలో ఉంది. ఆసీస్ కంటే బిసిసిఐ సంపద 28 రెట్లు ఎక్కువ ఉంది. ఐపిఎల్ రాకతోనే బిసిసిఐ ఆదాయం ఒక్కసారిగాపెరిగింది భారత్‌కు ఆతిథ్యం ఇస్తున్న దక్షిణాఫ్రికా 45 మిలియన్ అమెరికా డాలర్లతో ఆరోస్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా నికర ఆదాయం బిసిసిఐన ఎట్‌వర్త్‌లో రెండుశాతం మాత్రమే. ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు 59 మిలియన్ అమెరికా డాలర్లతో నాలుగోస్థానంలో ఉంది. క్రికెట్ దక్షిణాఫ్రికాకు భారత్ వర్సెస్‌సౌతాఫ్రికా సిరీస్‌లతో భారీ ఆదాయం సమకూరుతోంది. మూడు టి20లు, మూడు వన్డేలు రెండు టెస్ట్‌లతో క్రికెట్‌సౌతాఫ్రికాకు 68.7 మిలియన్ డాలర్ల రాబడి వస్తుందని తెలిపింది. మూడేళ్లుగా ప్రొటీస్ వరుసగా ఏడాదికి 6.3 మిలియన్, 10.5 మిలియన్, 11.7 మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోయింది. భారత పర్యటనతో ఈ నష్టం భర్తీచేసుకుంటుందని పరిశీలకుల అంచనా.

# చూపుమందగించడంవల్లనే రిటైర్మెంట్
## ప్రొటీస్ స్టార్ బ్యాటర్ ఎబిడివిలియర్స్



**న్యూఢిల్లీ:** మైదానంలో అన్నివైపులా షాట్లు బాదే ఎబిడివిలియర్స్‌కు 360 డిగ్రీల ఆటగాడని పేరు. భీకర ఫామ్‌లో ఉన్నపుడే అకస్మాత్తుగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఆశ్చర్యపరిచాడీ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్. తన వీడ్కోలుకు కారణం మందగించిన తన కంటిచూపే అనిచెప్పాడు ఎబిడి. ఒకరోజు మా అబ్బాయి పాదం నా కంటికి బలంగా తగిలింది. అప్పటినుంచే కుడికంటిచూపు నెమ్మదిగా తగ్గడం మొదలయింది. శస్త్రచికిత్స కూడా అవసరమైంది. ఇలాంటి కంటితో ఎలా ఇన్నిరోజులు ఆడావు అని డాక్టర్‌కూడా ఆశ్చర్యపోడాడు. కానీ అదృష్టం కొద్దీ కెరీర్‌లో చివరి రెండేళ్లు నా ఎడమకంటికి ఎలాంటి ఇబ్బంది రాలేదని డివిలియర్స్ చెప్పాడు. 2018లో అంతర్జాతీయ క్రికెట్‌నుంచి తప్పుకున్న ఎబిమిడి 2021లో ఐపిఎల్‌కు కూడా వీడ్కోలుపలికాడు.

# మహిళా లీగ్‌లో అన్‌సోల్డ్ హీరోయిన్లు!



**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌కు రికార్డుస్థాయిలో ధరలు పలికిన క్రీడాకారులు కొందరైతే అసలు వేలంలో పట్టించుకోని అన్‌సోల్డ్ హీరోయిన్‌లు కూడా ఉన్నారు. భారత జట్టులో కీలక ఆల్‌రౌండర్‌గా ఉన్న దేవిక వైద్యను ఏ ఫ్రాంచైజీకూడా తీసుకోలేదు. ఆరంభసీజన్‌కోసం ఆమెను రూ.1.4 కోట్లుపెట్టియూపివారియర్స్ దక్కించుకుంది. కానీ రాణించకపోవడంతో వదులుకుంది. టీమిండియా స్టార్‌ప్లేయర్లు సుష్మవర్మ, భారతి పుల్మాలి, మోనామెష్రామ్, పూనమ్ రౌత్‌లకు నిరాశే ఎదురైంది. వీరిని ఏ ఫ్రాంచైజీకూడా కొనుగోలుచేయలేదు. భారీ ధరకు వసానతరని భావించిన ఆసీస్ ఆల్‌రౌండర్ కిమ్‌గార్త్ రూ.50 లక్షలు, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్ రూ.50 లక్షలు, శ్రీలంక ఆల్‌రౌండర్ చమరి ఆటపట్టు రూ.30 లక్షలన ఉతీసుకోడానికి ఏ ఫ్రాంచైజీకూడా ఆసక్తి చూపించలేదు.

# వాణిజ్యం

# స్విగ్గీ, జొమాటోతోనే మాకు పోటీ: ఎడెల్వీస్ సిఇఒ

**ముంబై, డిసెంబరు 9:** భవిష్యత్ అవసరాల కోసం ఎంతో కొంత దాచుకోవాలని ఒకప్పటి తరం యువతకు సూచించేది. ఇప్పుడంటే అనేక పెట్టుబడి సాధనాలు అందుబాటులోకి వచ్చాయి.

దీంతో నెలనెలా ఎంతో కొంత మొత్తాన్ని క్రమానుగత పెట్టుబడి విధానంలో ఇన్వెస్టర్లు సిప్ పద్ధతిలో వివిధ మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎడిల్వీస్ మ్యూచువల్ ఫండ్స్ సిఇఒ, ఎండి రాధికా గుప్తా కీలక వ్యాఖ్యలు చేశారు. తమకు స్విగ్గీ, జొమాటో, నెట్‌ప్లిక్స్‌తోనే పోటీ అంటున్నారు. ఒక మ్యూచువల్ ఫండ్ సంస్థకు అధినేత అయిన ఆమె ఎందుకలా అన్నారు? బాంబే షేవింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు శంతను దేశ్‌పాండే 'ది బార్బర్‌షాప్ విత్ శంతను' పేరిట నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో రాధికా గుప్తా తాజాగా మాట్లాడారు. యువతకు పొదుపు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీ స్విగ్గీ, జొమాటో, నెట్‌ప్లిక్స్ వంటి కంపెనీలతో పోటీ పడుతోందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఎవరైనా నెలకు రూ.50-60 వేలు సంపాదిస్తూ ఉంటే అందులో నెలకు ఎంతో కొంత పొదుపు చేయండి. చాలా మంది తగినంత మొత్తం లేక సిప్ విధానంలో కనీసం రూ.100 కూడా పెట్టుబడి పెట్ట లేకపోతున్నామని నాతో చెబుతుంటారు. కానీ నెట్‌ప్లిక్స్‌కు నెలకు రూ.100 కడుతుంటారు. దేశంలో ఒటిటి ప్లాట్‌ఫాంలు, స్విగ్గీ, జొమాటోకు 40 కోట్ల మంది కస్టమర్లు ఉంటే, మ్యూచువల్ ఫండ్స్ ఇండస్ట్రీలో కేవలం 4 కోట్ల మంది మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అందుకే స్విగ్గీ, జొమాటోతోనే మా పోటీ' అని రాధికా గుప్తా అన్నారు. 'ఒకప్పటి తరం బతకడానికి చాలా కష్టపడే వారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఆదాయాలు పెరిగాయి. ఇప్పటి తరానికి ఆదాయానికి కొదవలేదు. కానీ వారిలో పొదుపు చేయాలన్న భావన కనిపించడం లేదు' అని రాధికా గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం యువత ఎంతో కొంత ఇన్వెస్టర్లు చేసుకోవాలని సూచించారు.



# అమ్మకానికి సహారా కంపెనీ..

**ముంబై, డిసెంబరు 9:** ఇటీవల సహారా గ్రూప్ అధినేత సుబ్రతారాయ్ మృతి చెందిన సంగతి విదితమే. అయితే ఆయన మరణం తర్వాత కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారి భవితవ్యం, ఇతర చట్టపరమైన పరిష్కారాలపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. సహారా గ్రూప్ అనుబంధ సంస్థపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ దివాలా చర్యలకు ఆదేశించింది. సహారా క్యూ షాప్ యూనిక్ ప్రొడక్ట్ రేంజ్ సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌కు బకాయిలు చెల్లించడంలో డిఫాల్ట్ చేసిందని జస్టిస్ కిషోర్ వేములపల్లి నేతృత్వంలోని ట్రిబ్యునల్ ముంబై బెంచ్ పేర్కొంది. సహారా క్యూ షాప్ 2012లో వినియోగదారు ప్యాకేజీ వస్తువులు, రిటైల్ వ్యాపారంగా ప్రారంభించబడింది. దివాలా కోడ్ కింద ఈ కేసు ఆమోదయోగ్యమైనదని ఎన్సీఎల్టీ అభిప్రాయపడింది. సహారాగ్రూప్ కంపెనీ రోజువారీ వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఉదయకుమార్ భాస్కర్ భట్‌ను మధ్యంతర రిజల్యూషన్ లేదా ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్‌గా ట్రిబ్యునల్ నియమించింది. సిగ్మా సప్లై చైన్ ఐబిసి కింద డిసెంబర్ 2021లో సెక్షన్-9 దరఖాస్తును దాఖలు చేసింది. సహారా క్యూ షాప్‌కు రూ.4.75 కోట్లు బకాయి పడింది. దీంతో కంపెనీకి వ్యతిరేకంగా దివాలా చర్యలను ప్రారంభించాలని కోరింది. అయితే సహారా క్యూ షాప్ తరపు న్యాయవాది సిగ్మా సప్లై చైన్ పిటిషన్ చట్టపరంగా సమర్థనీయం కాదని, దానికి కరొట్టివేయడానికి అర్హమని వాదించారు. ఎన్‌సిఎల్‌టి తన ఆర్డర్‌లో సహారా గ్రూప్ కంపెనీ భారతదేశంలోని కంపెనీ గిడ్డంగుల్లో వస్తువుల నిర్వహణ, నిల్వ, పరిపాలన, పంపిణీ అరేంజ్‌మెంట్స్ కోసం సిగ్మా సప్లై చైన్‌తో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.




# వరల్డ్ నంబర్ 2 అదానీ గ్రీన్ ఎనర్జీ

**ముంబై, డిసెంబరు 9:** గ్రీన్ ఎనర్జీ విభాగంలో అదానీకి చెందిన కంపెనీ అత్యుత్తమ స్థానంలో నిలిచింది. క్లీన్‌ఎనర్జీ కమ్యూనికేషన్, రీసెర్చ్ సంస్థ మెర్‌కామ్ కేపిటల్ డేటా ప్రకారం, భారీ స్థాయి సోలార్ పివి అభివృద్ధిలో అదానీ గ్రీన్ ఎనర్జీ 18.1 జిడబ్ల్యూతో రెండవ స్థానంలో ఉంది. జులై 2022 నుంచి జూన్ 2023 వరకు ఉన్న డేటా ఆధారంగా ఈ ర్యాకుంను కేటాయించారు. ప్రాజెక్ట్‌ల కార్యాచరణ సామర్థ్యం పిపిఎ ఒప్పందాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, ఒక మెగావాట్ లేదా అంతకంటే ఎక్కువ ఉన్న భారీ స్థాయి ప్రాజెక్టులను పరిశీలించి ఈ డేటాను రూపొందించినట్లు మెర్‌కామ్ కేపిటల్ తెలిపింది. ఈనివేదికలో 41.3 జిడబ్ల్యూ సామర్థ్యంతో ఫ్రాన్స్‌కు చెందిన టోటల్ ఎనర్జీస్ మొదటిస్థానంలో ఉంది. ఇది ప్రపంచంలోనే టాప్ సోలార్ పివి డెవలపర్‌గా నిలిచింది. ఈ ర్యాంకుపై అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మెర్‌కామ్ కేపిటల్ ర్యాంకులో పెద్దస్థాయి సోలార్ పివి డెవలపర్‌లలో ప్రపంచ వ్యాప్తంగా రెండవ స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉంది. ఈ గుర్తింపు ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదకశక్తి సాధనాల్లో మమ్మల్ని ఒకటిగా చేస్తుంది. 2030 నాటికి 45 జిడబ్ల్యూ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేస్తామని' ఆయన అన్నారు.

# షేర్ల బైబ్యాక్‌కు భారీ డిమాండ్

**ముంబై, డిసెంబరు 9:** ఐటి దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈక్విటీ పెట్టుబడిదారుల నుంచి తన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే తాజా దఫాలో కంపెనీ రూ.17వేల కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేస్తోంది. అయితే టిసిఎస్ తాజా షేర్ల బైబ్యాక్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. పెట్టుబడిదారులు కంపెనీ కొనుగోలు చేయాల్సిన షేర్ల కంటే ఏడు రెట్లు అధికంగా తమ షేర్ల విక్రయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో గరిష్టంగా 4.01 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని నిర్ణయించినప్పటికీ, మొత్తం 26.9 కోట్ల షేర్లకు టెండర్లు వచ్చినట్లు స్టాక్ ఎక్స్చేంజ్ డేటా వెల్లడించింది. సెప్టెంబర్ త్రైమాసికం ముగిసే సమయానికి టిసిఎస్‌లో ప్రమోటర్ల వాటా 72.3 శాతంగా ఉంది. టిసిఎస్ షేరు 0.4శాతం లాభంతో రూ.3,617 వద్ద ముగిసాయి. టిసిఎస్ టెండర్ ద్వారా బైబ్యాక్ ధరను ఒక్కో షేరుకు రూ.4,150గా నిర్ణయించింది. ఇది గత ముగింపు ధర కంటే దాదాపు 15 శాతం ఎక్కువ. కంపెనీ ప్రకటించిన దాని ప్రకారం రికార్డు తేదీ నవంబర్ 25న టిసిఎస్ షేర్లను కలిగి ఉన్న వాటాదారులు మాత్రమే షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనేందుకు అర్హులు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఈ ఆర్బిట్రేజ్ ప్రయోజనాలను పొందాలనే ఉద్దేశ్యంతో రికార్డు తేదీకి ముందే టిసిఎస్ షేర్లను కొనుగోలు చేశారు. 2022లో టిసిఎస్ అతిపెద్ద బైబ్యాక్‌లో రూ.18వేల కోట్ల విలువైన షేర్లను మార్కెట్ నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఇందులో రిటైల్ పెట్టుబడిదారుల ఆమోదం నిష్పత్తి 14 నుంచి 21 శాతం మధ్య, సాధారణ వర్గానికి 1-9శాతం మధ్య ఉంది. రిటైల్ పెట్టుబడిదారుల అంగీకార నిష్పత్తి 2017-18 సంవత్సరాల్లో 100 శాతంగా ఉంది. అంటే ఈ రెండు సంవత్సరాల్లో టిసిఎస్ నిర్వహించిన బైబ్యాక్‌లలో రిటైల్ ఇన్వెస్టర్లు అమ్మకానికి దరఖాస్తు చేసిన అన్ని షేర్లను కంపెనీ కొనుగోలుకు అంగీకరించింది. 2017-2022 మధ్య కాలంలో టిసిఎస్ నాలుగు సార్లు షేర్ల బైబ్యాక్ నిర్వహించింది. ఇందులో భాగంగా మొత్తం 66వేల కోట్ల రూపాయలు విలువైన షేర్లను ఇన్వెస్టర్ల నుంచి తిరిగి కొనుగోలు చేసింది. ఈ బైబ్యాక్ కార్యక్రమాలన్నింటిలో టాటా సన్స్ 41,895 కోట్ల రూపాయలు విలువైన షేర్లను టెండర్ చేసింది.



# ఆహార భద్రతపై కేంద్రం అప్రమత్తం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశంలో ఆహార భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. సమయానుగుణంగా మార్కెట్ పరిస్థితులను అంచనా వేస్తూ, బియ్యం, గోధుమలు, ఉల్లి, బంగాళ దుంప, టమోటో వంటి ఉత్పత్తులపై నిషేధం విధిస్తూ ఓపెన్ మార్కెట్‌ను కంట్రోల్ చేస్తోంది. తాజాగా ఉల్లి ఎగుమతులను బ్యాన్ చేసిన మోడీ గవర్నమెంట్, గోధుమల నిల్వపై కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లోని హోల్ సేల్, రిటైల్ వ్యాపారులతో పాటు ఫుడ్ ప్రాసెసర్లకు గోధుమ స్టాక్ నిల్వపై పరిమితిని విధిస్తూ వినియోగదారుల వ్యవహారాల శాఖ నిర్ణయం తీసుకుంది. మార్చి 31, 2024 వరకు ఈ ఆంక్షలు అమలులో ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, గోధుమ నిల్వలు, స్టాక్ పరిమితిని ఆయా సంస్థలు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయాలి. ఈ నిబంధలను ఉల్లంఘించినా లేదా పోర్టల్‌లో డేటా అప్లోడ్ చేయడంలో అలసత్వం వహించినా, ఆయా సంస్థలపై నిత్యావసర వస్తువుల చట్టంలోని పలు సెక్షన్ల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. నోటిఫికేషన్ రిలీజ్ చేసే నాటికి ఓవర్ స్టాక్ ఉన్న వ్యాపారులు, 30 రోజుల్లోపు నిర్దేశించిన పరిమితికి దాన్ని తీసుకురావాలని తెల్చి చెప్పింది. గత అనుభవాల దృష్ట్యా నిబంధనలు పాటించకపోతే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది.



# 4 లక్షల కోట్ల డాలర్లకు భారత్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 9:** ప్రస్తుతం భారత్ స్టాక్ మార్కెట్లు విదేశీ ఇన్వెస్టర్లను తమ రాబడులతో ఆకట్టుకుంటున్నాయి. దీనికి తోడు వరుసగా గడచిన యేడాది కాలంలో మార్కెట్లోకి కొత్త కంపెనీలు తమ ఐపిఒలను లాంచ్ చేశాయి. దీంతో భారత్ స్టాక్ మార్కెట్ల మొత్తం మార్కెట్ విలువ నవంబరు 29, 2023న సరి కొత్త మైలురాయి 4 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. వాస్తవానికి మే 2021లో దేశీయ స్టాక్ మార్కెట్ల విలువ 3లక్షలకోట్ల డాలర్ల మార్కుకు చేరిన విషయం విదితమే. అయితే తక్కువ కాలంలోనే ఒక లక్ష కోట్ల డాలర్ల వృద్ధిని నమోదు చేయడం వెనుక అనేక కంపెనీలు, రంగాలున్నాయి. రెండేళ్లకాలంలోనే మార్కెట్ విలువ ఒక లక్ష కోట్ల డాలర్లు పెరగడానికి ప్రధానంగా ఆర్థిక సేవల రంగం అతి పెద్ద సహకారాన్ని అందించింది. ఈ ప్రయాణంలో టాప్-20 కంపెనీల వాటా 36.5శాతం కాగా, టాప్-50 కంపెనీల వాటా 56.7శాతంగా నిలిచింది. అంటే ఒక లక్ష కోట్ల డాలర్ల మార్కెట్ విలువలో టాప్-50 కంపెనీలు మాత్రమే 567 బిలియన్‌డాలర్ల మార్కెట్ విలువను కలిగి ఉన్నాయి. ఇందులో ఐటిసి 32.98 బిలియన్ డాలర్లు, రిలయన్స్ ఇండస్ట్రీస్ 32.85 బిలియన్ డాలర్లు, భారతీ ఎయిర్‌టెల్ 30.71 బిలియన్ డాలర్లు, ఎల్‌అండ్‌టి 28బిలియన్ డాలర్లు, ఐసిఐసిఐ బ్యాంకు 22.39 బిలియన్ డాలర్లు, అదానీ పవర్ 21.47 బిలియన్ డాలర్లు, అదానీ ఎంటర్ ప్రైజెస్ 20.65 బిలియన్ డాలర్లు, టైటాన్ 19.4 బిలియన్ డాలర్లు తోడ్పాటును అందించాయి. రంగాలవారీగా పరిశీలిస్తే, ఆర్థికసేవల రంగం 178.08 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సృష్టించింది. ఒక లక్ష కోట్ల మార్కెట్ విలువలో ఎక్కువ వాటాను కలిగి ఉంది. దీని తర్వాత కేపిటల్ గూడ్స్ 145.18 బిలియన్ డాలర్లు, ఆటోమొబైల్ అండ్ కాంపోనెంట్స్ సెక్టార్ 81.99 బిలియన్ డాలర్లు, ఎఫ్‌ఎంసిజి సెక్టార్ 73.11 బిలియన్ డాలర్లు, పవర్ 69.16 బిలియన్ డాలర్లు తోడ్పాటును అందించాయి. అలాగే వేగవంతమైన పెరుగుదలకు ప్రధాన కారణం ఐపిఒల రూపంలో మార్కెట్లోకి ప్రవేశించిన కొత్త కంపెనీల లిస్టింగ్ అని కొట్టిపారేయలేము.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.